# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

# DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, మార్చి 28, 2016.

## MONDAY, 28th MARCH, 2016

14వ శాసన సభ 7 వ సమావేశం, వాల్యూం– 13 నంబరు–2

**14TH L.A. 7 – SESSION, VOL—13 NO.-2**

శక సంవత్సరం–1937, ఫాల్గుణ – 20

**20 -**Phalguna**, 1937 – S.E.**

**శాసన సభ సచివాలయం**

**పబ్లిక్ గార్డెన్స్**

**హైదరాబాదు– 500 004.**

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS, NAMPALLY**

**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కారదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**(14వ శాసన సభ)**

(ఏడవ సమావేశము : పదమూడవ రోజు)

**సోమవారం, మార్చి 28, 2016.**

**సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది**

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

--------------

# విషయ సూచిక

పుట సంఖ్య


| | | | |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | సభా కార్యక్రమం | ..... | 5–15 |
| 3. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 16–27 |
| 4. | గౌరవ సభాపతిచే ప్రకటన | ..... | 27 |
| 5. | సభా కార్యక్రమం | ..... | 27–34 |
| 6. | స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు | ..... | 35–37 |
| 7. | ఆర్థిక ప్రతిపాదనలను ప్రవేశపెట్టడం | ..... | 38–39 |
| 8. | సప్లిమెంటరీ ఎస్టిమేట్స్2015–16 కి సంబంధించి | .... | 39 |
| 9. | సంతాప తీర్మానాలు | ...... | 39 |
| 10. | సభ సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ...... | 40 |
| 11. | శూన్య గంట (జీరో అవర్) | ...... | 40–45 |
| 12. | ఆర్థిక ప్రతిపాదనలపై చర్చ కొనసాగింపు మరియు ఆమోదం | ..... | 45–116 |
| 13. | ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టడం, చర్చ మరియు ఆమోదం | ..... | 116–147 |
| 14. | నిబంధన –74 (అగ్రిగోల్డ్ బాధితులపై చర్చ) | ..... | 147–178 |
| 15. | సభ వాయిదా (సా. గం.6.51 ని.) | ..... | 178 |


## <u>అనుబంధం</u>


I) కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ(137-155)

II) కోత ప్రతిపాదనలు ఓటింగ్–తిరస్కృతి (1–86)

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

# MONDAY, THE 28TH MARCH, 2016

(The House met at 9.00 a.m. with the Hon'ble Speaker in the Chair)

(సభ ప్రారంభమైన వెంటనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ స్థానాల్లో నిలబడి ' అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పైన ' ఆ పార్టీ ఇచ్చిన వాయిదా తీర్మానం పైన చర్చకు అనుమతించాల్సిందిగా కోరసాగారు)

MR.SPEAKER: Now Question Hour. Question No.2388, Deputy Chief Minister for Revenue.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ స్థానాలను విడిచి వెల్‌లోకి వచ్చి 'అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పైన ' ప్రధాన ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా) ః అగ్రిగోల్డ్ పైన వాయిదా తీర్మానం ఇచ్చాం సార్. దానిని కనీసం మీరు చదవాలి కదా సార్.

డా. పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి (మైక్ లేకుండా) ః వాయిదా తీర్మానాన్ని అనుమతించారా లేక తిరస్కరించారా చెప్పాలి కదా సార్.

MR.SPEAKER: Please be seated. ఆ టాపిక్ వచ్చినప్పుడు అజెండాలో పెడదాం. ప్లీజ్ కో ఆపరేట్..

( వెల్‌లో వున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి (పత్తికొండ)ః అధ్యక్షా ఎ ప్రశ్నకు సమాధానం..... రెవెన్యూ శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.243 మరియు 244 ప్రకారం గృహ నిర్మాణ సహకార సంఘాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను కేటాయించే వెసులుబాటు ఉంది.

(వెల్‌లో వున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు ఒప్పుకున్న పద్ధతి ప్రకారం పోవడానికి మీరే ఒప్పుకోకపోతే ఎట్లా?

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (మైక్ లేకుండా) : అగ్రిగోల్డ్ బాధితుల సమస్య చాలా ముఖ్యమైనది సార్.

MR.SPEAKER: Let it come as per the order. దయచేసి కూర్చోండి.

(వెల్‌లో వున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింది)

శ్రీకాంత్‌రెడ్డి గారూ.. ఇది పద్ధతేనా చెప్పండి. ఇది పద్ధతేనా..

శ్రీ బూడి ముత్యాల నాయుడు (మైక్ లేకుండా) : ఈరోజు రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు అనేక మంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది సార్.

మిస్టర్ స్పీకర్: ముత్యాలనాయుడు గారు దయచేసి వినండి. దాని సబ్జెక్ట్ వచ్చినప్పుడు తప్పకుండా తీసుకుందామని చెబుతున్నాము, ఎజెండాలో ఉంది, మీరు ఒప్పుకున్న పద్ధతే.. ప్లీజ్ కోపరేట్.. దయచేసి కూర్చోండి.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా): వాయిదా తీర్మానాన్ని అనుమతిస్తున్నారా లేక తిరస్కరిస్తున్నారా చెప్పండి సార్.

మిస్టర్ స్పీకర్ : వాయిదా తీర్మానం రావల్సిన టైమ్‌లో వస్తుంది. సమాధానం చెబుతాం. You will be satisfied. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

You will be satisfied అని అది కూడా చెబుతున్నాను. మీకు ఇంకేమి కావాలి? దయచేసి కూర్చోండి.

శ్రీ బూడి ముత్యాల నాయుడు (మైక్ లేకుండా): అయిదు నిమిషాల సమయమిస్తే అయిపోతుంది కదా సార్ గొడవెందుకు?

మిస్టర్ స్పీకర్ : ఇది పద్ధతి కాదండి. దయచేసి కూర్చోండి. మీరే బీఏసీలో ఒప్పుకున్నారు.. Order of preferenceలో వస్తుంది. You will come in that sequence. Please..

(అంతరాయం)

నా మాట వినండి, దయచేసి కూర్చోండి.

శ్రీ బూడి ముత్యాల నాయుడు (మైక్ లేకుండా): అగ్రిగోల్డ్ బాధితులు ఆందోళన చెందుతున్నారు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఒక్క అయిదు నిమిషాలు టైమ్ ఇవ్వండి సార్.

MR.SPEAKER: We are equally concerned. దాని పైన అందరం సీరియస్‌గానే ఉన్నాం. రావాల్సిన పద్ధతిలో, రావాల్సిన టైమ్‌లో వస్తుంది. దయచేసి కూర్చోండి.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా) : వాయిదా తీర్మానం ఇచ్చాం కదా సార్.

మిస్టర్ స్పీకర్ : ఇచ్చారు, నేను అనౌన్స్ చేస్తానన్నాను కదా కూర్చోండి.

(అంతరాయం)

MR. SPEAKER: No, you can not dictate the Chair, please go and sit. Please be seated దయచేసి వినండి, కోపరేట్ చేయండి. Let the business run. దయచేసి కూర్చోండి.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి : అధ్యక్షా.. ఏ ప్రశ్నకు సమాధానం..

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా): అయిదు నిమిషాలు అవకాశం ఇస్తే అయిపోతుంది సార్.

మిస్టర్ స్పీకర్ః మీరు ఒప్పుకున్న నియమాన్ని మేరే ఉల్లంఘిస్తే ఎట్లాగండీ.. ఇలా చేసి విలువైన సమాయాన్ని మీరు వృధా చేస్తున్నారు. ఎస్.. అచ్చెన్నాయుడు గారూ..

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా ఈసారి ఒక మంచి సంప్రదాయానికి తెరలేపి, అసెంబ్లీని ఒక పద్ధతి ప్రకారం జరుపుకుంటున్నాం. ప్రజలందరూ హర్షిస్తున్నారు. చివరి మూడు రోజులు కూడా ప్రొసీజర్ ప్రకారం, క్వశ్చన్ అవరు, జీరో అవర్ అనుకున్నామో, ఆ పద్ధతిలో వెళ్లితే ఈసారి శాసనసభ సమావేశాలు బాగా జరిగాయని ప్రజల్లో ఒక మంచి ముద్ర పడుతుంది. అగ్రిగోల్డ్ అనేది ఈరోజుకీరోజు వచ్చిన సమస్య కాదు. ఆ సమస్య ఎప్పటి నుంచో ఉంది. ఒక వేళ వీళ్లకు (వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు) అగ్రిగోల్డ్ బాధితుల మీద అంత అభిమానం ఉంటే, గడచిన 25 రోజుల్లో ఏరోజు కూడా వాళ్లకు గుర్తుకు రాలేదా? ఈరోజు ఇబ్బందులు ఎక్కువ వస్తున్నాయి కాబట్టి ఏదో ఒకటి కావాలని తీసుకురావడం మంచి పద్ధతి కాదు. ఈ మూడు రోజులు సహకరించండి. తప్పనిసరిగా క్వశ్చన్ అవర్, జీరో అవర్ అయిన తర్వాత దానిపై కూడా మనం ప్రొసీజర్ ప్రకారం ముందుకెళదాం. ఈసారి శాసనసభా సమావేశాలు బాగా జరిగాయని ప్రజలు మెచ్చుకుంటున్నారు. ఈ మూడు రోజులు కూడా సహకరించి ఈ శాసనసభ ఒక మంచి ఉద్దేశంతో జరిగింది, ప్రజలకు మేలు జరిగిందని అనిపించుకోవడానికి ప్రతిపక్షం సహకరించాలని ప్రభుత్వ పక్షాన కోరుతున్నాను.

(ఈ దశలో కూడా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పైన మాట్లాడేందుకు అయిదు నిమిషాల సమయం ఇవ్వాల్సిందిగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKER : Not Possible. Please. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

ప్లీజ్.. మీరెవ్వరూ బీఏసీలో లేరు కదా.. శ్రీకాంత్‌రెడ్డి గారు మీరు బీఏసీలో ఉన్నారు కదా! మీరు అడిగేది మీకు సమంజసంగా ఉందా చెప్పండి?

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా)ః రూల్-74 క్రింద ఇచ్చాం సార్.

మిస్టర్ స్పీకర్ః దానికి సంబంధించిన సమాధానం సరైన సమయంలో సరైన విధంగా వస్తుంది. మీకు ఆ మాత్రం ఓపిక లేకపోతే ఎట్లా? ఇప్పుడు మీరు సమయాన్ని వృధా చేస్తున్నారనుకోండి, That will reflect on the Business. మీకు ఒక్కళ్లకే కాదు, అది అందరికీ నష్టం. ఇంతవరకు ప్రతి మెంబర్ చాలా బాగా కో ఆపరేట్ చేశారు. ఇప్పుడు కూడా కో ఆపరేట్ చేయండి. మీరు ఇచ్చిన సబ్జెక్ట్ ఉంది, సమయం ఇస్తాను.

(ఈ దశలో కూడా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పైన మాట్లాడేందుకు అయిదు నిమిషాల సమయం ఇవ్వాల్సిందిగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

It is not possible. మీరు ఎంత అడిగినా లాభం లేదండీ.. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

ఉల్లంఘన అనేది మీకు మంచిది కాదు, నా సలహా వినండి, దయచేసి కూర్చోండి.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా) ః ఇంపార్టెంట్ ఇష్యూ సార్.

శ్రీ అత్తర్ చాంద్ బాషా (మైక్ లేకుండా)ःఅయిదు నిమిషాల సమయం ఇస్తే సరిపోతుంది సార్.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు కొందరు వెల్‌లో, గౌరవ సభాపతి పోడియం దగ్గర మరి కొందరు నిలబడి 'న్యాయం చేయాలి.. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి' అంటూ నినాదాలను చేయసాగారు)

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం)ః అధ్యక్షా బీఏసీలో మనం చాలా స్పష్టంగా అనుకున్నాం. శాసనసభలో మొదటి గంట ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ తర్వాత గవర్నమెంట్ బిల్స్ లేదా గ్రాంట్స్ ఉంటే ఇంట్రడక్షన్ తర్వాత, ఏదైనా వాయిదా తీర్మానం ఎవరిచ్చినా, ఆ సబ్జెక్టు మీద వాళ్లు రెయిజ్ చేసే అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న తర్వాత, వాళ్లు (వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు) దానికి ఒప్పుకొని శాసనసభను సజావుగా జరపడానికి, జరగడానికి మేము కూడా సహకరిస్తామని పదే పదే బీఏసీలో వాళ్ల సభ్యులు, ఇద్దరు సభ్యులు వచ్చారు, ఆ ఇద్దరు కూడా మీ అధ్యక్షతన అంగీకరించారు. అందరూ అంగీకరించి ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకున్న తర్వాత, ఆ విధానానికి ఎవరైతే సంతకాలు చేశారో, వాళ్లే విఘాతం కలిగించడమనేది సమంజసం కాదు. దయచేసి మీరు ఏమి అడిగినా సమాధానం చెప్పడానికి

ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు ఇప్పటికే చాలా రోజులు సభా సమయాన్ని వృధా చేసుకున్నారు. ప్రజా సమస్యలు తగినంతగా చర్చకు రాకుండా చేశారు. దయచేసి ఈ మూడు రోజులైనా పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి ప్రతిపక్ష పార్టీ సభ్యులు, జగన్మోహన్‌రెడ్డి గారు సహకరించాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. తప్పకుండా జీరో అవర్ పూర్తయిన తర్వాత మీ అనుమతితో, ఆ అంశాన్ని వాళ్లు రెయిజ్ చేసే దానికి అవకాశం ఉంటుంది, ఆ అవకాశాన్ని వినియోగించుకోండి. రెండు గంటలు సభ జరిగిన తర్వాత అదే అంశం మీద మీరు మాట్లాడండి. మాట్లాడొద్దని ఎవరూ మిమ్మల్ని ఆటంకపరచడం లేదు. దయచేసి అర్థం చేసుకోండి. సభా సమావేశాలు సక్రమంగా జరగడానికి సహకరించండి. ఈ నిర్ణయంలో భాగస్వాములైన మీరే, ఆ నిర్ణయాన్ని ఉల్లంఘించడం సబబు కాదు, సమంజసం కాదని, పదే పదే తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**ఉ.9.10(2)**

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి): అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడేందుకు మా ప్రతిపక్షనాయకుడికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: అట్లా కాదు శ్రీకాంత్ రెడ్డి గారు, బి.ఎ.సి.లో లేని వాళ్లు మాట్లాడితే అర్థం ఉంది. వీరంతా ఎందుకు పోడియం దగ్గరకు వచ్చారో కూడా మీకు తెలియదు. ఎందుకంటే, మీరు చివర్లో వచ్చారు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి వి.రాజేశ్వరి, సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, కె.శ్రీధర్ రెడ్డి, పోతుల రామారావు, కె.సర్వేశ్వరరావు, జె.వెంకటరెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, పి.అనీల్ కుమార్, పి.సునీల్‌కుమార్, కె.శ్రీనివాసులు, ఆర్.శివప్రసాద్ రెడ్డి, వై.విశ్వేశ్వరరెడ్డి, డా.దేశాయ్ తిప్పారెడ్డి, కొడాలి నాని, నారాయణ స్వామి, బి.ముత్యాల నాయుడు, పి.రాజన్నదొర, ఆళ్ల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తదితరులు పోడియం దగ్గర నిల్చొని "అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ కె.శ్రీధర్ రెడ్డి (నెల్లూరు రూరల్): స్పీకర్ సార్, అగ్రిగోల్డ్ బాధితులు రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మంది ఉన్నారు సార్. దయచేసి ప్రతిపక్షనాయకుడికి మైక్ ఇవ్వండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత నినాదాలతో సభకు అంతరాయం)

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా...........

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత నినాదాలతో సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఉమామహేశ్వరరావు గారు..........

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఏదో ఒక విధంగా సభా సమయాన్ని వృథా చేయాలనేదే వీళ్ల లక్ష్యం. బడ్జెట్‌కు సంబంధించిన కీలక సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఒకరోజు ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అవిశ్వాసం తీర్మానమని చెప్పి సభను స్టాల్ చేశారు. తరువాత తమరి మీద అవిశ్వాసమని ఒక రోజు సభా సమయాన్ని వేస్ట్ చేశారు. రోజాగారి గురించి నాలుగు రోజుల సభా సమయాన్ని వృథా చేశారు. వీళ్లకు ప్రజా సమస్యల మీద గానీ, రాష్ట్ర సమస్యల మీద గానీ చిత్తశుద్ధి లేదు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత నినాదాలతో సభకు అంతరాయం)

అధ్యక్షా, వీళ్లు అగ్రిగోల్డ్ బాధితుల గురించి మాట్లాడుతున్నారు. ఈ అగ్రిగోల్డ్ గురించి పూర్తిగా కొన్ని వాస్తవాలు ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయాల్సి ఉంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత "అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలతో సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, సబ్జెక్ట్‌లోకి వద్దు ఉమామహేశ్వరరావు గారు, దయచేసి కూర్చోండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత నినాదాలతో సభకు అంతరాయం)

MR.SPEAKER: The House is adjourned for five minutes.

**(Then the House adjourned at 9.11 A.M for five minutes.)**

**9.50 AM(3)**

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.9.54నిమిషా లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ అధ్యక్షా ఇంకా సభ మూడు రోజులు మాత్రమే జరుగుతుంది. అధ్యక్షా అగ్రిగోల్డ్ బాధితుల విషయంపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండని అన్నారు. అధ్యక్షా, చాలామంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అంటూ ప్రతిపక్ష సభ్యులు పోడియం ముందుకు చేరుకున్నారు. )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. క్వశ్చన్ అవర్ జరగనివ్వండి. ప్లీజ్.. Three Days ఉంది. Importance of Agrigold మీకే కాదు హౌస్ మొత్తానికి ఆ బాధ్యత ఉంది. ఆ అంశాన్ని appropriate time లో appropriate mannerలో తీసుకుందాం. దయచేసి సహకరించండి, ఇది పద్ధతి కాదు.

(పోడియం ముందుకు చేరుకున్న ప్రతిపక్ష సభ్యులు, లక్షలాదిమంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది అధ్యక్షా అని, అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి ఆత్మహత్యలే శరణ్యం అన్న పరిస్థితులున్నాయని, అయిదు నిమిషాలు సమయం ఇవ్వండి అధ్యక్షా అంటూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలంటే మీరు కూర్చొని Discussion Allow చేయాలి, Question Hour Allow చేయాలి. అజెండా నడపడానికి Allow చేయాలి. ఇది కరెక్ట్ కాదు, ప్లీజ్.. ప్లీజ్.. దయచేసి కూర్చోండి ప్లీజ్.. అయిదు నిమిషాలే కాదు, మీరు కూర్చుంటే అరగంటకు పైగా చర్చించేందుకు వీలు ఉంటుంది. మీరు సహకరిస్తే ఎంత సమయం అయినా మాట్లాడవచ్చు.

(సభ్యులు శ్రీ బి.ప్రసాద్ మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ ఏజెంట్స్ సమాధానం చెప్పుకోలేక, గ్రామాల్లో ఉండలేక, ఇళ్లలో ఉండలేక పోతున్నారు అధ్యక్షా అన్నారు. )

Yes, it is an important issue. It will come in time in a proper form. జగన్మోహన్‌రెడ్డి గారూ.. మీరు సహకరించకపోతే సభ్యులందరూ, అగ్రిగోల్డ్ బాధితులు కూడా నష్టపోతారు. దయచేసి కూర్చోండి. ప్లీజ్.. దయచేసి వినండి. ప్లీజ్.. Yes, Minister for Legislative Affairs.

("ప్రజాగోడు– అగ్రీగోల్డ్  "32 లక్షలమంది ప్రజల గోడు– అగ్రీగోల్డ్ " అంటూ పోడియం ముందు నినాదాలు కొనసాగింపు)

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, this is not correct. ఎందుచేతంటే, ఇక్కడ ఉండే సిస్టం ఎప్పుడూ అమలు జరుపుకునే దాని ప్రకారం మామూలుగా జీరో అవర్ అయిన తరువాత వాళ్లు రైజ్ చెయడానికి అవకాశం ఉంటుంది తప్ప, Question Hour ను stall చేయడం మంచిది కాదు. ఈవిధంగా చేస్తే as per the Rules, we have to take action అధ్యక్షా.

( "ప్రజాగోడు–అగ్రీగోల్డ్ "  " 32 లక్షలమంది ప్రజల గోడు–అగ్రీగోల్డ్ " అంటూ పోడియం ముందు ప్రతిపక్ష సభ్యుల నినాదాలు కొనసాగింపు)

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా మనకు చట్టసభల్లో, పార్లమెంట్‌లో కాని, లెజిస్లేచర్‌లో కాని, ఏ రాష్ట్రంలోనైనా ప్రశ్నోత్తరాలు ప్రధానమైనవి. అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయాలకు సమాధానం లేకుండా, పరిపాలనలో జవాబుదారీతనం లేకుండా పోతే బాగుండదు కాబట్టి దయచేసి అవకాశం ఇవ్వాలి. Unfortunately ప్రతిపక్షం ప్రతిసారీ Adjournment Motion తీసుకొచ్చి Unruly గా behave చేయడం దురదృష్టకరం. మీరు మాహక్కులు కాపాడాలి. వాళ్లకే కాదు, మా హక్కులూ కాపాడాలి. సభను స్థంబింపచేయడం కోసం ఇది సరైన విధానం కాదు. మీరు సభను వాయిదా వేశారు. మరలా అదే పరిస్థితి వస్తుంది. వారిపై చర్యలు తీసుకొనైనా సరే ప్రశ్నోత్తరాల సమయాన్ని కాపాడండి. ప్రభుత్వం జవాబుదారితనం ఉండేలా, ప్రభుత్వంలో ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సవరించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నాం. ఎన్నిసార్లు చెప్పినా కూడా ఇదేవిధానం కొనసాగుతోంది. ఈవిధంగా అరుస్తూ ఉంటే, unruly గా behave చేస్తుంటే, సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తుంటే, ఇది సరైంది కాదు. వారి ప్రవర్తనను రాష్ట్ర ప్రజానీకం అసహ్యించుకుంటున్నారు. కుక్కతోక వంకర లాగా ఒకరోజు బాగుంటే రెండు రోజులు ఇదేపరిస్థితి కొనసాగిస్తుంటే, వారికి సర్దిచెప్పుకునే విధానం వారి నాయకునిలో లేదు.

నాయకుడే రెచ్చగొడుతున్నాడు. దీనిని మనం సమర్థించాల్సింది కాదు. దయచేసి వెంటనే దీనిపై తగు చర్యలు తీసుకొని ప్రశ్నోత్తరాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే "అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి" "అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు కొనసాగింపు.)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్త్)ః అధ్యక్షా మనం బీఏసీలో చాలా స్పష్టంగా మాట్లాడుకోవడం జరిగింది. ముందుగా క్వశ్చన్ అవర్, జీరో అవర్ పూర్తయిన తరువాతనే నిరసన కార్యక్రమాలు కాని, మరేదైనా కార్యక్రమాలు కాని చేయాలని తమరు కూడా చెప్పడం జరిగింది. అప్పుడు వైఎస్ఆర్‌సీపీ సభ్యులు ఉన్నారు, తెలుగుదేశం పార్టీ సభ్యులు ఉన్నారు, మేము ఉన్నాం. ఇంత చెప్పిన తరువాత కూడా ఇదే పద్ధతి అనేది మంచిది కాదు.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే "అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి" "అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి " అంటూ నినాదాలు కొనసాగింపు.)

**10.00 am(4)**

(అప్పటికే వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలుగజేశారు.)

జగన్మోహన్‌రెడ్డిగారికి మీద్వారా మరొక్కసారి విన్నవించుకొంటున్నాను. అగ్రిగోల్డ్ అనే ఇష్యూ చాలా బర్నింగ్ ఇష్యూ. అది తప్పనిసరిగా ఏదో ఒక format రూపంలో వారికి కొంత సమయం ఇవ్వవలసిన అవసరముంది. కానీ Question Hour ను పాడుచేసి, disturb చేయడంలో అధ్యక్షా, దీంట్లో ఒక కుట్ర ఉంది. నేను M/s Brandix Lanka Ltd, Short Notice Question అడిగాను. దాంట్లో ఇదివరకు పెద్ద కుంభకోణం జరిగింది, జులై, 2005వ సంవత్సరంలో 1000 ఎకరాలు రూ.25,000 లకు 25 సంవత్సరాలకు lease కు ఇచ్చారు. అది కాకుండా అప్పటి ప్రభుత్వం కొన్ని కోట్లాది రూపాయలు వాళ్లకి ఇచ్చారు.

(నినాదాలు కొనసాగింపు)

60,000 మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మూలాన వాళ్ల ప్రభుత్వం ఇచ్చింది. ఈ క్వశ్చన్‌ని పాడుచేయడానికే ఇటువంటి కార్యక్రమం చేస్తున్నారని మీద్వారా నేను తెలియజేసుకొంటున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారిని, ఏదైతే మాట ప్రకారం మనం ఇది వరకు బిఎసిలో డిస్కస్ చేసుకున్నామో, దానికి కట్టుబడి ఉండి, దయచేసి సహకరించవలసిందిగా మాట వెనక్కిపోకుండా, మనం పెట్టుకున్న నిబంధనకు వెనక్కి తగ్గకుండా చేయవలసిందిగా మేము కోరుతున్నాము. ఆవిధంగా చేస్తే, చాలా సమస్యలు ఉన్నాయి, మంచి క్వశ్చన్స్ ఉన్నాయి. ఆ క్వశ్చన్స్‌కు ప్రభుత్వం వైపు నుంచి కూడా సమాధానాలు చెప్పవలసిన అవసరం ఉంది. సమయం వృధా చేసి... Question Hour ను పాడుచేయటం ఏమాత్రం సమంజసం కాదు. మీద్వారా మరొక్కసారి వినయపూర్వకంగా నేను జగన్మోహన్‌రెడ్డిగారిని ప్రజల తరపున కోరుకొంటున్నాను. దయచేసి సహకరించవలసిందిగా, M/s Brandix Lanka Ltd కు సంబంధించి రేపో లేక ప్రత్యేకమైన సమయం కేటాయించి మాట్లాడేటట్లు తమరు చర్య తీసుకోవలసిందిగా కోరుకొంటున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

MR SPEAKER: Jaganmohan Reddy garu, I appeal to you.......

(నినాదాలు కొనసాగింపు)

అగ్రిగోల్డ్ ఇష్యూ మీద చర్చ చేపడదాం, but in an appropriate time and in an appropriate manner. సరైన పద్ధతిలో, సరైన టైంలో తీసుకుందాం. దయచేసి కూర్చోండి..

(నినాదాలు కొనసాగింపు)

No, It's not correct. Please... The House is adjourned for 10 minutes.

**(Then The House adjourned at 10.02 am for ten minutes)**

**11.10am(5)**

(స్వల్ప విరామానంతరం సభ గం.11.16 ని.లకు పునఃప్రారంభమైంది గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: All the questions are deemed to have been answered.

**L.A.Q. No.2388 (Starred)** **Notice given by**

Sri Gadikota Srikanth Reddy, M.L.A.,
Sri Korumutla Srinivasulu, M.L.A.,
Sri Ravu Venkata Sujay Krishna Ranga Rao, M.L.A.,
Sri Rajanna Dora Peedika, M.L.A.,
Sri Audimulapu Suresh, M.L.A.,

Will the Deputy Chief Minister (Revenue) be pleased to State:

**QUESTION**

a. whether there is any proposal with the Government to provide house sites to State Government Employees;

b. if so, the measures taken in this regard; and

c. the time by which State Government employees will be provided with house sites?

The Minister for Revenue (Sri K.E. Krishna Murthy).

**REVENUE (ASSIGNMENT-I) DEPARTMENT**

**ANSWER**

a) There is a provision to provide house sites to Government employees through Housing Co-operative Societies as per G.O.Ms. No.243 and 244 of Revenue Department.

b) A few proposals are received at district level. These are under consideration of Government.

c) Allotment of house sites to Government employees is a continuous process. Necessary action will be taken after examination of the proposals received after the Supreme Court gives clearance as the matter is pending there.

LAQ.No.2072(Starred)

Notice given by:
Sri Pendurthy Venkatesh, MLA

Will the Minister for TRANSPORT, ROADS & BUILDINGS be pleased to State:

(a) Whether there is any proposal to appoint engineers in engineering wings of various departments on the basis of value of work in the State? and

(b) If so, the details thereof?

**TRANSPORT, ROADS & BUILDINGS (SER) DEPARTMENT ANSWER**

(a) No sir, there is no such proposal to appoint engineers, on the basis of value of work in the State

(b) Does not arise

LAQ No.2304 (S)

Given notice by
Sri Muthumula Ashok Reddy,
MLA

Will the Minister for Health and Medical Education be pleased to state:

**Question**

a. The number of mandals in which PHCs have been constructed newly in Giddaluru Constituency, Prakasam District;

b. Whether they have been brought into the use of public; if not, the reasons there for; and

c. The time by which the PHCs for which new buildings have been constructed will be brought into the reach of public ?

The Minister for Health. (Sri Dr. Kamineni Srinivas).

HEALTH, MEDICAL AND FAMILY WELFARE (H2) DEPARTMENT

**Answer**

a. Two PHC buildings are constructed in Giddaluru Constituency, one in Sanjeevarao Peta (V) Giddaluru(M) and another in Komaravole(V&M).

b. PHC building at Sanjeevarao Peta is in usage for the last one and half year and the PHC building at Komaravole is in usage for the last two months.

c. Does not arise.

SESSION:07

L.A.Q No.2313 (Starred)

Given Notice by
Sri Bode Prasad, MLA

Will the Minister for Endowments be pleased to state:

**QUESTION**

(a) The areas decided to be developed on the occasion of Krishna Pushkarams;

(b) The estimated amount required for the works of Krishana Pushkarams; and

(c) The assistance being extended by the Central Government in connection with the Krishna Pushkarams?

**REVENUE (ENDTS.II) DEPARTMENT**

The Minister for **ANSWER** ENDOWMENTS. (Sri P. Manikyala Rao).

(a) Different places on both the banks of River Krishna covering three districts of Krishna, Guntur and Kurnool will be developed to provide facilities to pilgrims for the ensuing Krishna Pushkarams, 2016.

(b) It is tentatively estimated that an amount of Rs.1000 Crore is required for the works of Krishna Pushkarams, 2016.

(c ) Proposals are being submitted to Government of India along with Detailed Project Report for providing financial assistance.

LAQ No.2269 (S)

Given notice by
Sri Kotamreddy Sridhar Reddy, MLA

Will the Minister for Health and Medical Education be pleased to state:

**QUESTION**

a) the measures being taken by the Government for providing basic amenities and better medical services to the patients in the Government headquarters hospital in Nellore district; and

b) the details thereof?

The Minister for Health. (Sri Dr. Kamineni Srinivas).

HEALTH, MEDICAL & FAMILY WELFARE (A2) DEPARTMENT

**ANSWER**

a) The Government is taking to provide necessary basic amenities and better medical services to the patients

b) A statement is appended herewith

**LAQ No.2269(S)**

Statement to the Point No.(b) of LAQ No.2269(S), notice given by Sri Kotamreddy Sridhar Reddy, MLA

The ACSR Government Medical College, Nellore was sanctioned by the Government in the month of March, 2013 and MCI has given permission to start 150 UG seats in the month of August, 2014. The Government DSR District Hospital was converted into Teaching Hospital.

The construction of the Medical College building is completed in the month of October, 2015. The construction of Teaching Hospital is under progress. Construction of building for Boys and Girls hostel, Teaching staff & Non teaching staff quarters, Kitchen & dining hall completed. Chronic diseases block (TB & Skin), mechanized laundry, Nurses quarters construction is under progress. Parking sheds, Biomedical waste, fencing to girls and nursing college hostel and play ground - works to be grounded. Drinking water for college building premises - work in progress. Gas pipe line for MCH block, Major OTs, Minor OTs, Trauma, ICU, Burns ward – work completed. LED solar street lights for college and hospital premises – work in progress. Drinking water for patients in hospital and patient waiting sheds are available.

**SNQ No.151**

**Notice Given by:**
Sri Penmetsa Vishnu Kumar Raju, MLA.

/

LAQ No.2469 (Starred)

Notice Given by;
Sri Kadiri Babu Rao, MLA;

**Will the Minister for Transport, Roads and Buildings be pleased to state:**

a) whether it is a fact that the Government has proposed 4 lane road from Mydukuru to Singarayakonda via CS Puram, Pamuru, Kandukuru;

b) if so, the details; thereof; and,

c) the date by which the work is likely going to be started?

TRANSPORT, ROADS AND BUILDINGS (ROADS.IV) DEPARTMENT

The Minister for **ANSWER** Transport, Roads and Buildings.
(Sri S. Raghava Rao)

a) Ministry of Road Transport and Highways, Government of India accorded in principle declaration of Road "Mydukuru – Pamur- Singarayakonda" as new National Highway.

b) and c) The Detailed Project Report for the road is under preparation.

/

a) Yes Sir.

b) Yes Sir.

c) The total number of employment on the rolls are 18,000.

d) M/s Brandix India Apparel City are implementing the minimum wages to the existing employees as per rules.

**Starred Question No. 2419.** **Given Notice by:**

Sri Pasim Sunil Kumar,
MLA

Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

**QUESTION**

(a) whether it is a fact that the land lords have encroached Government lands and C.J.F.S lands in several areas of Gudur Constituency; if so, whether the Government will conduct an enquiry into the same and take suitable action in this regard;

(b) whether it is a fact that tanks have also been encroached in several villages in the said Constituency and at some places companies have been opened; and

(c) whether it is also a fact that the revenue department has not taken any action against them; whether an enquiry will be conducted into the same?

The Minister for Revenue. (Sri K.E. Krishna Murthy).

**ANSWER**

(a) Recently a complaint is received in the matter Sir. Government is getting it enquired.

(b) Such cases are not reported Sir.

(c) A detailed report on the complaint has been called from the District Collector, SPSR Nellore vide Government Memo dated 21.3.2016. Government will take necessary action after the receipt of the report.

LAQ No:2258(Starred)

Notice given by:
Sri. Vegulla Jogeswara Rao, MLA

**Will the Minister for TRANSPORT, ROADS & BUILDINGS be pleased to State QUESTION:**

(a) whether it has been brought to the notice of the Government that public are experiencing hardships due to severe traffic jam at Railway crossing near Kesavaram village in Mandapeta Constituency;

(b) whether there is any proposal with the Government to construct ROB at the said crossing; and

(c) if so, the time by which it will be constructed; the details thereof?

**TRANSPORT, ROADS AND BUILDINGS (ROADS.II) DEPARTMENT**

The Minister for **ANSWER** Transport, Roads & Buildings.
(Sri S.Raghava Rao.)

(a) Yes Sir.

(b) Yes Sir. The proposals for construction of ROB in lieu of L.C.No.407 at Kesavaram at Railway Km.593/23-25 of Vijayawada – Visakhapatnam section and at Km.50/2 of Kakinada – Rajahmundry road in East Godavari District, is approved in Railway Works Programme 2015-16 for Rs.51.24 Crores under cost sharing with Railways, with State Government share of Rs.30.47 crores and Railway Share as 20.77 crores.

(c) Joint inspection with Railways and detailed alignment survey is completed. Alignment in consultation with Railways is under finalization. The work can be taken up during 2016-17 and the same can be completed by the end of 2019.

LAQ.No.2325(Starred)

Given Notice by
Sri Chintala Ramachandra Reddy, MLA.
Dr. Peddireddigari Ramachandra Reddy, MLA.

**Will the Minister for Human Resources Development be pleased to state:**

**QUESTION**

a) Whether it is a fact that the Government has decided to cover the students of Government Junior Colleges also under Mid-day meals Scheme;

b) The time from which they will be covered under the said scheme;

c) Whether it is a fact that 2.20 lakhs persons will be benefitted under the said scheme; and

d) Whether the Government has allocated funds to implement the said scheme?

The Minister for Human Resources Development.
(Sri Ganta Srinivasa Rao)

**SCHOOL EDUCATION(IE)DEPARTMENT**

**ANSWER**

a & b) The proposal is under examination.

c) Yes sir.

d) Does not arise.

L.A.Q No. 2076 (Starred) Given Notice by

Sri Prabhakar Chowdary V, MLA

Will the Minister for Endowments be pleased to state:

**QUESTION**

(a) the district wise details of the very poor who setup permanent residence on the lands of Endowments department in the State;

(b) whether there is any proposal under consideration of the Government to regularize the said lands; and

(c) if so, the steps being taken by the Government in this regard?

The Minister for ~~REVENUE (ENDTS.II) DEPARTMENT~~ Endowments.

**ANSWER** (Sri P. Manikyala Rao).

a) Sir, the district wise details of encroachments of lands belonging to charitable and religious institutions is as follows:

| Sl.No. | District | Extent Acre -Cents |
|---|---|---|
| 1 | Srikakulam | 2821.56 |
| 2 | Vizianagaram | 3169.05 |
| 3 | Visakhapatnam | 459.44 |
| 4 | East Godavari | 281.97 ½ + 21,152.38 Sq.Yds |
| 5 | West Godavari | 230.14 |
| 6 | Krishna | 6951.89 |
| 7 | Guntur | 229249 |
| 8 | Prakasam | 152.55 |
| 9 | Nellore | 1436.51 |
| 10 | Kurnool | 209.55 |
| 11 | Kadapa | 706.98 |
| 12 | Ananthapuramu | 246.28 |
| 13 | Chittoor | 1709.09 |
| | TOTAL | **20667.50 ½** (+) 21, 152.38 sq. yds. |

No survey on financial status of encroachers is conducted.

-2-

b) Government have decided to regularise the encroachments with 12149 structures raised in Simhachalam Devasthanam lands subject to clearance from Hon'ble High Court.

c) An affidavit has been filed by the Government seeking permission before the High Court in respect of above Simhachalam Devasthanam lands.

(ఆ సందర్భంలో సార్, సార్ అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు ఒక్కొక్కరుగా వెల్‌లోనికి రాసాగారు)

**ANNOUNCEMENT**

"I am to announce to the House that the British Dy.High Commission, in Colloboration with M/s. ATHENA INFONOMICS IS launching a website on connectivity the Dots Programme in Tea-Break to day in the Committee Room of Assembly Buildings.

All the Members are requested to attend the Programme."

(వెల్‌లోనికి వచ్చిన వైఎస్సార్ సీపీ సభ్యులు అగ్రిగోల్డ్ మీద చర్చను చేపట్టండి సార్ అంటూ గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్‌: (వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులనుద్దేశిస్తూ) అగ్రిగోల్డ్ అంశం మీద డిస్కస్ చేయాలా, వద్దా?

(వెల్‌లోవున్న వైఎస్సార్ సీపీ సభ్యులు చేయాలి సార్ అని సమాధానమిచ్చారు)

మిస్టర్ స్పీకర్ : (వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులనుద్దేశిస్తూ) డిస్కస్ చేయాలంటే టైమ్ ప్రకారం వస్తుంది. మీరు ప్రాపర్ ఫామ్‌లో రండి. చర్చకు అవకాశమొస్తుంది. We are interested in Agrigold, everybody is interested in Agrigold. మీరు డిస్కస్ చేయాలంటే ప్రాపర్ ఫామ్‌లో రండి.., ఇద్దాం.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు సార్, సార్ అంటూండడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

మిస్టర్ స్పీకర్ : బుచ్చయ్య చౌదరి గారూ...

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, తమ ద్వారా నేను ప్రతిపక్షం వారిని కోరేదొక్కటే, ఇవాళ ఏదైతే అగ్రిగోల్డ్‌కు సంబంధించి వాయిదా తీర్మానం ఇచ్చారో, దానిమీద బాధితుల పక్షాన డిబేట్ జరగాలని మేమూ interesting గానే ఉన్నాం. అయితే, మొత్తం stall చేసి...

(ఆ సందర్భంలో వెల్‌లోనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు కొందరు 'రోల్డ్‌గోల్డ్ –అగ్రిగోల్డ్' అంటూ నినాదాలు చేయనారంభించగా, మరి కొందరు సభ్యులు '45 లక్షల మంది బాధితులున్నారు సార్' అంటుండడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

Business Advisory Committee తీసుకున్న నిర్ణయానికి విరుద్ధంగా సభను ఈ విధంగా stall చేయడం మాత్రం అన్యాయం. అగ్రిగోల్డ్ సంస్థ ఆనాడు వైఎస్సార్ నాయకత్వంలో ఉన్నప్పుడే బలపడింది. దానిమీద కోర్టు పరిధిలో కూడా చర్యలు తీసుకుంటున్నారు. దాన్ని కేవలం రాజకీయ దురుద్దేశాలతో ఈ విధంగా stall చేయడం చాలా దురదృష్టకరం.

(ఆ సందర్భంలో వెల్‌నందున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు 'అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేయనారంభించారు)

నేను క్లియర్‌గా చెప్తున్నాను. Business నడవనీయండి. మీరు ఇచ్చినట్లుగా, రేపు వాయిదా తీర్మానం అనుమతిస్తామన్నారు. రేపు మాట్లాడండి. ఇవాళ వెనకబడ్డ ప్రాంతాలు, ముఖ్యంగా కరవుతోటి ఉన్న ప్రాంతాల్లో సహాయక చర్యలు తీసుకోవలసిన అవసరముంది. దానిమీద important discussion జరుగుతూ ఉంటే, దాన్ని stall చేస్తూ ఉన్నారు. వాళ్లు (ప్రతిపక్షం) కేవలం వాళ్ళ రాజకీయ స్వార్థ అవసరాల కోసం అసెంబ్లీని stall చేయడం దురదృష్టకరం.

(వెల్‌నందున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు కొందరు 'అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి' అంటూ నినాదాలు చేస్తుండగా, మరికొందరు ప్రతిపక్ష సభ్యులు 'అగ్రిగోల్డ్ కుంభకోణంపై న్యాయ విచారణ చేయాలి' అంటూ నినాదాలు చేయసాగారు)

మేము ఒక్కటే చెప్తున్నాం, ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు సిద్ధంగా ఉన్నారు. కానీ, దాన్ని సద్వినియోగం చేసుకోవడంలో మీరు failure అవుతున్నారు. ఎందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవడం లేదోమరి. ఇవాళ

business అంతా కూడా రద్దు చేసేలాగా కార్యక్రమాలతో ముందుకు సాగుతూ ఉన్నారు. ఇవాళ ఏదో ఒక రకంగా సభ వాయిదా పడాలనీ, business జరగకుండా చూడాలనే ఆలోచనతో పోతున్నారు. ముఖ్యంగా important Question Hour పోతోంది.

(వెల్‌నందున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు కొందరు నినాదాలు కొనసాగిస్తూ, 'మధ్యతరగతి ప్రజలు చాలా మంది ఉన్నారు', 'మాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి సార్', '45 లక్షల మంది బాధితులున్నారు సార్' అంటూ మరి కొందరు గౌరవ సభాపతితో మాట్లాడసాగారు)

మేము మొదట్నించి చెప్తున్నాం. చట్టసభ యొక్క ప్రాథమిక హక్కు Question Hour. Question Hour ని స్టాల్ చేయడం దురదృష్టకరం. అందుకని Question Hour ని నడిపించడంలో ప్రతిపక్షంవారు చేసే అడ్డంకులను అధిగమించేందుకు తగిన కార్యాచరణ తీసుకోమని కూడా మీద్వారా నేను సభను కోరడం జరుగుతూ ఉంది.

**11.20 AM(6)**

మేము ఒకటే చెబుతున్నాం, ఇది అగ్రిగోల్డ్ పేరుతో ఆడుతున్న కపట నాటకం. దోపిడీదారులను, దొంగలను ఆ పార్టీలోనే (ప్రతిపక్ష పార్టీని ఉద్దేశించి) పెట్టుకొని, దోచేసిన వాళ్ల మద్ధతుతో ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నాన్ని మేము ఖండిస్తున్నాం. ప్రభుత్వం సిద్ధంగా ఉంది, బాధితుల పక్షాన మేము వారికి సహాయం చేయాలన్న ఆలోచనతో మేము ఉన్నాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

డిపాజిట్‌దార్లు కావచ్చు, ఏజెంట్లు కావచ్చు వారికి తగిన న్యాయం చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చారు. మేమందరం కూడా ఆ కార్యక్రమంలోనే ఉన్నాం. డిబేట్‌కు మేము సిద్ధంగా ఉన్నాం.

(అంతరాయం కొనసాగింపు)

దయచేసి వారిని (ప్రతిపక్షంను ఉద్దేశించి) సహకరించమనండి లేదా తగిన చర్యలు తీసుకొని ఈ సభను సజావుగా నిర్వర్తించమని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

( పోడియంవద్దవున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి', 'అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి' అని పెద్ద ఎత్తున నినాదాలు చేయసాగారు)

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఈ సభలో నిరంతరం business జరగకుండా అడ్డుపడుతున్న పరిస్థితిని ప్రజలు గమనిస్తున్నారు. దొంగలుపడిన ఆరు నెలలకు ఏదో హడావిడి చేస్తున్నట్లుగా, ఎప్పుడో జరిగిన అగ్రిగోల్డ్ మీద, ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్న పరిస్థితులలో, దానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటున్న ఈ పరిస్థితులలో వీళ్లు (ప్రతిపక్షంను ఉద్దేశించి) ఇవాళ ఏదో అగ్రిగోల్డ్ బాధితులపై కపటప్రేమ చూపించినట్లు జగన్మోహన్ రెడ్డి గారు గానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు గానీ మాట్లాడటం భావ్యం కాదు.

(వెల్‌లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సార్, సార్ అని పెద్దపెట్టున అరుస్తూ సభను హోరెత్తించారు)

ప్రభుత్వం తప్పనిసరిగా అన్ని రకాలుగా దీనిపై చర్చించడానికి సిద్ధంగా ఉంది. ఇంతకుముందే నిందితులపై చర్యలు తీసుకున్నాం. ఈ విషయం హైకోర్టు పర్యవేక్షణలో ఉంది. పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతుండగా బాధితులకు న్యాయం జరిగే ఈ సమయంలో వీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) ఇలా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదు.

(అంతరాయం)

ప్రతిపక్షం వారిని మేము మరీ మరీ కోరుతున్నాం. జగన్మోహన్‌రెడ్డిగారు ఏ ఫార్మట్‌లో రావాలో ఆ విధంగా రావాలి. మీరు ఉదయాన్నే చెప్పారు అధ్యక్షా, మొదట క్వశ్చన్ అవర్, తరువాత జీరో అవర్, దాని తరువాత అగ్రిగోల్డ్ ఇష్యూని టేకప్ చేస్తామని చెప్పినా వీళ్లు (ప్రతిపక్షంను ఉద్దేశించి) అగ్రిగోల్డ్ ఇష్యూ మీద చిత్తశుద్ధితో లేరు కాబట్టే సభను ఈరోజు స్టాల్ చేయడానికి చూస్తున్నారు. సభను అడ్డుకుంటున్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఇవాళ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లో నిల్చొన్నారు. ఏ రూల్ ప్రకారం వెల్‌లో నిల్చొన్నారో చెప్పాల్సిన బాధ్యత కూడా జగన్మోహన్ రెడ్డి గారిపై, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులపై కూడా ఉంది అధ్యక్షా.

(వెల్‌లో, పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు'అగ్రిగోల్డ్ కుంభకోణంపై న్యాయ విచారణ చేయాలి' అని పెద్దపెట్టున నినాదాలు చేస్తూ సభను హోరెత్తించారు)

సభను ఆర్డర్‌లో పెట్టడానికి గానీ, సభను అడ్డుకుంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులపై గానీ కఠినమైన చర్యలు తీసుకొంటే గానీ సభ సజావుగా జరిగే పరిస్థితిలో ఉండదు అధ్యక్షా. క్వశ్చన్ అవర్‌ను నాశనం చేశారు, మొన్న శాసనసభ సమావేశాల్ని ఇబ్బంది పెట్టారు. ఈ శాసనసభలో చాలామంది సభ్యులు అనేకమైన సమస్యల్ని, ప్రజా సమస్యలను గానీ, రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని గానీ అనేక రకాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి ఐదు కోట్ల మంది ప్రజలకు మేలు చేయాలని, ఒక్క నిమిషాన్ని కూడా వృథా చేయకుండా ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, సభా సమయాన్ని వారి శాసన సభ్యురాలు శ్రీమతి రోజాగారి గురించి నాలుగు రోజులు వృథా చేశారు. అలాగే అవిశ్వాస తీర్మానమని సభా సమయాన్ని వృథా చేశారు. అనేక రకాలుగా ప్రతిరోజూ ఇదే కార్యక్రమం చేస్తుంటే మంచి పద్ధతి కాదు.

(అంతరాయం కొనసాగింపు)

స్పెసిఫిక్ ఫార్మట్‌లో వారిని (ప్రతిపక్షంను ఉద్దేశించి) రమ్మనండి అధ్యక్షా. చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. అగ్రిగోల్డ్ ఆఖరి బాధితుడికి న్యాయం చేసేవరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఆఖరికి బినామీ భూములు కూడా attachment చేసే పరిస్థితులలో హైకోర్టు దర్యాప్తులో ఉన్న అంశాన్ని తీసుకొచ్చి ఈ సభలో మాట్లాడటం మంచిది కాదు అధ్యక్షా. వారిని వారి వారి సీట్లలో కూర్చోమనండి, వెనక్కు వెళ్లమనండి, సీట్లలో కూర్చున్న తరవాత మాట్లాడమనండి. పద్ధతి ప్రకారం ఈ సభ నియమాలు గానీ, సభ గౌరవాన్ని గానీ, సభ హుందాతనాన్ని గానీ కాపాడాల్సిన బాధ్యత ప్రతిపక్ష నాయకుడికి, వారి సభ్యులకు కూడా ఉంది.

వీళ్లు (ప్రతిపక్షంను ఉద్దేశించి) అగ్రిగోల్డ్ బాధితులపై కపట ప్రేమ చూపిస్తున్నారు. వీరిది కపట ప్రేమ అధ్యక్షా. ప్రభుత్వం 2015 జనవరి నెలలో వారిపై కేసులు పెట్టి విచారించింది. అగ్రిగోల్డ్ చైర్మన్ గానీ, ఎండీ గానీ ఇవాళ జైలులో ఉన్నారు. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్న తరువాత, ప్రభుత్వం చిత్తశుద్ధితో దర్యాప్తు చేస్తుంది. కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని రేపో మాపో వేలం వేయబోతున్నారు. ఈ విధంగా చేస్తున్నప్పుడు, ఈరోజు సభలో అగ్రిగోల్డ్ బాధితులపై సడన్‌గా ప్రేమ పుట్టుకొచ్చింది. ఇది కరెక్ట్ కాదు అధ్యక్షా. వారిని (ప్రతిపక్షంను ఉద్దేశించి) వెనక్కు వెళ్లమనండి అధ్యక్షా. లేకుంటే శాసనసభ రూల్స్ ప్రకారం, సభ గౌరవాన్ని కాపాడేవిధంగా వారిపై చర్య తీసుకోమని ఈ సందర్భంగా మీ ద్వారా కోరుతున్నాను.

(వెల్‌లో, పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'మధ్యతరగతి ప్రజలు చాలా మంది ఉన్నారు', '45 లక్షల మంది బాధితులున్నారు సార్' అన్నారు)

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం): అధ్యక్షా, ఈరోజు ఈ సభలో జరిగే విధానం చూస్తుంటే చాలా దారుణంగా ఉంది. ఎందుకంటే ప్రతిపక్షం వాళ్లకి ప్రజల సమస్యల గురించి మాట్లాడే పరిస్థితి లేదు, ప్రతిపక్షం వాళ్లకి కావలసింది ప్రజల సమస్యలు కాదు. వీళ్లు ఏంటంటే, వాళ్ల ఉనికిని కాపాడుకోవడం కోసం, ప్రతిపక్షం పార్టీమీద అసంతృప్తితో గాని, వీళ్ల విధానాల మీద గాని, ప్రజా వ్యతిరేక విధానాల మీద గాని, అసంతృప్తితో వెళ్లిపోతున్న ఎమ్మెల్యేలను కాపాడుకోవటం కోసం చేస్తున్న కార్యక్రమాలు గానీ, నిజంగా ప్రజా సమస్యలు గురించి మాట్లాడటం కోసం కాదు. ఈ రాష్ట్రంలో చాలా సమస్యలున్నాయి. వేసవికాలం రాబోతుంది, త్రాగునీటికి సంబంధించిన సమస్యలున్నాయి, పేదలకు సంబంధించిన విషయాలున్నాయి. అనేక సమస్యలుంటే, అగ్రిగోల్డ్ అని అంటున్నారు. ఈ అగ్రిగోల్డ్‌కు సంబంధించి ప్రతిపక్షం వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే మాట్లాడదాం చెప్పండి, మీకు ఏం కావాలో చెప్పండి. ఏవిధంగా అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలో ప్రభుత్వం చెప్తుంది. ఇప్పటికే ప్రభుత్వపరంగా అనేక చర్యలు తీసుకోవాలని చూస్తుంది. కోర్టు ఆర్డరు ఇచ్చిందని చెబుతున్నారు. ఇదే కోర్టులో సాక్షి పేపర్‌లో ఉన్న అందరి ఉద్యోగులకు జీతాలు కోర్టుకు వెళితే గాని వచ్చే పరిస్థితి లేదు. ఈ విధానం మంచిది కాదు. ప్రతిపక్షం వాళ్లు ఎంతసేపూ వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నం. ఈరోజు చంద్రబాబునాయుడుగారు అగ్రిగోల్డ్ విషయంలో గాని, విజయవాడలో కాల్‌మనీ విషయంలో గాని, ఈ రాష్ట్రంలో ఉన్న అనేకమంది పేదవారికి సంబంధించిన సమస్యల గురించి ప్రతిపక్షానికంటే ముందుగానే పాలకపక్షం నుంచి సమాచారం తెప్పించుకొని ప్రజలకు ఏవిధంగా న్యాయం చేయాలనే దానిగురించి ప్రత్యేకమైన కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకుంటే, ప్రతిపక్షం వాళ్ల ఎమ్మెల్యేలు పారిపోతుంటే వాళ్లని కాపాడుకోవటం కోసం చేస్తున్న కార్యక్రమం. దయచేసి ఈ విధానం మంచిది కాదు. ఇదే విధానం ఇంకా కొనసాగిస్తే, కనీసం ప్రతిపక్ష పార్టీ హోదా కూడా దక్కే పరిస్థితి లేదు. దయచేసి ఈ విధానం మార్చుకోవాలని మీద్వారా సభ్యులందరికీ మనవి చేస్తూ, ఈ రాష్ట్రంలో ఉన్న ఎటువంటి సమస్యలనైనా పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఆవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా పనిచేస్తున్నారన్న విషయాన్ని మీద్వారా ప్రతిపక్షం వాళ్లకి మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

(ఈ సందర్భంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ కాలువ శ్రీనివాసులుగారు తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః (వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ప్లీజ్, దయచేసి కూర్చోండి. కాలువ శ్రీనివాసులుగారు మాట్లాడండి.

శ్రీ కాలువ శ్రీనివాసులుః అధ్యక్షా, అగ్రిగోల్డ్ బాధితులకు సంబంధించిన సమస్య మీద చర్చ వైఎస్సార్‌సీపీఎల్‌పి కోరుకొంటుంది. తప్పకుండా చర్చించే అవకాశం తమరు కల్పించండి. ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 1995వ సంవత్సరంలో ప్రారంభమయిన అగ్రిగోల్డ్ సంస్థ 2004వ సంవత్సరం వరకు చేసిన వ్యాపారం రూ.100 కోట్లు అయితే, గడిచిన 10 సంవత్సరాల కాలంలో, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దల అండదండలతో వేల కోట్ల రూపాయలు, మరి వ్యాపార లావాదేవీలు సాగించి, వేలాది మంది ఖాతాదారులకు ఇబ్బందులు కల్పించిన నేపథ్యంలోనే చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వమే దానిని ఒక దశకు తీసుకొచ్చి, ఈరోజు బాధితులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తోంది. తప్పకుండా దీనిమీద ఈ సభలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

కాబట్టి, అధ్యక్షుల వారు ఎప్పుడు, ఈరోజే తీసుకుందామంటే సాయంత్రం తమరు సమయం నిర్ణయం చేయండి. దానిమీదనే చర్చిద్దాం. అనవసరంగా సభా కార్యకలాపాలను స్థంభింపజేసి, విలువైన శాసనసభా సమయాన్ని వృథా చేయొద్దండి. మీరు చర్చ ఎప్పుడు కావాలంటే అప్పుడు చేపట్టడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని మీద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

**11.30AM(7)**

(నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. జగన్మోహన్‌రెడ్డిగారూ... నోనో.. I will answer.

(నినాదాల కొనసాగింపు)

ప్లీజ్ దయచేసి కూర్చోండి. ఈరోజే మీరు అగ్రిగోల్డ్ ఇష్యూ మాట్లాడాలి అని అంటున్నారు. గవర్నమెంటు కూడా ఈ సబ్జెక్టు సాయంత్రం తీసుకుందామని చెప్పింది. So lunch తరువాత will take it up. దయచేసి కూర్చోండి.

(ఇప్పుడు ఇవ్వండి సార్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

ఇంత మొండి వాదన మీకు పనికి రాదు. ఈరోజు చర్చకు తీసుకోవడానికి ప్రభుత్వం కూడా ముందుకు వచ్చింది.

(మైకు ఇవ్వండి సార్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

(శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మైకు కనెక్ట్ చేయగా, వారి సభ్యులు వారి స్థానాలలోకి వెళ్లి కూర్చున్నారు)

Yes. Please do not go into the subject. Your issue of Agri-Gold, everybody is interested. Even the Government is more interested. They said the issue will be taken up today after lunch. What more you want?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఈరోజే అగ్రిగోల్డ్‌కి సంబంధించి చర్చకు accept చేస్తున్నారు కాబట్టి we will cooperate.

(అధికారపక్షసభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: Now Question Hour including Short notice questions are deemed to have been answered.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

SEVENTH SESSION OF THE 14TH LEGISLATIVE ASSEMBLY

SHORT NOTICE QUESTIONS FOR 28-3-2016

1) 130 - A

**"Brandix India Apparel City at Atchutapuram"**

SHORT NOTICE QUESTION No.151 — Sri Penmetsa Vishnu Kumar Raju

Will the Chief Minister be pleased to state:

a) whether the Government is aware of the fact that the APIIC has allotted 1000 Acres of land at the rate of Rs.1/- per acre on lease basis for a period of 25 years to M/s Brandix India Apparel City at Atchutapuram & Rambilli Mandals of Visakhapatnam;

b) whether the Government is also aware of the fact that the Government of Andhra Pradesh has entered into a Memorandum of Understanding (MOU) with M/s Brandix Lanka Ltd., on 02-07-2005 for replication and creation of employment to 60000 people within 4 years;

c) the total number of persons employed till now; and

d) whether the Government is aware of the fact that the M/s Brandix India Apparel City is not implementing the minimum wages to the existing employees?

2) 130 - B

**"Abolition of Tax on Pulses"**

SHORT NOTICE QUESTION No.153 — Sri S.V.Mohan Reddy

Will the Minister for Finance be pleased to state:

a) Whether it is a fact that tax is being imposed and collected on pulses in the State;

b) If so, whether the Government has noticed that the Ryoths are experiencing hardships to pay the said tax; and

c) Whether there is any proposal with the Government to abolish tax on pulses?

HYDERABAD,
Dt.26-3-2016.

K.SATYANARAYANA RAO,
SECRETARY TO STATE LEGISLATUE (I/C)

130-A

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

7వ సమావేశం

ప్రశ్న నెం.151

శ్రీ పెన్మెత్స విష్ణుకుమార్ రాజు,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) విశాఖపట్నంలోని అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో మెస్సర్స్ బ్రాండిక్స్ ఇండియా అప్పారెల్ సిటీకి (25) సంవత్సరాల కాలంపాటు కౌలు ప్రాతిపదికపై ఎకరాకు రూ.1/- ధర చొప్పున 1000 ఎకరాల భూమిని ఎపిఐఐసి కేటాయించిందన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ;

బి) ఏర్పాటు చేసి, 4 సంవత్సరాలలో 60,000 మందికి ఉపాధి కల్పించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెస్సర్స్ బ్రాండిక్స్ లంకా లిమిటెడుతో 02.07.2005వ తేదీన అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయు) కుదుర్చుకుందన్న విషయం కూడా ప్రభుత్వానికి తెలుసా ;

సి) ఇప్పటి వరకు మొత్తం ఎంత మంది వ్యక్తులకు ఉపాధి కల్పించడమయింది.

డి) మెస్సర్స్ బ్రాండిక్స్ ఇండియా అప్పారెల్ సిటీ ప్రస్తుతమున్న ఉద్యోగులకు కనీస వేతనాలను అమలు చేయడం లేదన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ?

<u>సమాధానం</u>

ఎ) అవునండీ.

బి) అవునండీ.

సి) జాబితాల ఆధారంగా ఉపాధి పొందిన వారి మొత్తం సంఖ్య 18,000 లుగా ఉన్నది.

డి) నియమావళి ప్రకారం మెస్సర్స్ బ్రాండిక్స్ ఇండియా అప్పారెల్ సిటీ ప్రస్తుతమున్న ఉద్యోగులకు కనీస వేతనాలను అమలు చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
7వ సమావేశం

130-B

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.153

శ్రీ ఎస్.వి. మోహన్ రెడ్డి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో పప్పు దాన్యాలపై పన్ను విధించి, వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా ;

బి) అయితే, సదరు పన్నును చెల్లించడానికి రైతులు కష్టాలను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వం గుర్తించిందా ;

సి) పప్పు ధాన్యాలపై పన్నును రద్దు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

సమాధానం

ఎ) అవునండీ. 2005, ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టంలోని IVవ అనుసూచిలోని 82వ నమోదు క్రింద, పప్పు ధాన్యాలపై 5 శాతం చొప్పున పన్ను విధించడమవుతుంది.

బి) లేదండీ. పన్ను చెల్లింపు నుండి రైతులను మినహాయించడమయింది.

సి) లేదండీ.

The item listed under Rule 344 and also the issue on Agri-Gold will be taken after lunch. Now let us take up the Demands for Grants.

**DEMANDS FOR GRANTS:**

SRI K.ATCHANNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS, SKILL DEVELOPMENT AND ENTREPRENEURSHIP: (on behalf of the Hon'ble Chief Minister) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.227,73,55,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs.975,77,20,000/- under Demand No.XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs.1,43,01,000/- under Demand No.XL(40) – Public Enterprises."

SRI K.ATCHANNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS, SKILL DEVELOPMENT AND ENTREPRENEURSHIP: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.398,00,57,000/- under Demand No.XX (20) – Labour and Employment."

SRI P.MANIKYALA RAO, MINISTER FOR ENDOWMENTS: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.130,13,33,000/- under Demand No.XXVI (26) – Administration of Religious Endowments."

SRI B.GOPALAKRISHNA REDDY, MINISTER FOR ENVIRONMENT AND FORESTS, SCIENCE AND TECHNOLOGY AND COOPERATION : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.357,26,38,000/- under Demand No.XXIX (29) – Forest, Science, Technology and Environment.

SRI K.ATCHANNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS, SKILL DEVELOPMENT AND ENTREPRENEURSHIP: (on behalf of the Minister for Information Technology) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.360,21,61,000/- under Demand No.XXXIX (39) – Information Technology and Communications."

MR. SPEAKER : Demands are moved.

Cut motions from 137–155 are deemed to have been moved.

**(Ref. Annexure 1)**

MR. SPEAKER : Now, presentation of Supplementary Estimates

SRI YANAMALA RAMAKRISHNUDU: I beg to present the Supplementary Estimates of Expenditure for the year 2015-2016.

MR.SPEAKER: Supplementary Estimates of Expenditure for the year 2015-2016 presented.

Now, let us take up the Condolence Motion.

## సంతాప తీర్మానాలు

"ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పూసపాటి ఆనంద గజపతిరాజుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ పూసపాటి ఆనంద గజపతిరాజుగారు 1983-84 కాలంలో విశాఖపట్నం జిల్లా, భీముని పట్నం శాసనసభ నియోజకవర్గంనుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు శ్రీ ఎన్టీరామారావుగారి మంత్రివర్గంలో విద్యాశాఖమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. వీరు 1984 మరియు 1991 సంవత్సరాలలో లోక్‌సభ సభ్యులుగా పనిచేశారు. వీరు 1984-85 కాలంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2016వ సంవత్సరము మార్చి 26వ తేదీన మరణించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి మృతికి సంతాపంగా కొద్దిసేపు మౌనం పాటిద్దాం."

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.)

Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

**PAPERS LAID ON THE TABLE**

"A copy of Notifications issued in GOMS No.23 Tribal Welfare (TSP) Department dated 28th April, 2015 as required under Section 27 (3) of the Andhra Pradesh Scheduled Caste Sub-plan and Tribal Sub-plan (Planning, Allocation and Utilization of Financial Resources) Act, 2012 (Act No.1 of 2013)."

Now, Zero Hour. Few mentions, Vishnu Kumar Raju Garu.

**జీరో అవర్**

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజుః అధ్యక్షా, షార్ట్ టర్మ్ క్వశ్చన్ కింద ఎంతో కష్టపడితేనే కానీ ఒక్క క్వశ్చన్ కూడా రాలేదు. ఇప్పటికి వచ్చింది. దయచేసి జీరో అవర్‌లో కూడా రెండు నిమిషాలు టైమ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం. ఇందాక గంటన్నర, రెండు గంటలు టైమ్ వేస్ట్ చెయ్యడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్ జీరో అవర్‌లా ఉండాలి రాజు గారూ..

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజుః బ్రాండిక్స్ అనే కంపెనీకి జులై, 2005వ సంవత్సరంలో ఒక SPV(Special Purpose Vehicle) కింద అపాయింట్ చేసి 76శాతం వాళ్లు పెట్టుకోవడం, ప్రభుత్వం 24శాతం ఇవ్వడం జరిగింది. దాంట్లో 1000ఎకరాలు ఒక రూపాయి చొప్పున 25సంవత్సరాలకి రూ.25,000కి ఇవ్వడం జరిగింది. 60వేలమందికి ఎంప్లాయిమెంట్ ఇస్తామని చెప్పారు. మోసపూరితమైన మాటలతో, ఈ బ్రాండిక్స్ కంపెనీ చాలా దౌర్భాగ్యకరమైన పరిస్థితిలో ఆనాటి ప్రభుత్వాన్ని మోసం చేసి, ఇప్పటికీ కూడా 60వేల ఉద్యోగాలు ఇవ్వడం మానేసి, కేవలం 18వేల ఉద్యోగాలే ఇవ్వడం జరిగింది. దానిమీద ప్రభుత్వం సమాధానం చెప్పవలసి ఉంది. ఆనాటి ప్రభుత్వం రూ.227కోట్లకి 2005లో వాళ్లకి రెడ్‌కార్పెట్ వెల్‌కమ్ చేసేదానికి ఇచ్చింది. అయినప్పటికీ కూడా వాళ్లు ఏమాత్రం ఉద్యోగాలు ఇవ్వకుండా కేవలం 18వేల ఉద్యోగాలు ఇచ్చారు. మీ ద్వారా సభని కోరుతున్నాం. 700ఎకరాలు ప్రభుత్వం వెనక్కి తీసుకోవలసిన అవసరం ఉంది. రూపాయికి ఇచ్చిన ల్యాండ్‌ని వాళ్లు రూ36లక్షలు, 47లక్షలకి కూడా మళ్లీ సబ్‌లీజ్‌కి ఇస్తున్నారు. ఇది ఎంత దౌర్భాగ్యం. చాలా ఘోరమైన పనులు జరుగుతున్నాయి. అట్లాగే లేబర్ కూడా వాళ్లకి 18వేల మందికి ఎంప్లాయిమెంట్

వచ్చిందని చెప్పి చాలా సంతోషపడినప్పటికీ వాళ్లకి ఇచ్చే వేతనాలు మాత్రం 2011లో పెట్టిన వేతనాలు. రూ.4500 నుంచి 5000 దాటి వాళ్లకి జీతం కూడా రావడం లేదు. ఇంత దౌర్భాగ్యకరమైన పరిస్థితి ఉన్నప్పుడు 700ఎకరాలు కూడా ప్రభుత్వం వాళ్ల దగ్గరి నుంచి తీసుకుని వేరే డెవలపర్‌కి ఇచ్చి, అట్లాగే మినిమమ్ వేతనాలు పెంచి, 2011లో ఉన్న జీవో ప్రకారం ఉన్న వేతనాలను పెంచి వాళ్లకి కనీసం యాక్చ్యువల్ జెన్యూన్ వేజెస్ ఫిక్స్ చెయ్యవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్: ఓ.కె. మినిష్టర్ గారు.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉంది. గౌరవసభ్యులు విష్ణుకుమార్‌రాజుగారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాం. తప్పనిసరిగా, మీరు చెప్పిన విషయాలన్నీ ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయి. తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్: వాయిదా తీర్మానం గురించి అగ్రిగోల్డ్ బాధితులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై సభలో చర్చించడం గురించి శ్రీ పి.అనిల్‌కుమార్ మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది. దీనిని ప్రభుత్వం ఈరోజు సాయంత్రం తీసుకోవాలి కాబట్టి this has no relevance.

**11.40am(8)**

మిస్టర్ స్పీకర్: మాధవ నాయుడు గారూ.

శ్రీ బండారు మాధవ నాయుడు (నర్సాపురం): అధ్యక్షా, మా నర్సాపురం నియోజకవర్గంలో యనమదురు డ్రైన్, అటు భీమవరం మీదుగా మా నర్సాపురంలో కొల్తూరు మండలంలో ఉన్న సముద్రంలో కలుస్తుంది. పూర్వం దాంట్లో ఉన్న వాటర్ చాలా ప్యూర్‌గా ప్రజలందరూ, రైతులు, మత్స్యకారులు ఉపయోగించుకునే విధంగా ఆ డ్రైన్ ఉండేది. అందులో కొట్లాది రూపాయలు మత్స్య సంపద ఉండేది. ఎంతోమంది మత్స్యకారులకు అది జీవనధారంగా ఉండేది. అయితే దాని పై ప్రాంతం అటు భీమవరం పరిసర ప్రాంతంలో అనేక పరిశ్రమలు రావడం వలన ఆ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలంతా కూడా ఆ యనమదురు డ్రైన్‌లో వదిలి వేయడం ద్వారా అదంతా పూర్తిగా కలుషితం అయిపోయింది. మా నర్సాపురం నియోజకవర్గం అన్నది జిల్లాలోనే శివారు ప్రాంతం. ఎక్కువగా తాగునీరు, ఇరిగేషన్‌కు సంబంధించి దానిపై ఆధారపడి ఉంటాం. ఎప్పుడైతే అదంతా కలుషితం అయ్యిందో అటు మత్స్య సంపదకు సంబంధించి, ఇరిగేషన్‌కు సంబంధించి ప్రజలంతాతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ

డ్రెయిన్‌కు పైనున్న ఇండస్ట్రీలకు సంబంధించిన వ్యర్థాలను ఆ డ్రెయిన్‌లో కలపడం ద్వారా ఆ డ్రెయిన్ మొత్తాన్ని కలుషితం చేస్తున్న పరిస్థితుల్లో సంబంధిత ఇండస్ట్రీలమీద చర్యలు తీసుకొని, ఆ పొల్యూషన్‌ను గనుక నివారించినట్లయితే మళ్లీ యనమదురు డ్రైన్‌లో కోట్లాది రూపాయల మత్స్య సంపద పెరిగి, తద్వారా మత్స్యకారులందరి జీవనోపాధికి ఉపయోగకరంగా ఉంటుంది. అదేవిధంగా ఇరిగేషన్‌కు సంబంధించి డ్రైన్‌ను ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకొని, ఆపైన ఉన్న ఏదైతే పొల్యూషన్‌కు కారణమైన ఇండస్ట్రీల మీద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు మాధవనాయుడుగారు చెప్పినది నోట్ చేసుకోవడం జరిగింది. దానిని పరిశీలించడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: నారాయణ మూర్తి గారూ.

శ్రీ పులపర్తి నారాయణ మూర్తి (గన్నవరం): అధ్యక్షుల వారికి నమస్కారం. మాది ఈస్ట్ గోదావరి జిల్లా, పి.గన్నవరం నియోజకవర్గం. మాది పేద, దళితుల నియోజకవర్గం. మాకు సుమారుగా 68 పంచాయతీలు ఉన్నాయి. ఈ 68 పంచాయతీల్లో ఎక్కువగా పూరి గుడిసెలు ఉన్నాయి. ఏదైనా కాలిపోయిన ఇండ్లు ఉంటే, మేము ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయాలంటే అటు రాజోల్ నియోజకవర్గానికి గాని, ఇటు అమలాపురం నియోజకవర్గానికి గానీ ఫోన్ చేయాలి. వీళ్లు ఎప్పుడూ కూడా మాకు అందుబాటులో దొరకరు. అంతా కాలిపోయిన తరువాత అప్పుడు ఫైర్ స్టేషన్ వాళ్లు వచ్చి చూసి, ఆరిపోయిన వాటికి నీరు కొట్టి వెళ్లిపోతారు తప్ప, దీనివలన మాకు రక్షణ లేదు. కాబట్టి మీ ద్వారా నేను కోరేదేమంటే, మాకు 68 పంచాయతీలు దాని మీద ఆధారపడి ఉన్నాయి. మాకు ఫైర్ స్టేషన్ కావాలని ఎన్నో సార్లు విన్నవించుకున్నాను. తమరి ద్వారా సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తూ, మా నియోజకవర్గానికి ఫైర్ స్టేషన్‌ను ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ పీడిక రాజన్నదొర (సాలూరు)ః అధ్యక్షా, విజయనగరం జిల్లాలోని జ్యూట్ పరిశ్రమకు సంబంధించిన విషయం ఇది. విజయనగరం జిల్లాలోని సాలూరు, విజయనగరం, నెల్లిమర్ల, బొబ్బిలిలో ఉన్న జ్యూట్ పరిశ్రమలు మూతపడిపోయాయి. సాలూరు నియోజకవర్గంలో ఉన్న ఏకైక పరిశ్రమ జ్యూట్ పరిశ్రమ. ఆ జ్యూట్ పరిశ్రమలో 1800మంది పనిచేస్తున్నారు. దాంట్లో 700మంది మహిళలు పనిచేస్తున్నారు. ఈ జ్యూట్ పరిశ్రమలు మూతపడిపోవడం వలన ఇతర రాష్ట్రాలకు మహిళలలో ఎక్కువమంది వితంతవులు చిన్న పిల్లలను విడిచిపెట్టి, బయటకు వెళ్లి పనిచేయవలసి వస్తుంది. మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం పరిశ్రమల స్థాపన కోసం ప్రయత్నం చేస్తున్నప్పుడు, ఉన్న పరిశ్రమలను మూతపడకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ముఖ్యంగా ఈ జ్యూట్ పరిశ్రమ మీద వేలాది మంది ఎవరైతే ఉపాధి పొందుతున్నారో వారందరూ నిరాశ్రయులు అయిపోయారు. తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. మా జిల్లాలో ఏదైతే జ్యూట్ పరిశ్రమలు ఉన్నాయో, ఆ జ్యూట్ పరిశ్రమల మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి ఆ జ్యూట్ పరిశ్రమలు మళ్లీ తెరిపించి, ఎవరైతే ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారో, వాళ్లందరికీ ఉపాధి కల్పించి ఉన్న ఉద్యోగాలను నిలబెట్టి, వాళ్ల కుటుంబాలను ఆదుకోవాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారికి చెప్పి తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్)ః ధన్యవాదాలు అధ్యక్షా. నెల్లూరు జిల్లాలో ప్రధాన ప్రభుత్వ వైద్యశాల ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారి హోదాలో ఆ హాస్పిటల్‌ని సందర్శించి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ చేస్తామని చెప్పారు. ఆ తర్వాత గౌరవ వైద్య ఆరోగ్య శాఖామంత్రిగారిని వ్యక్తిగతంగా అభ్యర్థించినప్పుడు రూ.10 కోట్ల నిధులు హాస్పిటల్ అభివృద్ధి కోసం కేటాయించారు. పనులు జరుగుతున్నాయి. అందుకు మీద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను. అయితే అధ్యక్షా, మూడే మూడు మాటలు. రోగ నిర్ధారణ పరీక్షలు తదితరమైనవి దాదాపు 100 పరీక్షలు చేయవలసి ఉంటే, మా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో 10 పరీక్షలు కూడా చేసే పరిస్థితి లేదు. అంతేకాకుండా డాక్టర్ల గైర్హాజర్ తీవ్రంగా ఉంది.

మందుల కొరత తీవ్రంగా ఉంది. దయచేసి మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకి పేదవాళ్లు రావడం లేదు. పేదవాళ్లలో అత్యంత పేదవాళ్లు వస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ వైద్య కళాశాల కూడా వచ్చింది. ఈ కళాశాల అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు 141 మంది నాలుగో తరగతి ఉద్యోగుల నియామకానికి తదితర అభివృద్ధి కార్యక్రమాల కోసం ఒక ప్రపోజల్ కూడా తయారుచేశారు. కేవలం రూ.117 కోట్ల నిధులు గౌరవ వైద్య శాఖామంత్రిగారు కేటాయించినట్లయితే సూపర్ స్పెషాలిటీ చేయొచ్చు. తప్పకుండా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. దయచేసి సానుకూలంగా స్పందించాలని, జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని కోరుకొంటున్నాను. ఈ ప్రపోజల్‌ను కూడా మీద్వారా గౌరవ మంత్రిగారికి పంపిస్తున్నాను.(సదరు కాపీని సంబంధిత మంత్రివర్యులకు అందజేశారు)

మిస్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

డా. కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ః దామచర్ల జనార్ధన్‌రావు గారు.

శ్రీ దామచర్ల జనార్థన రావు (ఒంగోలు)ః ధన్యవాదాలు అధ్యక్షా. మా ప్రకాశం జిల్లాలో సుబాబుల్, జామాయిల్‌కు ఇవాళ మార్కెట్ రేటు రూ.4,600/- లు ఉన్నా కూడా, ఈరోజు బయట మార్కెట్ వాళ్లు తక్కువ ధరకే కొనటం జరుగుతోంది. దానివల్ల రైతులు కూడా చాలా ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏవిధంగా మార్కెట్ యార్డు ద్వారా కొనుగోలు చేశారో, దానిద్వారా కొనుగోలు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా రేటు కూడా కొంచెం పెంచి, రైతులను కూడా ఆదుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకోవడం జరిగింది. తగు విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR SPEAKER: Now Tea Break for 15 Minutes. కమిటీ హాల్‌లో Climate Change పైన ఒక సమావేశం ఉంది. ప్రతీ ఒక్కరికీ అది ఉపయోగపడే సమావేశం. I request the Members to attend to that.

MR.SPEAKER: The House is adjourned for tea break for 15 Minutes.

**(Then the House adjourned at 11.47 A.M for 15 Minutes** tea break.)

**మ.12.40(9)**

(విరామం అనంతరం సభ మ.12.40 గంటలకు మరల సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

మిస్టర్ స్పీకర్: ఇవాళ మూవ్ చేసిన డిమాండ్స్ మీద మరియు మొన్న మూవ్ చేసిన డిమాండ్స్ మీద చర్చ జరుగుతుంది. అంతకుముందు మూవ్‌చేసిన డిమాండ్స్ మీద చర్చ జరిగింది. వాటిపైన మినిస్టర్స్ ఆన్సర్ చేస్తారు. Now, we will take up the discussion on the Demands for Grants pertaining to Transport, Rural Development, Home, Municipal Administration, Revenue, Excise, Commercial Taxes, Panchayat Raj, Education, Civil Supplies, Housing, Minorities Welfare, Tourism, Industries & Commerce, Labour & Employment and Endowments Departments.

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావుపేట): ధన్యవాదాలు అధ్యక్షా. విద్యారంగం గురించి మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు చాలా సంతోషం. ముఖ్యంగా రాష్ట్ర విభజన జరిగిన తరువాత మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్య, వైజ్ఞానిక , సాంకేతిక రంగాలు ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరముంది. దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యావంతుడైన మన ముఖ్యమంత్రిగారు విద్యారంగం అభివృద్ధి పట్ల ఎంతో సానుకూలత, చిత్తశుద్ధితో అవసరమైన చర్యలు తీసుకునే దిశగా ప్రయాణం చేస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే విద్యారంగం అభివృద్ధి కోసం అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేయించారు. సుమారు రూ.20 వేల కోట్లు కేటాయించటం చూసిన తరువాత ఆర్థిక శాఖా మంత్రి గారికి, ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి విద్యపట్ల గల చిత్తశుద్ధికి మేం ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత సంవత్సరంలో విద్యా రంగానికి రు.16 వేల కోట్లు కేటాయించగా, విద్యా రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందగలదన్న దృక్పథంతో ఈ సంవత్సరం రూ.20 వేల కోట్లు కేటాయించారు. మన పక్క రాష్ట్రంలో విద్యకు కేవలం రూ.10 వేల కోట్లు మాత్రమే కేటాయించటం

జరిగింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పట్నుంచి విద్యకు మన ప్రభుత్వం సానుకూలంగా ఉంటోంది. దీనికి ప్రత్యేక నిదర్శనమేమంటే మన ముఖ్యమంత్రిగారు గతంలో తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగానూ, పది సంవత్సరాలు ప్రతిపక్షనాయకుడు గానూ ఉన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న తొమ్మిది సంవత్సరాల కాలంలో తొమ్మిది డిఎస్సీలను నిర్వహించి దగ్గరదగ్గర ఒక లక్షా 70 వేల మంది టీచర్లను అప్పట్లో నియమించిన ఘనత శ్రీ చంద్రబాబునాయుడుగారికే దక్కింది. ముఖ్యంగా ప్రస్తుత మన ముఖ్యమంత్రి గారు విద్య పట్ల ఇంత సానుకూలంగా ఉండటానికి ప్రధాన కారణం సామాజిక న్యాయమన్నది విద్యతోనే వస్తుందన్న ఆలోచనే. ఆ భావనతోనే అప్పుడు నియమించిన దాదాపు ఒక లక్షా 70 వేల మంది టీచర్లలో దాదాపు 40 వేల మంది టీచర్లు ఎస్సీ, ఎస్టీ టీచర్లు ఉండటమే అందుకు నిదర్శనంగా చెప్పవచ్చును.

తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన పది సంవత్సరాల పాలనలో రెండు డిఎస్సీలుమాత్రమే నిర్వహించి ఏ మాత్రం సరిపోనివిధంగా కేవలం 30 వేల మంది టీచర్లను మాత్రమే నియమించి ఇప్పటికి కూడా ఇంచుమించు టీచర్లు లేని స్కూళ్లు ఉంచగలిగారంటే అది ఆ నాటి కాంగ్రెస్ పాలకుల వైఫల్యంగా మనం చెప్పుకోవచ్చు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన గౌరవ ముఖ్యమంత్రి గారు వెంటనే డిఎస్సీని నిర్వహించేందుకుగాను అప్పుడున్న వందలాది కోర్టు కేసులకు సంబంధించిన అడ్డంకులను తొలగించటానికి అవసరమైన చర్యలన్నీ తీసుకొని, జూన్ 1వ తారీఖు కల్లా 8 వేల టీచర్ ఉద్యోగాలకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లను రెడీ చేయించిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి గారిదని నేను తెలియజేస్తున్నాను. వీళ్లు మాత్రమే కాకుండా 1076 మంది లాంగ్వేజ్ పండిట్లతో పాటు కోర్టు కేసుల్లో ఉన్న మిగతా రెండు వేల పోస్టులను కూడా భర్తీ చేయడానికి తనదైన శైలిలో ముందుకెళ్తూ విద్యాభివృద్ధి పట్ల అత్యంత శ్రద్ధ తీసుకుంటున్న మన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ఇక ప్రాథమిక విద్య విషయానికొస్తే, మౌలిక సదుపాయాల విషయంలో మన పాఠశాలలు అనేక రకాలుగా వెనుకబడి ఉన్న పరిస్థితిని మనం చూస్తున్నాం. దానిని దృష్టిలో పెట్టుకొని సిఎస్ఆర్ ఫండింగ్ నుంచి కాని, ప్రభుత్వ ఫండింగ్ నుంచి కాని, 16 వేల టాయిలెట్లను నిర్మించిన ఘనత ఈ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. ఇది ఒక చరిత్ర. ఈ రోజు వరకు మన ప్రాథమిక స్కూళ్లలో కనీసం టాయిలెట్లు లేని పరిస్థితుల నుంచి 16 వేల టాయిలెట్లను కట్టించిన ఘనత మన ప్రభుత్వానికి దక్కింది. ముఖ్యంగా ఇందులో నొక్కి చెప్పాల్సిందేమిటంటే బాలికల పాఠశాలల్లో నూటికి నూరు శాతం టాయిలెట్లను కట్టించి బాలికా విద్య మీద ఈ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని మన గౌరవ ముఖ్యమంత్రి గారు నిరూపించుకున్నారు. గతంలో కూడా మన ముఖ్యమంత్రి గారు అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాల కాలంలో బాలికా విద్యకు

ఎంత ప్రోత్సాహమిచ్చారో అందరికీ తెలిసిందే. అప్పట్లో బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన ఘనత అప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిదేనని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గత పది సంవత్సరాల కాలంలో డ్రాపవుట్స్ పేరుతో ఎంతో వెనుకబడిపోయిన ప్రాథమిక విద్యావ్యవస్థను మళ్లీ గాడిన పెట్టటానికి మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారు ప్రత్యేక శ్రద్ధతో బడిని మధ్యలోనే మానేసి ఇళ్లల్లోనే ఉండిపోయిన బాలబాలికలను "బడి పిలుస్తోంది" పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమం ద్వారా బడి మానేసిన పిల్లలు మళ్లీ స్కూళ్లకు వచ్చేలా చేయటానికి తగిన చర్యలు తీసుకోవటం జరిగింది. అందులో మాగ్జిమం సక్సెస్ కావటం జరిగింది. 2014-15 లో డ్రాపవుట్స్ రేటు 25.23 శాతముంటే, దానిని 2015-16 సంవత్సరానికి 23.87 శాతానికి తగ్గించిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారిదని తెలియజేస్తున్నాను. వచ్చే సంవత్సరానికి డ్రాపవుట్స్ రేటును 21.50 శాతానికి తగ్గించేందుకు అవసరమైన ప్రణాళికలు అమలు చేయటానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలియజేస్తున్నాను. ప్రాథమిక విద్యను ప్రోత్సహించటంలో భాగంగా ప్రభుత్వం రేషనలైజేషన్ చేయబోతున్నది. అందులో భాగంగా మన ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రస్తుతమున్న ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి 1:23ను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 1:30 నిష్పత్తికి పెంచటానికి వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతున్నది. ఆ విధంగా ప్రాథమిక విద్యలో టీచర్ల సంఖ్యను పెంచి విద్యార్థులకు సక్రమమైన విద్యను అందించటానికి అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతున్నది. గ్రామాలలో ఉన్న విద్యార్థులకు విద్యపై అవగాహన, ఆసక్తి కల్పించటానికి, విద్య యొక్క అవసరాన్ని, ప్రాధాన్యతను తెలుపటానికి మరియు గ్రామీణ విద్యార్థులకు విద్యను అందించేందుకుగాను గురుకుల పాఠశాలలను మరియు రెసిడెన్సియల్ పాఠశాలలను మొట్టమొదట తీసుకొచ్చిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి గౌరవ యన్.టి. రామారావు గారిది. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో తమ పిల్లలను పాఠశాలలకు పంపించటానికి ముందుకొస్తున్నారంటే అది ఆయనవేసిన అంకురార్పణ అని చెప్పవచ్చు.

ప్రస్తుతం మన రాష్ట్రంలోని స్కూళ్లలో డిజిటల్ క్లాస్ రూములను ఏర్పాటు చేసి వాళ్లకు కంప్యూటర్ విద్య నందిస్తున్న పరిస్థితులున్నాయి. ఆ విధానం కింద మన రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలో280 డిజిటల్ క్లాసు రూములను ఏర్పాటు చేయటం జరిగింది. విద్యార్థులకు చిన్నప్పట్నుంచే కంప్యూటర్ విద్యనందించి భవిష్యత్తులో వాళ్లు సాంకేతిక వైజ్ఞానిక రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవటానికి వీలుగా కిందస్థాయిలోనే, అంటే ప్రాథమిక విద్యా స్థాయిలోనే వాళ్లకు ప్రవేశం కల్పించి తర్ఫీదు నివ్వటం జరుగుతున్నది. అందుకు గాను ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదలు తెలుపుతున్నాను.

ఇక ఉన్నత విద్య విషయానికొస్తే, ప్రపంచంలోని పది ఉత్తమ విశ్వవిద్యాలయాలలో మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆంధ్ర విశ్వ విద్యాలయం ఒకటిగా ఉన్న విషయం మనందరికీ తెలిసిందే. అది మన ముఖ్యమంత్రి గారికి విద్య పట్ల ఉన్న సానుకూలత, నిబద్దత మరియు చిత్తశుద్ధికి నిదర్శనంగా చెప్పవచ్చును. అదేవిధంగా ఉన్నత విద్యా రంగంలో మన రాష్ట్రానికి కేంద్రం ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి, ఐఐఎమ్, ఐఐఎస్ఈఆర్ లాంటి ఏడు జాతీయ విద్యాసంస్థలను మంజూరు చేయటం జరిగింది. వాటి ఏర్పాటుకు మన ప్రభుత్వం అవసరమైన చర్యలన్నీ తీసుకోవటం ప్రారంభించింది. ఆల్‌రెడీ ఐదు విద్యాసంస్థల్లో తరగతులు కూడా ప్రారంభించటం జరిగింది. మన రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు కోసం గత సమావేశంలోనే మనం బిల్లు పాస్ చేసుకోవటం జరిగింది. వాటి ఏర్పాటు కోసం ఐదు మందితో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసుకోవటం జరిగింది. ఆ కమిటీ నివేదిక ఆధారంగా దాదాపు ఐదు యూనివర్సిటీల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం జరుగుతున్నది. ట్రైబల్ యూనివర్సిటీ మరియు సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా మనందరం తయారయ్యాం. వాటికి సంబంధించి భూసేకరణ జరుగుతోంది.

రాష్ట్రంలో చాలా చోట్ల మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్లు లేనందువల్ల మండల స్థాయిలోని ప్రాథమిక, సెకండరీ మరియు ఉన్నత పాఠశాలల్లోని ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం, సర్వీస్ రూల్స్ విషయంలో చిత్తశుద్ధితో అసెంబ్లీ మరియు కౌన్సిల్‌లో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించింది. ఈ విధంగా ప్రభుత్వం విద్యకు సంబంధించిన అన్ని విషయాలలో చిత్తశుద్ధితో, నిబద్దతతో వ్యవహరిస్తున్నందుకు సంబంధిత మంత్రి గారికి మరియు గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

**మ.12.50(10)**

డా.ఎం.సునీల్ కుమార్ (పూతలపట్టు): అధ్యక్షా, ఈరోజు ఆరోగ్యశాఖకు సంబంధించిన డిమాండ్లపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. రాష్ట్రంలోని ఆసుపత్రులకు ఈరోజు రోగులు వెళితే కనీసం సెలైన్ బాటిల్ పెట్టిన తరవాత నీడిల్ గుచ్చిన ప్రాంతంలో ప్లాస్టర్ వేసే పరిస్థితులు లేవు. ముఖ్యంగా జిల్లా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో 2008వ సంవత్సరం నుంచి ఎన్ఆర్‌హెచ్ఎం పథకం కింద, హెచ్‌డిఎస్‌లో ప్రతి పిహెచ్‌సికి రూ.2లక్షలు ఇచ్చేవారు. చిత్తూరు జిల్లాలో పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు 121వరకు ఉన్నాయి. 2014 నుంచి 2016వరకు చూస్తే బడ్జెట్ ఓపెనింగ్ బ్యాలెన్స్ రూ.1.77కోట్లు ఉంటే 2014-15 నుంచి ఈ సంవత్సరం వరకు రూ.3.75కోట్లు విడుదలైనది. దీనిలో ఇప్పటివరకు కూడా నిధులు ఖర్చుపెట్టలేదు. దాదాపు చిత్తూరు జిల్లాలోని 121 పిహెచ్‌సి, సిహెచ్‌సిలలో

దాదాపు రూ.5.56కోట్లు మూలుగుతున్నాయి. ఈ నిధులను గత రెండు సంవత్సరాలనుంచి అలాగే ఉంచారు కానీ ఖర్చుపెట్టలేదు. దీనికి పట్టిన దుస్థితి ఏమిటంటే రాజకీయ గ్రహణం. పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల అభివృద్ధి కమిటీలకు మండల పరిషత్తు చైర్మన్, స్థానిక శాసనసభ్యులు గతంలో చైర్మన్‌లుగా ఉండేవారు. కానీ ఈ ప్రభుత్వం ఎందుకు దీనిమీద పాలసీ డెసిషన్ తీసుకోలేదో తెలియదు. కనీసం పాత పద్ధతినే కొనసాగించి మెడికల్ ఆఫీసర్లకు ఆ నిధులు ఖర్చు చేసేలా ఆదేశాలివ్వాలి. పిహెచ్‌సిలలో డెలివరీ అయితే శుభ్రం చేయడానికి కూడా నీరు లేని పరిస్థితి ఉంది. మోటార్లు, ఫ్యాన్లు పాడైపోయి రిపేరుకు వచ్చినా, అలాంటి చిన్న చిన్న ఖర్చులకు కూడా నిధులు ఖర్చు చేయలేని పరిస్థితి ఉంది. పిహెచ్‌సిలలో తాగునీరు అందించే పరిస్థితి లేదు. అదే విధంగా ప్రతి విషయంలో అలాంటి పరిస్థితే ఉంది.

ముఖ్యంగా బోధనాసుపత్రులను తీసుకుంటే గైనకాలజిస్టులు, పీడియాట్రీషియన్, అనస్తీషియన్ల పోస్టులు చాలావరకు రెండు సంవత్సరాలుగా భర్తీ కాక ఖాళీగా ఉన్నాయి. మంత్రిగారేమో వారి పర్యటనలలో భాగంగా సమస్యలు పరిష్కరిస్తున్నారని, తొందరలోనే వెయ్యి మంది డాక్టర్లను, నర్సింగ్ స్టాఫ్‌ను రిక్రూట్ చేస్తామని చెబుతున్నారు తప్ప, గత రెండు సంవత్సరాలుగా చూస్తే ఒక్క డాక్టరును కూడా ఇంతవరకు రిక్రూట్ చేయలేదు. గతంలో అనగా పది సంవత్సరాల క్రితం చూస్తే దివంగత నేత రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో నాలుగు వైద్య కళాశాలలు ప్రారంభించి దాదాపు మూడు వేల మందికి ఉపాధి కల్పించడమేగాక రోగులకు వైద్య సేవలందించారు. కానీ బోధనాసుపత్రులలో రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 45వేల మంది రోగులు వస్తుంటే వారిలో నాలుగువేల మంది ప్రాణాలు వదిలే పరిస్థితి ఉంది. సగటున రోజుకు పది మంది రోగులు బోధనాసుపత్రులలో చనిపోతున్నారు. అది దారుణం. బోధనాసుపత్రులలో చేరేవారందరూ పేదవారే. డబ్బులున్నవారు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లరు.

ఇటువంటి పరిస్థితులలో బోధనాసుపత్రులలో మెషినరీ విషయానికొస్తే, డాక్టరు ఒక రోగికి ఎంఆర్ఐ పరీక్ష రాస్తే ఆ పరీక్ష చేయడానికి పది రోజులు పడుతుంది. అదే విధంగా సిటి స్కాన్ సూచిస్తే దానిని తీయడానికి వారం రోజులు పడుతుంది. అంటే రోగుల పరిస్థితి ఏవిధంగా ఉందో ఒకసారి ఊహించుకోవాలి. సకాలంలో వైద్యం అందక శాశ్వత వైకల్యం పొందే పరిస్థితి కూడా ఉంది. అలాగే ఈరోజు డయాలసిస్ విషయానికొస్తే రోజుకు 140 మందికి డయాలసిస్ చేయాలంటే వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. తిరుపతిలో 9 డయాలసిస్ మెషిన్లు ఉంటే ఆసుపత్రిలోని రోగుల సంఖ్య 85 ఉంది. డయాలసిస్‌కు ప్రతి రోజూ క్యూలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. కర్నూలులో డయాలసిస్ మెషిన్లు 17 ఉంటే దాదాపు 178 రోగులు డయాలసిస్‌కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. రాష్ట్రంలో శిశుమరణాల రేటు చూస్తే ఇంతకు ముందు

వైద్య ఆరోగ్య శాఖమంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రమంతా తిరిగి శిశుమరణాల రేటు తగ్గించామని, వెయ్యి జననాలలో 28 మరణాలకు తగ్గించామని అంటున్నారు. కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బులెటిన్ చూస్తే మన రాష్ట్రంలో శిశు మరణాల రేటు 35గా పేర్కొంది. మన పక్కనున్న కేరళ, తమిళనాడుతోబాటు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఈ సంఖ్య చాలా తక్కువగా 21 నుంచి 22 మధ్యలో ఉంది. మన రాష్ట్రంలో గైనకాలజిస్టులు, పీడియాట్రీషియన్ల కొరత ఉండడంతో శిశు మరణాల రేటు చాలా ఎక్కువగా ఉంది.

చిత్తూరు జిల్లా రుయా ఆసుపత్రిలో శ్వాససంబంధిత సమస్యలు అనగా రెస్పిరేటరీ సమస్యలతో పిల్లలు వస్తే వారికి శ్వాస అందించడానికి వెంటిలేటరు మెషిన్లు చిత్తూరు జిల్లా ఆసుపత్రిలో కూడా లేని పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారి నియోజకవర్గమైన కుప్పంలో స్టిల్ బర్త్స్ 2014-15లో 85గా ఉంది. ఇది జిల్లాలోనే అత్యధికం. ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలోనే ఇటువంటి పరిస్థితి ఉంటే, జిల్లా వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందో మనం చూసుకోవాలి.

104, 108 పరిస్థితి చూస్తే చాలా దారుణంగా ఉంది. దివంగత నేత రాజశేఖరరెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ పథకం పరిస్థితి రోజురోజుకూ తీసివేతగా అవుతున్నది. 104 సేవల కోసం రూ.200కోట్లు అవసరమైతే దీనికి ప్రస్తుతం రూ.31 కోట్లు మాత్రమే కేటాయించడం చాలా దారుణం. 104 పల్లెలకు వెళుతుంటే పేదవారు, వృద్ధులు ఎప్పుడు 104 వాహనం వస్తుందా, అందులో బీపీ, షుగర్ చెక్ చేసుకుందామా అని ఎదురుచూసే పరిస్థితి ప్రస్తుతం గ్రామాలో కనిపిస్తుంది. 108 ఎమర్జెన్సీ వాహనం గురించి కాల్ చేస్తే వాహనం రావడంలేదు. వాహనాల సంఖ్య తగ్గిపోవడంవలన, రిపేర్లతో వాహనాలు మూలనపడడంవలన రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఆరోగ్యశ్రీ చూస్తే ఎంతో మంది పేదలు లబ్ధి పొందే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం కింద ఆసుపత్రులకు రూ.350కోట్లు బకాయి ఉన్నా కూడా చెల్లించకపోవడంతో వైద్యసేవలు నిలిపివేస్తామని ఆసుపత్రులు హెచ్చరించే పరిస్థితి వచ్చింది. (బెల్) కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ విషయంలో స్పందించాలి.

హెచ్‌డిఎస్ కమిటీలో ఎవరు సభ్యులుగా ఉండాలనే ఒక చిన్న సమస్య మీద దానిని వాయిదా వేయడంవలన పిహెచ్‌సిలలో నిధులు మురిగిపోయే పరిస్థితి ఉంది కాబట్టి మంత్రిగారు ఈ విషయంలో దృష్టి పెట్టాలని కోరుతున్నాను. ముఖ్యమైన మరొకటి మెడాల్. ల్యాబ్ టెస్టులకోసంరూ.150కోట్లతో మెడాల్ అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. ఆ కాంట్రాక్టును చెన్నైకి సంబంధించిన సంస్థ పొందింది. ఆ సంస్థ రాష్ట్ర

వ్యాప్తంగా 81 డయాగ్నసిస్ సెంటర్లు పెట్టాలి. కానీ వారు ఫ్రాంఛైజీల లెక్కన కమీషన్లు తీసుకొని స్థానిక ల్యాబ్‌లకు ఆ సేవలను అప్పగించారు. ఆ ల్యాబ్‌లలో స్థానికంగా 45 టెస్టులు చేయాలి. అందుకోసం ఆయా ఫ్రాంఛైజీలకు కేవలం రూ.250 మాత్రమే ఇస్తున్నారు. కంప్లీట్ బ్లడ్ పిక్చర్ చేయాలంటే కనీసం రూ.250 నుంచి రూ.300 అవుతుంది. థైరాయిడ్ లాంటి కొన్ని టెస్టులు రూ.250లతో ఎలా చేస్తారు? కమీషన్‌గా చెన్నై సంస్థ రూ.150 తీసుకొని స్థానిక ల్యాబ్‌లకు మిగిలిన మొత్తం ఇస్తుంటే వారెలా టెస్టులు చేస్తారో మనం ఊహించలేం. చేయగలిగితే చేస్తారు లేదంటే చేయరు. విధి లేని పరిస్థితులలో తప్పుడు రిపోర్టులు రావడంవలన చివరికి రోగులు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది. అటువంటి దాని విషయంలో పాలసీ నిర్ణయం తీసుకొని తిరిగి ఆరోగ్యసంస్థలను పటిష్టం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ రాజగోపాల్ శ్రీరాం (జగ్గయ్యపేట)ః అధ్యక్షా, ధన్యవాదాలు. కార్మిక ఉపాధి శాఖకు సంబంధించిన పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు చేపట్టింది, మంచి నిర్ణయాలు తీసుకొన్నది. మన రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులు ఉన్నప్పటికీ చాలా కొద్ది మంది మాత్రమే కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అలాగే లారీ డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికుల గురించి నేను ప్రభుత్వాన్ని కోరేదొకటే. ఇటీవల నేను రవాణా శాఖ కమీషనర్‌ను కలిసి, రాష్ట్రంలోని ప్రతి లారీ యజమాని త్రైమాసిక పన్ను చెల్లించే సమయంలో ఆ పన్నుతోబాటు ఇద్దరు డ్రైవర్‌లకు బీమా ప్రీమియం తప్పకుండా చెల్లించేలా చేస్తే రాష్ట్రంలోని లారీ యజమానులను ఆదేశిస్తే లారీ డ్రైవర్లు అందరికీ బీమా సౌకర్యం కల్పించినట్లవుతుందని రవాణా శాఖ కమీషనర్‌ను కోరాను. అలాగే భవన నిర్మాణంలో మేస్త్రీలతోబాటు ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోలేకపోతున్నారు. కార్మికశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారికే, బీమా సౌకర్యం ఉన్నవారికే పనులు ఇస్తామని గట్టిగా ప్రకటన చేయడంతోబాటు, మునిసిపల్ పరిపాలన, కార్మిక శాఖాధికారులు, పంచాయతీరాజ్ శాఖాధికారులు కూడా రిజిస్ట్రేషన్, బీమా చేయించుకున్నవారికే పనులు కల్పిస్తామని, బీమా, రిజిస్ట్రేషన్ లేనివారికి పనులు కల్పించమని చెప్పినచో అందరూ రిజిస్ట్రేషన్‌తోబాటు బీమా చెల్లిస్తారు. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రతి ఒక్కరికీ బీమా ఉంటుంది. మన రాష్ట్రంలో అలా బీమా చేయించుకున్నవారు చాలా తక్కువగా ఉన్నారు. దీనివలన ప్రభుత్వానికి కూడా భారం కాదు. కార్మికులకు ఎక్కువగా ఉపయోగపడుతుంది కాబట్టి ఈ విషయాన్ని ఇంతటితో వదలివేయకుండా కార్మికశాఖ, రవాణాశాఖ ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

**1.00 pm(11)**

MR.SPEAKER: Varma garu, eight minutes please.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం): అధ్యక్షా, పంచాయతీ రాజ్ గురించి మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పంచాయతీ రాజ్ శాఖకు సుమారు రూ.16,115 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది వరకు బడ్జెట్ కేటాయింపు రూ.12,399 కోట్లు అయితే ప్రభుత్వం మొత్తం రూ.15,000 కోట్లు ఖర్చు పెట్టి అదనంగా పల్లెల మీద ప్రేమను చాటుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో గత పది సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోకుండా, పంచాయతీ రాజ్ వ్యవస్థ వైఎస్ఆర్ హయాంలో నిర్వీర్యం అయింది. కనీసం ఎన్నికలు పెట్టడానికి కూడా భయపడ్డారు. అటువంటి పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా ఈరోజు రూ.8000 కోట్లు పంచాయతీలకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిది. గత ప్రభుత్వం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం వలన రూ.8000 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాలేదు. గ్రామాలన్నీ వెనుకబడి ఉన్నాయి. గ్రామీణాభివృద్ధిలో భాగంగా 'నీరు–చెట్టు' కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం వివిధ గ్రామాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 'నీరు–చెట్టు' కింద 6 టిఎంసీలు చెరువుల్లో నీరు నిలువ ఉండే పరిస్థితి వచ్చింది. భూగర్భ జలాలు ఛార్జ్ కూడా అవడం జరిగింది. ఇదంతా చంద్రబాబునాయుడుగారు పల్లెల్లో ఉన్న రైతుల బాగోగుల దృష్ట్యా దూరదృష్టితో చేసిన కార్యక్రమం. గత ప్రభుత్వాల పాలనలో గ్రామాలకు 12 గంటల పాటు కరెంటు కోత ఉండేది. చంద్రబాబు నాయుడుగారు వచ్చాక 24 గంటలూ విద్యుత్‌ని ఇచ్చి గ్రామాలను ఆదుకోవడం జరిగింది.

NAREGA ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు రూ.4500 కోట్లు ఖర్చు పెట్టి పెద్ద యెత్తున కూలీ కూడా పెంచిన ఘనత చంద్రబాబునాయుడుగారిది. దేశ వ్యాప్తంగా మన రాష్ట్రం ఉపాధి హామీ పని దినాల్లో మూడవ స్థానంలో ఉండటం గర్వ కారణం. వంద రోజులు పని కల్పించిన కుటుంబాలు మన రాష్ట్రంలోని గ్రామాల్లో 3,77,000 కుటుంబాలున్నాయి. పని చేసిన వాళ్లకు 3 రోజుల్లో వేతనాలు ఇచ్చే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. దేశంలోనే అగ్రస్థానంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది. అంతేకాకుండా 'పంట సంజీవని' పథకం కింద రూ.115.19 కోట్లు ఖర్చు చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కూడా రూ.153 కోట్లతో 7600 యూనిట్లు పూర్తి చేయడం జరిగింది. గ్రామాల్లో మంచి వాతావరణం, ఆరోగ్యకరంగా ఉండాలని వ్యక్తిగత మరుగుదొడ్ల మీద దృష్టి పెట్టడం జరిగింది. అదే కాకుండా "చంద్రన్న బాట" కార్యక్రమం ద్వారా గ్రామాల్లో 1,715 కిలోమీటర్ల సిసి రోడ్లు పల్లెల్లో వేసిన ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిది. రూ.2157 కోట్లతో గ్రామాల్లో చేయడం జరుగుతోంది. అన్ని

గ్రామాలకు సౌకర్యాలు ఉండాలనే భావనతో రోడ్లు కూడా వేయడం జరిగింది. ఘన వ్యర్థాలు, స్మశానాలు, ఆట స్థలాల అభివృద్ధికి ప్రభుత్వం కంకణం కట్టుకుని ఆ విధంగా కూడా అభివృద్ధి చేయడం జరుగుతోంది. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా మారుమూల గ్రామాలకు కూడా అప్రోచ్ రోడ్లు, గ్రామ పంచాయతీ మండల పరిషత్తు కార్యాలయాల నిర్మాణం, అంగన్‌వాడీ నిర్మాణాలు కూడా తెలుగుదేశం ప్రభుత్వం చేయడం జరుగుతుంది. చెక్ డ్యాములు, ఎమ్.ఐ.ట్యాంకులు, వ్యవసాయ చెరువు పనులు కూడా చేయడం జరుగుతోంది. గ్రామాల్లో మంచి ఆరోగ్యకరమైన నీరివ్వాలనే ఉద్దేశంతో ఎన్‌టిఆర్ సుజల కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది. ఏది ఏమైనా పంచాయతీల ప్రగతి చంద్రబాబునాయుడుగారితోనే సాధ్యం. ఇది వరకు పదేళ్ల పాలనలో వెనుకబడిన గ్రామాలన్నీ ఈరోజు ముందుకు నడిపించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు పనిచేస్తున్నారు. పల్లెల అభివృద్ధే దేశానికి పట్టుగొమ్మలు. ఆ విధంగా అభివృద్ధి వైపు ముఖ్యమంత్రి గారు దృష్టి పెడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం యొక్క ఏకైక లక్ష్యం, గ్రామాల నుంచి వలస పోకుండా, గ్రామాల్లో సదుపాయాలను కల్పిస్తూ అభివృద్ధే ధ్యేయంగా చంద్రబాబునాయుడుగారు గ్రామాలన్నింటిలో ఈ కార్యక్రమాలను చేయిస్తున్నారు. ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి (నరసరావుపేట)ః అధ్యక్షా, విద్య మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ముఖ్యంగా డి.ఎస్సీ పరీక్ష నిర్వహించి సంవత్సరమైనా ఇంత వరకూ ఫలితాలు ప్రకటించకుండా, ఆ టీచర్ల భవిష్యత్తేమిటో అర్థం కాకుండా ఉన్నందుకు చాలా చింతిస్తున్నాను. అధ్యక్షా, ప్రాథమిక, జెడ్పీ హైస్కూళ్లలో మౌలిక సదుపాయాల గురించి సభ్యులు మాట్లాడారు. చాలా స్కూళ్లల్లో బాలురు, బాలికలకు ఒకే బాత్‌రూము, ఒకే టాయిలెట్ ఉండటం గమనిస్తున్నాం. ఆడపిల్లలకు, మగ పిల్లలకు వేర్వేరుగా బాత్‌రూములు, టాయిలెట్లు ప్రొవైడ్ చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. టాయిలెట్స్ మెయింటెనెన్స్ సరిగ్గా లేదు. మునిసిపల్ హైస్కూళ్లలో సరిగ్గా లేదు. చాలా స్కూళ్లల్లో కాంపౌండ్ వాల్స్ లేకుండా అనేక అసాంఘిక కార్యకలాపాలకు స్కూళ్లల్లో అవకాశాలు కల్పిస్తున్నారు. కాంపౌండ్ వాల్స్ నిర్మించుకోవలసిన ఆవశ్యకత, బాధ్యత ఉంది. రక్షిత మంచినీరు చాలా స్కూళ్లల్లో లేక పిల్లలు ఇబ్బందిపడుతున్నారు. చాలా దూరం వెళ్లి మంచినీళ్లు తెచ్చుకోవలసిన అవసరముంది. ఈరోజు మినరల్ వాటర్ ఎక్కడైతే దొరుకుతుందో అక్కడకు వెళ్లి క్యాన్‌లలో తెచ్చుకుని స్కూళ్లల్లో పిల్లలకు అందించడం జరుగుతోంది. తప్పకుండా ఈ మౌలిక సదుపాయాల మీద దృష్టి పెట్టాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

ప్రైవేటు స్కూళ్లు వచ్చిన తరువాత వాటి మీద నియంత్రణ లేకపోవడం వలన అపార్ట్‌మెంట్లలో చాలా స్కూళ్లు ప్రారంభించడం జరిగింది. వాళ్లకు క్రీడా ప్రాంగణం లేదు. గాలి, వెలుతురు లేక, అపార్ట్‌మెంటు కన్‌స్ట్రక్షన్‌లో ఎల్‌కెజీ నుంచి టెన్త్ క్లాస్ వరకు క్లాసు రూములు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ అనుమతి లేకుండా ఈరోజు చాలా స్కూళ్లు నడుస్తూ చాలా దారుణంగా ఉందని నేను ప్రశ్నిస్తున్నాను. ఇలాంటి స్కూళ్లల్లో ఫీజులు భారీగా వసూలు చేస్తున్నారు. కేవలం ఎల్‌కెజీ, యూకేజీలకే రూ.20,000/- నుంచి రూ.25,000/- వరకు వసూలు చేయడం జరుగుతోంది. ఎలాంటి సదుపాయాలు లేకుండా, అనుమతులు లేకుండా క్రీడా ప్రాంగణాలు వంటి సదుపాయాలు లేకుండా ఉన్న ఇలాంటి స్కూళ్లను ప్రభుత్వం నియంత్రించాల్సిన అవసరముందని గుర్తు చేస్తున్నాను. ఇంటర్మీడియట్ విద్యను ప్రైవేటు కాలేజీలు వచ్చి కమర్షియలైజేషన్ చేయడం వలన ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, జెడ్‌పీ హైస్కూళ్లు కమర్షియలైజేషన్ వలన కుంటుపడే అవకాశం ఉంది. ప్రభుత్వం తప్పకుండా దీనిమీద తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. స్కూళ్లలో జోనల్ స్పోర్ట్స్ మీట్ ఎరేంజ్ చేస్తున్నారు. వీటన్నింటికీ ప్రైవేటు స్పాన్సర్‌షిప్పులు తెచ్చుకుని జోనల్ స్పోర్ట్స్ కండక్ట్ చేయాల్సిన అవసరమొస్తోంది. ప్రభుత్వం ఇన్ని వేల కోట్ల రూపాయలు ప్రాథమిక విద్యకు ఇచ్చినా ఎందుకు ఈ స్పోర్ట్స్‌ను ఇండివిడ్యుయల్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదో ఆలోచించుకోవలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను.

కాలేజీల్లో, యూనివర్సిటీలలో ర్యాగింగ్ వలన ఇంకా చాలా మంది విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. రిషితేశ్వరి హత్య కేసు కూడా ఈరోజు మనం చూశాం. ఇలాంటి సందర్భాల్లో ప్రతీ యూనివర్సిటీలో ఒక అవుట్‌పోస్టు ఏర్పాటు చేసి యూనివర్సిటీలో మహిళల రక్షణ కోసం, విద్యార్థుల రక్షణ కోసం సదుపాయాలు ఏర్పాటు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఇంటర్మీడియట్ విద్య కంటే ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతుల విద్య చాలా ముఖ్యం. కాబట్టి, ప్రభుత్వ స్కూళ్లలో సాయంత్రం పూట, ప్రభుత్వ అధ్యాపకుల చేత ట్యూషన్లు ఏర్పాటు చేసి ఈ విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లలో ప్రైవేటు స్కూళ్లకు ఏ విధంగా తీసిపోకుండా ఏర్పాటు చేయవలసిన అవసరముంది. కాబట్టి దానిమీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను. మధ్యాహ్న భోజన పథకంకి సంబంధించి చాలా స్కూళ్లల్లో ఇస్తున్న రైస్ క్వాలిటీ బాగా లేదు. తప్పకుండా దానిని ఇంప్రూవ్ చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. నర్సరావుపేటలో జెఎన్‌టియు కాలేజీకి ప్రతిపాదన జరిగింది. ఇంత వరకూ ప్రారంభించడం జరగలేదు.

నర్సరావుపేట జెఎన్‌టియు ఏ స్టేజ్‌లో ఉందో, ఎప్పుడు ప్రారంభిస్తారో సమాధానం చెప్పాలని నేను డిమాండ్ చేస్తూ నాకు ఈ అవకాశం కల్పించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**1.10 pm(12)**

డా. దేశాయ్ తిప్పారెడ్డి (మదనపల్లి): అధ్యక్షా వైద్యం మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మన రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌ని చూస్తే ఈరోజు వైద్యం మీద కేవలం నాలుగు శాతం మాత్రమే ఖర్చు పెడుతోంది. ఇది ఏ మాత్రం సరిపోదు. వేరే దక్షణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో తొమ్మిది నుండి పది శాతం పైగా బడ్జెట్‌ని కేటాయిస్తున్నాయి. ఈరోజు రాష్ట్రంలో చూసుకుంటే, కేవలం 10 శాతం మంది రోగులకు మాత్రమే ప్రభుత్వ వైద్య శాలలో వైద్యం అందించే పరిస్థితి ఉంది. ఆరోగ్యశ్రీలో కూడా కేవలం 15 నుండి 20 శాతం మందికి మాత్రమే వైద్యం అందించే పరిస్థితి ఉంది. ఆరోగ్యశ్రీలో డబ్బులు ఖర్చు పెడతున్నప్పటికీ, కేవలం ప్రైవేటు ఆసుపత్రులకు దోచిపెడుతున్నారే తప్ప ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ క్రింద వైద్యం జరగని పరిస్థితులు ఉన్నాయి.

ముఖ్యంగా పీహెచ్‌సీలలో చూస్తే, పీహెచ్‌సీలలో కేవలం రెఫరల్‌కూ లేదా నేషనల్ ఇమ్యునైజేషన్ స్కీమ్స్‌ని ఇంప్లిమెంటు చేయడానికి సరిపోతుంది తప్ప పీహెచ్‌సీలలో ఎలాంటి వైద్య సేవలూ అందించబడటం లేదు. ప్రిలిమినరీ, ఫస్ట్-ఎయిడ్ ట్రీట్‌మెంటు కూడా జరగని పరిస్థితులు ఉన్నాయి. అలాంటివన్నీ కూడా, మీరు కూడా డాక్టర్ కాబట్టి మంచి సలహాలనిచ్చి, especially ప్రజా వైద్యాన్ని ఇంప్రూవ్ చేయడానికి అన్ని చర్యలు చేపట్టాలని మేము కోరుతున్నాం. అదే విధంగా ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీలలో కూడా ఆల్‌మోస్ట్ అవి రెఫరల్ ఆసుపత్రులు. వాటిల్లో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత చాలా తీవ్రంగా ఉంది. ఆ విషయం మీకు కూడా తెలుసు. శానిటేషన్ పరంగా ఏరియా ఆసుపత్రుల్లో కూడా చాలా దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయి. ఇవి కూడా ఇంప్రూవ్ చేయాల్సిన అవసరం ఉంది. దానిని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మెడికల్ కళాశాల ఆసుపత్రుల్లో కూడా చాలా వరకు డాక్టర్ల కొరత ఇలాగే పీడిస్తుంది. దానితోబాటు మందుల కొరత కూడా తీవ్రంగా ఉంది. దీని మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. 104 మరియు 108 గురించి చెప్పుకుంటే, 104 మొబైల్ ఆసుపత్రులు అన్నారు. చాలా వరకు 104 ద్వారా ఇస్తున్న మందులు క్వాలిటీ లేకుండా సబ్-స్టాండర్డ్స్‌వి ఇస్తున్నారు.

Inadequate treatment is nothing, but harming the patient, చాలా వరకు అక్కడ ఇస్తున్న బీపీ ట్యాబ్లెట్లు గానీ, షుగర్ ట్యాబ్లెట్స్ గానీ, inadequate treatment ఇస్తున్నారు. మేము పేషెంట్స్‌ని

చూసినప్పుడు, సార్ మేము బీపీ ట్యాబ్లెట్లు వాడుతున్నాము అయినా 180 నుండి 200 వరకు బీపీ ఉంటుంది అంటున్నారు. ఈవెన్ యాంటిబయేటిక్స్ కూడా. సార్ మీకు తెలుసు, inadequate treatment is nothing, but harming the patient. వాళ్లను భ్రమల్లో పెట్టి మోసం చేయడం తప్ప మరొకటి కాదు. 104 ద్వారా ఇస్తున్న మందుల విషయంలో క్వాలిఫైడ్ డాక్టర్ ఉండాలి, 104 వాహనాల్లో ఎక్కడా కూడా క్వాలిఫైడ్ డాక్టర్ ఉండటం లేదు. 104 సర్వీసులు కూడా బాగా తగ్గిపోయాయి. కాల్ చేసిన 15 నుండి 20 నిమిషాల్లో రావాలి. చాలా ప్రాంతాల్లో 30 నిమిషాలు 45 నిమిషాలు వన్ అవర్ కూడా పడుతున్న సందర్భాలు ఉన్నాయి. వీటన్నింటినీ మనం ఇంప్రూవ్ చేయాల్సిన అవసరం ఉంది. మరీ ముఖ్యంగా ఈ మధ్య చాలా సర్వీసులను ప్రైవేటైజేషన్ చేశారు. ఆ సర్వీసులకు సంబంధించి మన దగ్గర ల్యాబ్స్ ఉన్నాయి, ఈవెన్ ఏరియా ఆసుపత్రుల్లో క్వాలిఫైడ్ స్టాఫ్ ఉన్నారు. ఉదాహరణకు మా మదనపల్లిని తీసుకుంటే, అయిదు మంది ల్యాబ్ టెక్నీషియన్స్ ఉన్నారు. ఒక మెడాల్ అనే కంపెనీని ఇచ్చారు. ప్రైవేటు హస్పటల్ల్లో 20/10 ఉన్న గదిని ఒక సెంటర్లో ప్రారంభించారు. ఏ మాత్రం సౌకర్యాలు లేవు. అన్నింటినీ అక్కడికి రెఫర్ చేస్తున్నారు. నాకు అర్థం కావడం లేదు. What is the need for giving to Medal Company? నాకు అర్థం కావడం లేదు. ఈ సర్వీసులను మనం కూడా ప్రొవైడ్ చేయవచ్చున్నది మా ఆలోచన. ఆ విధంగా చేస్తే మన సర్వీసులు బాగా అందుతాయి. అందులోనూ ఈ ఇన్‌వెస్టిగేషన్స్ రిపోర్టులన్నీ కూడా అయిదు రోజులకు ఇస్తున్నారు. కొన్నిసార్లు వన్ వీక్ కూడా పడుతుంది. రిపోర్టులు రావడంలో జాప్యం కావడం వల్ల పేషెంట్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈవెన్ స్కానింగ్, సిటి స్కాన్ కూడా మెడికల్ కళాశాల ఆసుపత్రుల్లో వన్ వీక్ టెన్ డేస్ డ్యూరేషన్ పెడుతున్నారు. దాని వల్ల చాలా మంది రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు పోయే పరిస్థితులు ఉన్నాయి. There is need to improve all these things. ఇవన్నింటినీ మనం దృష్టిలో పెట్టుకొని, వీటన్నింటినీ బేసిక్‌గా చేయాలంటే బడ్జెట్ పెంచాలి. బడ్జెట్‌ని, స్పెషలిస్టులను పెంచి, మంచి క్వాలిటీ డ్రగ్స్ ఇస్తే మన ఆరోగ్య వ్యవస్థ ఇంప్రూవ్ అవుతుంది. దాని మీద మంత్రి గారు దృష్టి పెట్టాలని కోరుతున్నాను. అలాగే మా మదనపల్లిలో వంద సంవత్సరాల క్రితం నుండి ఒక టిబి శానిటోరియం ఉంది. అక్కడ 2005లో మెడికల్ కాలేజీని కూడా శాంక్షన్ చేశారు. దురదృష్టవశాత్తు, it has not been materialized, ఆరోగ్యశాఖా మంత్రిగారు, మంత్రి గోపాలకృష్ణారెడ్డి గారు దాని మీద దృష్టి పెట్టి, మా మదనపల్లిలో మెడికల్ కళాశాలను Private or Government ఏర్పాటు చేసి, మమ్మల్ని ఆదుకోవాల్సిందిగా కోరుతూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలను తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

డా. బి.యామినీబాల (సింగనమల)ః ధన్యవాదాలు అధ్యక్ష. పేదవాడి కల ఒక ఇంటి నిర్మాణం అనే కాన్సెప్టును దృష్టిలో పెట్టుకుని  జీవితకాల ధ్యేయంగా, ఎన్ని ఆర్థిక ఒడిదుడుకులు ఉన్నా ప్రాథమిక అవసరాలైన కూడు-గుడ్డ- ఇల్లు అన్న క్రమంలో బడుగు బలహీన వర్గాల ఆశా కిరణమైన శ్రీ నందమూరి తారక రామారావుగారు గృహ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్క పేదవాడికి ఒక ఇంటిని నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో ఎన్‌టిఆర్ రూరల్ హౌసింగ్ స్కీమ్ క్రింద, ఎన్‌టిఆర్ అర్బన్ హౌసింగ్ స్కీమ్ క్రింద నూతన మ్యాప్‌తో బ్లూప్రింట్స్‌తో చక్కగా ఒక లివింగ్ రూమ్ రెండు బెడ్ రూములు, కావాల్సిన విశాలమైన గదుల నిర్మాణంతో రూరల్ ఏరియాలో 300 చదరపు గజాలతో, అర్బన్ ఏరియాలో 400 చదరపు గజాలతో, దాదాపుగా రూరల్ ఏరియాలో రూ.3 లక్షలతో, అర్బన్ ఏరియాలో రూ.7 లక్షల వరకు ఈ గృహ నిర్మాణానికి ఖర్చు చేస్తూ  కొత్త వరవడిని సృష్టించిన ఘనత మా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిది. గతంలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా, పేరు ఉన్నా ఇల్లు లేని పరిస్థితి, బిల్లు చేసుకొని పేదవాడికి ఇల్లు లేకుండా చేసిన ఘనత గత ప్రభుత్వానిది. ఎలాంటి అవకతవకలు లేకుండా జియోట్యాగింగ్ ద్వారా నిజమైన లబ్ధిదారునికి ఇంటిని చేకూర్చే విధంగా గతంలో కట్టుకున్న ఇళ్ల మరమ్మతుల క్రింద, అప్‌గ్రెడేషన్ క్రింద కొద్దిగా వారికి  చేయుతనివ్వాలనే నిర్ణయాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకోవడం చాలా సంతోషదాయకం. రాబోయే దినాల్లో ఉద్యోగులకు కూడా కావాల్సిన గృహాల విషయంలో, అపార్ట్‌మెంటు మాదిరిగా నిర్మించాలని ప్రభుత్వం ఒక కొత్త నిర్ణయాన్ని తీసుకుంది. నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్ని ఆర్థిక ఒడిదుడుకులు ఉన్నప్పటికీ, అణగారిన వర్గాల వారి అభివృద్ధి సంక్షేమం దిశగా మొట్టమొదటిగా గౌరవ ముఖ్యమంత్రిగారు గృహ నిర్మాణం పైన అత్యంత శ్రద్ధ వహిస్తూ, అదే విధంగా ఆ శాఖకు సంబంధించిన మంత్రివర్యులు కూడా చాలా జాగ్రత్తగా నిర్ణయాలను తీసుకుంటూ ప్రతి ఒక్కరికీ గృహాన్ని అందించే దిశలో నూతన ప్రభుత్వంలో నూతన రాష్ట్ర గృహ నిర్మాణా పథకాల్లో ఎక్కువగా అందరికీ లబ్ది చేకూర్చే దిశగా గృహ నిర్మాణం జరుగుతోంది.  ఆ దిశగా లే-అవుట్లను, scattered House లను అన్ని నియోజక వర్గాల్లో, దాదాపు 2200 ఇళ్ల నుంచి 1200 గృహాల వరకు కేటాయించడం జరిగింది. మేమందరం మా నియోజక వర్గాలకు వెళ్లినప్పుడు చాలా సంతోషంగా, సగంలో ఆగిపోయిన, మరమ్మతులు చేపట్టిన  లబ్ధిదారులు కూడా ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయంతో చాలా సంతోషంగా, ఆ మిగిలిన భాగాన్ని పూర్తి చేసుకొని,  నూతనంగా నిర్మించుకున్న గృహాల్లోకి వాళ్లు వెళుతున్నప్పుడు, వాళ్ల కళ్లల్లో కనిపించే ఆనందం చాలా సంతోషదాయకం.  అదే విధంగా లే-అవుట్లు వేయడం ద్వారా ఒక పద్ధతి ప్రకారం గ్రీనరీని పెంచడం, మరుగుదొడ్లను శుభ్రపరచుకునే విధానం, మొత్తం లివింగ్ రూమ్‌తోసహా ఇవ్వడం వలన ఆ విశాలమైన గృహాల్లో చక్కటి ఆస్తి కలిగినవారుగా లబ్ధిదారులను తీర్చిదిద్దడం, ఈ హౌసింగ్ స్కీమ్ ద్వారా

నూతన వరవడిని సృష్టించడం జరిగింది. గతంలో నిర్మించిన గృహాలలో ఎక్కడా నివసించిన దాఖలాలు కనిపించడం లేదు. వాటి విషయంలో కూడా ప్రభుత్వం తగు చర్యలను తీసుకొని ఖాళీగా పడి ఉన్న ఆ గృహాలను కూడా ఉపయోగకరంగా తీర్చిదిద్దితే బాగుంటుందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తూ ముగిస్తున్నాను.

**Đèþ$.1.20(13)**

మిస్టర్ స్పీకర్: తలారి ఆదిత్య గారు..........

(ఆ సమయంలో గౌరవ సభ్యులు సభలో అందుబాటులో లేరు)

ఏలూరి సాంబశివరావు గారు, Eight minutes time.

శ్రీ ఏలూరి సాంబశివరావు (పర్చూరు): ధన్యవాదాలు సార్, ఈరోజు గృహ నిర్మాణం మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు గౌరవ సభ్యురాలు చెప్పినట్టుగా ఇంటి నిర్మాణమనేది ప్రతి పేదవాడి కల. సొంతిల్లు కోసం ప్రతి పౌరుడు కూడా తన జీవితాంతం కష్టపడుతుంటాడు. స్వర్గీయ నందమూరి తారకరామారావుగారు ఆనాడు ఏవైతే మూడు ప్రధానాంశాలున్నాయో కూడు, గూడు, గుడ్డ అనే ప్రధానాంశాలను తీసుకుని ప్రజల ముందుకు రావడం జరిగింది. అందులో ప్రధానమైన అంశం ప్రతి పౌరుడు నివాసం ఉండటానికి గూడు అవసరమనే సదుద్దేశంతో మొట్టమొదటిసారిగా పక్కా ఇంటి నిర్మాణాన్ని ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదలుపెట్టింది. ఈరోజున మళ్లీ గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో సొంతిల్లు అనే పేదవాడి కలను సాకారం చేయడం కోసం దాదాపు రూ.5,800 కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. దీనితో పాటు అర్బన్‌లో దాదాపు రూ.10,578 కోట్ల ఖర్చుతో 1,93,000 హౌసెస్‌ను ఈరోజున మన రాష్ట్రంలోని పదమూడు జిల్లాల్లో మొదలుపెట్టబోతున్నారు. ఇంటి నిర్మాణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా, ఇంతకు ముందు ప్రభుత్వం తరఫున ఇచ్చిన సబ్సిడీ స్కీమ్స్ వల్ల, కొంత సొమ్మును ప్రభుత్వం సబ్సిడీ క్రింద లబ్ధిదారుడికి ఇచ్చినప్పటికి కూడా మిగతా ఇంటి నిర్మాణం పూర్తి చేయడానికి లబ్ధిదారుడికి కొంత అప్పు అయ్యేది. తద్వారా ఆ పేద లబ్ధిదారుడి జీవితంలో సుఖమనేది ఉండేది కాదు. కానీ, ఈరోజున 275 చదరపు గజాలు Double Bed Rooms గల ఇంటి నిర్మాణానికి ఖర్చు అయ్యే రూ. 2,05,000/- లను కూడా పూర్తిగా సబ్సిడీ రూపంలో గానీ,

అలాగే లోన్ రూపంలో గానీ ప్రభుత్వమే భరించడం ద్వారా ఆ పేదవాడికి ఎటువంటి ఆర్థిక భారం పడకుండా పూర్తి స్థాయిలో ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే భరించి లబ్ధిదారుడికి ఇచ్చే అవకాశం ఉంది. దీనితో పాటు గతంలో ప్రభుత్వం నిర్మించిన ఇండ్లకు కావల్సిన మరమ్మతుల కొరకు ఇంటికి రూ.10 వేల చొప్పున దాదాపు 1,50,000 ఇండ్లకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిధులను మంజూరు చేయడం జరిగింది. అలాగే, ఇటీవలే ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయంతో ఈ గృహ నిర్మాణ రంగం కూడా ఎంతో ఊపందుకునే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. తద్వారా లక్షలాది మందికి ఈ గృహ నిర్మాణ రంగం ద్వారా ఎంప్లాయ్‌మెంట్ కూడా క్రియేట్ కావడానికి అవకాశం ఉంది. అదే కాకుండా ఇసుకను ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేయడం ద్వారా ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే ఖర్చు కూడా తగ్గుతుంది. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల హయాంలో దాదాపు 15 లక్షల గృహాల నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయనే మాటలను ఎన్నోసార్లు మనం విన్నాం. అలాంటి అవకతవకలు భవిష్యత్తులో జరగకుండా ఉండటం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన జియో ట్యాగింగ్ విధానంలో లబ్ధిదారుడి యొక్క ఆధార్ కార్డ్‌తో అనుసంధానం చేయడం ద్వారా లబ్ధిదారుడి ఎంపిక దగ్గర్నుంచి ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఎటువంటి అక్రమాలు జరగకుండా పారదర్శకంగా, పకడ్బందీగా టెక్నాలజీని ఉపయోగించి గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నేతృత్వంలో ఒక అద్భుతమైన పథకానికి రూపకల్పన చేయబడింది. గత ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణాన్ని మొదలుపెట్టి మధ్యలోనే నిర్మాణం నిల్చిపోయిన ఇండ్ల విషయంలో కూడా నిర్మాణాన్ని పూర్తిచేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవడమే గాకుండా అందు నిమిత్తం బడ్జెట్‌లో కేటాయింపులను చేయడం జరిగింది. అయితే, ఈ గృహ నిర్మాణం విషయంలో ఒక విప్లవాత్మకమైన మార్పు ఏమిటంటే, లేఔట్స్ తీసుకుని గ్రామాల్లో ఇప్పటికే ఎన్నో సంవత్సరాల క్రితం భూమి లేని నిరుపేదకు పట్టాలిచ్చినప్పటికి కూడా, ఆ లేఔట్స్‌లో ఎటువంటి మౌలిక సదుపాయల కల్పన జరగకపోవడం ద్వారా ఉదాహరణకు మురుగునీటి సదుపాయం గానీ, తాగునీటి సదుపాయం, ఎలక్ట్రిసిటి, సిమెంట్ రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించకపోవడం వల్ల అక్కడ ఇండ్ల నిర్మాణం చేసినప్పటికి కూడా కనీసం నివాసం ఉండటానికి వీలు లేని పరిస్థితి కనబడుతోంది. ఆ పరిస్థితిని రూపుమాపడం కోసం 50% హౌసెస్‌ను లేఔట్స్ క్రింద తీసుకోవడం ద్వారా ఈ గ్రూప్ హౌసెస్‌ను ఒకే దగ్గర కన్‌స్ట్రక్ట్ చేసి అక్కడ మౌలిక సదుపాయాలను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధిపర్చడం కోసం వాటికి కూడా ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను కేటాయించడం జరిగింది. అవన్నీ కల్పించి, ఇంటి నిర్మాణం చేయడం ద్వారా లబ్దిదారుడు నివాసయోగ్యమైన ప్రదేశంలో, సౌకర్యవంతంగా నివాసం ఉండే విధంగా మంచి వాతావరణాన్ని ప్రభుత్వం సృష్టించి ప్రతి పేదవాడికి అన్ని

వసతులతో ఇంటిని అందించడమే కర్తవ్యంగా పెట్టుకున్నట్టు ఈ బడ్జెట్ కేటాయింపులను చూస్తే తెలుస్తోంది. గృహ నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం బడ్జెట్‌లో దాదాపు రూ.5,800 కోట్లు కేటాయించడం జరిగింది. అలాగే, ఒక పకడ్బందీ వ్యవస్థతో గృహ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావించడాన్ని నేను మనస్ఫూర్తిగా ప్రభుత్వాన్ని, అలాగే గౌరవ మంత్రి గారిని అభినందిస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రసంగాన్ని ముగిస్తున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్: డాక్టర్ సత్యనారాయణ గారు, Eight minutes.

డాక్టర్ ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి సిటి): అధ్యక్షా, మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను హౌసింగ్‌కు సంబంధించి మాట్లాడదలిచాను.

అధ్యక్షా, ఇవాళ దేశంలో గానీ, మన రాష్ట్రంలో గానీ "అందరికీ ఇళ్లు" అనే ఒక నినాదంతో మనం ముందుకు వెళ్తున్నాం. మొన్నటి వరకు 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' పథకం క్రింద మనకు అర్బన్‌లో 1,93,000 ఇండ్లు మన రాష్ట్రానికి భారత ప్రభుత్వం కేటాయించి, మంజూరు చేయడం ఎంతైనా ఆనందకరమైన పరిణామం. అలాగే సుమారు రెండు, మూడు రోజుల క్రితం 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' పథకం క్రింద రూరల్ ఏరియాల్లో కూడా ఇండ్లను మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. దాని నిమిత్తం సుమారు రూ. 60 వేలు సబ్సిడీ క్రింద ప్రతి ఇంటి నిర్మాణానికి కూడా కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో ఇస్తోంది. దేశంలో సుమారు 5 కోట్లకు పైగా ఇండ్లు అవసరమని లెక్కలు చెబుతున్నాయి. అద్దె ఇండ్లలో పేదవాడు నివసిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని, స్లమ్స్‌లో ఉండే పేద ప్రజానీకానికి గూడు కల్పించాలనే విషయాన్ని గ్రహించి సహేతుకంగా, ఒక ఆరోగ్యకరమైన వాతావరణంలో సొంత ఇల్లు ఉందనే ఒక భరోసాను కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇవాళ కులాలకతీతంగా, మతాలకతీతంగా, ఆదాయానికతీతంగా ప్రతి ఒక్కరికీ సొంతంగా గూడును ఏర్పాటుచేయాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం, అలాగే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని రాష్ట్రాల కంటే ముందుండి సుమారుగా 1,93,000 Urban Houses ను కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేయించుకోవడం జరిగింది. ఆ అంశంలో కొత్తగా మనం ఆలోచించాల్సిన అవసరముంది. ఇవాళ ఏదైతే డిమాండ్ ఉందో, ఆ డిమాండ్‌ను కూడా ఒక సాచ్యురేషన్ పాయింట్ క్రింద తీయడానికి గాను హేతుబద్ధమైన డిమాండ్ సర్వే జరగాల్సిన అవసరముంది. దానితో పాటు రానున్న మూడేళ్లలో మనం ఈ రాష్ట్రంలో ఎంత చేయగలమో, ఆ మేరకు గృహ నిర్మాణాలను చేపట్టాల్సి ఉంది. ప్రధానమంత్రి గారిచ్చిన

టార్గెట్ ప్రకారం 2022వ సంవత్సరం నాటికి మన రాష్ట్రంలో కూడా "అందరికీ ఇళ్లు" అనే నినాదం ఏదైతే ఉందో, ఆ నినాదాన్ని పూర్తిగా సాకారం చేసేట్టుగానే ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. నేను ఆ విశ్వాసంతో ఉన్నాను. మనం గతంలో వాంబే గృహాలను చూశాం. ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ స్కీమ్ (I.H.S.) క్రింద గత ప్రభుత్వాలు నిర్మించే ఇండ్లను చూశాం. కొంత సబ్సిడీ, కొంత లోన్ అమౌంట్ క్రింద బ్యాంకుల ద్వారా ఇప్పించి నిర్మించిన గతంలోని ఇండ్లను మనం చూశాం. కానీ, వాటిల్లో సరైన సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేక, సరైన మౌలిక సదుపాయాలు లేక అక్కడ ఆవాసాలకు ఇండ్లను కట్టడం వల్ల కొన్ని ఇండ్లు ఆక్యుపై అయ్యి, కొన్ని ఇండ్లు ఆక్యుపై కాకుండా, కొంతమందికి ఇండ్లు మంజూరు కావడం, మరి కొంత మందికి మంజూరు కాకపోవడం వల్ల గత ప్రభుత్వాల కాలంలో గృహ నిర్మాణం నిమిత్తం పెట్టిన పెట్టుబడి అంతా నిరర్థకమవ్వడం జరిగింది. అవన్నీ కూడా Non performing Assets క్రింద మారిపోయాయి. ఉదాహరణకు మనం విశాఖపట్టణంనకు వెళ్లే దారిలో పెందుర్తి దగ్గర కొండ మీద ఎక్కడో ఇండ్లను ఆయా ప్రభుత్వాలు నిర్మించాయి. కానీ, వాటికి గుమ్మాలు, తలుపులు, కిటికీలు లేవు. ఆయా ఇండ్లు మంజూరైనప్పటికి కూడా నివాసం ఉండటానికి ఆస్కారం లేదు. అలాంటి పరిస్థితే చాలా ఏరియాల్లో ఉంది. రాజమండ్రి నందు కూడా ఎప్పుడో నిర్మాణం కావించిన ఇండ్లు నేటికి కూడా మంజూరు కాలేదు. 2007వ సంవత్సరంలో నిర్మాణం పూర్తిచేసుకున్న ఇండ్లు నేటికి కూడా మంజూరుకు నోచుకోలేదు. ఈ మధ్య కాలంలో ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక లాటరీ సిస్టమ్ ద్వారా, ట్రాన్స్‌పరెంట్‌గా అర్హులైన లబ్దిదారులకు ఇండ్లను మంజూరు చేయడం జరుగుతోంది. కావున, ఈనాడు ఇండ్లను ప్రభుత్వం నిర్మిస్తే, అవి పనికిరాని ఇండ్లుగా కాకుండా పూర్తి స్థాయి Social infrastructureతో ఇండ్ల నిర్మాణం కావించి, ఏ విధంగానైతే మనం పేదలకు ఒక ఆస్తిని క్రియేట్ చేయడానికి పూనుకున్నామో, దానితో పాటు దేశంలో ఇవాళ ఇండ్ల నిర్మాణం చేపట్టడం మూలాన, మొన్న "బాబు వస్తే-జాబు వస్తుంది" అన్నదానికి అనుకూలంగా మన రాష్ట్రానికి 1,93,000 ఇండ్లు ప్లస్ ఎన్.టి.ఆర్. గృహ వసతి అనేదేదైతే ఉందో అవన్నీ చేయడం మూలాన ఎంప్లాయ్‌మెంట్ రేటు అనేది తప్పకుండా రానున్న రోజుల్లో పెరుగుతుందనేదే నా భావన. మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: సర్వేశ్వరరావు గారు, Eight minutes. Are you not ready?

Yes, Sarveswara Rao garu.........

శ్రీ కిడారి సర్వేశ్వరరావు (అరుకువ్యాలీ): అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చి 68 సంవత్సరాలు పూర్తి అయ్యింది. కానీ, రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజానీకం అంతా కూడా

వెనుకబాటుతనానికి గురి అవుతూనే ఉన్నారు. తినడానికి తిండి లేక, ఉండటానికి గూడు లేక, కట్టుకోవడానికి బట్ట లేక చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో గిరిజన ప్రజలు ఈనాడు మన రాష్ట్రంలో ఉన్నారు.  ఈ పరిస్థితులుంటే, ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు గానీ గిరిజన ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదు. ఒకప్రక్క తాగడానికి నీళ్లు లేక వందలాది గిరిజన ప్రజలు ప్రతీ యేటా డయేరియాతో, మలేరియాతో,   వంటి రకరకాల వ్యాధులు ప్రబలడం వల్ల సరైన వైద్యం సకాలంలో అందకపోవడం వల్ల మరణిస్తున్నారు.  ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 'ఎన్.టి.ఆర్.సుజల స్రవంతి' అనే పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజానీకానికి తాగునీటిని అందిస్తామని చెప్పినప్పటికి కూడా, ఇవాళ తాగునీటిని అందించలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉంది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితి. వివరాల్లోకి వెళ్తే,

పాడేరు ఏజెన్సీ ఏరియాకు సంబంధించి 244 గిరిజన గ్రామ పంచాయతీలున్నాయి. అందులో 200 గ్రామ పంచాయతీలకు ఈనాడు బస్సులు వెళ్లని  పరిస్థితి నెలకొని ఉంది. రవాణా సౌకర్యం లేదు. కేవలం 44 పంచాయతీలకు మాత్రమే ఆర్టీసి బస్సులు వెళ్తున్న పరిస్థితి ఈనాడు ఉంది. 200 గ్రామ పంచాయతీలకు బస్సులు వెళ్లలేని పరిస్థితి ప్రస్తుతం పాడేరు ఏజెన్సీలో ఉంది. సుమారు 3 వేల గిరిజన గ్రామాలుంటే, ఆ మూడు వేల గ్రామాల్లో చాలా గ్రామాలకు ఈనాటి వరకు తాగునీటి సదుపాయంలేని  పరిస్థితి ఉంది.

**1.30 PM(14)**

మరో దుర్మార్గం ఏమంటే సీలేరు, మాచ్‌ఖండ్‌లలో సుమారు 750మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తి అవుతుండగా, వందలాది సమీప గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేని పరిస్థితి ఉంది. గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు కాని, ఇప్పుడు పరిపాలిస్తున్న ప్రభుత్వాలు కాని గిరిజనులు అన్యాయాలకు గురౌతున్నా పట్టించుకోకుండానే మేము మేలు చేస్తున్నామని ఒక ప్రక్క చెప్పుకుంటున్న దుర్మార్గమైన పరిస్థితులు ఉన్నాయి. త్రాగునీరు లేదు, రోడ్లు లేవు, రోడ్లు ఉన్నా బస్ సౌకర్యం లేదు. ఆరోగ్య పరిస్థితి చూస్తే ఇప్పటి వరకు ఒక్క స్పెషలిస్ట్ డాక్టరు కూడా గిరిజన ప్రాంతాల్లో లేరు. ప్రమాదాలు, యాక్సిడెంట్స్ జరిగినప్పుడు కాని, గర్భిణీ స్త్రీల ప్రసవ సమయంలోనూ విశాఖపట్నంకు తీసుకు రావల్సిన పరిస్థితి ఉంది. అక్కడ నుండి విశాఖపట్నం రావాలంటే సుమారు మూడు గంటల సమయం పడుతుంది. ఈ మూడుగంటల ప్రయాణ సమయంలోనే ఎంతో మంది ప్రాణాలు గాలిలో  కలిసిపోతున్న పరిస్థితులు అక్కడ ఉన్నాయి.

కాబట్టి దయచేసి మైదాన ప్రాంతాల తరహాలోనే అక్కడ కూడా గిరిజనులైన గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధచూపించాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించినట్లైతే బాగుంటుందని కోరుకుంటున్నాను.

గిరిజన ప్రాంతాలో ఇటువంటి పరిస్థితులుంటే, మరోప్రక్క నిరుద్యోగ పరిస్థితి రోజురోజుకు పెరిగిపోతుంది. అక్కడ నిరుద్యోగం పెరగడానికి రకరకాల కారణాలున్నాయి. తమకు తెలుసు.నిరుద్యోగ యువత దారిమళ్లే పరిస్థితులున్నాయి. టూరిజం పేరుతో మాకు స్వీపర్ ఉద్యోగాలు ఇస్తున్నారు. మాకు స్వీపరు ఉద్యోగాలు తప్ప మరే ఉద్యోగాలు లేవా అధ్యక్షా? మేనేజరు ఉద్యోగాలేమో మైదాన ప్రాంతాల వారికి ఇస్తూ, గిరిజన ప్రాంతాల వారికి కప్పులు కడిగే ఉద్యోగాలు ఇస్తున్నారు. గిరిజన సహకార సంఘాల్ని ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనే ప్రయత్నం చేస్తుంది. ఎవరైతే పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకున్నారో ఆ గిరిజనులందరికీ సేల్స్‌మాన్ ఉద్యోగాలు ఇచ్చి వారందరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పరిస్థితులు ఉండగా, ఆ విధానానికి కూడా డీలర్‌షిప్స్ పెడుతున్నారు. మైదాన ప్రాంతంలో ఏవిధంగానైతే డీలర్‌షిప్స్ పెడుతున్నారో అదే తరహాలో గిరిజన ప్రాంతాల్లో కూడా డీలర్‌షిప్స్ పెట్టి గిరిజన సహకార సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి వాటిని తొలగించే పద్ధతిలో ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయి. ఇది బాధాకరమైన విషయం. ఇప్పుడు పనిచేస్తున్న ఉద్యోగులు పదవీ విరమణ పొందితే, ఆ స్థానంలో అర్హతలుండే స్థానిక గిరిజనులను భర్తీ చేయకుండా మైదాన ప్రాంతాల్లోని వ్యక్తులను నియమించుకుంటున్న పరిస్థితిని చూస్తుంటే బాధగా ఉంది.

సీలేరు, మాచ్‌ఖండ్ పవర్ ప్రాజెక్టుల్లో సుమారు 750మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంటే, ఎక్కడైతే విద్యుత్ ఇండస్ట్రీ ఏర్పాటు అవుతుందో ఆ సమీప ప్రాంతాలకు విద్యుత్ అవకాశాలు కల్పించి మిగిలిన ప్రాంతాలకు తదుపరి అవకాశాలు కల్పిస్తాయి. గిరిజన ప్రాంతాల విషయంలో అక్కడున్న ప్రాంతాలకు వెలుగును ఇవ్వడం లేదు. మైదాన ప్రాంతాలైన విశాఖపట్నం, లేదా ఇతర ప్రాంతాలకు విద్యుత్‌ను తీసుకువెళుతున్నారు. నా నియోజకవర్గంలో సుమారు 17,200 గ్రామాలకు ఇంకనూ విద్యుత్ లేదంటే ఎంతటి దుర్మార్గమో ఒకసారి ఆలోచించాల్సి ఉంది. మనం ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం, జెండా ఎగురవేసుకుంటుంటాం. ఈరాష్ట్రం అభివృద్ధి చెందింది, ఈ రాష్ట్ర ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉన్నారని స్వాతంత్ర్యదినోత్సవాలు జరుపుకునే పరిస్థితుల్లో ఇంత దుర్మార్గమైన పరిస్థితుల్లో చీకట్లో మేము మగ్గిపోతున్నాం. కాబట్టి పరిపాలించే ప్రభుత్వాలు కాని, పాలకులు కాని ఆలోచించాలని కోరుకుంటున్నాను.

ఇళ్ల నిర్మాణాల విషయానికొస్తే, గతంలో ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కాని, ఈనాటి ఎన్‌టిఆర్ ఇళ్ల నిర్మాణాలు కాని, మోసం చేసే పరిస్థితులు ఉన్నాయి. ఈనాడు ఉన్న ఇళ్లు పీకేసుకొని రోడ్డుమీద పడ్డ పరిస్థితి ఉంది. హుద్‌హుద్ తుపాన్ సంఘటనలో పాలమామిడివలస, మేదర్‌సోలా, చిట్టంగొందిలోని గిరిజనులు చిన్నచిన్న కర్రలు పాతుకొని ఆ కర్రలకు బట్టలు కట్టుకొని అందులో జీవిస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం రూ.7లక్షలు ఇస్తామని చెప్పి కేవలం రూ.5లక్షలు మాత్రమే ఇచ్చి మిగిలిన రూ.2లక్షలు ఇవ్వని పరిస్థితి ఈరోజు నెలకొని ఉంది. వాళ్లకు ఇళ్లు నిర్మిస్తామని చెప్పి, నిర్మించకుండా వారిని రోడ్డుమీద వదిలేసిన పరిస్థితి ఉంది. వందలాది మంది గిరిజన ప్రజలు, ఉన్న ఇళ్లు పీకేసుకొని వారికున్న డబ్బుతో బేస్‌మెంట్ వరకు నిర్మించుకొంటే, బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు మేము డబ్బులు ఇవ్వమని ప్రభుత్వాలు చెబుతుంటే, వాళ్లందరూ ఏమైపోవాలో ఒకసారి ఆలోచించండి అధ్యక్షా. గిరిజన ప్రజలందరూ నిర్వాసితులు అవుతున్న పరిస్థితి నెలకొని ఉంటే, ప్రభుత్వాలు బాగా పనిచేస్తున్నాయంటూ, ఇందిరమ్మ ఇళ్లు, ఎన్‌టిఆర్ గృహనిర్మాణాలు చేపడుతున్నాం, ఎన్‌టీఆర్ సుజల స్రవంతి ఇస్తున్నాం అని చెప్పుకునే ప్రభుత్వాలు ఏమిచేస్తున్నాయో, గడచిన రెండు సంవత్సరాలుగా ఎన్ని ఇళ్లు నిర్మించారో చెప్పాలని తమద్వారా అడుగుతున్నాను.

మన పొరుగు రాష్ట్రం అయిన తెలంగాణా రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుండగా, మన రాష్ట్రంలో గిరిజన విద్యార్థులు ఎవరైతే ఉన్నారో వారికి హాస్టల్స్‌లో దొడ్డు బియ్యంను సరఫరా చేస్తున్నారు. ఇది చాలా దుర్మార్గమైన విషయం. ఒకప్రక్క విద్యార్థులకు ఉపకారవేతనాలు పెంపుదల చేసే పరిస్థితి లేదు, మరో ప్రక్క దొడ్డుబియ్యం సరఫరా చేస్తున్నారు. మేము చాలా బాగా పనిచేస్తున్నాం, హాస్టల్ విద్యార్థులను బాగా చూసుకుంటున్నాం అని చెప్పుకునే ప్రభుత్వాలు విద్యార్థులకు సన్నబియ్యం ఎందుకు సరఫరా చేయలేదు? ఎందుకు ఉపకారవేతనాలు పెంచడం లేదో ఒక్కసారి ఆలోచించాలని తమద్వారా కోరుతున్నాను. నా పాడేరు నియోజకవర్గంలోనే 119 హాస్టల్స్ ఉన్నాయి. సుమారు 70,000 మంది విద్యార్థులున్నారు. ఆ విద్యార్థుల సంక్షేమం కోసం, ఆరోగ్యం కోసం అక్కడ ఒక హెల్త్ అసిస్టెంట్‌ను కాని, ఒక డాక్టరును కాని నియమించినట్లైతే, విద్యార్థులకు ఏవైనా చిన్నచిన్న రోగాలు వచ్చినా, పెద్దపెద్ద ప్రమాదకరమైన వ్యాధులు వచ్చినా వారిని కాపాడేందుకు వీలుంటుంది. ఇటీవలే రెండు మూడు హాస్టల్స్‌లో విద్యార్థులు చనిపోతున్న పరిస్థితులు చూశాం. నా నియోజకవర్గంలో కూడా ఇద్దరు పిల్లలు చనిపోయిన పరిస్థితులన్నాయి. వారిన కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది కాబట్టి దయచేసి మానవతా దృక్పథంతో తమరు కాని, మంత్రులు కాని, గౌరవ ముఖ్యమంత్రిగారు గాని, ఆలోచించి రాష్ట్రంలోని

13జిల్లాలలో మారుమూల ప్రాంతాలైన గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులందరినీ అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని తెలియజేస్తున్నాను.

గిరిజన ప్రాంతాలకు మొన్ననే సబ్‌ప్లాన్ నిధులు రూ.24కోట్లు ఇస్తే, అందులో 4కోట్లు గిరిజన ప్రాంతానికి మరో రూ.20కోట్లు మైదాన ప్రాంతానికి ఇచ్చారు. విజయనగరం జిల్లాలో సుమారు రూ.18-20కోట్లు ఇస్తే, రూ.2-3కోట్లు గిరిజన ప్రాంతానికి, రూ.18కోట్లు మైదాన ప్రాంతానికి కేటాయించారు. ఇదేనా గిరిజన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వాలు చేస్తున్న మేలు? ఈవిధంగా చేస్తే గిరిజన ప్రాంత ప్రజలు ఎప్పుడు బాగుపడతారు? ఎప్పుడు అభివృద్ధి చెందుతారు? గిరిజన ప్రాంతాలకు త్రాగునీరు, రోడ్డు సదుపాయాలు, ఎప్పుడు ఇళ్లు నిర్మాణాలు చేపడతారు, గిరిజన విద్యార్థులకు ఏరకమైన మేలు చేసే అవకాశాలున్నాయని తమద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దయచేసి గౌరవ సభ్యులందరూ ఆలోచించి, ఎవరైతే వెనుకబాటుతనానికి గురౌతున్న గిరిజన ప్రజలున్నారో, ఆదివాసి ప్రజలున్నారో, వారి సంపదల్ని దోచుకునే విధానాలపై ఆలోచించకుండా, ఆ ప్రజల్ని బాగుచేసే విధంగా వారికి కనీసావసరాలైన గృహం, తినేందుకు తిండి, కట్టుకునేందుకు బట్ట, త్రాగేందుకు మంచినీరు, చీకటి పడిన తర్వాత ఆ ప్రాంతాల్లో వెలుగులు నింపడానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః రఘుపతి గారూ..

శ్రీ కె.రఘుపతి (బాపట్ల): అధ్యక్షా, దేవాదాయ శాఖ మీద మాట్లాడుతున్నాను. ఈరోజు మనందరం కూడా "భగవంతునికి భక్తునికి అనుసంధానం అయినది అంబికా దర్బారు బత్తి" అని చెప్పుకోవడమే కాదు అధ్యక్షా, భగవంతునికి భక్తునికి అనుసంధానంగా అక్కడ ఉన్న పేద, పౌరోహిత్యం చేసుకునే పూజారులు, అర్చకులు మొదలైన వారిగురించి దేవాదాయ శాఖ చేస్తున్న ప్రయత్నం చాల అరకొరగా ఉంది. ప్రత్యేకించి దేవాదాయశాఖ కింద ఉన్న దేవాలయాలు పడే పాట్లు అంతా ఇంతా కాదు. పౌరోహిత్యం చేసుకునే పూజారులకు ఇచ్చే జీతభత్యాలు కాని, ధూప, దీప, నైవేద్యాలకు మనం ఇస్తున్నవి చాలా అరకొరగా ఉంటున్నాయి. కొత్తగా దేవాలయాలు కట్టేందుకు చూపిస్తున్న ఉత్సాహం చూస్తేనే చాలా ఆశ్చర్యం వేస్తుంది.

**1.40 pm(15)**

పాత దేవాలయాలు ఒకపక్క పాడుపడిపోతూ ఉంటే, కొత్త దేవాలయాలు కట్టుకోవడానికి చాలామంది ముందుకు వస్తుంటారు. దానికి కారణం ఏమని నేను ఆలోచిస్తే, ప్రత్యేకించి endowments వాళ్ల బాధ భరించలేక, ఆ ఊళ్లల్లో ఉంటున్నవారు కూడా దేవాలయం కట్టుకోవాలి, దేవుని అనుగ్రహంలో

మనమందరం బాగుండాలనే వాళ్లు కూడా, దేవాదాయ శాఖ చేసే అకృత్యాల వల్ల వాటిలో వాళ్లు వెళ్లి ఆ దేవాలయ అభివృద్ధి కోసం వాళ్లు పాలుపంచుకోలేక ఆ దేవాలయాన్ని అక్కడ వదిలిపెట్టి, కొత్త దేవాలయాన్ని కట్టుకునే పరిస్థితి ఈరోజున ఏర్పడుతున్నది. ఈరోజు తెలుగుదేశం మ్యానిఫెస్టోలో కూడా బ్రాహ్మణుల గురించి, ప్రత్యేకించి పౌరోహిత్యం చేసుకునే వాళ్ల గురించి, దేవాలయంలో పనిచేస్తున్న పురోహితుల గురించి చాలా విషయాలు చెప్పారు. దాదాపు రూ.500 కోట్లతో ఒక కార్పోరేషన్‌ను కూడా ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషం. ఈ క్రమంలోనే ఈరోజు దేవాలయాల అభివృద్ధి, దేవాలయాల గురించి, మనకు Tourism Circuit లో కూడా "Temple Tourism" అనేది మనం ప్రత్యేకంగా పెట్టుకున్నాం. మరి ఆ క్రమంలో ఈరోజు దేవాదాయ శాఖకు కేటాయించిన నిధులు చూస్తే చాలా అరకొరగా ఉన్నాయి. మీలాగా, ప్రత్యేకంగా, కోటప్ప కొండ దేవాలయం మీద శ్రద్ధ కనపరచి, మీరు స్పీకర్‌గా ఉంటూ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం వల్లనే ఈరోజు అంతంత మాత్రంగా ఆ కోటప్ప కొండ అభివృద్ధికి నోచుకుంటోంది. ఈ రకంగా మన 13 జిల్లాలలో ఉన్న అద్భుతమైన దేవాలయాలు, ఎటువంటి attention కి నోచుకోక, వెనుకబడుతున్న పరిస్థితిని మనమందరం కూడా గమనించాలి. ఈ క్రమంలో భక్తులకు, భగవంతునికి మధ్య ఉన్న ఆ పూజారిని, పూజారి వ్యవస్థను రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. వారికి తగిన గౌరవం లభించే విధంగా చేయాలి. ఈరోజు Endowment Department లో పనిచేసిన క్లాస్ ఫోర్ ఉద్యోగస్తుని కన్నా తక్కువ జీతం వచ్చే పరిస్థితి పూజారికి ఉంది. ఈ రకంగా మనకు మనమే వారిని కించపరిచే విధంగా చేస్తున్న పరిస్థితి. చాలా దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలు కూడా నోచుకోలేని పరిస్థితి. గతంలో ఎంతో పెద్ద మనసు చేసుకుని ఎన్నో వేల ఎకరాలు ఈ దేవాలయాలకు దాతలు ఇచ్చినా వాటిని సరిగ్గా మనం పరిరక్షించుకోలేని పరిస్థితి ఈరోజుకి కూడా ఉందంటే చాలా బాధేస్తుంది. ఎన్నోచోట్ల అన్యాక్రాంతం అయిపోతే దానిమీద కూడా ఎటువంటి చర్యలుతీసుకోలేని పరిస్థితి. ఈరోజు ప్రత్యేకించి సింహాచలం గురించి మాట్లాడుకుంటే, అన్యాక్రాంతం అయిన వాళ్లకి దానికి అప్పజెప్పే కార్యక్రమం కూడా చేస్తున్నదానికి మరి ఏరకంగా ఆలోచించాలో దయచేసి గమనించండి. ఈ రకంగా దేవాలయాలకు పెద్దవాళ్లు, పూర్వికులు ఇచ్చిన ఆస్తుల్ని వాటి కిందనే ఉంచి, వాటిని పరిరక్షించి, వాటికి ఆదాయం పెరిగే విధంగా మనం ఆలోచనలు చేసి, ఆ దేవాలయాల అభివృద్ధి కోసం మనం ఎంతో చేయాల్సింది ఉండగా, అవి అన్యాక్రాంతం అవుతూ ఉంటే, దానిని officialize చేయడానికి ప్రయత్నం చేయడమన్నది చాలా దుర్మార్గం. ఈ క్రమంలో తప్పకుండా, ఏదైతే ప్రభుత్వం ఆలోచనలో "Temple Tourism" కింద మనం అభివృద్ధి చేద్దామనుకునేటువంటి క్రమంలో ఏరకమైన ఆలోచన చేస్తుందో, దాంట్లో ఆర్థికంగా ఈ దేవాలయాలన్నీ కూడా పరిపుష్టి సంపాదిస్తే తప్ప మనం అనుకున్నది సాధించలేము. ఈమధ్యనే సోదర శాసనసభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణగారు కూడా లేపాక్షి

ఉత్సవాలు జరిపి, ఆ దేవాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయించినందుకు వారిని అభినందిస్తున్నాను. ఈరకంగా ప్రతీ ఒక్కళ్లం కూడా మన ప్రాంతంలో ఉన్న దేవాలయాలను adopt చేసుకోవలసిన అవసరం, ప్రత్యేకించి ప్రతీ మంత్రి మీద కూడా ఉందనే అంశాన్ని, మీరు ప్రత్యేకించి, స్పీకర్‌గా కోటప్పకొండ మీద ప్రత్యేక శ్రద్ధ చూపించడం ద్వారా ఈరోజు కొంత అభివృద్ధిని సాధించారు. ఆ రకంగా మంత్రులందరూ కూడా ప్రతీ ఒక్క దేవాలయాన్ని ఆ రకంగా తీసుకుని, మనం ముందుకు తీసుకువెళ్తే తప్ప మంచి వైభవాన్ని మనం తిరిగి చూడలేని పరిస్థితి ఉంది.

అలాగే ఈరోజు మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా 60 సంవత్సరాలు దాటిన బ్రాహ్మణులకు మనం ఇండ్ల స్థలాలు, రూ.1,000లు పెన్షన్ ఇస్తామన్నాం. దాంట్లో ఏరకంగా కూడా ఒక అడుగు ముందుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి దానిని చూడాలి. అలాగే రూ.2 లక్షల కన్నా తక్కువ ఆదాయం ఉన్న గుళ్లల్లో ఉన్న భూముల్ని, దానిమీద పని చేసుకునే పురోహితులకే వాటిని సాగుచేసుకునే అవకాశం ఇచ్చాం. వీళ్లకి రిటైర్‌మెంట్ కూడా లేదు. ఈ క్రమంలో ఆ భూములకు మనం హక్కు కల్పిస్తూ పాస్‌బుక్ వాళ్ల పేరు మీద రిలీజ్ చేయకపోతే ఏ రకంగా వాళ్లు వ్యవసాయం చేసుకుంటారని అడుగుతున్నాను. తప్పకుండా వాళ్ల పేరుమీద పాస్‌బుక్స్ ఇష్యూ చేస్తే తప్ప, వాళ్లకు సరైన మేలు చేసిన వాళ్లం కాదనే అంశాన్ని కూడా ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ క్రమంలో నేను ప్రభుత్వాన్ని కోరుకునేది ఒక్కటే. ఇప్పుడు దేవాదాయ శాఖకు కేటాయించిన నిధులు సరిపోవు. తప్పకుండా మనం అనుకున్న క్రమంలో దీనిలో అభివృద్ధి సాధించాలంటే మరింత కేటాయింపులు జరపాలి. అలాగే మనకు తలమానికం అయిన తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎంతోమంది భక్తులు వేల కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్నారు. కానీ ఆ క్రమంలో ప్రభుత్వం interference చాలా తక్కువగా ఉంటుంది. సరైన డైరెక్షన్‌లో దాని దగ్గరున్న వనరులను మనం ఖర్చు చేయలేకపోతున్నాం. ఈ క్రమంలో కూడా ప్రభుత్వం దానిమీద మరిన్ని ఆలోచనలు చేయాలి. మరిన్ని మంచి కార్యక్రమాల్లో ధార్మికంగా ఈ కార్యక్రమాలు తీసుకొని వెళ్లి, హిందూ మత గౌరవం పెరిగే విధంగా మనకున్న ఆచారాల్ని, వ్యవహారాల్ని చక్కగా ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో మనం తీసుకోవలసిన కార్యక్రమాలు ఇంకా ఎన్నో ఉన్నాయన్న విషయాన్ని మరొక్కసారి మీద్వారా ఈ సభ ద్వారా ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్‌: అజెండాలోని ఐటమ్స్ కంప్లీట్ అయ్యేంతవరకు కూడా సభ కొనసాగుతుంది. అందుకనే మన సభ్యులందరికీ, including Media, working lunch లాంజ్‌లో ఏర్పాటుచేయడమయినది. నారాయణస్వామి గారూ మాట్లాడండి.

శ్రీ కె.నారాయణస్వామి (గంగాధర నెల్లూరు): ధన్యవాదాలు అధ్యక్షా. ఈ సభలో ఉన్న శాసనసభ్యులందరికీ కూడా ఈ ఆవేదన ఉంది. మీకు కూడా కొన్ని నిజాలు తెలుపుతున్నాము. గృహ నిర్మాణం గురించి మన మ్యానిఫెస్టోలో పేదవాడికి ఒక ఆశ కల్పించాము. పేదవాడికి కులం, మతం, పార్టీ లేదు, మ్యానిఫెస్టోలో పెడుతున్నాము, మేము అధికారంలోకి వచ్చాక మూడు సెంట్లు భూమి ఇప్పిస్తూ, మీకు గృహ నిర్మాణ కార్యక్రమాలు చేపడతామని ఒక మ్యానిఫెస్టో కూడా విడుదల చేయడం జరిగింది. పేదవాడు ఆశ పడతాడు. నిజంగా ఇటువంటి ప్రభుత్వం వస్తోంది, ఇంతకుముందు ఇందిరాగాంధీ ఉండేటప్పుడు పేదవారికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఇళ్లు నిర్మాణం చేసుకున్నారు. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు అని పెట్టి, కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ఇండ్లను నిర్మించారు. ఇప్పుడు ప్రతీ గ్రామంలో కూడా దాదాపు 20, 30, 40 కుటుంబాలు ఇండ్ల స్థలాలు లేకుండా అలమటిస్తున్నారు. ఇప్పుడు ఉండే ముఖ్యమంత్రిగారు మ్యానిఫెస్టోలో వాగ్దానం చేశారు. కచ్చితంగా మూడు సెంట్లు ఇస్తారని ఒకే ఒక ఆలోచనతో పేదవాళ్లందరూ కూడా ఓట్లు వేయడం జరిగింది. ఇళ్ల స్థలాలు లేకుండా, మూడు సెంట్లు ఇవ్వకుండా, రెండు లక్షలు కాదు గదా ముప్పై లక్షలు ఇస్తే కూడా పేదవాడు ఇల్లు ఎక్కడ కట్టుకోవాలో మాకు అర్థం కావడం లేదు. నేను చిత్తూరు జిల్లా నుంచి వచ్చాను. (అధికార పార్టీ సభ్యులచే అభ్యంతరం) అయ్యా వినండి. మేము అడిగేది ఓటేసిన పేదవాడి గురించి. దయచేసి అది గుర్తుంచుకోండి. ఓట్లు వేస్తున్నది 70 శాతం పేదవారు. పేదవాడు ఓటు వేస్తేనే ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు అవుతుంది. మేము కలెక్టరుగారి దృష్టికి తీసుకెళ్లాము. మాకు Land Acquisition పైన ban పెట్టారు. మేము ఎటువంటి పరిస్థితిలో ఇళ్ల స్థలాలు, స్మశానాలకు సంబంధించిన స్థలాలను కొనలేము. మీ గుడిసెలు ఎక్కడైనా ఉంటే అక్కడ ఇండ్లు ఏర్పాటుచేసే కార్యక్రమంలో... అది కూడా Enjoyment Certificate ఇప్పించగలుగుతాము గాని, ban ఉండేటప్పుడు మేము ఏం చేయగలుగుతామని మాట్లాడటం కూడా జరిగింది.

అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వానికి మళ్లీ విన్నవించుకొంటున్నాను. మీరు Land Acquisition లేకుండా layout ప్రకారం 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బిసీలకు ఇవ్వాలని కూడా ఒక జి.ఒ. ఇష్యూ చేశారు. ప్రతీ గ్రామానికి మూడు, నాలుగు ఇండ్లు అని పెట్టారు. Layout అంటే అక్కడ స్థలం ఉండాలి. స్థలం లేనప్పుడు మీరు 20, 30, 40 ఇండ్లు ఏవిధంగా కట్టిస్తారో ఒకసారి ఆలోచించండి. ఎందుకంటే మీ నియోజకవర్గంలో మీరు ఎంత అభివృద్ధి చేశారో సాక్షాత్తు గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. అదే విధంగా మా నియోజకవర్గంలో కూడా ఓట్లు వేసినందుకు మేము కూడా శాసనసభ్యులుగా వచ్చినవారమే.

**1.50pm (16)**

ఒక ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు, పెన్షన్ ఇచ్చే పరిస్థితి లేదు. మీరు కనీసం ఒక దృక్పథంతో land acquisition పెట్టే కార్యక్రమం తీసుకోండి. మంచి పేరు వస్తుంది. ఇళ్ళ స్థలాలే లేకుండా ఇండ్లు ఏర్పాటు చేసి కేవలం లెక్కలు చూపిస్తున్నారు. '2 లక్షల ఇళ్ళు కట్టిస్తామంటున్నారు. దీనికి రూ.5500 కోట్లు కావాలి, బడ్జెట్‌లో మేము రూ.660 కోట్లు ఇచ్చాము, పేదవాళ్ళ కోసం మేము పరితపిస్తున్నాము, ఇళ్ళు కట్టించే కార్యక్రమం ఇంతకు ముందు ఎవ్వరూ చేయలేదు, మేము చేస్తున్నాము, మమ్మల్ని నమ్మండి' అని కేవలం అబద్ధాలు చెప్పే కార్యక్రమాలు తప్ప, అసెంబ్లీలో నిజాలు చెప్పే కార్యక్రమం తీసుకురావడం లేదు.

అధ్యక్షా, చిన్న విన్నపం. మీరు (ప్రభుత్వం) ఎస్సీ సబ్‌ప్లాన్, ఎస్టీ సబ్‌ప్లాన్, బీసీ సబ్‌ప్లాన్ అని సబ్‌ప్లాన్స్ పెట్టారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారున్నారిక్కడ. ఇక్కడ రావెల కిశోర్‌బాబు మంత్రిగారున్నారు. అధ్యక్షా, మా దురదృష్టమేమో గానీ సరైన మంత్రిగారిని ఇచ్చారు. (ప్రతిపక్ష సభ్యులచే నవ్వులు) ఎటువంటి figures ఇస్తారంటే... నేను కూడా కొద్దిగా సీనియర్ శాసనసభ్యుడినే అనుకుంటాను. అధ్యక్షా, మీరు హోం మినిష్టరుగా పుత్తూరుకు వచ్చినప్పుడు నేను మిమ్మల్ని చూశాను. మేము వచ్చి మీకు దండ(పూలమాల) వేసేందుకు కూడా అర్హత లేకుండా చేసిన వ్యక్తులు ఆరోజుంటే, మీరు ఒకే మాట అన్నారు. ఏ పార్టీ అయినా గానీ వచ్చి, సభలో పాల్గొంటే తప్పు లేదన్నారు. అధ్యక్షా, మాకు మంచి మంత్రిని ఇచ్చారు. ఆయన దగ్గర బైబిల్ పెట్టుకుంటున్నారో, భగవద్గీత పెట్టుకుంటున్నారో, ఖురాన్ పెట్టుకుంటున్నారో నాకైతే తెలియదు గానీ, ఎంత పచ్చి అబద్ధాలు చెప్తాడంటే, ఈ దేశంలో ఏ మంత్రీ చెప్పనటువంటి పచ్చి అబద్ధాలు చెప్తాడు. ముఖ్యమంత్రి గారు ఎస్సీ సబ్‌ప్లాన్ కింద 462 రోడ్లు sanction చేశారు. రూ.231.69 కోట్లు release చేస్తే, చిత్తూరు జిల్లాకు 62 వర్కులు వచ్చాయి. అవికూడా ఒక కిలోమీటరు లోపల వేసే బి.టి. రోడ్లు. (బెల్)

అధ్యక్షా, దయచేసి వినండి. నాకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషం లేదు. ఇప్పటివరకూ దానికి టెండర్లు పెట్టకుండా, డిసెంబరులో టెండర్లు పెట్టించారు. సబ్‌ప్లాన్‌లో టెండర్లు పెట్టించిన తరువాత, టెండర్లు తీసుకున్నారు. హరిజన వాడకూ, మెయిన్ రోడ్డుకూ మధ్యనుండే ఒక కిలోమీటరు లోపల ఉండే రోడ్లు..., ఆ రోడ్లు కూడా అన్ని గ్రామాలపైనా పోతాయి. కానీ మంత్రిగారు కలెక్టరు గారికి ఆదేశాలిచ్చి, టెండర్లు అయిన దానిని కూడా నిలిపివేయమంటే... ఇక సబ్‌ప్లాన్ గురించి మాట్లాడే అర్హత వీళ్ళకు ఎక్కడుంది? (చేతిలో పట్టుకుని ఉన్న పేపర్లను సభాపతికి చూపిస్తూ) అధ్యక్షా, మీకు ఇవి ఇస్తాను. ఇవి మొదటి రోజే మీకు కూడా ఇచ్చాను.

MR.SPEAKER : Please conclude.

శ్రీ కె.నారాయణ స్వామిః అధ్యక్షా, నేను వ్యక్తిగతంగా మాట్లాడడం లేదు. బాధ అధ్యక్షా. వాళ్ళు హాస్టల్స్‌లో చదవలేదా? మా జీవితమంతా హాస్టల్స్‌లో చదువుకొని పైకి వచ్చినవాళ్ళం. A.P. SC Committee లో అనితమ్మ గారు కలెక్టరు గారికి report ఇచ్చారు. తెలుగుదేశంలో ఎస్సీలున్నారు, ఎస్టీలున్నారు, బీసీలున్నారు. అన్ని castes కి సంబంధించిన వారున్నారు. ఓట్లు వేసే దానికి మాత్రం వాళ్ళు caste ను ఉపయోగించుకుంటున్నారు గానీ, వాళ్లకు అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు మాత్రం ముందుకు రావడం లేదు. ఎందుకు చెప్తున్నానంటే బాధ. అతనికి (శ్రీ రావెల కిశోర్ బాబు) ఆకలి బాధ లేదు. లేచి విపరీతంగా మాట్లాడతాడు. ఆయన్ని కేవలం తిట్టేదానికి పెట్టుకున్నారేమో గానీ పనులు చేసే దానికి మాత్రం పెట్టుకోలేదు.

(కొందరు అధికార పక్ష సభ్యుల అభ్యంతరాలచే సభకు స్వల్ప అంతరాయం కలుగసాగింది)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్...

శ్రీ కె.నారాయణ స్వామిః అధ్యక్షా, మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

MR.SPEAKER : Ok, Please conclude.

శ్రీ కె.నారాయణ స్వామిః అధ్యక్షా, నాకు ఎవ్వరి మీదా కసి లేదు అధ్యక్షా.

MR.SPEAKER : That's ok, Please conclude.

శ్రీ కె.నారాయణ స్వామిః అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని కొరేదేమంటే land acquisition చేయండి. కులం, మతం, పార్టీలు లేకుండా పేదవాళ్ళందరికీ ఇళ్ళ స్థలాలిచ్చే కార్యక్రమం చేయండి. అధ్యక్షా, Assignment... అన్యాయంగా ఉంది. ఇంతవరకు భూమి పంపిణీ చేయలేదు. రెండు సంవత్సరాలుగా భూమి పంపిణీ చేయలేదు. మీరు ఇంతకు ముందు హోం మినిస్టరుగా ఉన్నారు. మూడు నెలల్లో భూమి పంపిణీ చేశారు.

(కొందరు అధికార పక్ష సభ్యుల అభ్యంతరాలచే సభకు స్వల్ప అంతరాయం కలుగసాగింది)

స్వర్గీయ డా.రాజశేఖర రెడ్డి గారు కులాలు, మతాలకతీతంగా, ఒక దేవుడిలా ప్రతీ ఒక్కరికీ చేశారు. వీళ్ళు కేవలం మాట్లాడతారే గానీ, ఒక్క పని కూడా చేసేది లేదు. (బెల్) భూ పంపిణీ కూడా ban పెట్టారు. Ban పెడితే, భూములు ఎలా ఇస్తారు? గట్టిగా మాట్లాడితే, గట్టిగా మాట్లాడారు, ఉద్రిక్తంగా మమాట్లాడారు, కోపంగా మాట్లాడారు అని అంటారే గానీ అధ్యక్షా, భూమి పంపిణీ లేకుండా పేదవాడు ఎలా ముందుకు పోతాడు? (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః రవి కుమార్ గారూ..

(ఆ సందర్భంలో కొందరు ప్రతిపక్ష సభ్యులు తమ సభ్యుడు చెబుతున్న విషయం పూర్తి చేసేందుకు వారికి అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Ok, please conclude in a sentence. Please, దయచేసి conclude చేయండి.

శ్రీ కె.నారాయణ స్వామిః రాజశేఖర రెడ్డి గారు ఇందిరమ్మ గ్రామాల్లో ఇళ్ళు కట్టించారు. అన్నీ స్టార్ట్ అయ్యి, కొన్నింటికి బిల్లులు రాలేదు. మీద్వారా ఒక కమిటీ వేశారు. దాదాపు 2 లక్షల ఇళ్ళకి బిల్లులు లేకుండా నిలిచిపోయాయి. పోనీ... వీళ్ళ కమిటీ ఏమైంది? దాని మీద ఎంక్వైరీ ఏమైంది? వాళ్ళకేమైనా బిల్లులిస్తున్నారా? లేదా?

MR. SPEAKER : Ok, please conclude

శ్రీ కె.నారాయణ స్వామిః కేవలం figures చెప్పుకొని పరిగెత్తడం తప్ప...

MR. SPEAKER : Ok, please conclude, దయచేసి conclude చేయండి.

శ్రీ కె. నారాయణ స్వామిః ప్రతీ ఎమ్మెల్యేకి ఉండే బాధలే ఇవి. నా ఉద్దేశ్యమేమంటే, మీరు Assignment Committee ని ఏర్పాటు చేసి, భూపంపిణీ కార్యక్రమం చేయండి.

MR. SPEAKER : Ok, right. Yes...

శ్రీ కె.నారాయణ స్వామిః ల్యాండ్ లేని వాళ్ళకు మూడు సెంట్లు ఇచ్చి (మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER : Ok. Yes, Ravi Kumar garu, 8 minutes please...

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): అధ్యక్షా, నమస్కారం. ఈరోజు రాష్ట్రంలో ఇళ్ళ నిర్మాణ కార్యక్రమం కోసం, చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం..., ప్రతీ ఒక్కరికీ కూడా... పేదవాడైనా సరే, సౌకర్యవంతంగా ఉండాలి, రెండు బెడ్‌రూములతో ఇల్లు కట్టాలని ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం, చాలా హర్షించదగిన నిర్ణయం. అయితే, ఇక్కడొక సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో చేసిన దాని గురించి వాళ్ళెప్పుడూ మాట్లాడుతూ ఉంటారు, అక్కడున్నటువంటి శాసనసభ్యులు తరచుగా గొప్ప పరిపాలన అని అంటుంటారు. గొప్ప పరిపాలన ఏంటంటే, అందరికీ ఇళ్ళిచ్చామని చెప్తూ sanctions ఇవ్వడం, ఇచ్చిన ఇళ్ళని లబ్ధిదారులకు కూడా తెలియకుండా ఆ ఇళ్ళ బిల్లులన్నింటినీ తినేయడం, కాజేయడమే గొప్ప పరిపాలనకి నిదర్శనం. నేను ఈ ప్రభుత్వానికి ఒక్కటే విన్నవిస్తున్నాను. మొన్న కూడా ఇల్లు మంజూరు చేయాలని చూస్తే, ఎవరి పేరు touch చేసినా కూడా, వారి పేరుపైన బిల్లు అయిపోయి ఉంది. వాళ్ళేమో పూరింట్లో ఉంటున్నారు. కొంతమంది ఇల్లు లేకుండా ఉంటున్నారు. ఈరోజు చంద్రబాబునాయుడు గారు కొత్తగా ఇళ్ళు మంజూరు చేసేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయండి అంటూ ఆదేశాలను అధికారులకీ, గౌరవ శాసనసభ్యులకీ ఇస్తున్నా సరే, చేయలేకపోవడానికి కారణం, 15 లక్షల ఇళ్ళు గత పది సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకున్నారు. లబ్ధిదారులకి తెలియకుండా దోచుకున్నారు. గౌరవ మంత్రిగారికి నేను సూచన చేసేదేమంటే, ఇప్పుడు వాళ్ళ పేర్లన్నీ కూడా ఆ లిస్టులనుండి తొలగించనైనా తొలగించండి, లేదా ఎవరైతే కాజేశారో, వారి నుంచి రికవరీకి మీరు ఆదేశాలిచ్చి, రికవరీ చేయించకపోతే ఈ 15 లక్షల ఇళ్ళు లేని నిరుపేదలకి ఏ రకంగా ఇళ్ళు మంజూరు చేయాలి? కాబట్టి, తక్షణమే ప్రభుత్వం దీని మీద ఒక క్లారిటీ కూడా తీసుకోవాల్సిన అవసరముంది. మేము వారికి ఇల్లు మంజూరు చేయాలంటే, ఇది తప్పనిసరిగా చేయాలి. అది ఒక విధానం... మీరు తక్షణమే దానిపైన ఒక వివరణ కూడా ఇవ్వాల్సిన అవసరముంది. రెండవ సూచన, అన్న ఎన్టీరామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడే, పక్కాగృహ నిర్మాణం అనే దానిని ఈ భారత దేశంలో ప్రారంభించిందే, తెలుగుదేశం పార్టీ. ఇళ్ళ మీద మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు. ఆ రోజున కాలనీలన్నింటినీ కూడా ఏర్పాటు చేసింది ఈ ప్రభుత్వం. ఈ రోజు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా చెబుతారు. ఆరోజు భూములు సేకరించి, ఇళ్ళ పట్టాలిచ్చి, పక్కాగృహ నిర్మాణం చేసి లబ్ధిదారులకి అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదీ, తెలుగుదేశం ప్రభుత్వానిది. ఆ రోజు scattered ఇళ్ళు అని పెట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ళను లూటీ చేశారు. అందుకనే ఈ రోజు ముఖ్యమంత్రి గారు, పేదవాడికి కూడా సౌకర్యవంతమైన రెండు గదుల ఇల్లుండాలి, Group Housing ఉండాలి. అందుకనే, ఎక్కడెక్కడైతే, పట్టాలిచ్చి ఉన్నాయో వాటన్నింటినీ కూడా ప్రాధాన్యతా క్రమంగా ముందుగా తీసుకొని,

Group Housing అనేది encourage చేయాలి. దానివల్ల Misuse అనేది అరికడతాం. దాని ద్వారా లబ్దిదారులందరికీ కూడా comprehensive infrastructure create చేసి, త్రాగడానికి నీళ్ళు గానీ, కరెంటు సదుపాయం గానీ, రోడ్లు గానీ ప్రొవైడ్ చేయాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని నేను సమ్మతిస్తూనే, ఏదైతే 15 లక్షల ఇళ్ళు Geo Tagging లో దొరకలేదో, భూమ్మీద ఎక్కడా కనబడ్డం లేదో, ఆకాశంలో ఎక్కడైనా ఉన్నాయేమో కనిపెట్టాలి. లేదా మన గౌరవ ప్రతిపక్ష నాయకుడిని అడిగితే చెప్తారేమో, అడిగి, అవి ఎక్కడైనా ఉంటే, ముందు ఆ పేర్లను తొలగిస్తే తప్ప, అర్హత ఉన్నటువంటి నిజమైన పేదలు, ఎవరైతే, పూరిళ్ళలో ఉంటున్నారో, ఇల్లు లేకుండా పక్కవారి పరాయి పంచనుంటున్నటువంటి వాళ్ళకి ఇల్లు ఇవ్వలేనటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. దాన్ని ప్రభుత్వం సరిచేయాల్సినటువంటి అవసరముంది. దానిపైన ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తప్ప, పేదవాడికి మేలు చేయలేమని ఈ సందర్భంగా సూచన చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ ః బాషా గారూ...

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (కడప)ః అధ్యక్షా, ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు బడ్జెట్‌లో మైనార్టీ డిమాండ్స్‌పైన మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో 2016-17కు సంబంధించిన రూ.1,35,688 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది.

**2.00 PM (17)**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఈ బడ్జెట్‌లోనైనా సరైన కేటాయింపులు మనకు జరుగుతాయని ఆశగా ఎదురు చూశారు. కానీ ఈ బడ్జెట్ చూసిన తరువాత అందరికీ నిరాశ ఎదురైంది.

మరీ ముఖ్యంగా మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్ చూస్తుంటే కేవలం రూ.710 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. మైనారిటీలపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, నిర్లక్ష్యం చేయడం జరిగింది. రాష్ట్రంలో 12 శాతం మైనారిటీల జనాభా ఉంది. అందులో ముస్లిం మైనారిటీలు, క్రిస్టియన్ మైనారిటీలు, సిక్కు మైనారిటీలు ఇతర మైనారిటీలు ఉన్నారు. Population based wise గా బడ్జెట్ కేటాయింపులు చేయాలని నేను ఈ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే గతం కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 68 సంవత్సరాలు పూర్తి అయ్యింది. కానీ ఏ పార్టీ కూడా, ఏ నాయకుడు కూడా ముస్లిం మైనారిటీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకున్నారు తప్ప, ఎవరు కూడా వారికి సహాయసహకారాలు అందించిన పాపాన పోలేదు. అది కేవలం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, ముస్లిం మైనారిటీలు చాలా వెనుకబడి ఉన్నారని వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించి ఆనాడు రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. నాలుగు శాతం రిజర్వేషన్ల వల్ల ఈరోజు ముస్లిం మైనారిటీల స్థితిగతులు కొద్దిగా మారాయి. వారు ఉన్నత చదువులు చదవడానికి అవకాశాలు రావడం, ఉద్యోగాలను పొందడానికి అవకాశాలు రావడం జరిగింది.

బీసీ-ఇ కేటగిరి క్రింద ముస్లిం మైనారిటీలున్నారు. దానివల్ల రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయంగా కూడా ముస్లింల ప్రాబల్యం చూడగలిగితే, రాష్ట్ర విభజన జరిగిన తరవాత ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కార్పోరేషన్ మేయర్లుగా ఇద్దరు, జడ్పీ చైర్మన్లుగా ఇద్దరు, మునిసిపల్ చైర్మన్లుగా ఐదుగురు, డెప్యూటీ మేయర్‌గా ఒక్కరు, వైస్ చైర్మన్లుగా 12 మంది, మునిసిపల్ కార్పోరేటర్లు 31 మంది, మునిసిపల్ కౌన్సిలర్ 292 మంది, జడ్‌పీటీసీలు 12 మంది, ఎంపీటీసీలు 262 మంది, గ్రామ సర్పంచ్‌లుగా 177 మంది ఎన్నిక కావడం జరిగింది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ముస్లింలను బీసీ-ఇ కేటగిరిలో చేర్చడం వల్ల వారు రాజకీయంగా ఎదగడానికి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు అవకాశం కల్పించడం జరిగింది.

మరీ ముఖ్యంగా 4 శాతం రిజర్వేషన్ కాకుండా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు fees re-imbursement scheme ప్రవేశపెట్టడం జరిగిందో, ముస్లింలకు సంక్షేమ పథకాలు అందించడం సరిపోదని, వారి కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదవాలనే మంచి ఆలోచనతో ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం ద్వారా ఈరోజు ఎన్నో లక్షలాది విద్యార్థులు ఇంజనీర్లు, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ ఉన్నత చదువులు చదివి వారి కాళ్లపై వారు నిలబడడానికి ఒక అవకాశం కల్పించడం జరిగింది.

2015-16 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులను చూస్తే కేవలం రూ.85 కోట్లు మాత్రమే కేటాయించారు. 2015-16 సంవత్సరానికి సంబంధించిన డిమాండ్ కేవలం వైఎస్సార్ కడప జిల్లాకు రూ.10 కోట్లు అవసరముంటే కేవలం 50 శాతం మందికి మాత్రమే ఫీజ్ రీయింబర్స్‌మెంట్

ఇచ్చారు. ఈ రూ.85 కోట్లు ఏ కోశానా  సరిపోదని, రూ.200 కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను.

అదేవిధంగా సామూహిక వివాహాలు.  మైనారిటీలలో ఉన్న వాళ్లు చాలా వెనుకబడి ఉన్నారు. కచ్చితంగా పేద మహిళలను ఆదుకోవాలని, mass marriages చేయాలనే ఒక ఆలోచనతో ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఆ పథకాన్ని ప్రారంభించారు. ఆరోజు రూ.15,000 లతో ప్రారంభించారు.  తరువాత వచ్చిన పాలకులు దానిని రూ.25,000 చేశారు. దానిని ప్రస్తుత ప్రభుత్వం కూడా రూ.50,000 చేయడాన్ని నిజంగా నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

2015-16 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులను ఒకసారి చూస్తే రూ.370 కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగింది. కానీ వినియోగానికి వస్తే కేవలం 60 శాతం మాత్రమే అంటే రూ.203 కోట్లు మాత్రమే వినియోగించడం జరిగింది. ఇందులో మనం ఒక్కసారి చూస్తే Pre-Metric Scholarships ప్రభుత్వం నుంచి వస్తాయో దానికి రూ.60 కోట్లు కేటాయిస్తే రూ.35 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది.

అదేవిధంగా Multi-sectoral Development Programme (MsDP) క్రింద రూ.60 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.22 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది.

అదేవిధంగా Pre-Metric Scholarships for Minority Students, Central and State Government రెండూ కలిపి ఇచ్చే స్కీంలో రూ.40 కోట్లు కేటాయిస్తే ఒక్క రూపాయ ఖర్చు చేసిన దాఖలాలు లేవు.

అదేవిధంగా Construction of Hostel Buildings, Residential Schools for Minorities రూ.23 కోట్లు కేటాయిస్తే ఒక్క రూపాయ కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవు.

ప్రభుత్వం కేటాయింపులు చేసేది అరకొర కాబట్టి ఏదైతే కేటాయింపులు చేస్తుందో ఆ  నిధులను పూర్తిగా వినియోగించాలని నేను డిమాండ్ చేస్తున్నాను.  (బెల్)  కేటాయింపులే చాలా తక్కువ చేస్తున్నారు కాబట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఏవిధంగా సబ్-ప్లాన్‌ను ప్రవేశపెట్టారో అదేవిధంగా మైనారిటీలకు కూడా సబ్-ప్లాన్‌ను ప్రవేశపెడితే కచ్చితంగా ఏదైతే కేటాయింపులు చేస్తారో ఆ కేటాయింపులు కూడా ఎక్కడ

కూడా నిధులు దారి మళ్లకుండా ఎవరికైతే కేటాయింపులు చేస్తారో వారికే వినియోగించడానికి అవకాశం ఉంటుంది.

మైనారిటీలకు population based గా భవిష్యత్తులో బడ్జెట్ కేటాయింపులు, Sub-Plan introduce చేసి, వారి నిధులు వారికే వినియోగించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. థాంక్యూ అధ్యక్షా.

MR.SPEAKER: Adithya garu, 5 minutes please.

శ్రీ తలారి ఆదిత్య (సత్యవేడు)ః ధన్యవాదాలు అధ్యక్షా. రాష్ట్ర విభజన తరవాత మన రాష్ట్రం రూ.16,000 కోట్ల లోటు బడ్జెట్‌తో మనం మొదలయ్యాం. సౌత్ ఇండియాలో మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే 974 కిలోమీటర్ల కోస్తాతీరం ఉన్నప్పటికీ టూరిజంలో మనం చాలా వెనుకబడి ఉన్నాం.

పదేళ్ల కాంగ్రెస్ పాలనలో టూరిజంకు నిధులు వెచ్చించారు గానీ ఎక్కడ కూడా ఒక్క టూరిజం సైట్ అభివృద్ధి కాలేదు. ఆనాటి 9 ఏళ్ల పరిపాలనలో చంద్రబాబు నాయుడుగారుఇదే హైదరాబాదుని 'Clean and Green City' గా personal గా infrastructure gain ని ఒకే ఒక Cyber City, Cyberabad అనేది కేవలం చంద్రబాబు నాయుడు వల్లే జరిగింది. ఒక హైటెక్ సిటీని కట్టడం వల్ల టూరిజం అనేది Domestic Tourism, directly within 3 years 20% increase హైదరాబాద్ చూసింది. Overall Domestic Tourism చూశారంటే National Domestic Tourism లో మనది కేవలం 13.3 శాతం ఉంది. ప్రక్కనే ఉన్న తమిళనాడుకి 24 శాతం ఉంది. ఎటువైపు నుంచి ఆలోచించినా గానీ Diversified Andhra Pradesh లో మనకు Aviation Sector, Tourism will only develop when there is proper transportation మనకు ఒక Railway Hub, Aviation లేదు. మనకు సొంత International Airport కూడా ఇంకా ఏర్పడలేదు. ఇటీవల చంద్రబాబు నాయుడు గారు Tirupati Airport ను International Airport గా చేసిన తరువాత రెండు ఫ్లైట్లు ఉన్న ఎయిర్‌పోర్ట్ ఇప్పుడు ఎనిమిది ఫ్లైట్లకు increase అయి, ఇప్పుడు టిక్కెట్లు దొరకాలంటే ఇబ్బందిగా ఉంది.

**02.10PM (18)**

2020 టార్గెట్‌గా మన ప్రభుత్వం రూ.10వేల కోట్లని రైజ్ చెయ్యాలనుకుంటే ఆల్‌రెడీ రూ.11కోట్లని 2016కే మనం రైజ్ చెయ్యగలిగాం. దానిలో దాదాపు రూ.1522కోట్లని ఆల్‌రెడీ ఫస్ట్ ఫేజ్‌లో మనం కంపెనీలతో మాట్లాడి డెవలప్‌మెంట్ జరుగుతుంది. అంతేకాకుండా సి.సి.ఐ.సమిట్‌లో మనం

రూ.3629కోట్లని, 64 ప్రాజెక్టులని మనం కంపెనీలతోటి ఒప్పందం కుదుర్చుకుని, ఇక్కడ ఆల్‌రెడీ రూ.7838కోట్లతో ఇంకా మనం మాట్లాడుతున్నాం. రూ.50కోట్లతో వాటర్ స్పోర్ట్ ప్రాజెక్టు ఏదైతే ఉందో దానిని ఏప్రిల్ చివరికి ప్రారంభోత్సవం కూడా చేద్దామనుకున్నాం, అది కూడా తయారు అయిపోయింది.

అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే మనకి కోనసీమ కానివ్వండి, నెల్లూరు కానివ్వండి, చిత్తూరు కానివ్వండి నెల్లూరు కానీ, చిత్తూరు కానీ చూస్తే ఆధ్యాత్మికంగా, స్పిరిట్యుల్‌గా we are one of the best centers. తిరుపతిలో ఒక స్పిరిట్యువల్ హబ్‌గా చిత్తూరు జిల్లాని ఇప్పటివరకూ ఎవరు తీసుకోవడం, దాని గురించి మాట్లాడడం కూడా జరగలేదు. ఇప్పుడు స్పిరిట్యువల్ హబ్‌గా తీసుకుని తిరుపతి, కాణిపాకం, కాళహస్తి ఆ తరువాత నా నియోజకవర్గం సత్తివేడులో కూడా దాదాపు 500 సంవత్సరాల పాత సురుటుపల్లి టెంపుల్ ఉంది. అలాగే ఆ దారి మొత్తం చాలా ప్రాచీనమైన టెంపుల్స్ ఉన్నాయి. రామగిరి, నారాయణవనంలో ఉన్న నాగలాపురంలో ఉన్న వెంకటేశ్వరస్వామి టెంపుల్ కానివ్వండి మీరు చూశారంటే ఆంధ్రప్రదేశ్‌కి తమిళనాడు నుంచి వచ్చే భక్తులు శివరాత్రిపూట మనకి వేలాది మంది వస్తున్నారు. ఇప్పటివరకూ కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానిని గుర్తించకపోవడం వలన ఇప్పుడు చంద్రబాబునాయుడుగారి ద్వారా మనం గుర్తించగలుగుతున్నాం. వారు కూడా ఉబ్బలమడుగు, కైలాసకోన, ఆరె ఇదంతా కూడా వాటర్‌ఫాల్స్ ఉన్నాయి. స్పిరిట్యువల్‌తోపాటు టూరిజంని ఇంటిగ్రేట్ చేసి for the first time ఆంధ్రప్రదేశ్‌లో టూరిజం sunrise state గా తీసుకువచ్చినట్లయితే in a big way మన జి.డి.పికి ఇది కూడా ఒక పెద్ద ఆదాయం కావాలనే ఉద్దేశంతోటి చంద్రబాబునాయుడు గారు ముందుకుపోవడం it is a very good sign. ఇంకొక most important aspect ఏమిటంటే after bifurcation మన స్టేట్‌ని ప్రమోట్ చెయ్యాలంటే industrialగా మనం ప్రమోట్ అవ్వాలంటే tourism plays the key role. ఈ టూరిజం ఇన్షియేటివ్స్ వల్ల ఇండస్ట్రీస్ రావడమే కాకుండా వారికి ఒక భద్రత కూడా కలుగుతుందని మరొక్కసారి మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్ష.

మిస్టర్ స్పీకర్ః కాలువ శ్రీనివాసుల గారూ..

శ్రీ కాలువ శ్రీనివాసులు(రాయదుర్గం)ః నమస్తే సార్. పర్యావరణము, అడవులకు సంబంధించిన బడ్జెట్ మీద చర్చ చేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. మన రాష్ట్రంలో అడవుల పరిరక్షణ కానీ లేదా పర్యావరణాన్ని సంరక్షించుకోవడానికి కానీ ప్రభుత్వం పెద్దయెత్తున చర్యలు తీసుకుంటోంది. ప్రపంచంలోనే ఈ పర్యావరణ అంశం ఒక విస్తృతమైన చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే మానవాళి

మనుగడకు, ప్రధానంగా మనం వేసవిలో ఉన్నాం. ఇప్పుడు చూస్తున్నాం. మా దగ్గర అయితే పదిరోజుల క్రిందటే 40డిగ్రీలు పైబడి ఉష్ణోగ్రత నమోదు అవుతోంది. దీనివల్ల ప్రజలు బయటికి రాలేని పరిస్థితి. ఈ పర్యావరణాన్ని మనమే దెబ్బతీసుకుంటూ ఉండడం వల్ల, స్వయంకృతాపరాధం వల్ల  వల్ల ఇప్పటికీ చాలా నష్టపోయాం. ఈ నష్టాన్ని నివారించే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారి నేతృత్వంలో ప్రభుత్వం 'నీరు– చెట్టు' అనే కార్యక్రమాన్ని పెట్టి రాష్ట్రంలో సుమారు 12లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో చెట్లను పెంచాలనేది ఒక లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోంది. అటవీ భూములలో అయితే 6లక్షల హెక్టార్లు, అటవీయేతర భూములలో 6లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. సుమారు రూ.1845కోట్ల ఖర్చుతో 5సంవత్సరాల కాలానికి ఈ కార్యాచరణను అమలు చెయ్యాలని ప్రభుత్వం నిశ్చయించుకుంది.

గతంలో చూస్తే చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాదు నగరాన్ని ఒక గ్రీన్ సిటీగా, అంతర్జాతీయ నగరంగా అనేక అవార్డులు పొందే విధంగా తీర్చిదిద్దిన సందర్భం మనం చూశాం.  సుమారు 3డిగ్రీల ఉష్ణోగ్రతని తగ్గించడం ద్వారా హైదరాబాదులో ఒక మంచి వాతావరణాన్ని కల్పించిన విషయాన్ని కూడా మనం ఈ సందర్భంగా గుర్తుచేసుకోవలసిన అవసరం ఉంది. అదే స్ఫూర్తితో ఈరోజు ఈ రాష్ట్రప్రభుత్వం గౌరవ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డిగారి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలని అమలు చేస్తుంది. దీనికి ప్రజల మద్దతు కూడా ఉంది. ఎందుకంటే ఒకవైపు ప్రపంచంలోనే ఎక్కడా దొరకనంత ఒక మంచి వన సంపద ఎర్రచందనం అయితే ప్రపంచ వ్యాప్తంగా తిరుపతి పరిసరాల్లో, కైలాసగిరి పరిసరాల్లో లభించే ఎర్రచందనం ఎక్కడా కూడా దొరకదు. గడిచిన పదిసంవత్సరాల కాలంలో కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో వనసంపదని దోచేసి, విదేశాలకు ఎగుమతి చేసి వందల, వేల కోట్ల రూపాయలు స్మగ్లర్లు ఆర్జించిన సందర్భం కూడా మనం చూశాం. ఈ రోజు వనసంపదని సంరక్షణ చేసుకుంటూ, అరుదైన సంపదను పరిరక్షించుకుంటూ అట్లాగే వనాలు విస్తృతంగా పెంచాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. ఇప్పుడే ఈ మధ్య కాలంలోనే దాదాపు కైలాసగిరి పర్వత పరిసరాల్లో ట్రెంచింగ్ ద్వారా పెద్దయెత్తున ఒకవైపు అటవీసంపదను సంరక్షించుకోవడం, అడవులలో ఉండే జంతువులని అక్కడ బయట రాకుండా, పంటలు నష్టం చెయ్యకుండా కాపాడడం అట్లాగే ఎర్రచందనం స్మగ్లర్లను, వారి చర్యలను అరికట్టడానికి ఎంతగానో ఈ ట్రెంచింగ్ అనేది ఉపయోగపడుతున్న సందర్భంగా మనం చూశాం.

భూగర్భ జలాలు కూడా పెరిగి, చెట్లు ఏపుగా పెరగడానికి ఆ ట్రెంచింగ్ కొట్టిన మట్టి అంతాకూడా మళ్లీ అక్కడే వేస్తుండడం వలన   సారవంతమైన మట్టితో చెట్లు కూడా ఏపుగా పెరగడానికి ప్రభుత్వం

పెద్దయెత్తున తన కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఒక పక్కన వినూత్నమైన పద్ధతుల్లో మీరు చూశారు. మాది అయితే అనంతపురం జిల్లా. దేశంలో రాజస్థాన్ తరువాత అతి తక్కువ వర్షపాతం కురిసే జిల్లా అనంతపురం జిల్లా. మరి అడవులైతే మా దగ్గర 13శాతం కూడా లేవు. నా నియోజకవర్గంలో 20వేల ఎకరాల విస్తీర్ణంలో ఎడారి ప్రక్రియ ప్రారంభమై ఇసుకదిబ్బలమయం అయిపోయి, రాయదుర్గం నియోజకవర్గంలో అయితే తమరు కూడా మరొక మంచి కార్యక్రమాన్ని అధికారకంగా నా నియోజకవర్గానికి వచ్చి ప్రారంభం చేశారు. 'రాయదుర్గం హరితస్వర్గం' అనే పేరుతో ప్రతీ సంవత్సరం అయిదు లక్షల మొక్కలు పెంచాలని, 2020నాటికి 20లక్షల మొక్కలని పెంచాలని ఒక పవిత్రమైన లక్ష్యంతో ప్రజల సహకారంతో ఒక ఉద్యమ స్థాయిలో ఆ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్న సందర్భం. ముఖ్యమంత్రిగారి ఆశీస్సులతో, ప్రభుత్వ సహకారంతో పెద్దయెత్తున చెట్లు పెంచుకోకపోతే పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే పచ్చదనం పరిఢవిల్లే విధంగా మనం జాగ్రత్తలు తీసుకోకపోతే భావితరాలు మరిన్ని పెనుప్రమాదాలకి, పెను ఉత్పాతాలకి గురయ్యే అవకాశం ఉంది. కాబట్టి గౌరవమంత్రివర్యులని నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమాలని మరింత విస్తృతం చేయడంతోపాటు వచ్చే సీజన్‌లో అంటే వర్షాకాలం ముందే వర్షాకాలం ప్రారంభం అయ్యేటప్పుడు తొలకరి వర్షాలు కురిసిన తరువాత రెండు, మూడు పదునులు అయిన తరువాత కొండలు ఎక్కడైతే ఉన్నాయో, ఏరియల్ సీడిలింగ్‌కి కూడా ప్లాన్ చెయ్యాలి.

**2.20PM(19)**

మా ప్రాంతంలో ముఖ్యంగా అనంతపురం లాంటి జిల్లాకు ప్రాధాన్యం ఇచ్చి కొండల్లో తక్కువ ఖర్చుతో ఎక్కువ మొక్కలు పచ్చదనాన్ని పెంచే దానికి అవకాశం ఉంటుంది. అట్లాగే, ఎవరైతే ఈ మొక్కలను పెంచుతున్నారో, చెట్లను ప్రేమిస్తున్నారో, పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నారో అట్లాంటి వాళ్లకు ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రోత్సహించాల్సిన అవసరం కూడా ఉంది. దయచేసి ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని హరితాంధ్రగా మార్చడానికి సకల చర్యలూ తీసుకోవాల్సివుంది. ఈ రోజు మనం అమరావతి నగరాన్నినిర్మిస్తున్నాం. అమరావతి నగరాన్ని ఒక మంచి నగరంగా తీర్చిదిద్దడానికి పర్యావరణ హితకారిక చర్యలు పెద్ద ఎత్తున ప్రభుత్వం తీసుకుంటుంది. అట్లాంటి నగర నిర్మాణాలు, అట్లాంటి వాతావరణం గలిగిన ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరెన్నో అభివృద్ధి చెందాలి దానిపైన గౌరవ మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మరి తప్పకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తప్పకుండా పచ్చదనం పెంచే రాష్ట్రంగా అడవుల విస్తీర్ణంని మరింతగా పెంచుకొని వాతావరణ సమతుల్యతను సాధించి దేశానికి ఆదర్శప్రాంతమైన రాష్ట్రంగా మారుతుంది. అలా మారడానికి

జరుగుతున్న కృషిని మనసారా అభినందిస్తూ ఈబడ్జెట్‌ను పూర్తిగా సమర్థిస్తూ మీ అందరి దగ్గర సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజు గారూ.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః ధన్యవాదాలు అధ్యక్షా, నేను మాట్లాడే సబ్జెక్టు పర్యాటకం అభివృద్ధి, తరువాత ఇండస్ట్రీ. ఈరెండు విషయాలు కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధీనంలో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను విన్నవించుకునేది ఏమంటే, ఇంకా పర్యాటక రంగం అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. విశాఖపట్నం అవ్వనివ్వండీ లేకపోతే ఆంధ్ర రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనటువంటి 974కిలోమిటర్లు కోస్ట్‌లైన్ ఉంది. ఏది ఏమైనప్పటికీ కేంద్రప్రభుత్వం కూడా పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడం గురించి గౌరవ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు గారు అడిగిన వెంటనే ఏమాత్రం కూడా ఆలోచించకుండా పర్యాటకాన్ని, టూరిజంని అభివృద్ధి చేయడానికి 500రూమ్స్ ఉన్న విరాట్ నౌక ఇవ్వడం జరిగింది. అది కొన్ని లక్షల కోట్ల రూపాయల విలువైనది. లక్షల కోట్ల రూపాయలు విలువ గలిగిన విరాట్ అత్యంత ప్రతిష్టాత్మకమైన నౌక. నౌకను మన ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించడం జరిగింది. ఇంకొక విషయం ఏమంటే, అది ఎంత రేటు అనేది కొన్ని లక్షల కోట్లు కదా, ఇన్ని లక్షల కోట్ల విలువైన నౌకను ఎంతకు మన ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చారనేది చాలా మందిలో ఒక ఉత్కంఠ ఉంటుంది. ఎంతకు ఇచ్చారంటే, కేవలం ఒక్క రూపాయకే. 1500గదులు ఉన్న floating నౌకను మనకు ఇవ్వడం వలన మన ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పర్యాటక రంగం కింద తీర్చిదిద్దడానికి కూడా చాలా బాగుంటుంది. ఎక్కడ లేనివిధంగా సముద్రంలో కూడా నౌకను పెట్టి అక్కడ నుంచి రూమ్స్ కింద వాడే దానికి దాంట్లో elephants కొన్ని ఫుడ్‌బాల్ గ్రౌండ్స్ అంత సైజ్ ఉంటాయి. అలాగే ఆంధ్రరాష్ట్రానికి పర్యాటక రంగాన్ని అభివృద్ధి కోసం కొన్ని హెలికాప్టర్స్ కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. అట్లాగే పర్యాటక శాఖలో ఏదైనా 2020వ సంవత్సరానికి 10వేల కోట్ల రూపాయల సాధన గురించి ముందు ప్రణాళిక రచించినప్పటికీ కూడా అది 16 జనవరి 2016నాటికి పూర్తి అయ్యింది అనడం ఒక మంచి కార్యక్రమం. దానిబట్టి చూస్తే పర్యాటకాన్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనేది ఒక నిదర్శనం. ఇది ఒక్కటే కాకుండా, 11వేల కోట్ల రూపాయలు పర్యాటక రంగానికి పెట్టుబడులు పెట్టే కార్యక్రమం కూడా జరిగింది. మొన్న Investor Summit లో కూడా 64 ప్రాజెక్టు ఒప్పందాలు కుదిరాయి. దాంట్లో 31ప్రాజెక్టులు ఆల్‌రెడీ initial గా మొదలయ్యాయని పేర్కొనడం జరిగింది. 50కోట్ల రూపాయలతో వాటర్ స్పోర్ట్స్ కూడా చేపట్టడం జరిగింది. అట్లాగే పర్యాటకమే కాకుండా టెంపుల్ టూరిజంని కూడా ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం

ఉంది. టెంపుల్ టూరిజం, టెంపుల్ కారిడార్‌గా పెట్టి ఈ పర్యాటకంకు తోడు  టెంపుల్ టూరిజం గనుక డెవలప్ చేస్తే తప్పనిసరిగా బయటనుంచి ఇతర రాష్ట్రాలనుంచి, ఇతర దేశాల నుంచి అందరూ ఆకర్షితులై మన రాష్ట్రానికి  రావడానికి  చాలా సుముఖంగా ఉంటుంది.  పర్యాటకం తరువాత  మరొకటి ఐటి రంగం.

ఈరెండు రంగాల్లో పెట్టుబడి అవసరం లేదు. తప్పనిసరిగా మన రాష్ట్రం అభివృద్ధికి ఐటిరంగంతోపాటు  టూరిజం కూడా చాలా ముఖ్యమైనది. దయచేసి ప్రభుత్వం టూరిజంని డెవలప్ చేయవలసిందిగా మీ ద్వారా నేను కోరుకుంటున్నాను.  మీరు ఒకసారి చూస్తే, ఇతర దేశాల్లో ఏదో ఒక చిన్న కొండ ఉంటే దానిని బ్రహ్మాండమైన టూరిస్ట్ స్పాట్ కింద తయారు చేసి ,మంచి మార్కెటింగ్ చేసి, మార్కెటింగ్ ద్వారా ఇతర దేశస్తులను ఆకర్షితులుగా  చేసి టూరిజం డెవలప్‌మెంట్‌కు ఇతర దేశాలు చాలా బ్రహ్మాండంగా తయారు అవుతున్నాయి.  కాని మన దగ్గరకు వచ్చేసరికి అది కొంత లోటుపడటం మాత్రం వాస్తవం. దానిమీద కూడా ప్రత్యేకమైన దృష్టి పెట్టవలసి అవసరం ఉంది.  ఇండస్ట్రీల విషయానికి వస్తే, గౌరవ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుగారు ఎంతో కష్టపడి, ఎంతో నేర్పుతో చాలామంది ఇండస్ట్రీలవారితో Investment Summit జరపడం అనేది చాలా అద్భుతం. ఇంకొక విషయం దీంట్లో మనం careful గా చూడవలసింది ఏమంటే, ఇండస్ట్రీలు పెట్టడానికి ఎవరైతే ఇన్వెస్టర్లు వస్తున్నారో, ఇండస్ట్రీలు అది పెడతాం, ఇది పెడతామని చెప్పి , ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇన్వెస్ట్‌మెంట్‌తో పాటు ,పేపర్స్‌లో రాసి ల్యాండ్ కూడా ఎక్కువ తీసుకునే ప్రయత్నం మాత్రం జరుగుతుంది. ఆ ప్రయత్నం మనం జాగ్రత్తగా చూసుకోకపోతే చాలా ఇబ్బందుల్లో పడతాం. ఊరికే ల్యాండ్ తీసుకుంటారు. ఎంప్లాయిమెంట్ మాత్రం ఇవ్వకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. దానికి మీరు ఉదాహరణ చూస్తే,  ఇండస్ట్రియలిస్ట్‌లు కూడా  ప్రాక్టికల్ రిక్వైర్‌మెంట్‌కు కాకుండా విపరీతమైన రిక్వైర్‌మెంట్ ప్రాజెక్టు చేసి ప్రభుత్వాన్ని  మోసం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అది  పాత ప్రభుత్వమా, ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారు ఉన్న ప్రభుత్వమా  ఇప్పుడున్న ప్రభుత్వమా అనే దాంతో సంబంధం లేకుండా ఈ ఇండస్ట్రియలిస్టులు  చేసే ప్రపోజల్స్ మాత్రం చాలా జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉంది. ఇదివరకు ఒక ఉదాహరణగా చూస్తే, ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిగారి హాయంలో ఒక Brandix Lanka  Limited అని చెప్పి వాళ్లు శ్రీలంక నుంచి వచ్చారు. మోసపూరితమైన మాటలతో ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారిని మోసం చేసి వాళ్లు చెప్పిన ప్రపోజల్స్‌ను బట్టి(బెల్) ఐదు నిమిషాలు సమయం ఇవ్వండి  సార్.

మిస్టర్ స్పీకర్ : నో. ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని మోసం చేసి వాళ్లు స్పెషల్ పర్పస్ వెహికల్ పెడతామని వాళ్లు 76శాతం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని 24శాతం పెట్టమని చెప్పింది. 24శాతం కింద అప్పుడు ముఖ్యమంత్రిగారు 1000ఎకరాలు ల్యాండ్ ఇవ్వడం జరిగింది. 1000ఎకరాలకు ఎకరానికి ఒక్కరూపాయి. ఒక్కరూపాయికి వెయ్యి ఎకరాలు అంటే, 25000రూపాయలకు 1000ఎకరాలు 25సంవత్సరాలకు వారికి ఇవ్వడం జరిగింది. విశాఖపట్నంలో చూస్తే, పకోడి బండికి కూడా నెలకు అద్దె 25వేలు తీసుకుంటున్నారు. వాళ్లు చెప్పిన మోసపూరితమైన కుట్ర ఏమిటంటే, 4 సంవత్సరాల్లో 60వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం జరిగింది. దానికి వాళ్లు చెప్పిన ప్రపోజల్స్ మూడువేల ఎనిమిది వందల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేస్తామని చెప్పడం కూడా జరిగింది. ఎప్పుడు అయితే వాళ్లు చెప్పారో G.O.M.S. No 1542, తేది 9th June 2006లో ఒక జీవోను రిలీజ్ చేసి రాష్ట్ర ప్రభుత్వం 227.69కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. దాంట్లో రోడ్లు గురించి గానీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ గురించి గానీ, వాటర్ సప్లై గురించి గానీ,ల్యాండ్ ఎక్విజిషన్‌కు కూడా కలిపి ఇంత రిలీజ్ చేసి వాళ్లకు ఇండస్ట్రీలకు కట్టబెట్టడం జరిగింది. ఇది ఒక్కటే కాకుండా, power concession. ఒక రూపాయి నార్మల్ టారిఫ్ కంటే పవర్ తగ్గించి ఇంకొక రూ.2.75కి మొత్తం ఫిక్స్ చేసి irrespective of power increase తో సంబంధం లేకుండా 5సంవత్సరాలకు అదే టారిఫ్ ఫిక్స్ చేసి ఇవ్వడం కూడా జరిగింది. అదేకాకుండా 15రూపాయలకే 1000లీటర్లు వాటర్ సప్లై 5సంవత్సరాలకు constant గా ఇస్తామని చెప్పడం జరిగింది. ఇవన్నీ కూడా బాగానే ఉంది. ఇన్ని సదుపాయాలు ఇచ్చినప్పటికి(బెల్) ఒక నిమిషం సార్. వాళ్లు ఎంఓయూలో నాలుగు సంవత్సరాల్లో 60వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. తరువాత Lease deedకు వచ్చేసరికి మారిపోయింది. There is lot of contradiction. Lease deed manage చేసుకొని మళ్లీ 5సంవత్సరాల్లో 60వేల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. పర్వాలేదు. ఒక్క సంవత్సరానికే ఏమి అయిపోదు. Lease deed ఎప్పుడైతే ఇది పూర్తి అయ్యిందో వాళ్లు గడువు పూర్తైందని 19.06.2011తో 60వేల ఉద్యోగాలు ఇవ్వాలి.

**మ.2.30 (20)**

కాని వాళ్లు ఇవ్వలేదు. నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలైన తరువాత సుమారు 18 వేలమందికి ఉద్యోగాలిచ్చారు.

అధ్యక్షా, ఒక విచిత్రకరమైన విషయమేమంటే జీవో నెంబర్ 154లో వున్న ఒక క్లాజ్ ప్రకారం ఎంప్లాయ్‌మెంట్ క్రైటీరియా ఫుల్‌ఫిల్ చేయకపోతే "in the event of SPV not meeting the target of employment of 60,000 by five years, the SPV to surrender the land in proportion to the extent of employment not created. Hence, the Government has to take back Ac.700 of land from Brandix."

అధ్యక్షా, ఇంకొక మోసపూరితమైన అంశమేమంటే వాళ్లు ప్రభుత్వం దగ్గర ఒక రూపాయికి ఎకరం తీసుకొని సబ్ లీజు కింద ఒక ఎకరానికి కొంత మందికి రూ.36 లక్షలకిచ్చారని, కొంత మందికి రూ.42 లక్షలకిచ్చారని మనకొచ్చిన వివరణ. అక్కడ ఎవరైనా ఇండస్ట్రీ పెట్టడానికి ముందుకొస్తే ఏపీఐఐసీ వాళ్లు ఎకరాకు రు. 65 లక్షలకిస్తున్నారు. అక్కడ 700 ఎకరాలివ్వడం జరిగింది కాబట్టి ప్రభుత్వం దానిని వెనక్కు తీసుకోకపోతే ఒక తప్పుడు సంకేతం మనం బయటికి తీసికెళ్లినట్లవుతుంది. ఇంకొక విచిత్రకరమైన విషయమేమంటే ఈ ఇండస్ట్రియలిస్టులు జీవోనెంబర్ 62, తేదీ 19.11.2011ను ఇప్పించుకున్నారు. ఆ జీవో ప్రకారం 18 వేల మంది ఆడపడుచులకు మినిమం వేజెస్ మాత్రమే పే చేస్తున్నారు. అప్పట్నుంచి ఇప్పటి వరకు మినిమం వేజెస్ ఇన్క్రీజ్ చేయలేదు. పొద్దట్నుంచి రాత్రి వరకు కష్టపడి పని చేస్తున్న ఆ 18 వేల మంది ఆడపడుచులకు అన్యాయంగా పే చేస్తున్నది కేవలం రూ.5,300 మాత్రమే. కాని మేం ఎక్కడా అఫీషియల్‌గా వయొలేట్ చేయటం లేదని చెబుతున్నారు. ఇక్కడ తమరు గుర్తించవలసిన వయొలేషన్ ఏమిటంటే జీవోను మార్చకుండా మేనేజ్ చేసుకొని వయొలేట్ చేస్తున్నారు. దీనిని తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకోవాలి. ఎక్కడైతే మహిళలు ఎక్కువగా పని చేస్తున్నారో అక్కడ మహిళా పోలీసు స్టేషన్ పెట్టాల్సిన అవసరముంది. అట్లాగే ఇండస్ట్రియల్ పాలసీలో మనం పొల్యూషన్‌కు ఇంపార్టెన్స్ ఇవ్వాల్సిన అవసరముంది. దానికి ఎగ్జాంపుల్ ఈ బ్రాండిక్స్. అక్కడున్న మత్స్య సంపద విషయంలో గతంలో 30 శాతం వరకు మోర్టాలిటీ ఉండగా ఇప్పుడు ఈ ఇండస్ట్రీ వచ్చిన తరువాత60 శాతం వరకు వెళ్లిందని అక్కడున్న వారంతా చెబుతున్నారు. We definitely welcome the industries, we welcome the industrial policy which has been adopted by the Government of Andhra Pradesh. But at the same time, we should make sure that all these parameters are taken into account with the bad experience of such type of people.

ఇప్పుడెలాగైందంటే విదేశాల నుంచి కోట్లు వేసుకొని వస్తే మనమిచ్చేస్తున్నాం అధ్యక్షా. ఇలాంటివి మనం జాగ్రత్తగా చూడాల్సిన అవసరముంది. ప్రభుత్వ భూములు ప్రజల సంపద కాబట్టి దయచేసి నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఎవరైతే ప్రభుత్వ నిబంధనలను ఇంప్లిమెంట్ చేయటం లేదో వాళ్ల మీద స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకోకపోతే మన రాష్ట్రాభివృద్ధి జరగదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: నౌ రిప్లైస్ బై ది మినిస్టర్స్.... మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.....

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు అగ్రికల్చర్ అండ్ అల్లైడ్ సెక్టార్స్ మీద అనేక అంశాలు సభ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో 2015లో నెలకొన్న పరిస్థితుల వల్ల కాని, కురిసిన అకాల వర్షాల వల్లకాని అనేక ఇబ్బందులు కలిగినప్పటికీ చేతికొచ్చిన పంటలు నష్టాలకు గురైనప్పటికీ పప్పుధాన్యాల

ఉత్పత్తిలో, నూనె గింజెల ఉత్పత్తిలో ప్రభుత్వం సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఫలితంగా వృద్ధి రేటును సాధించటం జరిగింది. ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల పప్పుధాన్యాల ఉత్పత్తిలో వృద్ధిరేటు 33 శాతం వరకు, నూనె గింజల ఉత్పత్తిలో 47 శాతం వరకు వృద్ధి రేటు సాధించడం జరిగింది.

అదేవిధంగా ఈ సంవత్సరం కూడా దేశంలోనే మూడవసారి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రైతుల్లో ఒక నమ్మకం ఆత్మవిశ్వాసాన్ని కల్పించటం జరిగింది. ఈ సంవత్సరం రూ.16,250 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిపి రైతులకు అనేకరకాలైన అధునాతన టెక్నాలజీని అందించడానికి చర్యలు తీసుకోవటం జరుగుతున్నది. భూసార పరీక్షలు నిర్వహించి ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా 16 లక్షల మందికి సాయిల్ హెల్త్ కార్డులను ఇవ్వటం జరిగింది. అదేవిధంగా మైక్రో న్యూట్రియంట్స్ డెఫిషియన్సీ ఉంటే 50 శాతం సబ్సిడీ మీద రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా జింక్, జిప్సం, బురాన్ తదితర మైక్రో న్యూట్రియన్స్ అందరు అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ రైతులకు అందించటం జరుగుతున్నది.

అదేవిధంగా రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలన్న లక్ష్యంతో రైతుల దగ్గర్నుంచే నేరుగా విత్తనాలు సేకరించాలన్న విధానానికి శ్రీకారం చుట్టి రైతులకు సకాలంలో విత్తనాలందించే ఏర్పాటు కూడా చేయటం జరిగింది. అదేవిధంగా ఈ దేశంలోనే ఏ రాష్ట్రంలో ఎక్కడా ఎవరూ చేయని విధంగా రూ.24,500 కోట్ల మేరకు రుణమాఫీ చేయటం జరిగింది. ఆవిధంగా 54 లక్షల ఆరు వేల ఖాతాలలో రూ. 7,433 కోట్లు జమ వేసి సుమారు 22 లక్షల 50 వేల ఖాతాల్లో రూ.50 వేల లోపు రుణాలను ఒకేసారి మాఫీ చేసిన చరిత్ర కూడా ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి, చంద్రబాబునాయుడు గారికే దక్కుతుంది. అదేవిధంగా రూ.50 వేలకు పైబడిన రుణాలు కలిగిన రైతులకు 20 శాతం జమ వేశాము. మిగిలిన 80 శాతం కూడా బ్యాంకుల్లో రెన్యూవల్ చేసుకుంటే నాలుగు శాతానికి రైతులకిస్తున్నప్పుడు పది శాతం వడ్డీతో రెండవ విడత రుణమాఫీకింద జమవేయటానికి ప్రభుత్వం సిద్ధపడుతోంది.

అదేవిధంగా రెండోవిడత రూ.3,265 కోట్లు జమ వేయటానికిగాను ప్రభుత్వం ఆర్థిక వనరులను సమీకరించుకోవటం జరుగుతోంది. అదేవిధంగా వడ్డీ కింద రూ.326 కోట్లు, ఆప్కాబ్‌కు రూ.59 కోట్లు జమ వేస్తున్నాం. ఉద్యాన పంటలకైతే రూ.543 కోట్లు ఈ వారంలోనే వారి ఖాతాలలో ప్రభుత్వం జమ అ A చేయబోతున్నది. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రైతులకు పెద్దయెత్తున దేశంలోనే ఎవరూ చేయనివిధంగా కేంద్ర ప్రభుత్వ సహకారం కాని, రిజర్వ్ బ్యాంక్ సహకారం కాని లేకపోయినా రూ.24,500 కోట్లు వడ్డీతో పాటుగా రైతుల ఖాతాల్లో వేస్తున్న ఘనత మా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది. ఇది ఒక చరిత్ర. రైతులకు మేలు చేసే విధంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టాం.

రైతులకు అధునాతనమైన టెక్నాలజీని ఎప్పటికప్పుడు అందించే కార్యక్రమం మంగళ, బుధ వారాల్లో ప్రతి 15 రోజులకొకసారి శాస్త్రవేత్తలతో చేస్తున్నాం. ఈ సంవత్సరం పది లక్షలమంది రైతులతో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేస్తున్నాం. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రైతు ఉత్పత్తిదారులకు సంబంధించిన గ్రూపులను వెయ్యింటిని మనం ఫార్మ్ చేస్తే ఎమ్ఎన్‌సీలతో టైయప్ చేసి వారు పండించిన వ్యవసాయోత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ కోసం కూడా టైయప్ చేయబోతున్నాం. దానికి సంబంధించి ఇటీవలనే మన గౌరవ ముఖ్యమంత్రి గారు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో ఒక ఎమ్ఓయూ కూడా చేసుకొని రావటం జరిగింది. దానికి రాబోయే ఏప్రిల్ 15వ తారీఖున అనంతపురం జిల్లాలో శ్రీకారం చుట్టబోతున్నాం. అదేవిధంగా రైతులకు ఉచిత విద్యుత్ కోసం రూ. మూడు వేల కోట్లు కేటాయించటం జరిగింది. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవటానికి, కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి, పది లక్షల ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటిలో సుమారు మూడు లక్షల 90 వేల ఫామ్ ఫాండ్స్ ఏర్పాటుకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా ఇవ్వటం జరిగింది.

**మ.2.40 (21)**

అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కార్యక్రమంకోసం కేంద్ర ప్రభుత్వ నిధులతోబాటు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా రూ.344కోట్లు కేటాయించడం జరిగింది. ఆ విధంగా ఈ సంవత్సరం మనకు ఇన్‌పుట్ కాస్ట్ రెండు శాతానికి వ్యవసాయంలో, ఖరీఫ్, రబీ సీజన్‌లో 1.5 శాతం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కార్యక్రమంలో చేపట్టడం జరుగుతుంది. దీనివలన రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది. అందువలన ప్రీమియం తగ్గిపోతుంది. నేరుగా కౌలుదారు తీసుకున్నా లేక వ్యవసాయదారుడు సొంతగా వేసుకున్నా నేరుగా వారి వారి ఖాతాలలోకే ఇన్‌పుట్ సబ్సిడీ చేరే అవకాశం ఉంది. కానీ దానికోసం రూ.344 కోట్లు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కార్యక్రమం కోసం కేటాయించడం జరిగింది. అదే విధంగా ఈ సంవత్సరం కరవు పరిస్థితులను ఎదుర్కోవడానికి ఇంకా అనేక కార్యక్రమాలు చేపట్టాం. డ్రిప్, స్ప్రింకర్లు అందించడంతోబాటు పది లక్షల ఫామ్ పాండ్స్ లక్ష్యంగా పెట్టుకొని దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం 1500 రెయిన్‌గన్స్ సిద్ధంగా ఉంచి రైతులు తమ పంటలను రక్షించుకోవడానికి అవసరమైన నీటిని మాత్రమే రైతు సిద్ధంగా ఉంచుకుంటే అనగా బావులు, బోరుబావులలో నీరు అందుబాటులో ఉంచుకుంటే ప్రభుత్వం రెయిన్‌గన్స్ ఇచ్చి ఆ పంటలను కాపాడడానికి అవకాశముంది. ఆ విధంగా డ్రిప్ సౌకర్యం లక్ష ఎకరాలను లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటికే 80వేల

ఎకరాలకు పరిపాలనా అనుమతి కూడా ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఈ సంవత్సరం అన్ని రకాలుగా ప్రభుత్వం రైతులను కాపాడడానికి సమాయత్తం అవుతుంది.

రాష్ట్రంలోని 42 లక్షల హెక్టార్లలో వ్యవసాయం జరుగుతుంటే హార్టీకల్చర్‌లో సుమారు 16 లక్షల ఎకరాలు ఉంది. ఆ విధంగా చూసుకొన్నా కూడా వ్యవసాయం కన్నా పండ్లతోటల పెంపకం ద్వారా రైతులకు ఎక్కువ ఆదాయం వస్తుంది కాబట్టి పండ్లతోటల పెంపకాన్ని పెంచేందుకు వ్యవసాయంలో, పండ్లతోటల పెంపకంలో ఉపాధి హామీ పథకాన్ని కూడా అందిస్తున్నది. ఎందుకంటే పండ్లతోటల పెంపకంలో ఉన్న రైతులు లాభాల బాటలో ఉన్నారు. జివిఏ చూసుకుంటే 42 లక్షల ఎకరాలలో సాగయ్యే వ్యవసాయంలో కన్నా 16వేల హెక్టార్లలో సాగయ్యే హార్టికల్చర్‌లో ఎక్కువ వస్తున్నది.

రాబోయే మూడు సంవత్సరాల కాలంలో 5లక్షల ఎకరాలలో పండ్లతోటలు పెంచాలని ముఖ్యమంత్రిగారు లక్ష్యం నిర్దేశించారు. ఆ ఆలోచనలతోనే మేం ముందుకు వెళుతున్నాం. అదేవిధంగా పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతోబాటు, వారికి అవసరమైన విత్తనాలను సిద్ధం చేయడమేగాకుండా వ్యవసాయంలో అధునాతన యాంత్రీకరణకు కూడా తగిన ప్రోత్సాహకం అందిస్తున్నాం. అధునాతన పనిముట్లు ఎప్పటికప్పుడు రైతాంగానికి అందించడం జరుగుతుంది. పండిన పంటను నేరుగా ఎండపెట్టుకొనే హార్వెస్టింగ్ మెషిన్లు, డ్రైయర్లు తదితర ఆధునిక వ్యవసాయ పనిముట్లు కూడా ఇవ్వడం జరుగుతుంది. పండిన పంటకు మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నాం. దానిలో భాగంగా పది వ్యవసాయ మార్కెట్లను ఈ సంవత్సరం ఈ-ప్లాట్‌ఫారం కిందకు తీసుకొచ్చాం. మరో 12 మార్కెట్లను కూడా ఈ-ప్లాట్‌ఫారం కిందకు తీసుకొస్తున్నాం. ఇప్పటికే ఈ-ప్లాట్‌ఫారం కిందకు తీసుకొచ్చిన పది వ్యవసాయ మార్కెట్లలో వ్యవసాయదారులు, ట్రేడర్ల మధ్య కూడా అవగాహన తీసుకురావడం జరిగింది. ఆ విధంగా రాబోయే రోజులలో నేషనల్ అగ్రికల్చరల్ మిషన్ కింద జాతీయ స్థాయిలో ఈ-ప్లాట్‌ఫారం తీసుకురావాలని, ఈ దేశంలో రైతులు ఎక్కడి నుంచైనా తమ పంటకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు తమ పంటలకు గిట్టుబాటు ధర అందించాలనే ప్రయత్నం చేయడం జరుగుతున్నది.

అదేవిధంగా మత్స్య పరిశ్రమలో మనం గణనీయమైన వృద్ధి రేటును సాధించాం. మిత్రులు, గౌరవ సభ్యులు రాజేంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ నీరు లేకుండా చేపల పెంపకం ఎలా సాధ్యమవుతుందన్నారు. ఎందుకంటే గౌరవసభ్యుల నియోజకవర్గంలో తీరప్రాంతం లేదు. వారి గ్రామాలలో చెరువులు, నీటికుంటలు ఎండిపోయి ఉండవచ్చు. ఎందుకంటే కృష్ణా నదీ ప్రాంతంలో ఈ సంవత్సరం వర్షాలు చాలా తక్కువ కాబట్టి

వాటిలో నీరు లేకపోయి ఉండవచ్చు. నీరు లేకపోయినా చేపల పెంపకం సాధ్యమవుతుందేమో, ఆ విషయం గౌరవ సభ్యులు రాజేంద్రనాథ్‌రెడ్డిగారే చెప్పాలి. నీరు లేకుండా చేపల పెంపకం ఎలా చేయాలో తెలుగుదేశం పార్టీకి తెలియదు. గౌరవ సభ్యులు రాజేంద్రనాథ్‌రెడ్డిగారు నీరు లేకుండా చేపలు ఎలా పెంచుతారో చెప్పాల్సిన అవసరముంది. ఈ సంవత్సరం మత్స్యరంగంలో అభివృద్ధి రేటు చాలా ఎక్కువగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఎందుకంటే రూ.30.99వేల కోట్లు లక్ష్యంగా పెట్టుకుని ఆ లక్ష్యాన్ని సాధించాం. ఆ విధంగా మత్స్యరంగంలో గణనీయమైన వృద్ధి రేటు సాధించాం. వైకాపా గౌరవ సభ్యులు రాజేంద్రనాథ్‌రెడ్డిగారు హేళనగా మాట్లాడారు. వైకాపా సభ్యులు మాట్లాడిన సందర్భంలో వారి మాటలు వింటుంటే వృద్ధి రేటు సాధించడాన్ని కూడా జీర్ణించుకోలేని పరిస్థితిలో వారున్నారని తెలుస్తుంది. మత్స్యరంగంలో 32.55 శాతం వృద్ధిరేటు ఆహ్వానించదగ్గ పరిణామం కాబట్టి దానిని అభినందించాల్సింది పోయి దానిని కూడా విమర్శించే పరిస్థితులలో ప్రతిపక్షం ఉన్నదంటే చాలా బాధాకరం. మత్స్యకారులను ప్రోత్సహించాలి, ఆక్వారంగంలో ఉన్న వారిని కూడా ప్రోత్సహించాలి, గణనీయమైన వృద్ధి రేటు సాధించిన ఆ రంగాన్ని అభినందించాలి. అది కాకుండా వృద్ధి రేటు సాధించినా కూడా జీర్ణించుకోలేని పరిస్థితిలో వారున్నారు.

మత్స్య పరిశ్రమ ద్వారా రూ.30వేల కోట్లు వస్తుంది. ఆ రంగాన్ని ఇంకా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత బడ్జెట్‌లో రూ.187.17 కోట్లు కేటాయించి, ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.291కోట్లు కేటాయించాం. కనుక మన రాష్ట్రాన్ని ఆక్వాకల్చర్ హబ్‌గా మార్చాలనే ప్రయత్నంలో భాగంగా ఫిషరీస్ పాలసీ తీసుకొచ్చాం. ఆ విధంగా మేం చేస్తుంటే మన గౌరవ సభ్యులు రాజేంద్రనాథ్‌రెడ్డిగారు ఈ మత్స్యశాఖను ఆ విధంగా అవహేళన చేయడం, మత్స్యకారులను కించపరచే విధంగా ఉందని అనుకోవాలి. ఆక్వాలో ఉన్న రైతులను ఆవేదనకు గురిచేసేలా వారి భాష ఉంది కాబట్టి వారు ఆలోచించాలి. ఆ విధంగా వైకాపాకు సంబంధించిన సభ్యులు మాట్లాడిన మాటలు చూస్తే ఆ రంగం ప్రయోజనకారిగా ఉంటే ఆ రంగాన్ని గురించి ఆ విధంగా కించపరచే విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. ఆ విధంగా ఈ రోజున 32.55శాతం వృద్ధి రేటుతోబాటు ఎగుమతులలో మత్స్యపరిశ్రమ వాటా 42 శాతంగా రూ.14వేల కోట్లు ఉంది. కాబట్టి మనం మత్స్యరంగ ఎగుమతులలో మనం దేశంలో మొదటిస్థానంలో ఉన్నాం. ఆక్వా ఉత్పత్తులతోబాటు ఎగుమమతులలో మనం మొదటి స్థానంలో ఉన్నాం. ఆ విధంగా ఉన్న ఆక్వా రంగం గురించి మంచిగా మాట్లాడాల్సింది పోయి ఆ రంగాన్ని అభినందించకుండా, ఆ రంగాన్ని కించపరిచే విధంగా, ఆ రంగంలో ఉన్నవారిని నిరాశపరిచే విధంగా మాట్లాడడం చాలా బాధాకరం.

వ్యవసాయ అనుబంధ రంగాలనుంచి రూ.1.64లక్షల కోట్లు జీవీఏ వస్తుంటే, వెటర్నరీ, పౌల్ట్రీ రంగాలనుంచి సుమారు రూ.49వేల కోట్లు వస్తుంది. అటువంటిది ఈనాడు వ్యవసాయంలో 42వేల హెక్టార్లనుంచి మనకు రూ.39వేల కోట్లు వస్తుంటే వెటర్నరీలో రూ.49వేల కోట్లు, ఫిషరీస్‌లో రూ.30వేల కోట్లు వస్తుంది. హార్టికల్చర్‌లో సుమారు రూ.41వేల కోట్లు వస్తుంది. ఈ విధంగా వ్యవసాయానుబంధ రంగాలలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరవాత ప్రత్యేకమైన శ్రద్ధ ఈ రంగాలపై పెట్టి బడ్జెట్ ప్రవేశపెట్టడంలో నూతన విధానాలు ఏర్పరచి, రైతులకు అవసరమైన నూతన విధానాలు ఎప్పటికప్పుడు అందించడంతోబాటు పండించిన పంటను గిట్టుబాటు ధరను కల్పిస్తూ అవసరమైనపడు మార్కెట్ ఇంటర్వెన్షన్ చేస్తున్నాం. ప్రకాశం జిల్లాలో మూడు సంవత్సరాల నుంచి శనగలు ఎవరూ కొనక కోల్ట్ స్టోరేజిలలో నిల్వ చేసినా అప్పటి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తూ ఆదుకోలేదు. ఆ విధంగా నిర్లక్ష్యం చేసిన శెనగలను మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కొనుగోలు చేశాం. అదే విధంగా పొగాకుకు క్వింటాలుకు రెండు వేల రూపాయల చొప్పున బోనస్ ఇచ్చి కొనుగోలు చేయడం జరిగింది.

**2.50 pm (22)**

పొగాకుకు కేంద్ర ప్రభుత్వం రూ.1500/- ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం రూ.500/- ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ధాన్యం కొన్నాం. మొక్కజొన్నలు రెండు లక్షల టన్నులు కొనుగోలు చేయడం జరిగింది. జొన్నలు 30,000 టన్నులు కొనుగోలు చేశాం. ఆయిల్‌పామ్‌కు 0.45 O.E.R. పెంచి బోనస్ ఇవ్వడం జరిగింది. మరలా రన్నింగ్ ఇయర్‌లో 2 శాతం O.E.R. ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు కూడా అంగీకరించడం జరిగింది. ఈ విధంగా అగ్రికల్చర్ మరియు అలైడ్ సెక్టార్‌ని అన్ని రకాలుగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈనాడు రూ.16,200 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. హార్టీకల్చర్‌లో వినూత్నమైన మార్పులు తెచ్చేందుకు గాను ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలని, అందరికీ ఆరోగ్యాన్నిచ్చే చిరుధాన్యాన్ని ప్రోత్సహించడంలో కూడా కొంత బడ్జెట్‌ను కేటాయించి, చిరు ధాన్యాలను కొన్ని మండలాలకు కేటాయించి ప్రోత్సహించడం జరుగుతోంది. ఈ సంవత్సరం కంది పంటను ప్రోత్సహిస్తున్నాం. గతంలో పప్పు ధాన్యాల ధరలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వ్యవసాయం లాభసాటిగా ఉంటుంది కాబట్టి పప్పుధాన్యాలను కూడా ఈ ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతున్నది. ఈ సంవత్సరం చిరుధాన్యాలు, పప్పుధాన్యాల రేట్లు కూడా నిలబడేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా ఎల్‌సిడిఎక్స్‌తో ఒప్పందం చేసుకుని కొనుగోళ్లు కూడా చేయడం జరుగుతోంది. ఆ విధంగా అగ్రికల్చర్ అలైడ్ సెక్టార్‌లో ఈ సంవత్సరం

ప్రభుత్వం తీసుకున్న చొరవ వలన, రైతులకు రుణమాఫీ చేసినందు వలన ఈనాడు రైతులు గతంలో ఉన్న ఆత్మహత్యలకన్నా గణనీయంగా ఆత్మహత్యలు తగ్గించిన ఘనత కూడా చంద్రబాబు గారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వానిది. ఆ విధంగా ఈ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం తక్కువ పెట్టుబడితో, ఎక్కువ దిగుబడి సాధించేందుకు ప్రకృతి వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తున్నాం. మీరు కూడా ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ఈరోజు సుభాష్ పాలేకర్ గారిని ఇన్వైట్ చేయమని కోరడం జరిగింది. వారికి ఈరోజునే పద్మశ్రీ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం ఉంది. లేకపోతే గౌరవ సభ్యులందరికీ ఎవేర్నెస్ కలిగించే ప్రోగ్రామ్కి రావాలని వారు కూడా కోరుకున్నారు. తప్పకుండా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి, జీరో బడ్జెట్తో, జీవామృతంతో కొంత ఏరియాని డైవర్ట్ చేయడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆ విధంగా ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే వ్యవసాయాలను లాభసాటిగా మార్చడానికి చంద్రబాబు గారి ప్రభుత్వం అన్ని రకాలుగా చొరవ తీసుకుని రైతులకు అండగా ఉంటుందని నేను తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Now Minister for Social Welfare to reply.

శ్రీ రావెల కిషోర్ బాబు (ప్రత్తిపాడు): అధ్యక్షా, మా ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రెండు లక్ష్యాలను ముందు పెట్టుకుని ముందుకు వెళుతున్నది. ఒకటి అభివృద్ధి, రెండు సంక్షేమం. ఈ రెండూ రెండు కళ్లుగా భావించి ఇవాళ ప్రభుత్వం పెద్ద యెత్తున అభివృద్ధి కార్యక్రమాలను గానీ, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతున్నది. అభివృద్ధి యొక్క ఫలితాలు, సంక్షేమం యొక్క ఫలాలు ఏవైతే ఉన్నాయో అవన్నీ అట్టడుగు ప్రజలకు దక్కాలనేది మా ప్రభుత్వం యొక్క లక్ష్యం. ముఖ్యమంత్రి గారి ఉద్దేశం. ఇన్క్లూజివ్ గ్రోత్ రేటు సాధించడమనే ఒక కాన్సెప్ట్తో, ఒక ప్లానుతో ముందుకు వెళుతున్నాం. పేద, బడుగు, బలహీన వర్గాలు కూడా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు కూడా అభివృద్ధి ఫలాలు అందుకోవాలి, తద్వారా సమ సమాజ నిర్మాణానికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని భావించే ప్రభుత్వం మాది. బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు ఏ ఉద్దేశంతో రిజర్వేషన్లు కల్పించారో, ఏ ఉద్దేశంతో ప్రత్యేకమైన రాయితీలు కల్పించారో వారు సమ సమాజ నిర్మాణానికి రాజ్యాంగంలో పొందుపరచినటువంటి అంశాలన్నింటినీ చిత్తశుద్ధితో మా ప్రభుత్వం అనుసరిస్తోంది.

ఈ సంవత్సరం ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాను బడ్జెట్ ఏదైతే ఉందో ఆ బడ్జెట్ను గత సంవత్సరం కంటే అనేక రెట్లు పెంచడం జరిగింది. గత సంవత్సరం కూడా ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాను నిధులను చిత్తశుద్ధితో

దళిత, గిరిజనుల అభివృద్ధికి మాత్రమే వాటిని ఖర్చు పెట్టి సంక్షేమానికి పెద్ద పీట వేశాం. ఇందులో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ శాఖలకి ఎక్కువ నిధులు కేటాయించడం జరిగింది. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు గానీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు గానీ గతంలో సంవత్సరానికి ఒకసారి విడుదల చేసేవాళ్లం. ముఖ్యమంత్రి గారి స్పష్టమైన ఆదేశాలతో ఈ స్కాలర్‌షిప్పులను నెలవారీగా అంటే ఏ నెలకు ఆ నెలే విడుదల చేసే మొట్ట మొదటి సంస్కరణ ఈ స్కాలర్‌షిప్పుల విషయంలో తీసుకుని రావడమే కాకుండా, హాస్టళ్లలో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టి, ఆ విధానం ద్వారా దుబారా ఖర్చులను తగ్గించి 20 నుంచి 30 శాతం ఖర్చులను తగ్గించుకుంటూ ముందుకు వెళుతున్నాం. బడ్జెట్ ఖర్చు పెట్టడంలో గానీ, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్లడంలో గానీ అనేక సంస్కరణలను ప్రవేశ పెడుతున్నాం. ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించినంత వరకు గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేశారు. 1975 లో స్థాపించిన ఈ కార్పొరేషన్ 2014 వరకు యావరేజీగా వార్షిక సరాసరి చూసుకుంటే కేవలం రూ.60 కోట్లు మాత్రమే. అయితే మా ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు దళిత గిరిజనుల్లో ఉన్న నిరుద్యోగులను తగ్గించడానికి, పేదరికం తగ్గించడానికి వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి పెద్ద యెత్తున నిధులు వెయ్యి కోట్ల రూపాయలను 2015-16 సంవత్సరానికి కేటాయించడం జరిగింది. ఈ వెయ్యి కోట్ల రూపాయల సబ్సిడీ, రుణాలు రెండూ కలిపి 83,000 మంది లబ్ధిదారులకు కేటాయించడమనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే ప్రథమం. ఇంతవరకూ బహుశా ఏ రాష్ట్రం ఇంత పెద్ద యెత్తున ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించిన దాఖలాలు లేవు. ఎన్ఎస్ఎఫ్‌డీసీని పునరుద్ధరింప చేశాము. నేషనల్ సఫాయ్ కర్మచారి డెవలప్‌మెంటు ఫైనాన్స్ కార్పొరేషన్‌ను పునరుద్ధరింప చేయడం జరిగింది. నేషనల్ షెడ్యూల్డ్ ట్రైబ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను కూడా పునరుద్ధరింప చేసి బ్యాంకు గ్యారెంటీని కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చి కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా కూడా రుణాలను మంజూరు చేసిన ఘనత మా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కింది. అంతే కాకుండా నిరుద్యోగ యువతీ, యువకులు ఎవరైతే ఉన్నారో వారికి ఉద్యోగావకాశాలు మెరుగుపరచడానికి 7 లక్షల చదరపు అడుగులు కలిగిన భవనాలు యూత్ ట్రైనింగ్ సెంటర్లు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు ఇచ్చి పెద్ద యెత్తున నైపుణ్యాలను మెరుగుపరచడానికి, కొత్త నైపుణ్యాలను అందించడానికి, ఉద్యోగావకాశాలు మెరుగుపరచి ప్రైవేటు రంగంలో కూడా మంచి మంచి ఉద్యోగాలు సంపాదించి సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి పెద్ద మహా యజ్ఞం లాంటి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నాం. చంద్రన్న చేయూత అనే కార్యక్రమం ద్వారా స్కిల్ డెవలప్‌మెంటును పెద్ద యెత్తున ప్రోత్సహిస్తున్నాం. అంతేకాకుండా చంద్రన్న సంక్షేమ పాలన, చంద్రన్న రుణ మేళాలని 13 జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి వేలాది మంది లబ్దిదారులకు వందలాది కోట్ల రూపాయల

స్కీములను గ్రౌండ్ చేశాం. గతంలో 64 పథకాలుండేవి. వాటన్నింటినీ రేషనలైజ్ చేసి వాటిల్లో మెరుగైన పథకాలు ఏవైతే ఉన్నాయో, ఏ పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీలు లబ్ది పొందుతారో, ఏ పథకాల ద్వారా వారికి ఆర్థికాభివృద్ధి జరుగుతుందో, ఏ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయో, ఏ పథకాల ద్వారా జీవన ప్రమాణాలు వృద్ధి చెందుతాయో అలాంటి పథకాలను మాత్రమే ప్రవేశపెట్టాలని రేషనలైజ్ చేస్తున్నాం. మొన్న జరిగిన ఎస్ఎల్‌బీసీ మీటింగులో కూడా బ్యాంకర్లందరినీ అభ్యర్థించడం జరిగింది. ఇంత వరకూ అనేక ప్రభుత్వాలు దళిత, గిరిజనులను మోసం చేసుకుంటూ వచ్చాయి. వాళ్లను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. వాళ్ల అభివృద్ధి గానీ, సంక్షేమం గానీ, పేదరిక నిర్మూలనకు గానీ, వెనుకబాటుతనానికి గానీ ఎప్పుడూ చిత్తశుద్ధితో పనిచేయలేదు. మా తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేసి అన్ని రంగాలలో ఎస్సీ, ఎస్టీలను అభివృద్ధి చేయడానికి ముందుకు వెళుతున్నాం. బ్యాంకర్లు కూడా సహకరించాలని ఎస్ఎల్‌బీసీలో కోరడం జరిగింది. ఇంతకు ముందు బ్యాంకర్లు రుణానికి సరిపడా ఫిక్సడు డిపాజిట్లు వేసుకుని కేవలం సబ్సిడీని మాత్రమే రిలీజ్ చేసేవాళ్లు. ఇప్పుడు బ్యాక్ ఎండ్ సబ్సిడీని ప్రవేశపెట్టడం ద్వారా సంస్కరణను తీసుకు వస్తున్నాం. ఎందుకంటే రుణాలు తీసుకున్న వాళ్లు స్కీములు పెట్టాలి. వాళ్లు ప్రాజెక్టులు పెట్టాలి, వాళ్లు వ్యాపారం చేయాలి, తద్వారా వాళ్ల జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందాలని ఒకసారి రుణం తీసుకుని తిరిగి చెల్లించాక హైయర్ఎండ్ లోన్లకు వెళ్లాలని బ్యాక్ఎండ్ సబ్సిడీ సిస్టమ్‌ను ప్రవేశ పెట్టాం. గౌరవ సభ్యులందరికీ విజ్ఞాపన ఏమిటంటే గతంలో జరిగిన విధంగా అవకతవకలు జరుగకుండా, గతంలో జరిగిన ఉదాసీనత గానీ, నిర్లిప్తత గానీ, అవినీతి, అక్రమాలకు తావులేకుండా, దళారులకు తావులేకుండా పారదర్శక విధానాన్ని తీసుకుని వచ్చాము. ఆన్‌లైను సిస్టమ్‌లో రిజిస్టర్ చేసుకునే పద్ధతిని, ఆన్‌లైనులో డబ్బులను బదిలీ చేసుకునే పద్ధతిని తీసుకుని వచ్చాము.

**3.00 PM (23)**

దీనికి అందరూ సహకరించాల్సిందిగా సభ్యులందరినీ కోరుతున్నాము. అంతేకాకుండా ఇవాళ దళిత, గిరిజనులు ఎవరైతే ఉన్నారో, ప్రభుత్వ ఉద్యోగాలు క్రమేపి క్షీణిస్తున్న దశలో, ప్రైవేటు రంగం విస్తరిస్తున్న ఈ దశలో, ప్రైవేటు రంగంలో రాణించాలని చెప్పి Dalit Industry Chambers of Commerce యొక్క అసోసియేషన్ సహకారంతో దళితులు, గిరిజనులు పారిశ్రామిక వేత్తలుగా, వ్యాపార వేత్తలుగా, కాంట్రాక్టర్లుగా ఎదగాలని, లైసెన్స్ హోల్డర్స్‌గా డీలర్‌షిప్స్ తీసుకోవాలని,ఆర్థికంగా వాళ్ల కాళ మీద వాళ్లు నిలబడాలనే ఒక పెద్ద ఉద్దేశంతో అనేక కొత్త పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత మా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిది. అది క్రెడిట్ గ్యారంటీ స్కీమ్‌గానీ, వెంచర్ క్యాపిటల్ స్కీమ్‌గానీ, మార్జిన్ మనీ

స్కీమ్‌గానీ, ఇలాంటి పథకాలన్నింటినీ నూతనంగా తీసుకొచ్చాం. Entrepreneur Development Schemeని తీసుకొచ్చి, ఎవరైతే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు దళిత గిరిజనులు ఉంటారో వాళ్లందరికీ MSME సంస్థ ద్వారా శిక్షణనిచ్చి వాళ్లు పరిశ్రమలను స్థాపించుకోడానికి, అన్ని రకాలుగా సహాయసహకారాలను అందించడానికి ముందుకొస్తున్నాం. నిన్న బాంబేలో జరిగిన దళిత ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారి యొక్క ఎక్స్‌పో క్రింద నేను బాంబే వెళ్లడం జరిగింది. అక్కడ ఒక సెమినార్‌లో నేను పాల్గొనడం జరిగింది. ఇది సభ్యులందరూ దయచేసి గమనించాల్సిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా ప్రతిపక్షసభ్యులు గమనించాలి. కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త పాలసీని తీసుకొచ్చింది. MSME SECTORని Micro and Small Scale Industry Sectorని భారతదేశంలో వృద్ధి చేయడానికి, తద్వారా చిన్నతరహా మధ్య తరహా పరిశ్రమలను పెంపొందించడానికి, ముఖ్యంగా దళిత, గిరిజనులు ఎవరైతే ఈ MSME SECTOR లో ఉన్నారో, వాళ్లను ప్రత్యేకంగా ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త పాలసీని తీసుకొచ్చింది. దానికి సంబంధించిన జిఓలను కూడా MSME Department Website లో ఉన్నాయి. దీని యొక్క సారాంశం ఏమంటే, Central Government Departments, Central Government Public Undertaking, Central Government Corporations ఈ మూడు కూడా వాళ్లు Procure చేసే raw material, finished goods, semi finished goods, services ఈ ప్రొక్యూర్‌మెంటులో 40 శాతం MSME SECTOR నుంచి డ్రా చేయాలి. ఈ 40 శాతంలో 4 శాతం ఎస్సీ ఎస్టీ MSME Sector నుంచి ప్రొక్యూర్ చేయాలనే కొత్త ప్రొక్యూర్‌మెంటు పాలసీ వచ్చింది. దానికి అనుగుణంగా స్టేట్ గవర్నమెంటు కూడా ఈ యొక్క నూతన పాలసీకి అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందించబోతోంది. దళిత గిరిజన యువతీయువకులు నిరుద్యోగులు ఎవరైతే ఉన్నారో, MSME Sector లో వాళ్లు పరిశ్రమలు పెట్టడానికి ఈ కొత్త పథకం చాలా ఉపయోగపడుతుంది. దీని ద్వారా వాళ్లు పరిశ్రమలను స్థాపించి MSME Sector ద్వారా వారి కాళ్ల మీద వాళ్లు నిలబడాలనే కొత్త స్లోగన్‌ని కూడా ఇస్తున్నాము. “Don’t be only Job seekers, be Job givers”. మీరు కూడా ఉద్యోగాలను ఇచ్చే స్థాయికి ఎదగాలి, పరిశ్రమలను స్థాపించండి, పెట్టుబడులు పెట్టండి, వ్యాపారాలను చేయండి, కాంట్రాక్టర్లుగా ఎదగండి, కాంట్రాక్టర్స్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం ఒకటి తీసుకొచ్చాం, దానిని ఉపయోగించుకోండని పెద్దఎత్తున ప్రచారం చేసి దళిత గిరిజన యువతీయువకుల్లో ఒక రకమైన స్ఫూర్తిని, చైతన్యాన్ని, మనోస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి మన ప్రభుత్వం కొత్త కొత్త పథకాలను, కార్యక్రమాలను, విధివిధానాలను తీసుకొస్తుంది. వాటన్నింటినీ కూడా పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి దళిత గిరిజన యువతీయువకులను ఆదుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి మీద ఉందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అలాగే హాస్టల్స్ అన్నింటినీ కూడా రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మారుస్తున్నాము. ఈ విషయంలో గౌరవ ప్రతిపక్షం కూడా పెద్ద మనస్సుతో సహకరించాల్సిందిగా కోరుతున్నాను. చాలామంది దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ విష ప్రచారం మానివేసి దళిత, గిరిజనుల అభివృద్ధికి నిజంగా మీరు గనుక కట్టుబడి ఉంటే, దళిత, గిరిజనుల్లో ఉన్నతమైన నాణ్యమైన విద్యావిధానాన్ని ఇవ్వాలి, వారిని ఆదుకోవాలి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇవ్వాలి, ఉన్నతమైన విద్యాప్రమాణాలను ఇవ్వాలి, తద్వారా వారిని అత్యున్న స్థానంలో నిలబెట్టాలని మీరు భావిస్తే మాతోబాటు చెయ్యి చెయ్యి కలపండి. ఈ హాస్టల్స్ విధానాన్ని దశల వారీగా రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చడానికి సహకరించాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియం ఉంటుంది. టెక్నికల్ ఎడ్యుకేషన్ ఉంటుంది. డిజిటల్ ఎడ్యుకేషన్ కూడా ఇస్తున్నాము. Online monitoring system ద్వారా మొత్తం కంప్యూటరీకరణ చేసి మోనిటర్ చేస్తున్నాము. వాళ్లకు Incubation Centresని ఇస్తున్నాము. Mini Auditoriumsని ఇస్తున్నాము. చాలా పెద్దఎత్తున Digital Centers ఇస్తున్నాము. చాలా విప్లవాత్మకమైన, సంస్కరణాత్మకమైన, నూతన విధివిధానాలను తీసుకొస్తున్నాం. కాబట్టి ఈ మహాయజ్ఞంలో మీరు కూడా పాల్గొనాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రోజు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు దళిత, గిరిజనుల్లో ఉన్న పేదరికం, నిరుద్యోగం, వెనుకబాటుతనం పోవాలని, విద్య ద్వారా మాత్రమే అది సాధ్యమని గ్రహించి విద్యకు పెద్ద పీట వేసి, ఆరోజు రెసిడెన్షియల్ పాఠశాలల విధానాన్ని తీసుకొచ్చారు. అది భారతదేశంలోనే ఈరోజుకీ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రామాణికంగా ఆదర్శంగా నిలిచిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాతో ఒకే మాట అన్నారు. దళిత గిరిజన యువతీయువకులు మన బిడ్డలు. వారు మనం కన్న కడుపున పుట్టకపోయినా వాళ్లు మన బిడ్డలు. మన బిడ్డల్ని మనం ఏ విధంగా చూసుకుంటామో ఆ విధంగా వాళ్లకు మంచి భోజనం పెట్టాలి, మంచి సౌకర్యాలను ఇవ్వాలి, మంచి న్యూట్రీషియస్ భోజనం పెట్టాలి. ఒక వేళ పిల్లల్లో పౌష్టికాహార లోపం ఉంటే ఆ పిల్లల్ని ప్రత్యేకంగా గుర్తించి వారికి సరైన న్యూట్రిషన్ ప్రోగ్రామ్స్ సపరేటుగా తీసుకోవాలని చెప్పడం జరిగింది. వాళ్లందరినీ మనం చక్కగా చూసి కన్న బిడ్డల్లాగా పెంచి ఉన్నతమైన జీవన ప్రమాణాలను పొందే విధంగా వాళ్ల జీవితాల్లో వాళ్లు స్థిరపడటానికి మనందరం ప్రోత్సహించాలని స్పష్టంగా చెప్పడం జరిగింది.

అలాగే ముఖ్యంగా గిరిజనుల్లో రూ.526 కోట్లతో కాఫీ ప్రాజెక్టును చేపట్టాము. గత ప్రభుత్వాలు ఎప్పుడు కూడా ఇంత పెద్దఎత్తున, ఇంత పెద్ద ప్రాజెక్టును టేకప్ చేయలేదు. రూ.526 కోట్లతో కాఫీ ప్రాజెక్టుని చేపట్టామంటే, భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు మొన్న Naval International Fleet Summit సందర్భంగా వచ్చినప్పుడు, అప్పుడు గౌరవ బీజేపీ శాసనసభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు గారు

కూడా ఉన్నారు. అరకు కాఫీని ముఖ్యమంత్రిగారి సమక్షంలో నా చేతల మీదుగా ప్రధానమంత్రిగారికి ఇచ్చాను. ఆ అరకు కాఫీని తాగి చాలా బాగుంది ఈ కాఫీని మీరు ప్రమోట్ చేయండి రైతులను ఆదుకోండి, వారికి కావాల్సిన ఆర్థిక సబ్సిడీలను ఇవ్వండి, పెట్టుబడులను ఇవ్వండి, వారికి కావాల్సిన ప్రోత్సాహాలనివ్వండి, దీనిని ఒక ఇంటర్ నేషనల్ బ్రాండ్‌గా మీరు ప్రమోట్ చేయమని స్వయానా ప్రధానమంత్రి గారు చెప్పడం జరిగింది. ఇవాళ మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో కాఫీ గింజలను కొన్న ఘనత జిసిసికి దక్కింది. ఇందాక మిత్రులు చెబుతూ జిసిసిని మూత వేస్తున్నారని చెప్పారు. మేము వచ్చేసరికి జిసిసి మూతపడింది. చచ్చిన శవంగా ఉన్న జిసిసిని మళ్లా ఇప్పుడు బతికించి నిధులిచ్చి ప్రోత్సహించి, పెద్దఎత్తున జిసిసిని ముందుకు తీసుకెళుతున్నాం. రూ.1000 కోట్ల టర్నోవర్ దశగా జిసిసిని మేము ప్రమోట్ చేస్తున్నాము. ఇది ఒక చరిత్ర. కాఫీ పండించే రైతులు లక్ష మంది ఉన్నారు. ఈ లక్ష మంది కాఫీ పండించే గిరిజన రైతులు ఎవరైతే ఉన్నారో వాళ్లకు వార్షిక ఆదాయం ఇరవై ముప్పైవేల కంటే ఎక్కువ రావడం లేదు. కానీ ఎనభై వేల నుండి లక్ష రూపాయల వరకు వారి వార్షిక ఆదాయాన్ని తీసుకురావడానికి ఒక పెద్ద ప్రణాళికను రూపొందించి ముందుకెళుతున్నాము. అంతేకాకుండా ఈ మధ్య జిసిసి ద్వారా డీలర్‌షిప్స్ ఏవైతే ఉన్నాయో, పెట్రోల్‌బంక్ డీలర్‌షిప్స్ గానీ లేదా రేషన్ షాపు డీలర్‌షిప్ గానీ, ఆ విధంగా 322 మందిని, కేవలం గిరిజన ప్రాంత నిరుద్యోగ యువతీయువకుల ద్వారా ఫిలప్ చేయడం జరిగింది. ఇప్పుడు 8 పెట్రోల్ బంకులను రెడీ చేశాము. జిసిసి ద్వారా వాటిని త్వరలోనే ఇనాగురేట్ చేయబోతున్నాము. జిసిసికి రూ.12 కోట్లతో ఒక కొత్త కార్యాలయాన్ని కూడా నిర్మించబోతున్నాము. ఇందాక మిత్రులు వెంకటస్వామి గారు మాట్లాడుతూ అబద్దాలు అంటున్నారు. అబద్దాలు చెప్పడం మాకు రాదు. అది మీ దగ్గర ఏదైనా నేర్చుకోవాలంటే తర్వాత వచ్చి నేర్చుకుంటాము. మేము మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు, ఆయన నీతికి నిజాయితీకి మారు పేరు. ధర్మం-సత్యం-న్యాయం మా పక్షాన ఉంది. మీరు అవినీతి-అధర్మం-అక్రమం- దోపిడీ-దౌర్జన్యం అవి మీ లక్షణాలు. నీతి నిజాయితీ అవన్నీ మా లక్షణాలు. మేము ఏది చెప్పినా ఏది చేసినా నీతిగా చేస్తాం, న్యాయంగా చేస్తాం. ధర్మం మా పక్షాన ఉంది. న్యాయం మా పక్షాన ఉంది. మేము చేసే ప్రతీది పారదర్శకంగా చేస్తాము. దళిత, గిరిజనుల పట్ల మాకున్న చిత్తశుద్ధి ఇవాళ మీరు చూస్తే, సుమారు రూ.2 వేల కోట్ల నిధులను కేవలం ఎస్సీ, ఎస్టీల రహదార్లకు గానీ, అప్రోచ్ రోడ్లకు గానీ, ఇంటర్నల్ రోడ్లకు గానీ ఇచ్చిన ఘనత మాది. రూ.45 వేల కోట్లను దోచుకున్న చరిత్ర కాంగ్రెస్‌పార్టీ చరిత్ర.

**మ 3.10 (24)**

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద ప్రభుత్వం కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా, దారిమళ్లకుండా చూడటం జరిగింది. పారదర్శకంగా ఉండటం కోసం అన్ని వివరాలను వెబ్‌సైట్లో పెట్టడం జరిగింది. ఏ డిపార్ట్‌మెంట్‌కు ఏ మేరకు నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందో కావాలంటే వెబ్‌సైట్లో మీరు ఆ వివరాలను చూసుకోండి. అదేవిధంగా ఏ డిపార్ట్‌మెంట్ ఏ మేరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను ఖర్చు చేస్తోందో, అందు నిమిత్తం ఎంత మంది లబ్ధిదారులనే వివరాలు కూడా ఆ వెబ్‌సైట్లో కూలంకషంగా పూర్తి సమాచారాన్ని ఉంచడం జరిగింది. ఏ పథకానికి సంబంధించినదైనా సరే, ఫలానా పథకం క్రింద లబ్ధిపొందిన వారి పేర్లు, అడ్రస్సులు, ఫోన్ నంబర్లతో సహా వెబ్‌సైట్లో చేర్చడం జరిగింది. మీకు ఆర్.టి.ఐ. కూడా అవసరం లేదు. వెబ్‌సైట్లోకి వెళ్తే అన్ని వివరాలు కూడా పారదర్శకంగా ఉంటాయి. అంత పారదర్శకతను పాలనలో తీసుకువస్తుంటే, అందుకుగాను మీరు ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి విమర్శిస్తున్నారు. సరే, అవన్ని చెప్పుకోవడానికి వీలు లేదు. అంతటితో వదిలేద్దాం.

అధ్యక్షా, దళిత, గిరిజన సంక్షేమం పట్ల మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రేపు 125వ డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి యొక్క జయంతి ఉత్సవాలను "నభూతో నభవిష్యతి" అనే విధంగా ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఇంతవరకు ఈ భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించలేనటువంటి విధంగా మన ప్రభుత్వం రేపు నిర్వహించబోతోంది. ఆయనొక మేరు పర్వతం లాంటి వ్యక్తి. ఎవరెస్ట్ శిఖరం లాంటి నాయకులు వారు. అలాంటి నాయకుడికి నివాళులర్పించడానికి, ఆయన ఆశయాలను, ఆదర్శాలను, ఆయన యొక్క భావాజాలన్ని, ఆయన ఉద్దేశాలను ప్రజల చెంతకు తీసుకువెళ్లడానికి గాను వారి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం జరపతలపెట్టింది. 125వ డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి యొక్క జయంతి ఉత్సవాల నిర్వహణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక స్టేట్‌మెంట్ కూడా రాష్ట్ర ప్రజలకు ఇవ్వబోతున్నారు. పోయినసారి ఇదే బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి జయంతి రోజున సభలో చర్చ జరిగిన సందర్భంగా వారిని అవమానపర్చే విధంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు చర్చ నుంచి పారిపోయారు. వీళ్లకు అంబేడ్కర్ గురించి మాట్లాడే హక్కు గానీ, అర్హత గానీ, నైతిక హక్కు గానీ లేవు. అసలు అంబేడ్కర్ గారి పేరును ఉచ్చరించడానికి కూడా వీళ్లు అనర్హులని చెబుతున్నాను. రేపొద్దున గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వబోతున్నారు. క్యాపిటల్ సిటీలో ప్రభుత్వం 15 ఎకరాల భూమిని కేటాయించి, ఆ భూమిలో ప్రపంచంలోనే ఎత్తైనటువంటి డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి నిలువెత్తు విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టించబోతోంది. అది డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి పట్ల మాకున్న నిబద్ధత,ఆయన పట్ల మాకున్నటువంటి గౌరవం,

ఆయనపట్ల మాకున్నటువంటి అంకితభావం, ఆయనపట్ల మాకున్నటువంటి చిత్తశుద్ధి, ఆయన ఏ సమసమాజం కోసం పాటుపడ్డారో, ఏ సమసమాజం కోసం ఆయన జీవితమంతా వెచ్చించి పోరాడి, త్యాగాలు చేశారో, అలాంటి సమాజం నిర్మాణం కోసం మా గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అహర్నిశలు కృషి చేస్తున్నారు.

అధ్యక్షా, ఆ కోవలోనే అట్టడుగు ప్రజలను ఆదుకోవడం, అక్కున చేర్చుకోవడం, దగ్గరకు తీసుకుని వాళ్లను ప్రేమించి, ఆదరించి, వాళ్ల సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులను ఇతోధికంగా కేటాయించి, వాళ్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పెట్టుకుని ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. ఆ ఉద్దేశమే గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది. అందుకు మీరు కూడా సహకరిస్తే చరిత్రలో మీ పేరు కూడా నిలబడుతుంది. లేకపోయినట్లైతే మీరు కూడా చరిత్రహీనులుగా మిగిలిపోతారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గిరిజనులకు సంబంధించిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకువస్తోంది. గతంలో కూడా ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు పది సంవత్సరాలుగా గిరిజన సంక్షేమానికి సంబంధించిన నిధులను మొత్తం క్షౌరం చేసినప్పుడు కూడా వీళ్లున్నారు. అప్పుడు వీళ్లెవరూ మాట్లాడలేదు గానీ ఇవాళ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఐ.టి.డి.ఎ.లనన్నింటిని మా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రక్షాళన చేయడం జరిగింది. వాటిని ప్రక్షాళన చేసి, వాటిని అధిపతులుగా ఐ.ఏ.ఎస్. అధికారులను ఏర్పాటు చేసి, పాలనలో పారదర్శకతను తీసుకువచ్చి సింగల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ క్రిందకు తీసుకువచ్చి వాటిల్లో అనేక గిరిజన సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను అమలుచేసుకుంటూ పోతుంటే వాళ్లు చూసి అసూయతో, కక్షతో మా వైపు చూస్తున్నారు. వాళ్ల భయమేమిటంటే, దళిత, గిరిజనుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చి ఇంత పెద్దన ఆదరిస్తుంటే, పాటుపడుతుంటే, రేపొద్దున ప్రజానీకం మాకు ఓట్లు వేయరేమోనని, తద్వారా మాకు అధికారం అందకుండా పోతుందనే భావన ప్రతిపక్ష సభ్యులకు ఉంది. ఆ విధమైనటువంటి ఒక భయం, ఆందోళన, కంగారుతో వాళ్లు మాట్లాడుతున్నారు తప్ప దళిత గిరిజనుల పట్ల ప్రేమ ఉండి మాత్రం మాట్లాడటం లేదు. వాళ్లను ఓట్లు వేసే యంత్రాలుగా చూసే మీరు, ఓటు బ్యాంకుగా వాళ్లను చూసేటటువంటి మీరు ఇకనైనా మీ పద్ధతిని మార్చుకోండి. దళిత, గిరిజనులను కూడా మిగతా సామాజిక వర్గాలతో పాటు సమానంగా అభివృద్ధి చేయడానికి గాను మీరు కూడా ప్రభుత్వంతో కలిసిరండని మీ ద్వారా ప్రతిపక్షసభ్యులనందరిని ప్రాధేయపడుతూ, విన్నవిస్తూ మా ప్రభుత్వం దళిత గిరిజనుల పట్ల చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వం. దళిత గిరిజనుల్లో పేదరికం పోవాలి, నిరుద్యోగం పోవాలి, ఆకలి మంటలు పోవాలి, వెనుకబాటుతనం పోవాలి, అంబేడ్కర్ గారు కన్నటువంటి కల ఏదైతే ఉందో,

సమసమాజ నిర్మాణం జరగాలి, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు "సమాజమే దేవాలయం, ఆ సమాజంలో ఉన్నటువంటి మనందరిని కూడా దేవుళ్లు" అని అన్నారు. కాబట్టి ఆ సూక్తితో మనం ఇవాళ ముందుకువెళ్తూ గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క ప్రణాళికల్లో, కార్యాచరణలో భాగంగా మేం కూడా వారి ఆదేశం మేరకు, వారి ప్రణాళిక మేరకు, వారి విజన్ మేరకు, వారు చిత్తశుద్ధితో పనిచేస్తున్నటువంటి విధానానికి మేం అందరం కూడా కట్టుబడి పనిచేస్తున్నాం.దళిత, గిరిజన సంక్షేమమే మా ధ్యేయం, మా లక్ష్యం, మా ఉద్దేశం. తప్పకుండా అంతిమ విజయం మాదే. దళిత, గిరిజనులు మావైపే చూస్తున్నారు. మాతోటే ఉంటారు. వారితో కాదు. అయినప్పటికి కూడా అందరితో కలిసి పనిచేస్తూ మేం ముందుకువెళ్తామనే విషయాన్ని మరొకసారి మీ ద్వారా ప్రజానీకానికి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్యూ అధ్యక్షా.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ పీడిక రాజన్నదొర (సాలూరు): అధ్యక్షా.........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: క్లారిఫికేషన్ క్రింద మాట్లాడతారా రాజన్న దొర గారు?

శ్రీ పీడిక రాజన్నదొర (సాలూరు): అధ్యక్షా, అంతే సార్, కేవలం నాలుగైదు క్లారిఫికేషన్స్ పైన మాత్రమే నేను మాట్లాడదలిచాను. అంతకు మించి వెళ్లను. ఇందాక గౌరవ మంత్రి గారు ఆ మహానీయుడు డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి గురించి చెప్పారు. ఆ మహానీయుడు వ్రాసిన రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు ప్రకారం 244వ ఆర్టికల్ ప్రకారం గిరిజన సలహా మండలిని నియమించాల్సి ఉంది. మరి మీరు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం గడిచింది. ఆ గిరిజన సలహా మండలిని మీరు ఎప్పుడు నియమిస్తారో చెప్పలేదు. దాని గురించి చెప్పవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా జి.ఓ.నంబర్: 26, మనకు ఒక చట్టం 16/1993 ఎస్సీ, ఎస్టీ, బి.సి. కులాలకు సంబంధించినది ఉంది. జి.ఓ.నంబర్: 27 ను Self declaration కొరకు ప్రభుత్వం జారీ చేసింది. ఆ జీవోల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన దొంగ సర్టిఫికేట్లు జారీ కావడానికి ఆస్కారం ఉంది. అందు నిమిత్తం ప్రభుత్వం ఆలోచించి, ఆ జి.వో.లో జీవోలో మార్పు చేయమని కూడా మేం గౌరవ మంత్రివర్యులను మీ ద్వారా కోరడం జరిగింది. కానీ, వాటి గురించి గౌరవ మంత్రి గారు మాట్లాడనేలేదు. అలాగే వారు ఎస్సీ రుణాలు, ట్రైకార్ రుణాల మంజూరు గురించి కూడా చెప్పారు. అందు నిమత్తం జిల్లాల వారీగా వారినే రివ్యూ చేయమని చెప్పండి. వాస్తవాలు వెల్లడవుతాయి. చాలా చోట్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలిచ్చేందుకు బ్యాంకులు ముందుకురావడం లేదు. రుణాలివ్వడం జరుగుతోందని ప్రభుత్వం చెబుతోంది. ఇచ్చే ప్రయత్నమైతే

జరుగుతోంది గానీ, చాలా చోట్ల రుణాలిచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావడం లేదు. అందులో కూడా ఆ రుణాలేమీ గ్రౌండ్ కావడం లేదు. కాబట్టి దాన్ని ఎలాగా సరిచేస్తారో చెప్పండి. బ్యాంకుల నుంచి రుణాలకు సంబంధించిన హామీని ఏ విధంగా ప్రభుత్వం తీసుకుంటుందో చెప్పండి. ఇంకొకటి అన్నింటికంటే ముఖ్యమైనది ఏమంటే, నేను చట్టం చేసే సమయంలో సభలో ఇక్కడే ఉన్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు సంబంధించిన చట్టం చేసే సమయంలో సభలో సభ్యుడిగా నేను ఉన్నాను. 2013వ సంవత్సరంలో చట్టమైతే చేశారు కానీ, అందులో నాలుగు సవరణలు చేయాలని మొన్న మేం ప్రతిపాదించడం జరిగింది. ఆ సవరణల్లో ఒకటి మేం కోరిందేమిటంటే, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ విషయానికొచ్చినప్పుడు సబ్ ప్లాన్ క్రింద ప్రభుత్వం ఇచ్చిన నిధులు కాకుండా, సాధారణ బడ్జెట్ నిధులను ఖర్చుపెట్టమని నేను ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు ఉంచుతున్నాను. ఎస్సీ, ఎస్టీ ప్రజలు సమాజంలో బతకాలంటే, ముందుకు ఎదగాలంటే, వారి సంక్షేమం కోసం సాధారణ బడ్జెట్ నిధులను ఖర్చు పెట్టే విధంగా చట్టంలో సవరణ చేయవల్సిందిగా గౌరవ ఆర్థిక శాఖామాత్యులు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. రెండవది 17.1% ఎస్సీలు, 5.33% ఎస్టీలున్నారు. ఆ నిష్పత్తి ప్రకారం కాకుండా ఇంకా ఎక్కువ నిధులను కేటాయించవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కనీసం ఇచ్చిన నిధులనైనా ఖర్చు పెట్టమని చెప్పండి. నిధుల కేటాయింపునైతే లెక్కల్లో ఎక్కువగానే చూపిస్తున్నారు అందుకు గాను సంతోషించాం. కానీ, నిధులు ఖర్చు కావడం లేదు. Unspent amount should be carry forward to the next Financial Year. ఏవైతే ఖర్చు కానీ నిధులుంటాయో, వాటిని వచ్చే ఆర్థిక సంవత్సరంలో చూపించే విధంగా చట్టంలో సవరణ చేయమని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

జి.సి.సి. గురించి గౌరవ మంత్రి గారు ఒక విషయం చెప్పారు. జి.సి.సి. లో నేను 20 సంవత్సరాల పాటు ఉద్యోగం చేశాను. అప్పుడున్న పరిస్థితే, ఇప్పుడు కూడా ఉంది. అందులో ఏమి మార్పు లేదు. ఆనాడు కూడా 800 జి.సి.సి. డిపోలుండేవి. డిపోకు ఒక ప్రభుత్వోద్యోగి ఉంటూ సేల్స్‌మెన్ విధులు నిర్వహించేవారు. వీళ్ల వల్లే ఈనాడు జి.సి.సి.లో పనిచేస్తున్న ఉద్యోగులకు భయం పట్టుకుంది. జి.సి.సి. ఉంటుందా, ఊడుతుందా అనే భయం గుప్పిట్లో ఉద్యోగులున్నారు. అలాగే అటవీ ఉత్పత్తులను కూడా 50-30% వరకు కొనేవారు ఆనాడు. కానీ, ఈరోజు ఆ శాతం 10-15% మించి కొనడం లేదు. ఇంటర్నేషనల్ మార్కెట్ నందు కొనుగోళ్లు జరిపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నారు. చాలా సంతోషం. కానీ, అందు నిమిత్తం కొనే వస్తువులను తగ్గించారు. అందు నిమిత్తం ప్రభుత్వం ఇంప్రూవ్ చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారో దయచేసి తెలియజేయమని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు): అధ్యక్షా, వారు అడిగిన దానికే నేను సమాధానం చెబుతాను. శ్రీ రాజన్న దొర గారు సీనియర్ శాసనసభ్యులు. వారి గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ఇవాళ మా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను చిత్తశుద్ధితో అమలుచేస్తుందో, లేదో ఆయన అంతరాత్మకు తెలుసు. ఆ విషయం నారాయణ స్వామి గారికి కూడా తెలుసు. కానీ, ఇవాళ దురదృష్టం. కారణమేమిటంటే, వాళ్లు జి.ఓ. నంబర్ 25 గురించి మాట్లాడారు. అలాగే, ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ ఏర్పాటు గురించి మాట్లాడారు. కానీ, ఆ ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ ఏర్పాటు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ప్రాసెస్‌లో ఉంది. జి.ఓ.ఎం.ఎస్. నంబర్ 25 యొక్క ముఖ్య ఉద్దేశమేమిటంటే, ఎవరైతే గిరిజన ఉప కులాల క్రింద ఉన్నారో, వాళ్లందరికి కూడా సమ న్యాయం కావాలనే విషయమై ఆ జి.వొ.ను ఆ జీవోను ప్రభుత్వం ఇష్యూ చేయడం తప్ప వేరే కాదు. అందరికి సమన్యాయం చేయడం కోసమే ఆ జీవోను ప్రభుత్వం జారీ చేసింది. అంతేగాకుండా మిగతా అంశాల గురించి రాజన్నదొర గారు ప్రస్తావించారు. వారు ప్రస్తావించిన అంశాలన్నింటిని కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుంది. ముఖ్యంగా వారు లోన్ గురించి ప్రస్తావించారు. గతంలో లోన్స్ క్రింద బ్యాంకుల నుంచి మంజూరయ్యే మొత్తాన్ని ముగ్గురు పంచుకునేవాళ్లు, ఒక దళారి, బెనిఫిషరీ మరియు బ్యాంకరు. వీళ్లు ముగ్గురు కూడా లోన్ మొత్తాన్ని పంచుకునే పరిస్థితి ఉండేది. అది ఎంత దుర్మార్గమైనటువంటి పరిస్థితి అంటే, లోన్స్ ద్వారా, సబ్సిడీల ద్వారా ఏ ఒక్క లబ్ధి దారుడు కూడా బాగుపడలేదు. మా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు సమీక్ష చేసి, ఆ విధానానికి స్వస్తి చెప్పాలి, దళారీ వ్యవస్థను అరికట్టాలి, అవినీతిని అరికట్టాలి, పారదర్శకంగా లోన్ల మంజూరును అమలుచేయాలనే ఉద్దేశంతో ఇవాళ ఒక నూతన విధానాన్ని తీసుకురావడం జరిగింది. ఆ నూతన విధానం ప్రకారం బ్యాంకులు లోన్ క్రింద వచ్చే మొత్తాన్ని లబ్ధి దారుడి వ్యక్తిగత ఖాతాకు జమచేయాలి, యూనిట్ గ్రౌండ్ చేయాలి, లోన్ మొత్తం రిలీజ్ అయినాక మాత్రమే సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది తప్ప వేరే కాదు. మొన్న మారేడుమిల్లిలో జరిగిన ఒక కార్యక్రమానికి ప్రతిపక్షానికి చెందిన ఒక గౌరవ శాసనసభ్యురాలు హాజరుకావడం జరిగింది. ఆ కార్యక్రమంలో 20 ట్రాక్టర్లను నా చేతి మీదుగా గిరిజన లబ్దిదారులకు పంచడం జరిగింది. అంతకంటే సంతోషం ఇంకేమి ఉంటుంది? 20 ట్రాక్టర్లను ఒకేసారి మారేడుమిల్లిలో జరిగిన ట్రైబల్ ఫెస్టివల్ సందర్భంగా ఆరోజున లబ్దిదారులకు పంచుతున్నప్పుడు ఎంతో ఆనందమేసింది. అలాంటి ఆనందాన్ని చూడటానికి కూడా వీళ్లు రాలేదు. జిల్లాల్లో మేం ప్రభుత్వం తరఫున రుణమేళ కార్యక్రమాలను ఏర్పాటు చేసినప్పుడు Grounding of Schemes పెట్టినప్పుడు కనీసం గిరిజనుల్లోని ఆనందాన్ని చూడటానికి కూడా వీళ్లకు మనస్సు రావడం లేదు. అంటే, చంద్రబాబు నాయుడు గారిని గిరిజన ప్రజానీకం ఎక్కడ మెచ్చుకుంటారో, ప్రభుత్వాన్ని ఎక్కడ

మెచ్చుకుంటారో, ఆ మెచ్చుకునేదాన్ని మనం చూడలేమనే ఉద్దేశంతో అటువంటి కార్యక్రమాలకు వీళ్లు రావడం లేదు.

**3.20PM (25)**

లోన్స్ వ్యవస్థను అంతటిని పునరుద్ధరించాం. తప్పకుండా లోన్ వ్యవస్థ ద్వారా దళిత, గిరిజన యువతీ యువకులను ఆదుకునేందుకు మా ప్రభుత్వం కృషిచేస్తుంది.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి జి.ఈశ్వరీ, శ్రీమతి వి. కళావతి, శ్రీమతి పి.పుష్పవాణి గార్లు, తమతమ స్థానాల నుండి లేచి నిలుచున్నారు. మంత్రి గారు చెప్పేది అంతా అబద్ధం అన్నారు. )

MR. DEPUTY SPEAKER : Minister for Housing and Rural Development.

శ్రీమతి కె.మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఆ ప్రాంత ప్రజానీకం సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకు వెళుతున్నారు. ఆ విషయాన్ని తమద్వారా సభకు తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఇందులో ఉన్న కార్యక్రమాలు "నీరు – చెట్టు" కార్యక్రమం. చాలా పెద్దఎత్తున గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని చెరువులు, కుంటలలో పూడికలు తీసే దిశగా, కాలువల్లో పూడికలు తీసే దిశగా, కాలువ గట్లను మరమ్మత్తులు చేసే దిశగా, sluices ను బాగుచేసే దిశగా పనిచేస్తూ ఈ కార్యక్రమాల ద్వారా, పూడికతీతల కార్యక్రమాలు చేయడం ద్వారా గ్రామాల్లో ఉండే లక్షలాది చెరువులను లోతు పెంచడం, తద్వారా నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించమే కాకుండా సాగునీరు అందించాలనే అతిపెద్ద కార్యక్రమంతో ముఖ్యమంత్రి గారు ముందుకు తీసుకువెళుతున్నారు.

ఈవిధంగా ఈనాటి "నీరు–చెట్టు" కార్యక్రమంలో Water harvesting searches కాని, Soil moisture conservation కాని plantations ద్వారా తీసుకున్నటువంటి target.1,79,453. అయితే Achievement 1,38,203 దీనికి గాను, రూ. 2,243.17 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదేవిధంగా Excavation silt ద్వారా Rural Development Department లో ఆరుకోట్లా ఎనభై ఏడు లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత పనులు చేపట్టడం జరిగింది.

పూడిక తీత మట్టిని గ్రామాల్లో రైతులు వారియొక్క పంటలకు ఎరువులుగా తీసుకెళ్లడం జరిగింది. ఆవిధంగా రెండు విధాలుగా ఉపయోగపడే విధంగా ఈయొక్క " నీరు–చెట్టు " కార్యక్రమం పెద్దఎత్తున రాష్ట్ర

వ్యాప్తంగా సక్సెస్‌ఫుల్‌గా తీసుకు వెళ్లడం జరిగింది. అయితే ఇందులో ఉన్నటువంటి విషయం ఏమిటంటే, ఈ "నీరు-చెట్టు" కార్యక్రమంలో ఉపాధి కల్పించడమే కాకుండా సుస్థిరమైనటువంటి కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. గతంలో అయితే కేవలం ఉపాధి మాత్రమే జరిగేది. కాని సుస్థిరమైన అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడా కల్పించబడ్డ దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి గారు ఈవిధమైన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరిగినట్లు ఒక ఉదాహరణ చెబుతాను.

చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో చూస్తే, గతంలో 30మీటర్ల లోతులో ఉండే భూగర్భ జలాలు గత ఆరునెలల క్రితం పడినటువంటి వర్షాలు వల్ల 12అడుగుల పైకి రావడం జరిగింది. ఈ " నీరు - చెట్టు " కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెరగడం జరిగింది. ఒక మీటరు భూగర్భ జలం పెరిగితే 90టిఎంసీల నీరు భూగర్భాల్లో పెరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ యొక్క " నీరు-చెట్టు" కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి గారు ఏదైతే వర్షాలకు ముందు -8మీటర్లు భూగర్భ జలాలు ఉండాలి. వర్షాలు పడిన తరువాత -3మీటర్లుకు భూగర్భ జలాల మట్టాలను తీసుకురావాలనే పంథాలో గ్రామీణ ప్రాంతాల్లో physio meters ను పెట్టి ఎప్పటికప్పుడు, ప్రతిరోజు భూగర్భ జలాల యొక్క స్థాయిని తెలుసుకోవడం జరుగుతోందనే విషయాన్ని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

అందులో రెండవ కార్యక్రమం " పంట సంజీవనీ " కార్యక్రమం. ఇది చాలా మహోన్నతమైన కార్యక్రమం. ప్రతి గ్రామంలో కూడా 100 కన్నా తక్కువ కాకుండా ఫాంపాండ్స్ త్రవ్వాలనేది దీనిలో లక్ష్యంగా ఉంది. ఫాంపాండ్స్ తీయడం వలన భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, ఎప్పుడైతే గ్రామాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా Dry spells వస్తాయో ఆ dry spells వచ్చేటప్పుడు రెయిన్ గన్స్ (జలఫిరంగులు) ద్వారా గాని, లేదా Drip Irrigations, Sprinkler Irrigations ద్వారా గాని, తక్కువ నీటితో ఎక్కువ భూమిని సాగులోకి తీసుకువచ్చే విధంగా సమర్ధవంతంగా పనిచేయాలనే ఉద్దేశంతో Farm ponds ను పెద్ద ఎత్తున Promote చేస్తున్నారు. ఈవిధంగా Drip Irrigation, Sprinkler ద్వారా ఏదైతే ఒక ఎకరాకు మనం తీసుకున్నటువంటి rational పద్దతిలో నీరు ఇవ్వగలుగుతామో, Sprinklers ద్వారా మూడు ఎకరాలకు నీరు ఇవ్వగలుగుతామనే విధానంలో తీసుకెళ్లడం జరుగుతోంది.

ఇప్పటికే చేపట్టిన ఫాం పాండ్స్ 94,768 అయితే, పూర్తయినవి 11,046, Progress లో 83,822 ఉన్నాయి. దీనికి గాను రూ.160.74కోట్లను ఖర్చు చేయడం జరిగిందని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఎన్‌టిఆర్ జలసిరి, ఇది చాలా మంచి కార్యక్రమం 1,24,349 బోరు బావులను రూ.1496కోట్లతో ఒక అనంతపురం జిల్లా తప్ప మిగిలిన 12 జిల్లాలకు ముఖ్యమంత్రి గారు

శాంక్షన్ చేయడం జరిగింది. ఇది ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు ఇవ్వడం జరుగుతుంది. దీనిద్వారా ఆరు లక్షల ఎకరాలకు అదనపు సాగునీటిని అందించే అవకాశం ఉంటుంది. దీని ద్వారా సాగులో లేని భూమిని సాగులోకి తీసుకొచ్చి పంటలు పండించుకునే దిశగా చిన్న, సన్నకారు రైతులను ప్రభుత్వ ప్రోత్సహిస్తూ, ఆదాయం సృష్టించే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపడుతుందనే విషయాన్ని కూడా తమ ద్వారా సభకు తెలియజేసుకుంటున్నాను. ఇంత వరకు చెప్పింది ఉపాధి కూలీలు పనిచేసి ఉపాధి పొందుతూ, తద్వారా సుస్థిరమైన కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నామనే విషయాన్ని తెలియజేశాను.

వాడవాడలో చంద్రన్నబాట చాలా మహోన్నతమైన కార్యక్రమంగా ఉంది అధ్యక్షా. 2015-16లో 343 కిమీ.లు లక్ష్యంగా ఎంచుకొని, శాంక్షన్స్ 6,472 కిమీ. త్రవ్వడం జరిగింది. Ground అయినటువంటిది 6,303రోడ్లు. ఇప్పటికి పూర్తయిన పొడవు 3,0174కిమి. రూ.498.30లక్షల రూపాయలతో పనులు చేయడం జరిగింది. అదేవిధంగా ఏస్సీ,ఎస్టీ సబ్ప్లాన్ ద్వారా 646కిమి.ల రోడ్ల నిర్మాణం రూ.320కోట్లతో చేయడం జరిగిందనే విషయాన్ని తమకు తెలియజేసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు సభనుండి బయటకు వెళ్లారు. )

ఇంత వరకు రాష్ట్రంలో నరేగా ద్వారా, ఉపాధి హామీ ద్వారా కేవలం ఉపాధి కల్పించమే తప్ప, material componentలో వినియోగించే ఏ నిధులు వినియోగించక పోవడంవల్ల గత పది సంవత్సరాల కాలంలో ఈ material component నిధులు కోట్లాది రూపాయలు కేంద్రానికి తిరిగి వెళ్లే పోయేపరిస్థితి ఉండేది. ఈరోజు ఆ విధంగా కాకుండా material component లో సుస్థిరమైన, మరియు permanent structuresకు వినియోగించే విధంగా మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పనిచేస్తున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ISLs, Open Defecation అనేటువంటిది ఆరోగ్యానికి మంచిది కాదు, అభివృద్ధికి మంచిది కాదు, వెనుకబడినతనానికి నిదర్శనం అనే ఉద్దేశంతో ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి గ్రామాన్ని Open Defecation Free గా చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నాయి. మన ముఖ్యమంత్రి గారు 9.00లక్షల ISLs ను టార్గెట్‌గా పెట్టుకొంటే పూర్తయినవి 3,35,877, మరియు ప్రోగ్రెస్‌లో ఉన్నవి 4,10,753 దీనికోసం ఖర్చు చేసింది రూ. 422,20,40,000

ఎన్‌టిఆర్ భరోసా కార్యక్రమం ద్వారా ఎవరైతే పేద మహిళలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీతకార్మికులు, నేత కార్మికులు ఉన్నారో వీరందరికీ ఆర్థిక భృతి ఇవ్వాలి, ఆర్థిక సహకారం అందించాలని ముఖ్యమంత్రిగారు వారియొక్క సుదీర్ఘ పాదయాత్రలో వారి కష్టాలు, నష్టాలను చూసి

రూ.43,74,697పెన్షన్‌లను రూ.5,640కోట్ల రూపాయలతో ఇవ్వడం జరిగింది. ఇందుకు గాను సంవత్సరానికి రూ. 5640కోట్లు అయితే, ఐదు సంవత్సరాలకు గాను రూ.30,000కోట్ల రూపాయలను ఖర్చుపెట్టడం జరుగుతుంది. ఇందులో ఒక ఉదాహరణ చెబుతున్నాను కేంద్రప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఇచ్చే పెన్షన్స్‌కు ఖర్చుపెట్టేది రూ.11,080కోట్లయితే, మన రాష్ట్రంలో ఒక సంవత్సరానికి అందులో 50 శాతానికి సరిపడా రూ.5,640కోట్లు ఇస్తున్నాం. అంటే భారత ప్రభుత్వం ఇచ్చేదానిలో సగం మన రాష్టానికే మనం పెన్షన్స్‌గా ఇస్తున్నాం. తెలంగాణా ప్రభుత్వం 35000 పెన్షన్స్ ఇస్తున్నారు. తమిళనాడులో 35,064 పెన్షన్స్, కర్నాటకాలో 53000 ఇచ్చినా, దానికి రూ. 3495కోట్లే ఇస్తున్నారు. కేరళాలో 34000పెన్షన్స్‌కు రూ.2204కోట్లు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఈ అయిదు దక్షిణాది రాష్ట్రాలతో పోల్చినట్లైతే మన రాష్ట్రంలోనే అత్యధికమైన పెన్షన్ డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా అత్యధికమైన సంఖ్యలో పెన్షన్స్ ఇవ్వడం జరుగుతోందని కూడా తెలియజేస్తున్నాను.

**3.30 pm (26)**

ఇంటింటికీ పెన్షన్స్‌ను ట్యాబ్స్ ద్వారా అందజేస్తూ, బయో మెట్రిక్స్, ఐరిష్ ఇంకా ఇవి కాకుండా సెక్రటరీస్‌కి కూడా అథంటికేషన్ ఇచ్చి, ప్రజలు ఎవరూ కూడా ఇబ్బంది పడకూడదు, ఎండా కాలంలో క్యూ లైన్లో నిలబడి, ఆరోగ్య పరిస్థితి విషమించే పరిస్థితులు రాకూడదనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రకమైన విధానంలో ప్రతి ఒక్కరికీ సహకారం అందిస్తున్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు వెళ్లే వాళ్లు ఉన్నా కూడా అక్కడ కూడా పెన్షన్ తీసుకునే అవకాశం కలిగిస్తున్నారు.

అదేవిధంగా 'చంద్రన్న చేయూత' లో 'Capital Infusion' ఏదైతే డ్వాక్రా మహిళలకు రుణ సహకారం కల్పిస్తూ ఉన్నారో అది విభజనకు ముందు ఇచ్చిన మాట. విభజన తర్వాత రూ.16,000 కోట్లు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కూడా ఇచ్చిన మాట తప్పకూడదు అనే ఉద్దేశంతో 81,24,966 మందికి రూ.2,437 కోట్లు ఇవ్వడం జరిగింది. బ్యాంక్ లింకేజ్ అనేది రూ.9,855 కోట్లు ఫిబ్రవరి నెలాఖరు వరకు ఇవ్వడం జరిగింది. స్త్రీ నిధి ద్వారా రూ.797 కోట్లు, వడ్డీ లేని రుణాలు రూ.1640.12 కోట్లు ఇవ్వడం జరిగింది. అయితే ఇక్కడ ఒక comparison. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం బ్యాంక్ లింకేజ్ ఉంటే, కర్నాటక రాష్ట్రంలో 17 శాతం, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో 14 శాతం, కేరళ రాష్ట్రంలో 5శాతం ఉంది. ఈవిధంగా 2004, 2009 మధ్యలో రూ.13,952 కోట్లు బ్యాంక్ లింకేజ్‌కి ఇస్తే 2009, 2014 మధ్య లో రూ.35 వేలకోట్ల 629 లక్షలు ఇవ్వడం జరిగింది. 2014-16వ సంవత్సరం మధ్యలో రూ.19 కోట్ల 763 లక్షలు ఇవ్వడం జరిగింది. మొత్తం ఈ 12 సంవత్సరాల్లో రూ.69 కోట్ల 345 లక్షలు ఇస్తే, ఈ రెండు

సంవత్సరాలలోనే రూ.19 కోట్ల 763 లక్షలు ఇచ్చాము. అంటే మొత్తంలో 30 శాతం ఈ రెండు సంవత్సరాలలోనే బ్యాంకు లింకేజీ కింద మహిళలకు ఆర్థిక సహకారం అందించి, వారి సాధికారతను పెంపొందించే విధంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందనే విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. ఈవిధంగా అనేక కార్యక్రమాలు చేస్తూ ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్తున్నారు. దీనికి ముందు ఒక్క నిమిషం అధ్యక్షా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలు అయిన మావి వెనుకబడిన ప్రాంతాలు. మాకు తెలిసి వెనుకబడిన ప్రాంతాలకన్నా, నెట్టేసిన ప్రాంతాలుగా మేము అనుకొంటాము. ఎందుకంటే ఎన్.టి.రామారావుగారికి ముందు, 70వ దశకంలో గానీ, అంతకుముందు గానీ, ముఖ్యమంత్రి వర్యులు గాని, ఎవరైనా మంత్రివర్యులు గాని, మా ప్రాంతాలకి రావడమనేది చాలా అరుదు. నాయకులు వస్తేనే అభివృద్ధి జరుగుతుందా అని మీరు అడగొచ్చు. డెఫినిట్‌గా నాయకులు వస్తే, పాలకులు వస్తే అభివృద్ధి జరుగుతుంది. ఈరోజు మా ముఖ్యమంతివర్యులు జిల్లాలకు సంవత్సరంలో నాలుగైదు సార్లు రావడం వల్ల అక్కడున్న సమస్యలను వారి దృష్టిలో పెట్టి, అవి పరిష్కారం చేసే దిశగా పనులు జరుగుతున్నాయి. ఆవిధంగా నిర్లక్ష్యం కాబడిన మా ప్రాంతాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ముఖ్యమంత్రివర్యులు కష్టపడి పని చేస్తున్నారు. ఈ సందర్భంగా నేను ఒకటే తెలియజేస్తున్నాను. ప్రతీ రెవ్యూ మీటింగ్‌లో మా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు చూసుకుంటే తలసరి ఆదాయం రూ.76,000 లు లేదా రూ.78,000లు. మిగతా జిల్లాలు చూసుకుంటే లక్షకు పైన, లక్ష ముప్ఫై ఐదు వేలు మధ్యలో ఉంటున్నాయి. ఈ విధంగా ఈ తలసరి ఆదాయాలు పడిపోయిన మా ప్రాంతాలలో అభివృద్ధిలోకి తీసుకెళ్లడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు 2003వ సంవత్సరంలో తోటపల్లి రిజర్వాయర్‌కు ఫౌండేషన్ వేశారు. వారి చేతుల మీదనే ప్రజలకు అంకితం చేయబడింది. ఈ సందర్భంలో ఒక మాట. ఇవి మా ప్రజల మనోభావాలు. 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమాల్లో గాని, 'జన చైతన్య యాత్రల్లో' గాని, తోటపల్లి ప్రాజెక్టును ప్రజలకు అంకితం చేసిన తర్వాత మా ప్రజలు ఒకటే చెబుతున్నారు. 'ఈరోజు చాలా ఆనందంగా ఉంది, విజయనగరం జిల్లాలో కాలువలు, చెరువులు నిండా నీరు నిండి, జలంతో కలకలలాడుతూ ఉన్నాయని, కాలువలు అంటే గోదావరి జిల్లాలే అని మేము అప్పుడు అనుకున్నాం, కానీ, ఈరోజు వెనుకబడిన జిల్లా విజయనగరంలో కూడా కాలువలలో నీరు ప్రవహించడం, చెరువుల నిండా నీరు ఉండడం అనేది చాలా అద్భుతం, ఆశ్చర్యకరం'. ఈ విధంగా కలగా ఉన్న ఈ కాలువలు ఈరోజు వెనుకబడిన జిల్లాకు వచ్చిందంటే అదంతా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి కృషి వల్లే అనే విధానం మా ప్రజల్లో కనిపిస్తుంది. దానివల్ల పంటలు బాగా పండాయి. 15 రోజుల ముందే దిగుబడి వచ్చింది. ఈ సంవత్సరం మా విజయనగరం జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందంటే తోటపల్లి

ప్రాజెక్టు వల్లే, గౌరవ ముఖ్యమంత్రిగారి వల్లేనని ఈ సందర్భంగా తెలియజేస్తూ, నదుల అనుసంధానం అనేది చాలా పెద్ద కార్యక్రమం. ఈ నదుల అనుసంధానంలో కృష్ణ, గోదావరి నదులను చూశాము. వంశధార, నాగావళి నదులను శ్రీకాకుళంలో చూస్తున్నాము. మా జిల్లాలో అయితే నాగావళి నదిపైన ఏదైతే తోటపల్లి బ్యారేజీ కట్టారో, తోటపల్లి కుడి కాలువ ద్వారా సోనాముఖి, వేగావతి, చంపావతి నదులకు అనుసంధానం చేస్తూ, గెడగడ్డ రిజర్వాయర్ ద్వారా చంపావతి నది నుంచి విజయనగరానికి తాగునీరు వెళ్లే దిశగా సాగునీరు, తాగునీరు రెండింటికీ ఏర్పాటు జరిగేవిధంగా నదుల అనుసంధాన ప్రక్రియను గౌరవ ముఖ్యమంత్రిగారు ఆమోదించారు. మరి నదుల అనుసంధానం అంటే వేల కోట్ల రూపాయలని అనుకోవచ్చు. కానీ వేల కోట్లు కావు, కేవలం రూ.18 కోట్లతో నదుల అనుసంధాన ప్రక్రియను తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా సాగునీరు, తాగునీరు అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని తీసుకువెళ్తూ, చివరిగా, గౌరవ ముఖ్యమంత్రిగారు సుస్థిరమైన అభివృద్ధిని చేయడం వల్ల, కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి రెండు నెలల క్రితమే గ్రామీణాభివృద్ధి శాఖకు పురస్కారాలు వచ్చాయి. గ్రామీణాభివృద్ధి శాఖకు పురస్కారం వచ్చిందీ అంటే అది కేవలం గౌరవ ముఖ్యమంత్రిగారి కృషే. నేను చెప్పిన ఈ కార్యక్రమాలన్నీ ఈ రాష్ట్రంలో implementation అయి, ఇంత ప్రగతి సాధించడం ద్వారా రాష్ట్రంలో వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు అందించడం ద్వారా, పంటల ఉత్పత్తి ద్వారా, వాళ్ల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం ద్వారా, జరిగే కార్యక్రమాల దిశగా ఈరోజు రాష్ట్రానికి కేంద్రప్రభుత్వంలో మాకు పురస్కారాలు అందాయి. దీనికంతటికీ గౌరవ ముఖ్యమంత్రిగారి కృషి, పట్టుదల కారణం అని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER: Minister for Woman and Child Development to reply on demands.

(ఈ సందర్భంలో మళ్లీ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ ఉప సభాపతిని గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి శ్రీమతి కిమిడి మృణాళినిగారు కోరగా వారికి అవకాశమివ్వబడింది.)

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా, హౌసింగ్ గురించి గౌరవ ప్రతిపక్ష సభ్యులు అందరూ కూడా ఈరోజు ఏవిధంగా జరుగుతుందో చెప్పారు. హౌసింగ్‌ను ఒక ప్రత్యేక కార్యక్రమంగా చేయాలనేది గౌరవ ముఖ్యమంత్రిగారి ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాలలో పేదరికాన్నే అర్హతగా తీసుకుని ఇండ్లు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఉద్దేశం. ఆవిధంగా గ్రామీణ ప్రాంతాలలో 2,00,000 ఇండ్లు, పట్టణ ప్రాంతాల్లో 1,93,000 ఇండ్లను గౌరవ ముఖ్యమంత్రిగారు సాంక్షన్ చేయడం జరిగిందని సభకు తెలియజేస్తూ, గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలకు సంబంధించి అక్కడ కౌన్సిల్‌లోగాని, ఇక్కడ సభలో గాని అందరు

సభ్యులూ హౌస్ కమిటీ వేయమని కోరడం జరిగింది, మీద్వారా ఆ నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

MR DEPUTY SPEAKER: Minister for Woman and Child Development to reply on demands.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి)ః అధ్యక్షా, ధన్యవాదాలు. డిమాండ్స్ మీద రిప్లై ఇచ్చే అవకాశం ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి, మీకు, స్పీకర్‌గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రతీ పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందనేది నానుడి. ఆ స్త్రీ ఒక తల్లి రూపంలో కానివ్వండి, ఒక అక్క రూపంలో కానివ్వండి, ఒక చెల్లిగా, ఒక భార్యగా, అన్ని రకాల పాత్రల్లో కూడా ఒక స్త్రీ, పురుషుని విజయం వెనుక ఉంటుంది, అదేవిధంగా అన్ని రకాల సపర్యలూ చేస్తుంది. అట్లాంటి స్త్రీ, అన్ని రంగాలలో కూడా పురుషునితో సమానంగా ముందుకు వెళ్లాలి. అదేవిధంగా అన్ని రంగాలలో కూడా ధైర్యంగా ముందుకు వెళ్లి తన సత్తాను చాటుకోవాలి. ఆ స్త్రీ, కంటతడి పెట్టకుండా సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో, మహిళా శిశు సంరక్షణ, Differently Abled and Senior Citizen Department కు సంబంధించి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో మన ప్రభుత్వం కృషి చేస్తోంది. అన్న, ఎన్.టి.రామారావుగారు ఆనాడే మహిళల ఉన్నతిని, ఔన్నత్యాన్ని, ధైర్యాన్ని, తెలివితేటల్ని గుర్తించి వాళ్లని రాజకీయపరంగా, విద్యాపరంగా అన్ని రంగాల్లో కూడా ముందుకు తీసుకురావాలనే ఒక బీజం ఆనాడే తెలుగుదేశం పార్టీ తరపున అన్న ఎన్.టి.రామారావుగారు వేయడం జరిగింది. ఆనాడు తలుపు చాటున ఉండే మహిళల్ని ధైర్యంగా ముందుకు తీసుకొచ్చి, చదువుకున్న యువతులందర్నీ కూడా రాజకీయాలలోకి తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్.టి.రామారావుగారికి, తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. తదనంతరం, అట్లాంటి స్త్రీకి తండ్రి ఆస్తిలో పురుషునితో పాటు సమాన హక్కు ఇచ్చి, దేశంలో మరి ఎవ్వరూ ఆలోచన చేయనటువంటి ఒక మంచి ఆలోచన చేసి మహిళల యొక్క ఆత్మ స్థైర్యాన్ని ఆనాడు ఎన్.టి.రామారావుగారు పెంపొందించడం జరిగింది. తదనంతరం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి, విద్యాపరంగా, సామాజిక పరంగా, రాజకీయాల పరంగా అన్ని రంగాల్లో కూడా వాళ్లు ముందుకు రావాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేయడం జరిగింది.

**3.40pm (27)**

డ్వాక్రా అంటే తెలుగుదేశం పార్టీ, గౌరవ సీఎమ్ చంద్రబాబునాయుడు గారు అని గుర్తుకొచ్చేవిధంగా మహిళల యొక్క మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోవడం జరిగింది. ఆయన వేసినటువంటి డ్వాక్రా అనే

ఒక విత్తనం మొలకెత్తి, దాదాపుగా 8,73,423 సంఘాలుగా ఏర్పడి, 86,79,129 మంది సభ్యులు ఈరోజుకున్నారంటే, అది గౌరవ సీఎమ్ చంద్రబాబునాయుడు గారి యొక్క ముందు చూపుకీ, గొప్పదనానికీ నిదర్శనమని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నాను.

ఈరోజున మహిళలు రూ.5500 కోట్ల మూలధనం క్రింద సమకూర్చుకొని సంఘాలుగా ఏర్పడి కష్టపడి పనిచేస్తున్నారంటే, దానికి కారణం గౌరవ సీఎమ్ చంద్రబాబునాయుడు గారు. ఏదైతే, డ్వాక్రా రుణమాఫీ హామీ ఇచ్చామో, 'చంద్రన్న చేయూత' క్రింద రూ.10,000ల చొప్పున, 84 లక్షల మంది సభ్యులకి దాదాపుగా 8400 కోట్ల రూపాయలు మూలనిధి మంజూరు చేసిన ఘనత, ప్రభుత్వానిదీ, గౌరవ సీఎమ్ చంద్రబాబునాయుడు గారిదీ అని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఈ విధంగా మహిళలకి పని కల్పించాలి, వాళ్లు ఆర్థికంగా బలోపేతం కావాలి, పని కల్పిస్తే వాళ్ళందరూ కూడా కుటుంబపరంగా సంతోషంగా ఉంటారన్న ఒకే ఒక్క ఉద్దేశంతో గౌరవ సీఎమ్ చంద్రబాబునాయుడు గారు మహిళలకి అన్ని రంగాల్లో కూడా ప్రాముఖ్యతనిస్తున్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. వాళ్ళ paddy procurement, mage procurement, sanitation, అల్లికలు తదితర చేతి వృత్తుల విషయంలోనూ అలాగే computer training కూడా వాళ్ళకు ఇచ్చి, వాళ్ళు చేసేటటువంటి products... వంటకాలకు సంబంధించి గానీ, ఇతరత్రా products ను వాళ్ళు బాగా execute చేసే విధంగా ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా వాళ్ళకి అన్ని రకాలు సదుపాయాలు కూడా ప్రభుత్వం ద్వారా కల్పించడం జరుగుతుంది.

అదేవిధంగా మొట్టమొదటగా మన ప్రభుత్వం వచ్చిన తరువాత, 2014లో జీవో 94, 95 క్రింద డ్వాక్రా మహిళలకు ఇసుక రీచ్‌లను ఇచ్చి, వాళ్ల ద్వారా పని చేయించాము. అయితే, వాళ్ళకు ఇచ్చినటువంటి టైమ్ లిమిట్ 5 గంటల వరకే ఇవ్వడం జరిగింది. దానివల్ల డిమాండుకు తగ్గ సప్లై చేయకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. వాళ్ళ commitment కు నిదర్శనంగా డ్వాక్రా మహిళలకు ఇసుక రీచ్‌లు ఇచ్చిన ఒక్క సంవత్సరంలోనే రూ.927 కోట్లు వాళ్ళు కష్టపడి సంపాదించిన విషయాన్ని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం మహిళలకి ఎంతగా సపోర్ట్ చేసి, వాళ్ళను అన్ని విధాలుగా encourage చేస్తుందనడానికి నిదర్శనంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా కొత్త రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులున్నాయి. మనం చాలా లోటు బడ్జెట్‌లో ఉన్నాం. అదే విధంగా మహిళలకు ఎంతో importance ఇవ్వడం జరుగుతోంది. మహిళల యొక్క ఆశీర్వాదంతో ఈరోజు మా ప్రభుత్వం ఏర్పాటైంది. గౌరవ సీఎమ్ చంద్రబాబునాయుడు గారిని ఒక అన్నగా, ఒక తండ్రిగా, ఒక

తమ్ముడిగా గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తారు. ఎందుకంటే, 'గౌరవ సీఎమ్‌గా చంద్రబాబునాయుడు గారు అయితేనే మహిళలకు భద్రత ఉంటుంది. గౌరవ సీఎమ్‌గా చంద్రబాబునాయుడు గారు అయితేనే మహిళా పక్షపాతిగా ఉంటారు. ఎప్పుడూ కూడా ఆయన మహిళల కోసం ఆలోచిస్తారు' అనే ఒకే ఒక్క నమ్మకం మన రాష్ట్ర మహిళల్లో ఉంది. (బెల్) మహిళలకు ఏదైనా కష్టం వస్తే, ప్రభుత్వం ముందుంటుంది. చట్టాన్ని చాలా కఠినంగా అమలు చేయడం జరుగుతుంది. Domestic violence గానివ్వండి, అదేవిధంగా లైంగికంగా 14 సంవత్సరాల లోపుండే వాళ్ళకి మేము పోక్సో చట్టాన్ని [POCSO (Protection of Children from Sexual Offences) Act] పటిష్టంగా అమలు చేయడం జరుగుతుంది. క్లిష్టపరిస్థితుల్లో ఉన్నటువంటి మహిళలకు ఆశ్రయం ఇవ్వటం, ఆహారం ఇవ్వడానికి వాళ్ళకి 8 స్వధార హోమ్స్ రాష్ట్రంలో పనిచేస్తున్నాయి. Trafficking & Commercial Sexual Exploitation బాధిత మహిళలకు పునరావాసం క్రింద 6 ఉజ్వల హోమ్స్ రాష్ట్రంలో పనిచేస్తున్నాయి. గృహహింస చట్టం ద్వారా మహిళలకు రాష్ట్రంలోని 13 జిల్లాల్లో Domestic Violence Cells కూడా పనిచేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ మహిళా కోఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా జిల్లా ప్రాంగణాల్లో మహిళలకు నైపుణ్యాభివృద్ధిని మరియు ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుంది.

అధ్యక్షా, గతంలో అన్న ఎన్టీరామారావు గారు మహిళా ప్రాంగణాలను 'తెలుగు బాల మహిళా ప్రాంగణాలు'గా 1984లో పెట్టడం జరిగింది. ఆ మహిళా ప్రాంగణాల్లో ఈ మహిళలకి భోజన వసతులు కల్పించి, వాళ్ళకు అల్లికలు, కుట్లు, machine training, embroidery... ఇలాంటివన్నీ కూడా వారికి ట్రైనింగ్ ఇప్పించే వారు. గత పది సంవత్సరాల కాలంలో ఆ మహిళా ప్రాంగణాలను అన్నింటినీ నిర్వీర్యం చేశారు. మరలా మన ప్రభుత్వం వచ్చిన తరువాత, గౌరవ సీఎమ్ గారు ఇవన్నీ కూడా work చేసేవిధంగా work out చేయండి, ప్లాన్ తయారు చేయండి, ఇక్కడ కూడా మనం రాబోయే రోజుల్లో మహిళలందరికీ కూడా ట్రైనింగ్ ఇవ్వాలని చెప్పిన విషయాన్ని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో పాలకులు మహిళల్ని లక్షాధికారులు చేస్తామన్నారు. లక్షాధికారులను చేసే సంగతి అటుంచి గత పాలకులు గత పది సంవత్సరాల కాలంలో వాళ్లను భిక్షాధికారులుగా చేశారు. అయితే, ఈరోజు మహిళందరూ కూడా కోటీశ్వరులవ్వాలి, వాళ్లందరూ కూడా బాగుపడాలి, వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడాలి, కుటుంబానికి ఆసరాగా ఉండాలి, వాళ్ళందరూ కూడా సంతోషంగా ఉండాలి, మహిళలు కంటతడి పెట్టకూడదు అనే ఉద్దేశంతో, ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా వాళ్ళ కోసమే పనిచేస్తూ, ముందుకు వెళ్తున్న విషయం మీద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, రాష్ట్ర మహిళా కమీషన్‌ను కూడా మన కొత్త రాష్ట్రంలో ఏర్పాటు చేసిన విషయం నేను తెలియజేస్తున్నాను. ఎక్కడైనా సరే, మహిళలపై జరుగుతున్నటువంటి నేరాలు కానివ్వండి, వేధింపులు గానివ్వండి, దీనిపైన పరిశోధన జరిపేందుకు ఎప్పటికప్పుడు పోలీసు డిపార్టుమెంట్‌ని, అదేవిధంగా స్పెషల్ ఐ.జి.ని, స్పెషల్ డి.ఎస్పీని జిల్లాల్లో కూడా ఏర్పాటు చేస్తున్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాం. మహిళా సంక్షేమం కోసం రాష్ట్రంలో మూడు సర్వీసు హోమ్‌లు నడుస్తున్నాయి. స్టేట్ హోమ్‌లు రెండు నడుస్తున్నాయి. కళాశాల బాలికల హోమ్‌లు నాలుగు నడుస్తున్నాయి. Working Women's Hostels 11 department ద్వారా నిర్వహిస్తున్నాం. చిత్తూరులో Women's Old Age Home ను నడిపిస్తున్నాం. 13 'శిశుగృహాలు'నడపబడుతున్నాయి. ఈ శిశుగృహాల్లో మనం శిశువులను adoption కూడా చేసుకోవడం జరుగుతుంది. పిల్లలు లేని వాళ్ళకి మనం పిల్లల్ని దత్తత ఇచ్చే కార్యక్రమం కూడా ఈ శిశుగృహాల ద్వారా చేస్తున్న విషయం మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మహిళా దినోత్సవం సందర్భంగా (బెల్) గౌరవ సీఎమ్ గారు మహిళల కోసం ఒక మంచి నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. 35 ఏళ్లు నిండినటువంటి మహిళలకి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో Breast Cancer, Cervical Cancer, ఇతర గైనకాలజీకి సంబంధించిన వ్యాధులు ఏవైనా సరే, వాటన్నింటికి అందరికీ ఉచిత Master Check Up చేసేవిధంగా ఏర్పాటు చేయాలని గౌరవ సీఎమ్ చంద్రబాబు నాయుడు గారు చెప్పిన విషయం మీకందరికీ తెలియజేస్తున్నాను. Ultra Sound Scaning, Tele Auto Ultra Sonography క్రింద ఈ టెస్టులన్నీ కూడా చేయడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా delivery అయిన pregnant ladies కి ఇంటి దగ్గర నుండి హాస్పిటల్‌కీ, హాస్పిటల్ నుండి డెలివరీ అయిన తరువాత ఇంటికి తీసుకురావడానికీ 'తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్'ను ఏర్పాటు చేసి, 2016 జనవరి 1న ఏలూరులో గౌరవ సీఎమ్ గారి చేతుల మీదుగా స్టార్ట్ చేశాం. ఇది మహిళలకు ఒక వరంలా పనిచేస్తున్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, Women & Child Department లో I.C.D.S. (Integrated Child Development Scheme) ఒక ప్రత్యేకమైనది. ఈ రాష్ట్రంలో మొత్తం 257 ప్రాజెక్ట్స్‌లో I.C.D.S. క్రింద 6 నెలల నుండి 6 సంవత్సరాల వయస్సున్న పిల్లలకి ఆహారం అందించడం జరుగుతుంది. మనకి 55,607 సెంటర్లున్నాయి. 7 నెలల నుండి 72 నెలల వయస్సున్న లబ్ది పొందే పిల్లలు 26,45,432 మంది. అదేవిధంగా, SUWC (Severe Underweight Children) పిల్లలు 1,04,377 మంది లబ్ది పొందుతున్నారు. Pregnant Ladies, Lactating Mothers 8,56,438 మంది మన అంగన్‌వాడీ సెంటర్స్‌కు వచ్చి లబ్ది పొందుతున్నారు. దీని

ముఖ్య ఉద్దేశమేమంటే, వాళ్ళకి మంచి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు మనం ఇవ్వాలి. తల్లులు ఆరోగ్యంగా ఉండాలి. పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉండాలి. మాత, శిశు మరణాలు తగ్గించాలి. IMR, MMR rate తగ్గేవిధంగా కృషి చేయడమే ప్రభుత్వం యొక్క లక్ష్యంగా అంగన్‌వాడీ సెంటర్స్‌లో అన్ని రకాల సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా, 'అన్న అమృత హస్తం' క్రింద దాదాపుగా ఒక ఫుల్ మీల్ దాదాపు 104 ప్రాజెక్ట్స్‌లో ఇవ్వడం జరుగుతుంది. ఈ 104 ప్రాజెక్ట్స్ కూడా Health Indicators చూసి, ఈ malnutrition ద్వారా సెలెక్ట్ చేయబడ్డాయి. 'గిరి గోరుముద్దలు' క్రింద 24 Tribal Centres (ఏజెన్సీ ప్రాంతాలు) లో పోషక విలువలతో కూడిన ఆహారం ఇవ్వడం జరుగుతుంది. 5 జిల్లాలో, West Godavari, Srikakulam, Vizianagaram, Vizag & East Godavari జిల్లాల్లో దీన్ని అమలు చేయడం జరుగుతోంది. ఈ విధంగా అంగన్‌వాడీ సెంటర్స్‌లో ఆహారం అందించడం జరుగుతుంది. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం కష్టాల్లో ఉన్నప్పటికీ అంగన్‌వాడీ సెంటర్స్‌లో ఉద్యోగాలు చేసేది మహిళలు కాబట్టి, వాళ్ళందరూ మాకు చాలీచాలని జీతాలున్నాయి, కాబట్టి, పెంచమని అడిగితే, వెంటనే గౌరవ సీఎమ్ చంద్రబాబు నాయుడు గారు చాలా సానుకూలంగా స్పందించడం జరిగింది.

**3.50 PM (28)**

గౌరవ ఆర్థికమంత్రి గారు కూడా వెంటనే Cabinet Sub-Committee వేసి ఆమోదించడం జరిగింది. జీతాలు పెంచినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ ఆర్థికమంత్రి గారికి సభ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దాదాపు వారు 1,04,377 మంది ఉన్నారు. వారికి మనం జీతాలు పెంచడం జరిగింది. రూ.4,200/- ఉన్న వారికి రూ.7,000/- వరకు Anganwadi Helpers కు రూ.2,200/- ఉన్న వారికి రూ.4,500/- వరకు, Mini Anganwadi Workers కు రూ.2,950/- ఉన్న వారికి రూ.4,500/- వరకు పెంచడం జరిగింది. అయితే గతంలో 90:10 నిష్పత్తిలో ఉండేది. 90% Government of India ఇచ్చేది 10 శాతం స్టేట్ భరించేది. ఈసారి బడ్జెట్‌లో 60:40 నిష్పత్తి చేశారు. అంటే 60% Government of India ఇస్తే 40 శాతం స్టేట్ భరించాలి. అయితే మనం ఇస్తున్న దాని ప్రకారం చూస్తే మన స్టేట్‌కు 76 శాతం బడ్జెట్ పడుతుంది. అయినా కూడా Anganwadi Helpers, Anganwadi Workers మహిళల సంతోషమే లక్ష్యంగా ప్రభుత్వం కష్టాల్లో ఉన్నప్పటికీ కూడా జీతాలు పెంచిన విధానాన్ని తెలియజేస్తున్నాను. ఇది 01-04-2016 నుంచి అమలులోకి వస్తుందన్న విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను.

Disabled కు సంబంధించి గంతంలో combined State లో రూ.72 కోట్లు మాత్రమే బడ్జెట్ పెట్టడం జరిగింది. ఈసారి పదమూడు జిల్లాలకు రూ.77 కోట్లు differently abled కు బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. డిసెంబర్ 3న విభిన్న ప్రతిభావంతులకు మనం జీవో ఇవ్వడం జరిగింది. Differently Abled అని పేరు మార్చడం జరిగింది. వికలాంగులు అని గతంలో ఉండేది కానీ ఇప్పుడు విభిన్న ప్రతిభావంతులు differently abled అని పేరు మార్చిన విషయాన్ని అందరికీ తెలియజేస్తున్నాను. వీరికి సంబంధించిన Study Circle ను విజయవాడలో స్థాపించడానికి అనుమతి ఇవ్వడం జరిగింది. (బెల్) రెండు Blind Homes ను కూడా కాకినాడ, అనంతపురంలలో ఏర్పాటు చేస్తున్నాం. Senior Citizen కు సంబంధించి Aids and Appliances వారికి పరికరాలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

నెల్లూరులో మానసిక వికలాంగులకు కూడా కేంద్ర ప్రభుత్వం మనకు orders కూడా ఇవ్వడం జరిగింది. CEPTA Scheme క్రింద, ఎవరైతే విభిన్న ప్రతిభావంతులు ఉన్నారో వారికి lift ల కొరకు విశాఖపట్నంలో Pilot Project గా రూ.74 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గుంటూరులో Braille Press ను కూడా మనం కోటి రూపాయలతో మొదలు పెట్టడం జరిగింది.

విభిన్న ప్రతిభావంతులు పెళ్లి చేసుకుంటే Rs.50,000 incentive గా ఇవ్వడం జరుగుతోంది. దానిని లక్ష రూపాయలకు పెంచడానికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రతిపాదనలు పంపిన విషయాన్ని తెలియజేస్తున్నాను.

మా ప్రభుత్వం వచ్చిన తరువాత విభిన్న ప్రతిభావంతుల కోసం Roster Points లలో women జిల్లాలలో తక్కువగా ఉండడం బట్టి, దానిని General గా చేసి దాని ప్రకారం దాదాపు 300 పోస్టులు విభిన్న ప్రతిభావంతుల ద్వారా ఫిల్ చేసిన విషయాన్ని తెలియజేస్తున్నాను.

చివరగా Anganwadi Centres చాలా వరకు దగ్గరగా లేవు, వారికి అంగన్‌వాడి కేంద్రాలు కావాలని కూడా సభ్యురాలు శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు అడిగారు. General Area లో 800 మంది జనాభాకు ఒక అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయడం జరుగుతోంది. 300 మంది లోపు జనాభాకు మిని అంగన్‌వాడీ కేంద్రం, ఎస్సీ, ఎస్టీ ఏరియాలలో 300 మంది జనాభాకు ఒక అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయడం జరుగుతోంది. 150 మంది లోపు జనాభాకు మిని అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతోంది.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.4.50 లక్షలు మంజూరు చేయగా దానికి అదనంగా రూ.2 లక్షలు మనం మంజూరు చేసి మొత్తం రూ.6.50 లక్షలు భవన నిర్మాణానికి ఇస్తున్నాం. ఆ మొత్తం సరిపోవడం లేదని అందరూ చెప్పడం వలన దాన్ని మనం రూ.8 లక్షల వరకు ఇస్తున్నాం. రాబోయే మూడు సంవత్సరాలలో NREGA funds ద్వారా 10,000 అంగన్‌వాడీ భవన నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అదేవిధంగా మా ఇంటి మహాలక్ష్మి పథకం, పండంటిబిడ్డ పథకాల గురించి సభ్యులు అడిగారు. ఇవన్నీ కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. సభ్యులు ఏవైతే తీర్మానాలిచ్చారో వాటన్నిటి గురించి నేను సమాధానాలివ్వడం జరిగింది కాబట్టి వారందరు కూడా దయచేసి ఈ బడ్జెట్‌ను ఆమోదించాలని సభాముఖంగా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

Dy.SPEAKER: Minister for Civil Supplies.

శ్రీమతి పరిటాల సునీతమ్మ (రాప్తాడు): అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం 2014వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఆహార భద్రత చట్టం కూడా అమలులోకి వచ్చింది. ఆహార భద్రత చట్టం వచ్చిన తరువాత 4 కేజీల బియ్యం ఉండే ప్రతి ఒక్క కార్డుదారులకు ఈరోజు 5 కేజీల బియ్యాన్ని ఇస్తున్నాం. కార్డులో సభ్యుల సంఖ్యనలుగురు ఉంటే 20 కేజీలు, పదిమంది ఉంటే 50 కేజీల బియ్యాన్ని మా ప్రభుత్వం పేదలందరికీ ఇస్తుందని తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరికైతే కార్డులు లేవో, వారందరూ దరఖాస్తు చేసుకుంటే దాదాపు 11,41,000 తెల్లకార్డులను ఇచ్చాం. కార్డుల సంఖ్య చూస్తే 1,40,72,935 BPL Cards ఉన్నాయి. ఇందులో దాదాపు 4,03,00,000 లకు పైగా యూనిట్లు కూడా ఉన్నాయి. BPL Cards కలిగిన వారు ఉన్నారు. కార్డులేని అర్హులు ఉంటే వారు దరఖాస్తు చేసుకుంటే పేదవారందరికీ తప్పకుండా ఇస్తామని ప్రత్యేకంగా మీ ద్వారా అందరికీ తెలియజేస్తున్నాను.

తెలుగుదేశం పార్టీ వారికి మాత్రమే ఇచ్చారని మిగతా వారు దరఖాస్తు చేసుకుంటే ఇవ్వలేదని కొంతమంది కామెంట్స్ చేశారు. ఆవిధంగా కాకుండా, తెలుగుదేశం ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం,

అర్హులైన పేదవారు కార్డులేకుండా ఉంటే, వారందరికీ కూడా రేషన్ కార్డులు ఇస్తామని ప్రత్యేకంగా సభలో ఉండే గౌరవసభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

మా ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 28,000 Fair Price (FP) Shops ఉన్నాయి. వాటిల్లో కూడా E-Pass Machines కూడా పెట్టాం. గతంలో E-Pass Machines లేక చాలామంది పేదవారికి బియ్యం ఇవ్వకుండా పక్కదారి పట్టాయి. మా ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబా నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి షాపులో మేము E-Pass Machine పెట్టాం. పెట్టిన మొదట్లో కొద్ది రోజులు మాత్రం thumb, signals, server పనిచేయకపోవడం వాస్తవం. సర్వర్స్ పెట్టిన తరువాత E-Pass Machines బాగా పనిచేసి, మార్చి నెలలో చూస్తే దాదాపు 87 శాతం రేషన్ E-Pass Machines ద్వారా తీసుకున్నారని సభలో ఉన్న సభ్యులకు తెలియజేస్తున్నాను. మేము పెట్టిన మెషిన్లు సరిగా సిగ్నల్స్ లేక, సర్వర్స్ పనిచేయకపోయినా మా దృష్టికి తీసుకురమ్మని ప్రత్యేకంగా గౌరవసభ్యులందరినీ కోరుతున్నాను.

గత ప్రభుత్వం దాదాపు 10 సంవత్సరాలున్నా దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్లు మహిళలకు ఇవ్వలేదు. మా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతుంటే గత సంవత్సరం 10 లక్షలకు పైగా దీపం కనెక్షన్లు ఇచ్చాం. CSR క్రింద దాదాపు 10 లక్షలకు కనెక్షన్లు ఇచ్చాం. అర్హులైన వారు ఇంకా ఎవరైనా ఉంటే వారందరికీ దీపం కనెక్షన్స్ ఇవ్వడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేసుకోకుండా, ప్రతి ఒక్కరికీ గ్యాస్ కనెక్షన్ ఇప్పించాలనే ఆలోచనతో దీపం కనెక్షన్లు ఇస్తున్నాం. ఇందులో పార్టీలకు అతీతంగా దీపం కనెక్షన్ కావాలంటే దరఖాస్తు చేసుకుంటే ప్రతి ఒక్కరికీ దీపం కనెక్షన్లు ఇస్తామని మరొక్కసారి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మా ప్రభుత్వం వచ్చిన తరువాత 'చంద్రన్న సంక్రాంతి కానుక' పథకం ప్రవేశపెట్టాం. పేదవారు పండగ చేసుకోడానికి ఇబ్బందికరంగా ఉంటే, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆలోచించి, ప్రతి ఒక్కొరూ పండగ చేసుకోవాలనే ఆలోచనతో ఆరు రకాల సరుకులు ఈ పథకం క్రింద పేదవారికి పంపిణీ చేశాం. బాగా ఉన్నవారు మాత్రమే అన్నంలో, పాయసంలో నెయ్యి వేసుకుంటారు. పేదవారు కూడా నెయ్యితో పప్పన్నం తినాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన విధంగా 'చంద్రన్న సంక్రాంతి కానుక', 'రంజాన్ తోఫా', 'క్రిస్మస్ కానుక' వంటి పథకాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందా అని అంటే అది తెలుగుదేశం ప్రభుత్వమని గొప్పగా చెప్పాలని తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

MSP క్రింద రైతులందరికీ దాదాపు 43 లక్షల మెట్రిక్ టన్స్ ధాన్యం కొనుగోలు చేశాం. దాదాపు 1,88,000 మంది రైతులు లబ్ధిపొందారు. రూ.6,100 కోట్లు మా ప్రభుత్వం ఖర్చు చేసింది. రైతులెవరూ ఇబ్బంది పడకుండా, ఎవరి దగ్గరైతే మేము ధాన్యం తీసుకున్నామో 24 గంటలు లేదా 48 గంటల లోపు డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో పడేవిధంగా చేశాం.

ఏవైనా ధరలు పెరిగాయంటే ఈ ప్రభుత్వం ముందుండి, ఉల్లిపాయల ధరలు పెరిగితే వెంటనే రైతు దగ్గర తీసుకొని ప్రతి మార్కెట్‌లోనూ, రైతు బజార్లల్లో పెట్టి ప్రతివారికి అందుబాటులో ఉంచిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని చెబుతున్నాను.

**04.00PM (29)**

కందిపప్పు ధర దాదాపు రూ.200 ఉంటే కందిపప్పు ధర కూడా తగ్గించాలని ఆలోచనతో, పేదవాళ్లందరికీ అందుబాటులో ఉండాలనే ఆలోచనతో ఈరోజు కందిపప్పు కూడా మేము రూ.100, రూ.50లకి కూడా పేదవాళ్లందరికీ అందుబాటులో ఉండేలాగా చేశామని మరొక్కసారి మీద్వారా అందరికీ తెలియజేస్తున్నాం. ఇకచూస్తే ఈ పైవిధంగా పౌరసరఫరాల శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు కూడా చేస్తున్నాం. 2016-17కి సంబంధించిన ప్లాన్ మరియు నాన్‌ప్లాన్ కింద బియ్యం, సబ్సిడీ, దీపం తదితర పథకాల కోసం ప్రభుత్వానికి రూ.2,746 కోట్ల 13లక్షలను మంజూరు చెయ్యాలని ఈ సభను కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: Minister of Forest.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అడవులు 36,914.7 కి.మీల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నాయి. ఇక భూ విస్తరణలో అడవులు 22.73శాతం మేరకు విస్తరించి ఉన్నాయి. వీటిలో రెడ్‌శ్యాండల్ ముఖ్యంగా ఉన్నది. వీటిపైన పది సంవత్సరాలలో ఎటువంటి చర్యలు తీసుకోకుండా విచ్చలవిడిగా వదిలేశారు. వాటిపై గట్టిగా పట్టుదల చేసి ఇప్పుడు పట్టుకుంటున్నాం కాబట్టి పేపర్లో అంతా కూడా రాస్తున్నారు. దాదాపు ఇప్పుడు చీఫ్‌విప్ కాలువ శ్రీనివాసుల గారు కొన్ని సలహాలనిచ్చారు. ఆ సలహాలని పాటిస్తామని తెలియజేస్తునానను. దాదాపు 1247కి.మీల దూరంలో కైలాసగిరి పర్వతాలలో ఎర్రచందనం అడవులు ఉన్నాయి. అక్కడ కందకాలు తవ్వారు. దానివల్ల మేము అనుకున్న దానికంటె 10ఇంతలు, పదిరకాలుగా ఉపయోగపడుతుంది. ఒకటి అడవులలో ఉండే జంతువులు వచ్చి రైతు పొలాలు చెడగొట్టకుండా ఉపయోగపడుతుంది. అదేవిధంగా నీళ్లు పెరుగడానికి, అదేవిధంగా అన్ని రకాలుగా, కాలువ శ్రీనివాసులు గారు చెప్పినట్టు అనేకరకాలుగా ఉపయోగపడుతుంది. చాలా సంతోషం. దానిమీద ఒక

టాస్క్‌ఫోర్స్ పెట్టాం. పోలీసు యంత్రాంగానికి 150గన్స్ తీసుకుని, ఇంకా వాళ్లకి 250గన్స్ సేకరించడానికి ప్రయత్నం చేస్తున్నాం. అన్ని చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా 67చ.కి.మీల అటవీ ప్రాంతం పెరిగింది. దీనికింద మొక్కలు నాటే కార్యక్రమం చాలా బాగా చేపట్టారు. అనంతపురంలో కూడా కాలువ శ్రీనివాసులుగారు కూడా చేపట్టారు. మేము కూడా చూశాం. అదేవిధంగా మన శివరామరాజుగారు, పల్లెరఘునాథరెడ్డిగారు అందరూ కూడా peoples involvement తో బాగా చేస్తున్నారు. మొక్కలు మనం ఫ్రీగా ఇస్తున్నాం. వాళ్లు పీపుల్స్ ఇన్వాల్‌మెంట్‌తో చేస్తున్నారు. దీనికి థాంక్స్ చెప్పుకుంటూ మీరు అటవీశాఖ ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌ను ఏవిధమైన కోతలు లేకుండా అనుమతించాలని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs.4026,39,52,000/- under Demand No. XXXV (35) Energy Infrastructure and Investments."

"That the Government be granted a sum not exceeding Rs.6705,41,98,000/- under Demand no XXVII (27) – Agriculture".

"That the Government be granted a sum not exceeding Rs.1341,22,95,000/- Under Demand no XXVIII (28) - Animal Husbandry".

"That the Government be granted a sum not exceeding Rs.153,61, 31,000/- Under Demand no XXX (30) – Cooperation".

"That the Government be granted a sum not exceeding Rs.1132,83,36,000/- Under Demand no XVIII (18) – Housing".

"That the Government be granted a sum not exceeding Rs.3236,00,94,000/- Under Demand no XXI (21) Social Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.1563,36,73,000/- Under Demand no XXII (22) Tribal Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.4430,16,68,000/- Under Demand no XXIII (23) Backward Classes Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.1331,73,53,000/- Under Demand no XXV (25) Women, Child and Disable Welfare".

(ఈ సందర్భంలో గౌరవ సభాపతి స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

(Pause)

MR.SPEAKER:The Question is:

“That the Government be granted a sum not exceeding Rs.357,26,38,000/- Under Demand no XXIX (29)- Forest, Science, Technology and Environment.

“That the Government be granted a sum not exceeding Rs.10434,76,77,000/- Under Demand No.XXXII (32) - Rural Development.

“That the Government be granted a sum not exceeding Rs.2746,13,46,000/- Under Demand No.XXVIII (38) - Civil Supplies Administration.

(Pause)

The motion was adopted and the Demands for Grants were Granted

Now, the question is:

“That the cut motions from 1-86 are before the House.”

(Pause)

The Motion was negatived and cut motions from 1-86 were lost .

**(Ref.Annexure-2)**

Now, Government Bills.

GOVERNMENT BILLS

MR. SPEAKER: I request the Minister of Finance and Legislative Affairs (on behalf of the Chief Minister) to move the motion for taking into consideration, **Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016.**

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS (On behalf of the Chief Minister): Sir, I beg to move:

“That **Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016** be taken into consideration.”

MR. SPEAKER: Motion moved. Now, Discussion on the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి)ః అధ్యక్షా, this is a very small bill.. ఎందుచేతంటే కంబైన్డ్ స్టేట్‌గా ఉన్నప్పుడు ఈ బిల్లు తయారు చేసినప్పుడు

నిజామాబాద్ లాంటి కొన్ని తెలంగాణా ప్రాంతాలను కూడా దీంట్లో పెట్టడం జరిగింది. ఇప్పుడు బైఫర్‌కేషన్ అయిన తరువాత నిజామాబాద్ , తెలంగాణాలో ఉన్నటువంటి కొన్ని ప్రాంతాలని తొలగించడానికి ఒక అమెండ్‌మెంట్.

**4.10pm (30)**

అదేవిధంగా వైస్ ఛాన్సలర్ నియామకానికి ఇంతకు ముందు ఉన్న సిస్టమ్‌ను మార్చడం జరిగింది. ఇప్పుడు ఇది లా యూనివర్సిటి కాబట్టి లా యూనివర్సిటికి ఛాన్స్‌లర్‌గా చీఫ్ జస్టిస్ అయితే బాగుంటుందనే ఉద్దేశంతో చీఫ్ జస్టిస్‌ని ఛాన్సలర్‌గా పెట్టాలనేటువంటిది ఒక అమెండ్‌మెంట్. ఇంతకుముందు గవర్నర్ ఉండేవారు. అలాగే వైస్ ఛాన్సలర్ యొక్క పదవీకాలం ఇంతకుముందు మూడు సంవత్సరాలు ఉండేది. ఐదు సంవత్సరాలు పెంచాలనేటువంటిది ఇది ఒక అమెండ్‌మెంట్. ఆయన పదవీకాలం గురించి కూడా అమెండ్‌మెంట్ పెడుతున్నాం. నాల్గవది సీట్ల అలాట్‌మెంట్ కొరకు ఒక కేటగిరి మన రాష్ట్రంలోనే 50శాతం పెట్టడానికి, అదేవిధంగా 40శాతం All over India, అదేవిధంగా రిమైనింగ్ 10శాతం ప్రవాస భారతీయులు ఎవరుంటే వాళ్లు. ఈరకంగా ఈ చిన్న అమెండ్‌మెంట్‌తో బిల్లును తీసుకురావడం జరిగింది. గౌరవ సభ్యులను బిల్లు పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

I shall now put the Clauses to vote. There are no Aamendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I shall now request the Minister for Finance & Legislative Affairs to move the motion for passing the Damodaram Sanjeevayya National Law University (Amendment) Bill, 2016".

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (on behalf of the Chief Minister): Sir, I beg to move:

"That Damodaram Sanjeevayya National Law University (Amendment) Bill, 2016" be passed".

MR.SPEAKER: Motion moved, Now, the question is:

"That Damodaram Sanjeevayya National Law University (Amendment) Bill, 2016" be passed".

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

2**. The Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016.**

MR.SPEAKER: I shall now request the Minister for Labour & Employment to move the motion for taking into consideration the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016".

SRI K ATCHANNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT (ON BEHALF OF THE CHIEF MINISTER) Sir, I beg to move:

"That the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 be taken into consideration".

MR. SPEAKER: Motion moved. I request the Minister for Labour and Employment to explain the sailient features of the Bill.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్టం 2013 సెక్షన్ 89/1 తీసుకురావడం జరిగింది. అందులో చైర్‌పర్సన్‌కి గానీ, మెంబర్‌కి గానీ వయస్సు 65సంవత్సరాలుగా నిర్ణయించడం జరిగింది. అయితే చైర్‌పర్సన్‌గా జడ్జ్‌లుగా ఉన్నటువంటి వ్యక్తులను గానీ, రిటైర్ అయిన వ్యక్తులను గానీ నియమించవలసిన అవసరం ఉంది. అయితే హైకోర్టు జడ్జ్‌లు 62సంవత్సరాలకు రిటైర్ అవుతారు కాబట్టి మనం ఈ అమెండ్‌మెంట్ ద్వారా 65సంవత్సరాలు చేస్తే సరిపోవడం లేదు కాబట్టి దీనిని 70సంవత్సరాలు చేయడానికి ఈ చిన్న అమెండ్‌మెంట్‌ను తీసుకువచ్చాం. అదేవిధంగా ఒకసారి నియమించబడినటువంటి మెంబర్ రెండవసారి నియమించడానికి అవకాశాలు లేవు.

ఒకసారి నియమించినటువంటి వ్యక్తి రెండవ సారి కూడా సభ్యులుగా నియమించుకోవడానికి వెసులుబాటు ఇస్తూ ఈ బిల్లును తీసుకువచ్చాం. ఇది చాలా చిన్నది. దీనిని ఆమోదిస్తే కేంద్రప్రభుత్వానికి పంపించవలసిన అవసరం వచ్చింది కాబట్టి చాలా చిన్న బిల్లు. దీనిని సభ్యులందరూ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

“That the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 be taken into consideration”.

(Pause)

The Motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

“That Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Labour and Employment (on behalf of the Chief Minister) to move the motion for passing the Bill.

SRI K ATCHANNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT (on behalf of the Chief Minister): Sir, I beg to move:

“That the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 be passed”.

MR.SPEAKER: Motivion moved. Now, the question is:

“That the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 be passed.”

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

**3. THE ANDHRA PRADESH RIGHTS IN LAND AND PATTADAR PASS BOOK (AMENDMENT) BILL, 2016.**

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister(Revenue) to move the motion for taking into consideration the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016.

SRI K.E KRISHNA MURTHY, DEPUTY CHIEF MINISTER (REVENUE) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 be taken into consideration".

MR. SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

మిస్టర్ స్పీకర్ః శ్రీధర్‌రెడ్డిగారూ.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి (నెల్లూరు రూరల్)ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్‌బుక్‌ల చట్టం 1971 ఇంకనూ సవరించుటకు బిల్లు. చాలా సంతోషం అధ్యక్షా. ఈ సందర్భంగా గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరేది. ఈ రాష్ట్రంలో కొన్ని లక్షల మంది చుక్కల సమస్యలతో (DOT problem) బాధపడుతున్నారు. ఈ చుక్కల సమస్య అంటే ఏమిటి? బ్రిటిష్ కాలంనాడు diaglott తయారు చేస్తే అది ప్రభుత్వ భూమి అని చెప్పి చిన్న చుక్కలు ఉంటాయి. కానీ, ఆరోజుల్లో.. చాలా పొరపాటున చాలా చిన్న విషయం. రెండే రెండు నిమిషాలు.

MR.SPEAKER: Take your own time.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిః అధ్యక్షా,చుక్కల సమస్యతో ఇటీవల కాల రెవెన్యూ కార్యాలయాల్లో ఆ యొక్క భూమికి సంబంధించి ఇది ప్రభుత్వ భూమి కాదు. ప్రైవేట్ వ్యక్తుల భూమి అన్నట్లు రికార్డులు ఉన్నప్పటికీ కేవలం ఆ diaglott లో చుక్కలు ఉన్నాయని చెప్పి రిజిస్టర్ కార్యాలయాల్లో రిజిస్టర్ చేయడం లేదు. ఎమ్మార్వో కార్యాలయాలకు రైతులు వెళ్లినప్పుడు ఆ diaglott లో చుక్కలు ఉన్నాయి కాబట్టి పాస్ బుక్‌లు ఇవ్వమని ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి ఏదైతే పట్టాదారు పాస్‌బుక్‌ల విషయంలో సవరణ కోసం ఒక మంచి బిల్లును మంత్రిగారు ప్రవేశ పెట్టారు కాబట్టి ఈ diaglott లో ఉన్న ఈ చుక్కల సమస్యతో బాధపడుతున్నటువంటి కొన్ని లక్షల మందికి ఉపశమనం కలిగించుటకు ఈ యొక్క చిన్న సవరణ తీసుకురావాలనిచెప్పి అలాగే రిజిస్టర్ చేసేటప్పుడు ఏదైతే 1B pass book adangal అని అడిగే పరిస్థితి కాబట్టి దీని మీద ఒక స్పష్టత వచ్చే విధంగా రెవిన్యూ కార్యాలయాలకు, అందరి రెవెన్యూ అధికారులకు మంచి ఆదేశాలు ఇచ్చే విధంగా ఈ బిల్లులోనే చిన్న సవరణలు తేవాలని గౌరవ మంత్రిగారిని వినయపూర్వకంగా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః రాజన్నదొరగారూ.

శ్రీ పీడిక రాజన్నదొర ః అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించిన అంశం. నేను నా సొంత అనుభవంతో చెబుతున్నాను. మొన్ననే "మీ ఇంటికి మీ భూమి" అనే కార్యక్రమం నిర్వహించారు. దాంట్లో నాకు "బి" నమూనా ఫారం పంపించారు. మొదటి కార్యక్రమం జరిగేటప్పుడు దాంట్లో అంతా సరిపోయిందని సంతకం పెట్టి పంపించాను. రెండవసారి కార్యక్రమం పంపించారు. దాంట్లో ఒకటిన్నర ఎకరాలు నా భూమి లేదు. దానిగురించి తహసీల్దార్‌ను అడిగితే ఏదో పొరపాటు జరిగింది కరెక్టు చేస్తామని, రిప్రజంటేషన్ ఇవ్వమని అడిగారు. రిప్రజెంటేషన్ కూడా మళ్లీ పంపించాను. వేరే ఏవేవో చూసి మొత్తం చూసిన తరువాత ఆ రికార్డులు తీసుకురా అని చివరికి నాకు సజెషన్స్ ఇచ్చారు. ఆ తరువాత మా పినతండ్రి చనిపోయాడు. మా పిన తండ్రి చనిపోవడం వలన, మా పిన తల్లికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారు. మా పిన తల్లికూడా చనిపోయింది. మా చిన తమ్ముడు గారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారు. చివరకు మా పట్టాదారు పాస్ పుస్తకాలు ఆయనకు ఇచ్చారు కాబట్టి దాని ప్రకారం మా ఇంటికి మా భూమి అనే కార్యక్రమంలో ఆయనకు బి నమూనా ఇవ్వండీ అంటే బి నమూనా పంపించారు. దాంట్లో భూమి సరిపోయింది గానీ ఆయన ఫోటోలు మాత్రం వేరేవి ఇచ్చారు. దాంట్లో అనేక చోట్ల వివరాలు కరెక్టుగా లేవు ఆ వివరాలు కరెక్టు కావని మేము పూర్తిగా వివరాలు రాసి ఇచ్చాం. వాళ్లు ఏమి చెప్పారంటే, దానికి ఏమి చేయలేం. సర్వేయర్లు లేరు. చాలా కష్టం. కాబట్టి ప్రభుత్వానికి సర్వేయర్లు కావాలని జిల్లా కలెక్టర్లకు రాశాం. సర్వేయర్లు వస్తే చేస్తామని చెప్పారు. ఇప్పుడు మీరు ఎలక్ట్రానిక్ సిస్టమ్ తీసుకువచ్చారు. ఎలక్ట్రానిక్ సిస్టమ్‌లో ఒక చిన్న డాట్, ఫుల్‌స్టాప్ తప్పు వచ్చినా ఏది తేడా వచ్చినా కూడా అది accept చేయదు.

**సా.4.20 (31)**

యాక్చ్యువల్‌గా మా తమ్ముడు వేరే చోటికి వెళ్లిపోతున్నాడు కాబట్టి దానిని అమ్ముకోవాలనుకుంటున్న పరిస్థితుల్లో అలా అమ్ముకోవడానికి కూడా ఇప్పుడు తీసుకొస్తున్న చట్టంలో వీల్లేని పరిస్థితి ఉంటుంది. మా పినతండ్రి గారి కొడుకులు ఇప్పటి వరకు ఆభూమిని అమ్ముకోలేని పరిస్థితి ఉంది. తాసీల్దారు గారు కలెక్టర్ గారికి రాశారు. కలెక్టర్ గారు సర్వేయర్లు వస్తేనే గాని చేయలేమంటున్న పరిస్థితి ఉంది. పూర్తిగా ఎలక్ట్రానిక్ విధానంలోకి వెళ్లిపోతున్నాం కాబట్టి ఇలాంటివి సరిచేయకుండా ఈ చట్టం చేస్తే లెజిస్లేషన్ దాటి చేయడానికి కలెక్టర్లకు కాని సిఎల్ఆర్‌కు కాని అధికారాలు లేవు. ఇలాంటి అవకతవకలను కరెక్ట్ చేయడానికి వీలుగా వాళ్లు ఆ భూమిని అమ్ముకోవడానికి మంత్రి గారు ఎటువంటి ఆదేశాలిస్తారో తెలియజేయాలని గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి (పత్తికొండ)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు డాటెడ్ ల్యాండ్స్ గురించి ప్రస్తావించటం జరిగింది. ఆ అంశం గవర్నమెంటు పరిశీలనలో ఉంది. త్వరలోనే దానిని సవరించే ప్రయత్నం చేయటం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కొన్ని పట్టాదారు పాస్‌పుస్తకాల విషయంలో వన్ -బి ఇచ్చిన తరువాత కూడా సవరించటం సరిగా జరగలేదని వారు చెప్పటం జరిగింది. ప్రస్తుతమున్న 1971 ఆంధ్రప్రదేశ్ పట్టాదారు పాసుపుస్తకాల చట్టం ప్రకారం భూయజమానులు, రైతులు రుణం తీసుకోవాలన్నా లేదా రుణం తిరిగి చెల్లించాలన్నా, లేదా భూమికి సంబంధించి ఏవైనా లావాదేవీలు నిర్వహించాలన్నా ప్రతిసారి హక్కుపత్రం మరియు పాసుపుస్తకం కోసం తహసీల్దారును సంప్రదించాలి. ఫలితంగా మితిమీరిన సమయాన్ని,డబ్బును ప్రజలు కోల్పోతున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో భూరికార్డుల నిర్వహణలో కొత్త ఆవిష్కరణలు చోటు చేసుకున్నాయి. భూరికార్డులను డిజిటైజ్ చేసి మీ భూమి పోర్టల్ ద్వారా 12.6.2015 నుండి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. పట్టాదారు పాసుపుస్తకం జారీకి ప్రాతిపదిక అయిన వన్-బి ఎలక్ట్రానిక్ రూపంలో అందుబాటులో ఉంది. మీ భూమి పోర్టల్ ద్వారా ప్రజలు నేరుగా వారికి కావలసిన వన్-బి, ఆర్‌ఓఆర్, భూమి కొలతల పుస్తకం, ఎఫ్ఎమ్‌బి మరియు గ్రామ పటాన్ని చూసి ప్రింటు తీసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించాం. లోన్ ఛార్జ్ క్రియేషన్ మాడ్యూల్ని ఏర్పాటు చేయడం ద్వారా వెబ్‌ల్యాండును చూసి రుణం మంజూరు చేసే సౌకర్యాన్ని బ్యాంకర్లకు సమకూర్చడం జరిగింది. అలాగే వెబ్‌ల్యాండును రిజిస్ట్రేషన్ల శాఖతో కూడా ఏకీకృతం చేశాం. పైన పేర్కొన్న పరిణామాల కారణంగా భూరికార్డులను ఆధునీకరించడం దృష్టిలో పెట్టుకొని భూయజమానులకు తప్పనిసరిగా పాసుపుస్తకం జారీ చేయవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావించింది. ఇక నుంచి రిజిస్ట్రేషన్ చేసే అధికారులు, తహసీల్దార్లు, బ్యాంకర్లు, రుణ ఏజన్సీలు తాము నమోదు చేసే నమోదులన్నీ ఎలక్ట్రానిక్ రూపంలో చేయడమవుతుంది. భూమికి సంబంధించిన లావాదేవీలు జరిగిన ప్రతిసారి పాసుపుస్తకాలు పొందేందుకు భూయజమానులు కష్టాలనెదుర్కొంటున్నారని గమనించాం. ఇందుకోసం చట్టంలో సమగ్ర సవరణలు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ముసాయిదా బిల్లు యొక్క ముఖ్య లక్షణాలేమంటే బ్యాంకు రుణం పొందేందుకు లేదా విక్రయం, కొనుగోలు వంటి లావాదేవీలు జరపడం కోసం భూయజమాని పాసుపుస్తకం పొందడం తప్పనిసరి కాదు. ఇది ఐచ్ఛికం అంటే ఆప్షనల్ మాత్రమే. అంతేగాక ఇప్పటివరకు ఇస్తున్న పాసుపుస్తకం భూయజమాని హక్కుపత్రం అంటే టైటిల్‌డీడ్ స్థానంలో ఒకే ఒక హక్కు దస్తావేజు మరియు పట్టాదారు పాసుపుస్తకం మాత్రమే జారీ చేయాలని ప్రతిపాదించడమైంది. 1908 రిజిస్ట్రేషన్ చట్టం కింద భూ క్రయవిక్రయాలు, మార్ట్‌గేజ్, గిఫ్ట్, కౌలు లాంటి లావాదేవీల వంటి హస్త దస్తావేజులు మరియు

పట్టాదారుపాసుపుస్తకాలలో నమోదు చేసిన సంబంధిత అంశాలను పొందడం, హక్కు దస్తావేజులు మరియు పట్టాదారు పాసుపుస్తకం పట్టాదారునికి తప్పనిసరి కాదు. తహసీల్దారు భూమికి సంబంధించిన విషయాల గురించి హక్కు దస్తావేజు మరియు పట్టాదారు పాసుపుస్తకంలో నమోదు చేసిన సంబంధిత అంశాలను పొందడం తప్పనిసరి కాదు. 1908 రిజిస్ట్రేషన్ చట్టం కింద నియమితులైన రిజిస్టర్ చేసే అధికారి హక్కు దస్తావేజు మరియు పట్టాదారుపాసుపుస్తకం దాఖలు చేయాలని పట్టుపట్టకుండా ఎలక్ట్రానిక్‌లో నిర్వహించిన హక్కుల రికార్డులో నమోదుల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయడానికి అవకాశం కల్పించాం. హక్కు దస్తావేజు మరియు పట్టాదారు పాసుపుస్తకంలో క్రెడిట్ డిస్‌ఛార్జ్‌ల నమోదులను చేసే అవసరం లేకుండా ఎలక్ట్రానిక్‌లో నిర్వహించిన హక్కుల రికార్డులో క్రెడిట్ వివరాలను కూడా క్రెడిట్ ఏజెన్సీ నమోదు చేయాలి. ఇవి ఈ చట్టంలో చేయవలసిన సవరణలకు సంబంధించిన కొత్త చట్టం. కొత్త చట్టమంటే మార్పు చేస్తున్నాం. ప్రజల ఇబ్బందులను గమనించి చేస్తున్న చట్టం కాబట్టి ప్రతిపక్షాల వారు, మిగతా గౌరవ సభ్యులందరూ దయచేసి దీనిని పాస్ చేయడంలో సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఇది మంచి నిర్ణయం. అమెండ్‌మెంట్స్ కూడా చాలా బాగున్నాయి. నేను ప్రభుత్వానికి సూచించేదేమిటంటే ఇప్పుడు ఏవైతే రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయో రకరకాల రిజిస్ట్రేషన్స్ ఉంటాయి. గిఫ్ట్ డీడ్స్ ఉంటాయి, జీపీయేస్ ఉంటాయి. అలాంటి రిజిస్ట్రేషన్ టెంప్లేట్స్ అన్నింటికి ఒక స్టాండర్డైజ్డ్ ప్యాట్రన్‌కిందకు తీసుకురావాల్సిన అవసరముంది. రేపు పొద్దున కంప్యూటరైజ్ చేసినప్పుడు ఎవరి పేరు మీద అయినా సరే ఇమ్మీడియట్‌గా సర్చ్ చేయటానికి ఈ కంప్యూటర్ యుగంలో సింప్లిఫై అవుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వ యంత్రాంగం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరముంది. ఈవిధమైన సవరణలతో వచ్చే సమావేశాల్లో అయినా ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, సిటీలలో అంటే ఉదాహరణకు మా విశాఖపట్నంలో ఉన్న అగ్రికల్చర్ ల్యాండ్స్ కాని ఇతర ల్యాండ్స్ కాని ఎమ్ఆర్ఓల రికార్డులలో ఉండడం లేదు. అలాంటి భూములను ఎవరైనా ఆక్రమించినప్పుడు పోలీసు స్టేషన్లలో కంప్లెయింట్ ఇవ్వటానికి వెళితే వాళ్లు ఎమ్ఆర్ఓల నుంచి లెటర్ తీసుకురమ్మంటున్నారు. ఎమ్ఆర్ఓల దగ్గరికి లెటర్ కోసం వెళితే వాళ్ల దగ్గర అలాంటి భూములకు సంబంధించిన రికార్డులు లేవని, అందువల్ల లెటర్ ఇవ్వలేమంటున్నారు. అందుకే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ చేసుకున్న తరువాత సంబంధిత ఎమ్ఆర్ఓ ఆఫీసుకు ఆ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ పంపిస్తే వాళ్లు వాళ్ల రికార్డులలో నమోదు చేసుకుంటే ఇలాంటి సమస్యలొచ్చినప్పుడు పోలీసులు న్యాయం చేయటానికి వీలవుతుంది. ఇక్కడ గౌరవ హోం మంత్రివరులున్నారు కాబట్టి వారికి ఒక సూచన చేస్తున్నాను.

**సా.4.30 (32)**

ఇపుడు భూముల విలువలు విపరీతంగా పెరగడంవలన వాటిని ఎవరైనా కబ్జా చేస్తున్నప్పుడు ఆ విధంగా కబ్జా బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళితే పోలీసులు ఏమంటున్నారంటే, ఇది సివిల్ తగాదాలు కాబట్టి మీరు కోర్టుకు వెళ్లండని చెబుతున్నారు. బలమైనవారు ఆక్రమించుకుంటున్నారు. పేదలు, మధ్యతరగతి వారికి చెందిన భూములకు రక్షణ లేదు. కోర్టుకు వెళ్లి పది, పదిహేను సంవత్సరాలైనా అవి పరిష్కారం కాకుండా అలాగే ఉంటున్నాయి. కాబట్టి ఈ విషయంలో పోలీసు యంత్రాంగానికి కూడా సరైన అధికారాలిచ్చి కొంత రక్షణ కల్పించేందుకు సవరణ తీసుకురావాల్సిన అవసరముంది. ఈ రెండు విషయాలను ప్రభుత్వం కన్సిడర్ చేయాలి. విశాఖపట్నం నగరంతోబాటు ఇతర నగరాలలో భూముల గురించి తహశీల్దారు వద్ద ఎలక్ట్రానిక్ రూపంలో, మాన్యువల్‌గా ఏదో ఒక ప్యాటర్న్‌లో ఉండాల్సిన అవసరముంది. పోలీసుల జోక్యం అవసరమైతే తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరముంది. లేకపోతే ప్రజలు భూములు కొంటున్నారు కానీ వారికి అది దక్కుతుందన్న నమ్మకం లేదు. ఎవరో ఒకరు కబ్జా చేస్తారో, ఎపుడు ఏవిధమైన ఇబ్బందులు వస్తాయో అని అనుకుంటున్నారు. కాంపౌండ్ వాల్ నిర్మించుకొని, ఫెన్సింగ్ వేసుకొని తాళాలు వేసుకొన్నా కూడా వాటిని బద్దలుకొట్టి ఆక్రమించే పరిస్థితులున్నాయి. కొనుగోలుచేసినవారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దయచేసి ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరముంది. రెవెన్యూ, పోలీసు శాఖలు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోకపోతే మధ్యతరగతి ప్రజలు కబ్జాదారులకు దొరికిపోయి చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఒకటి, రెండు విషయాలు కాదు. చాలా విషయాలు ఉన్నాయి. నా భూమి కూడా కబ్జాకు గురైనది. ఇటువంటి పరిస్థితులలో తప్పనిసరిగా రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ పీడిక రాజన్నదొరః అధ్యక్షా, నేను బిల్లుకు సంబంధించి చెప్పినది వ్యతిరేకంగా కాదు. నాకున్న అనుమానాలు చెప్పాను. ఎందుకంటే ఒకసారి చట్టం చేసిన తరవాత ఆ చట్టం ప్రకారం మనం వెబ్‌ల్యాండ్‌కు వెళితే రిజిస్ట్రేషన్ అయిపోతే తరవాత ఇబ్బందులు ఎదురవుతాయి. కానీ అక్కడ రికార్డు సరిచేయని కారణంగా ఆ భూములను వెబ్‌ల్యాండ్‌లో పెట్టిన తరవాత సమస్యలు వస్తాయి. అపుడు సమస్యలు వచ్చినపుడు తాత్కాలికంగా ఏమి చేయాలని నేను అడుగుతున్నాను. చట్టమైన తరవాత అధికారులు రూల్స్ తయారుచేస్తారు. రూల్స్ తయారుచేసే లోగా ఇటువంటి సమస్యలు వచ్చినపుడు ఏమి చేయాలని నేను అడుగుతున్నాను. తాత్కాలిక ఉపశమనం కోసం ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారని నేను ప్రశ్నిస్తూ కొన్ని సందేహాలు లేవనెత్తాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, ఎలక్ట్రానిక్ సిస్టమ్‌లో కూడా కొన్ని సార్లు తప్పులు జరుగుతాయని, ఆ రూపంలో తప్పులు జరిగితే దానిని సవరించడానికి కూడా మేం ఇంకొక అవకాశం పెట్టుకున్నాం. గౌరవసభ్యులు రాజుగారు చెప్పినట్లు రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేయడానికి మేం ఈ ప్రయత్నం చేస్తున్నాం. పట్టణ, నగర ప్రాంతాలలో కూడా వెబ్‌ల్యాండ్ విధానం పెట్టాలని, ఒకవేళ అక్కడ ఏదైనా లోపం జరిగితే వారు చెప్పినట్లు పోలీసు వారి సహాయం కూడా తీసుకొని ఆ పద్ధతిలో మేలు చేయాలని ఆలోచన జరుగుతుంది. అర్బన్ అడంగల్ గురించి కూడా ఆలోచన ఉంది. ఇవన్నీ ఈ చట్టంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం కాబట్టి సభ్యులు దీనిని ఒక మంచి అవకాశంగా తీసుకొని ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: Now, the question is:

“That the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 9, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

“That Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Revenue) to move the motion for passing the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016.

SRI K.E.KRISHNA MURTHY, Deputy Chief Minister (Revenue) : Sir, I beg to move:

“That the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 be passed.”

MR. SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 be passed.”

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

**4. THE ANDHRA PRADESH PUBLIC LIBRARIES (AMENDMENT) BILL, 2016.**

MR.SPEAKER: I shall now request the Minister for Information Technology and Communications to move the motion on behalf of the Minister for Human Resource Development for taking into consideration the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016.

SRI PALLE RAGHUNATHA REDDY (Minister for Information Technology and Communications) (Deputising the Minister for Human Resource Development): Sir, I beg to move:

“That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 be taken into consideration”.

MR.SPEAKER: Motion moved. Minister for Information Technology and Communications to explain the salient features of the Bill.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలోని 13 జిల్లాలలోని గ్రంథాలయాలలో పనిచేస్తున్న 1748 మంది ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచాలనే నిర్ణయం మీద ఈ బిల్లును ప్రవేశపెట్టాం. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీల చట్టం, 1960లో సెక్షన్ 19(ఎ) ప్రకారం రాష్ట్రంలో గ్రంథాలయాలను ఏర్పాటుచేయడానికి, ఆ గ్రంథాలయాలలో పనిచేసేవారి సర్వీసులను క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు (క్రమబద్ధీకరణ మరియు సవరణ) చట్టం, 2014 ప్రకాకం రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగులందరికీ జూన్ 2, 2014 నుంచి వారి పదవీ విరమణ వయసును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచడమైనది. అదే అవకాశాన్ని గ్రంథాలయాలలో పనిచేసే ఉద్యోగులందరికీ కూడా వర్తించాలనే ఉద్దేశంతో 1960 చట్టాన్ని సవరించి తత్ఫలితంగా జిల్లా గ్రంథాలయాలలో కూడా పదవీ విరమణ వయసును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచాలని ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. జూన్ 2, 2014 నుంచి ఎవరైతే 58 సంవత్సరాలు పూర్తి చేసి రిటైరయ్యారో వారిని తిరిగి సర్వీసులోకి తీసుకోవడానికి, వారి సర్వీసును క్రమబద్ధీకరణ చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఇది చాలా మంచి బిల్లు. 1748 ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచడమే కాకుండా ఎవరికి అర్హత ఉందో, వారికి మరలా తిరిగి ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంది కాబట్టి ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని మీద్వారా అభ్యర్థిస్తున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

**CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Information Technology and Communications to move the motion on behalf of the Minister for Human Resource Development for passing the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016.

SRI PALLE RAGHUNATHA REDDY (Minister for Information Technology and Communications) (Deputizing the Minister for Human Resource Development): Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 be Passed".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 be Passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

**5. THE ANDHRA PRADESH INTERMEDIATE EDUCATION (AMENDMENT) BILL, 2016 (L.A.BILL NO.2 OF 2016).**

MR.SPEAKER: I shall now request the Minister for Information Technology and Communications to move the motion on behalf of the Minister for Human Resource Development for taking into consideration the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016."

SRI PALLE RAGHUNATHA REDDY (Minister for Information Technology and Communications) (Deputizing the Minister for Human Resource Development): Sir, I beg to move:

"That the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Minister for Information Technology and Communications to explain the salient features of the Bill.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఇది కూడా చాలా మంచి బిల్లు. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో ఉంటే ఇంటర్మీడియట్ విద్యను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ యాక్ట్, 1971 ప్రకారం ఒక స్వయంప్రతిపత్తి కలిగిన ఆంధ్రప్రదేశ్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఏర్పాటుచేయడం జరిగింది. స్వయంప్రతిపత్తి కలిగిన ఈ బోర్డు ఇంటర్మీడియట్ విద్యను నియంత్రించడానికి,పర్యవేక్షించడానికి ఉద్దేశించబడింది. హెడ్‌క్వార్టర్స్ హైదరాబాద్‌లో ఏర్పాటుచేయబడింది. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ చట్టం, 2014లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఏర్పడిన తర్వాత 4.12.2014లో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలోని 10 జిల్లాలను కలిపి తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఏర్పాటుచేస్తూ చైర్మన్, మెంబర్స్, సెక్రటరీలను నియమిస్తూ జీవో నం. 25 విడుదల చేసింది.

**4.40 pm (33)**

నామినేటెడ్ మెంబర్లను, కోఆప్టెడ్ మెంబర్లను ఏర్పాటు చేసుకునేందుకు Intermediate Education Act, 1971 ను సవరిస్తూ ఈ బిల్లును ప్రవేశ పెట్టడమైనది. ఈ బిల్లు వలన ఆంధ్రప్రదేశ్‌లో ఉండే 13 జిల్లాల్లోని ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలన్నీ ఒకే గూటి కిందకు వస్తాయి. Andhra Pradesh Board of Intermediate Education వస్తుంది. ఇది చాలా మంచి బిల్లు. దీనిని కూడా ఆమోదించవలసిందిగా మీద్వారా సభను కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, చాలా మంచి బిల్లుని ప్రవేశపెట్టారు. 13 జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలన్నీ ఒకే గూటి కిందకు వస్తాయని చెప్పారు. చాలా సంతోషం. కానీ ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్లు ఎంత ఫీజుతోటి ఆపాలి అనే నియంత్రణ బిల్లును ఎందుకు తీసుకు రావడం లేదో నాకు అర్థం కావడం లేదు.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్ సీపీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే ప్రైవేటు కాలేజీల్లో ఇంటర్మీడియట్ చదవాలంటే లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలు వాళ్లిష్టమొచ్చినట్లుగా వసూలు చేస్తున్నారు. ఇది చాలా ఇబ్బందికరంగా ఉంది. ఆ బిల్లు కూడా తీసుకు రండి. అటువంటి బిల్లు కూడా వస్తే ఒక రీజనబులిటీ వచ్చి అన్నీ at par level లోకి వస్తాయని ఉద్దేశం. తమరి ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే ఎడ్యుకేషన్ చాలా ఇంపార్టెంట్. దానికి కూడా కొన్ని లిమిట్స్ ఉండాలి. ఏదో ఒక మంచి కాలేజీ ఉన్నప్పుడు దాని అవుటర్ లిమిట్ ఏ గ్రేడ్ అనో, బీ గ్రేడ్ అనో, సీ గ్రేడ్ అనో పెట్టి వాళ్లు సంవత్సరానికి లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఏదైతే నిర్ణయించిన విధి విధానాలను బట్టి పర్‌ఫెక్టుగా ఒక సిస్టమ్‌ను పెడితే యూనిఫార్మిటీ వస్తుంది. కాబట్టి ఈ విధంగా గ్రేడ్ తరహాలో నెక్స్ట్ టైము బిల్లులో పెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.అనీల్ కుమార్ (నెల్లూరు సిటి):థాంక్యూ సార్. ఇందాక విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లుగా ప్రైవేటు కాలేజీలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా చాలా దారుణంగా ఉన్నది. సాక్షాత్తూ విద్యా సంస్థలకు చెందిన మంత్రి గారిని రెండు రోజుల క్రితం నెల్లూరులో ఒక మునిసిపల్ స్కూలులో ఒక చిన్న పాప అడగటం జరిగింది. నాణ్యత పెంచుతున్నారని చెప్పి మార్కులు రావాలని చెబుతున్నారు. కానీ స్కూళ్లలో నాణ్యత ఇవ్వకుండా మార్కులు ఎలా వస్తాయని సాక్షాత్తూ విద్యా సంస్థలు పెట్టి కొన్ని లక్షలాది మందికి విద్యనందిస్తున్నారని చెప్పిన మంత్రి గారిని నెల్లూరులో ఒక మునిసిపల్ స్కూలులో ఒక పాప అడిగింది. కాబట్టి దయచేసి స్కూళ్లకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ఇంటర్మీడియట్ మాత్రమే కాకుండా స్కూళ్లకు కూడా ఒక చట్టం తీసుకు వస్తూ వాళ్లకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలి. ప్రైవేటు స్కూళ్లకు వెళితే అసలు ఏమీ లేకుండా చిన్న చిన్న డబ్బాల్లో పెట్టినట్లు అపార్ట్‌మెంట్లలో స్కూళ్లను పెడుతున్నారు. కాబట్టి తప్పనిసరిగా గ్రౌండ్ ఉండాలి. ఎందుకంటే ఫిజికల్ యాక్టివిటీ లేకుండా పోతోంది కాబట్టి (మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో శ్రీ పి.అనీల్ కుమార్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రతిపక్ష నాయకుడితో సహా కొంత మంది వైసీపీ సభ్యులు శ్రీ పి.అనీల్ కుమార్‌కి మైకు ఇవ్వాలని కోరారు)

MR.SPEAKER: Every Bill has its scope. ఆ స్కోపు దాటి మీరు మాట్లాడితే ఎట్లా?

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా....

శ్రీ పి.అనీల్ కుమార్ః విష్ణుకుమార్ రాజు గారు చెప్పిన దానికి I am just adding it. ఈరోజు స్కూళ్లను చూస్తే ఫిజికల్ యాక్టివిటీ ఏమీ లేదు. అట్లాంటివి తీసుకు రమ్మని చెబుతున్నాం. స్కూళ్లల్లో గానీ, కాలేజీల్లో గానీ ఏదో నామమాత్రంగా కేవలం ఒక చిన్న గ్రౌండు ఉంటుంది తప్ప ప్లే గ్రౌండ్ అన్నది లేని పరిస్థితులున్నాయి. నేను మీ మంత్రి గారని చెప్పడం లేదు. కేవలం ఉదాహరణకు మాత్రమే చెబుతున్నాను. ఈరోజు నారాయణ కాలేజీలు గానీ చైతన్య కాలేజీలు గానీ తీసుకుంటే ఒక చిన్న బిల్డింగులో స్కూలు పెట్టి లక్షలు వసూలు చేస్తున్నారు. Make it next year.... ఇవన్నీ కూడా గ్రౌండ్ స్ట్రక్చర్ నుంచి అన్నీ తీసుకు వచ్చే విధంగా చేయమని చెబుతున్నాం. ఎందుకంటే there is no physical activity going on. కేవలం మెంటల్ యాక్టివిటీ మాత్రమే ఉన్నది. ఈరోజున విద్యార్థుల ఆత్మహత్యలన్నీ కార్పొరేట్ విద్యా సంస్థల నుంచే ఎందుకు ఉంటున్నాయంటే, they are lacking physical activity. ఫిజికల్ యాక్టివిటీ లేక ఈరోజున we are getting number of suicide cases in the State. కాబట్టి దీని మీద వచ్చే సంవత్సరం రావాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకుని రావాలి, technical revolution తీసుకు రావాలి, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి, అందరికీ విద్యనందించాలి అనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. చాలామందికి తెలుసో, లేదో కానీ ఈ మధ్యనే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అన్ని యూనివర్సిటీలు, అన్ని డిగ్రీ కాలేజీలు, అన్ని జూనియర్ కాలేజీలు accreditation కి పోవాలని ప్రయత్నం చేస్తున్నాం. అన్నిచోట్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుండాలి, అకడమిక్‌గా బాగా పని చేయాలి, నాణ్యతా ప్రమాణాలు బాగుండాలి, అన్నింటినీ మించి మానవతా విలువలను పెంపొందించే విద్యను కూడా ప్రవేశపెట్టే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది కాబట్టి వాళ్లు వర్రీ కావలసిన అవసరం లేదు.

(వైసీపీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారిని చెప్పనీయండి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అదే విధంగా స్పోర్ట్స్ గానీ, గేమ్స్ గానీ కంపల్సరీగా పెట్టాలి, కల్చరల్ యాక్టివిటీస్ కూడా పెట్టే విధంగా ముందుకు పోతున్నాం. గత పది సంవత్సరాలుగా వాళ్లు చెప్పిన మాట వాస్తవమే. ఇప్పుడు అవన్నీ రివైజ్ చేస్తున్నాం. తప్పకుండా మార్పు తీసుకు వస్తాం. నారాయణ విద్యా సంస్థల గురించి సభ్యులు మాట్లాడారు. ఎప్పుడూ ఒక కోణం నుంచే చూస్తున్నారు. రెండో కోణం కూడా చూడాలి. ఈ రాష్ట్రంలో లక్షలాది మంది డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారంటే మంత్రి నారాయణ గారు కూడా దానికి

కంట్రిబ్యూట్ చేశారు. ఆయన కృషిని కూడా గమనించాలి. ఫీజుల రెగ్యులరైజేషన్ విషయంలో విష్ణుకుమార్ రాజు గారు చెప్పిన మాట వాస్తవమే. దానిని కూడా ప్రభుత్వం తగినంతగా పరిశీలిస్తోంది. ఎటువంటి పరిస్థితుల్లోనైనా పేదలకు నాణ్యమైన విద్యనివ్వాలనే ఆలోచనతో ముందుకు పోతున్నది.

శ్రీ పి.అనీల్ కుమార్ః సార్, మంత్రి గారు పది సంవత్సరాలని మాట్లాడారు. అవన్నీ పక్కన బెడదాం. ప్రతీ స్కూలుకి అన్నీ సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రిగారు పట్టుదలగా ఉన్నారని చెప్పారు. I challenge in this House, Sir. నాకు ఒక అరగంట టైం ఇస్తే కుప్పం నియోజక వర్గంలో గతంలో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 30 సంవత్సరాలు శాసనసభ్యులుగా, మరియు 2 సంవత్సరాలు ఇప్పుడు మరలా ముఖ్యమంత్రిగా ఉన్నారో ఆయన నియోజక వర్గంలో దాదాపుగా 40 స్కూళ్లకు సంబంధించిన ఫొటోగ్రాఫ్‌లు అరగంటలో ఇస్తాను. We would like to know as to the facilities you are providing. There are no toilets for girls. (మైకు కట్ చేయబడింది) Sir I am giving answer. మీరు నా ఛాలెంజ్‌కు ఒప్పుకుంటారా?

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. నో.... Ok. The question is....

(శ్రీ పి.అనీల్ కుమార్‌చే అంతరాయం)

శ్రీ పి.అనీల్ కుమార్(మైకు లేకుండా)(ఆవేశంగా)ః నాకు అరగంట టైం ఇవ్వండి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో స్కూళ్లకు సంబంధించిన ఫొటోగ్రాఫ్‌లు అరగంటలో చూపిస్తాను. నా ఛాలెంజ్‌కు ఒప్పుకుంటారా?

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ఆవేశపడుతున్నారు. ఆలోచన ఏ మాత్రం చేయడం లేదు. యంగ్‌స్టర్ కాబట్టి ఆయనకు అవగాహన లేదు. ఆంధ్రప్రదేశ్ విద్యా విధానంలో అన్ని విధాలుగా మంచి స్థానంలో ఉన్నది. ఆయనకు తెలుసో, లేదో గానీ ఎడ్యుకేషన్‌లో ఆంధ్రపదేశ్ రాష్ట్రం దేశంలోనే నాలుగవ స్థానంలో ఉన్నది. ఎడ్యుకేషన్‌లో కూడా సమూలమైన మార్పులు తీసుకుని వస్తామని చెప్పాము. చాలా చోట్ల డ్రింకింగ్ వాటర్‌కు, టాయిలెట్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాం. కాంపౌండ్ వాల్స్ నిర్మిస్తున్నాం. ఎడ్యుకేషన్‌లో మార్పు తెస్తున్నాం. ఒక్క మాట గుండె మీద చేయి వేసుకుని చెప్పుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చాక లిటరసీ శాతం 64 కు

పెరిగింది. వీళ్ల కాలంలో 9 శాతం పెరిగింది. విద్యను భ్రష్టు పట్టించిన వీళ్లు ఈరోజు మాట్లాడుతున్నారు. ఎడ్యుకేషన్ మీద గానీ, టెక్నాలజీ మీద గానీ ఈ ప్రభుత్వానికి ఒక ఆలోచన ఉన్నది. తప్పకుండా ఆయన చెప్పిన ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నాం. ఆయనేమీ పెద్ద గొప్పగా చెప్పడం లేదు. అన్నింటిలోనూ మార్పులు తెస్తాం. విద్యావ్యవస్థలో వాళ్లు చేసిన పొరపాట్లను సవరించి తప్పకుండా విద్యావ్యవస్థలో మార్పు తీసుకుని వస్తాం.

శ్రీ పి.అనీల్ కుమార్ (మైకు లేకుండా)ః నా ఛాలెంజ్‌కు రెడీగా ఉన్నారా? నాకు అరగంట టైము ఇవ్వండి. (అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, అవన్నీ వాళ్ల కాలంలో జరిగాయి. ఇప్పుడు జరగలేదు. ఒకవేళ చేయవలసిన పనులుంటే వాటిని కూడా పూర్తి చేస్తాం. సమూలమైన మార్పులు టెక్నాలజీ పరంగా కూడా తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. టాయిలెట్స్ గానీ, కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తాం. మా ప్రభుత్వం కూడా అదేవిధంగా ఆలోచన చేస్తోంది. ఒకవైపు ఇంటర్మీడియట్ బోర్డు గానీ, మరొకపక్క హయ్యర్ ఎడ్యుకేషన్ గానీ అన్నింటిలో కంబైన్డుగా ఎఫర్ట్ చేస్తున్నాం. ఎటువంటి పరిస్థితుల్లోనైనా సరే నాణ్యమైన, అంతర్జాతీయ స్థాయి విద్యనందించడానికి ఈ ప్రభుత్వం సకల చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

**4.50 PM (34)**

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ః ఆయన ఛాలెంజ్‌ని యాక్సెప్ట్ చేశారా లేదా చెప్పాలి కదా సార్.

MR. SPEAKER: Now, the question is:

“That the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 be taken into consideration”.

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

**CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Information Technology and Communications to move the motion on behalf of the Minister for Human Resource Development for passing the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016.

SRI PALLE RAGHUNATHA REDDY (Minister for Information Technology and Communications) (Deputizing the Minister for Human Resource Development): Sir, I beg to move:

"That the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 be Passed".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 be Passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

**6. THE ANDHRA PRADESH FOREST (AMENDMENT) BILL, 2016 (L.A. BILL NO.2 OF 2016.)**

MR.SPEAKER: I now request the Minister for Environment, Forests, Science & Technology to move the motion for taking into consideration the Andhra Pradesh Forest (Amendment) Bill, 2016.

SRI B.GOPALA KRISHNA REDDY (Minister for Environment, Forests, Science & Technology): Sir, I beg to move:

"That the Andhra Pradesh Forest (Amendment) Bill, 2016 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Minister for Environment, Forests, Science & Technology to explain the Salient features of the Bill.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి): అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే అడవులను సంరక్షించడం కోసం ప్రవేశపెట్టిన బిల్లు. అందరూ ఏకగ్రీవంగా ఈ బిల్లును పాస్ చేయాలని

కోరుతున్నాను. రెడ్ శాండిల్ కావచ్చు, అన్నింటినీ పరిరక్షించేదాని కోసం, అటవి సంపదను సంరక్షించే దాని కోసం, కఠిన చర్యలు తీసుకునే దానికి కోసం, రెడ్ శాండిల్ స్మగ్లింగ్‌ని ఉక్కు పాదంతో తొక్కేయాలనే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. తప్పకుండా అందరూ ఏకగ్రీవంగా ఈ బిల్లు పాస్ అయ్యే దానికి సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

డా. ఆదిమూలపు సురేష్ (సంతనూతలపాడు)ః ధన్యవాదాలు అధ్యక్ష. మంత్రిగారు Forest (Amendment ) Bill, 2016ను ప్రవేశపెడుతూ ఆ బిల్లు యొక్క ప్రధాన ఉద్దేశాల గురించి చెప్పారు. ఉక్కు పాదంతో తొక్కేయాలంటున్నారు, ఏమి తొక్కేయాలంటున్నారో మాకు అర్థం కాలేదు. ఒక్కటి మాత్రం చెబుతున్నాను.

(సభలో నవ్వులు)

No jokes. It is a very serious offence. మాకు ఈరోజు సంఖ్యా బలం లేకపోవచ్చు, బిల్లు పాస్ కావచ్చు, we have no reservations about it. I would like to draw the attention of the House and through you to certain sections, especially Section 62-A and 60-J of the Amendment Act. ప్రధాన ఉద్దేశం వాళ్లు ఏదైతే అంటున్నారో, మన దగ్గర చట్టాలు చాలా ఉన్నాయి. Not only A.P.Forest Act, there are some International Acts. For example, whatever they are mentioning about the conservation of International trade and endangered species of wild fauna and flora, we have another Act called Conservation of Nature,( IUCN). Red Sanders was also listed in red list Sir. ఇప్పుడు వాళ్ల ఉద్దేశమేమంటే, ఉన్న ఈ చట్టంలో లోపాలు ఉన్నాయి దీనిని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది, ఇందులో ఉన్న ఏవైతే పెనాల్టీలు, దండనలు ఏవైతే ఉన్నాయో, సంస్థాపరమైన లేక శాసనపరమైన లోపాలు ఏవైతే ఉన్నాయో, వాటిని సరిదిద్దుకోవాలని, they are coming out with this Andhra Pradesh Forest (Amendment) Bill 2016, In the process, they are missing out trees for the woods. ఒక సామెత ఉంది అడవుల కోసం వెతుకుతూ చెట్లను మర్చిపోయినట్లు. There is one Section in the Act which says that "All the forest offences are cognizable and Non-bailable as per Section 62-A." This is very very draconian. This will enable the Police Department to arrest…, and it also gives concurrent powers to the Police Officers, to arrest and investigate the persons, as per Section 156 of the Criminal Procedure Code. ఇప్పటికే చిన్న చిన్న విషయాల్లో ఫారెస్ట్ అఫీషియల్స్ ముఖ్యంగా వేధింపులు అయితేనేమి, గిరిజన ప్రాంతం నుండి వచ్చిన శాసన సభ్యులు ఎవరైతే ఉన్నారో మీరు అడగొచ్చు, ఎన్ని కేసులు మా దగ్గర వస్తున్నాయో, For trivial offences, people are being harassed. పశువులను మేతకు పంపించినా they are exceeding the grazing area అని కేసులను బుక్ చేయడం

లేక ఏదైనా తిరునాళ్ల జాతర్ల సందర్భంగా వెదురు బొంగులను తీసుకుపోతున్నప్పుడు కేసులను బుక్ చేయడం వంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు, when you are bringing all the Forest Offences under cognizable and Non bailable, how can you protect the interests of the people who are totally depending on the Forest Sir., ఈరోజు మేము ఈ బిల్లును ఆపలేకపోవచ్చు, But, I request the Hon'ble Minister to bestow his personal attention on this issue. One more important thing here is, వీళ్ల దగ్గర వ్యవస్థ ఉంది, వాళ్లకు కూడా యూనిఫామ్ సర్వీసు ఉంది. వాళ్ల దగ్గర అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్, రేంజ్ ఆఫీసర్ అందరూ ఉన్నారు. But they don't have Forest Stations with the result, they cannot detain for more than 24 hours, and they have to produce them before the Court. So, why don't you think on those lines Sir? Think of establishing Forest Stations. ఇప్పుడు వాళ్లు ఏదైతే చెబుతున్నారో మా ప్రధాన ఉద్దేశం కేవలం ఎర్రచందనం కలప అతి ముఖ్యమైన, విలువ గల అటవీ ఉత్పత్తి. అది కడప, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో ఉంది. ఈ అటవీ ఉత్పతిని దొంగ వ్యాపారుల నుండి మరియు ఇతర భారీ అటవీ అపరాధాలను నిరోధించుటకై, భారీ అపరాధాలు అని చెబుతున్నారు. But, here while making the Act, they are bringing all the Forest offences. ఇది ఒక్కసారి గమనించాల్సిన అవసరం ఉంది. Second most important thing here is, they want to introduce one more Section i.e., Section 60(J), where they wanted to give powers like giving notification and by constituting the Special Courts, headed by a Magistrate. Here I would like to bring to the notice of the Hon'ble Minister through you is that forest is of a specialized nature, where there is lot of flora and fauna which requires lot of study. ఇలాంటిది, కేవలం జుడీషియరీ ల్యాంగ్వేజ్‌లో చూస్తే ఎట్లా అధ్యక్షా? Why don't you make it as a Tribunal? Bring some Forest Officers also into the gambit of the Courts and make it a Tribunal but not Special Courts. With regard to constitution of Appellate Tribunal, Section 60(J) - we have some objections, from our Party side. We are asking them to kindly constitute the same on par with Tribunals, like what they have been doing in Excise Department and Commercial Tax Department. Make it a multibody, and bring in some Forest Officials into the gambit , so that justice will be done. We know that justice delayed is justice denied. చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. We welcome the constitution of Special Courts Sir. But we are against about constituting of only Special Courts. Special Courts should be constituted on the pattern of a Tribunal. ఈ రెండు అంశాలను దయచేసి వాళ్లు గుర్తిస్తే బాగుంటుంది. And then, Forest Stations విషయం కూడా ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా మొత్తం, concurrent intervention of police Department అని పోలీసు డిపార్ట్‌మెంటును తీసుకొచ్చి entire forest department ను వాళ్ల చేతిలో పెడితే, already they are overburdened with the maintenance of law and order, మీ దగ్గర సపరేట్ వ్యవస్థ ఉన్నప్పుడు, why do you want to give so much of powers to Police Department and make it very draconian. This

is a Forest Act and let it be confined only with Forest Department and Forest Officials will invoke this Act and do their day to day activities. These are my suggestions to the Act.

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపురం-అర్బన్) ః అధ్యక్షా దేశంలో వివిధ రాష్ట్రాల్లో పలు రకాల చట్టాలు ఉన్నాయి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ ఉన్న స్థానిక పరిస్థితుల మూలానా పలు రకాల ఇతర ప్రయోజనాల కోసం కూడా ఆ చట్టాలను వినియోగించిన పరిస్థితులను చూశాము. ఆ కోవలోనే మనందరికీ తెలిసిన వాస్తవం. కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు కూడా, సత్య మంగళ అడవుల్లో కొన్ని దశాబ్దాల పాటు దక్షిణ భారతదేశంలో అడవి దొంగ వీరప్పన్ ఏనుగుల దంతాలను, గంధపు చెక్కలను స్మగ్లింగ్ చేస్తూ, మూడు రాష్ట్ర ప్రభుత్వాలను గడగడ ఒణికించిన సంఘటనలను మనం చూశాం. అతను అక్కడ ఉన్న ప్రభుత్వాలకు పెను సవాలుగా మారిన తరుణంలో, 2004 అక్టోబర్ 18వ తారీఖున స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ని పెట్టి సత్యమంగళ అడవుల్లో ధర్మపురి జిల్లాలో అతన్ని అంతమొందించడానికి కోకూన్ ఆపరేషన్‌గా పేరుగాంచిన అతి పెద్ద ఆపరేషన్‌కి అత్యంత వ్యయం చేసి విజయవంతంగా పూర్తి చేసిన పరిస్థితి. అంటే ప్రభుత్వాలు, పాలకులు భయపడే పరిస్థితి, అరాచకం సృష్టించిన పరిస్థితి ఉండేది.

**5.00 p.m. (35)**

ఆ దశలోనే ఒక దురదృష్టకరమైన సంఘటన కూడా జరిగింది. ఎంతో మంది అటవీ, పోలీస్ సిబ్బందిని, అధికారులను కూడా వీరప్పన్ అనే దొంగ అంతమొందించిన సంఘటనలున్నాయి. మన తెలుగు రాష్ట్రానికి చెందిన శ్రీనివాసన్ అనే ఒక ఫారెస్ట్ అధికారి కూడా వీరప్పన్ చేతిలో హతం కావడం జరిగిందనే ఉదంతాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఆ పరిస్థితుల్లో మనం ఈ రాష్ట్రంలో 4,67,222 హెక్టార్లలో శేషాచలం అడవులను కల్గి ఉన్నాం. ఐదు జిల్లాల పరిసర ప్రాంతాలకు సంబంధించినటువంటి శేషాచలం అడవుల గురించి ఒకసారి మనం ఆలోచించాల్సిన అవసరముంది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత 463 మంది పోలీస్ అధికారులను శేషాచలం అటవీ పరిధిలో నియామకం చేసి, డి.ఐ.జి.స్థాయి అధికారిని ఏర్పాటుచేసి, ఒక స్పెషల్ టాస్క్ ఫోర్స్ ద్వారా ఎర్రచందనం దోపిడిని నివారించే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుంటే, అందునిమిత్తం కథనాలు కథనాలుగా అనేకమైనటువంటి వార్తలను మనం నిత్యం పతాక శీర్షికల్లో అనేక పత్రికల్లో చూస్తుంటే, ఈ సమాజంలో మానవుని మనుగడకు కూడా ప్రశ్నార్థకంగా మారేటటువంటి మాఫీయాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయంటే, ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో ఈ ప్రభుత్వం ప్రతిష్ట గానీ, తెలుగు రాష్ట్రామైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క ప్రతిష్టను మనం ఇనుమడింపజేయగలమా, లేదా, చరిత్రలో మరకలతో మనమంతా మనగలగాలనేటటువంటి భయాందోళనలు ఒక దేశ పౌరుడిగా నాలాంటి వాళ్లకు కూడా వచ్చింది. మీకు తెలుసా? ప్రక్క రాష్ట్రమైన

తమిళనాడు రాష్ట్రం నుండి అమాయక కూలీలను మన రాష్ట్రానికి పిలుచుకుని రావడం జరుగుతోంది. సి.సి.కెమెరాలు ఏర్పాటుచేసినా, పోలీస్ సిబ్బంది అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడినటువంటి తుపాకులు తీసుకుపోయినా కూడా యధేచ్ఛగా పోలీస్, అటవీ సిబ్బందిపైన ఎర్రచందనం దొంగలు తిరుగుబాటు చేసి ప్రభుత్వాధికారులను ఆ అడవుల్లో చంపినటువంటి దృష్టాంతాలను చూస్తే, ఈ దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ రాష్ట్రంలోని శాంతి భద్రతలు కూడా ప్రశ్నార్థకంగా మారేటటువంటి పరిస్థితులను చూస్తే ప్రభుత్వం ఉండి కూడా సహాయం చేయలేని పరిస్థితి ఉంటే, ఇదొక దురదృష్టకరమైన సంఘటనగా కూడా మనమంతా చూడాల్సిన పరిస్థితి కనబడుతోంది. ఇంకా చాలా విషయాలను మనం చూశాం. హరియాణ రాష్ట్రానికి సంబంధించిన ముఖేష్ పథానియా, మారిషష్ దేశం నుంచి పిలుచుకుని వచ్చినటువంటి గంగిరెడ్డి గారు, అదే విధంగా ఈరోజు దుబాయ్ దేశంలో తలదాచుకున్నటువంటి సాహుల్ బాయ్ లాంటి ఎంతో మంది మాఫియాలు ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో ఉన్నటువంటి పరిస్థితులను చూస్తే, మొన్న పోలీస్ సిబ్బంది వేటలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు ఉన్నటువంటి ఆ యొక్క సాంకేతిక పరిజ్ఞానం గానీ, ఆ విధమైన సాయుధ బలగం లేనటువంటి పరిస్థితులను చూసినప్పుడు కూడా పోలీసులు ప్రయత్నం చేస్తే, చైనా దేశానికి సంబంధించినటువంటి పది మందిని కూడా బంధించిన కారణంగా వాళ్లు ఈరోజున జైళ్లలో మగ్గుతున్నారంటే, ఈ ప్రపంచ పటంలో గానీ, భారతదేశ చరిత్రలో గానీ ఈ రాష్ట్రానికి మనం ఏమి ఇవ్వబోతున్నాం? ఈ రాష్ట్రం గురించి గానీ, ఈ రాష్ట్ర చరిత్ర గురించి గానీ మనం ఏం చెప్పబోతున్నామో అనే విషయంలో నిజంగా భయమేస్తోంది. నేను ఈ సభ ద్వారా అడుగుతున్నాను. ఇటువంటి అరాచక శక్తుల వల్ల, అదేవిధంగా శాంతిభద్రతలకు కూడా విఘాతం కల్గించేటటువంటి ప్రభుత్వాల మనుగడకు కూడా, ఉనికి కూడా కనుమరుగయ్యే పరిస్థితుల్లో ప్రతిపక్ష సభ్యులు, అధికారపక్ష సభ్యులు అందరూ ఒకటి ఆలోచించాల్సిన అవసరముంది. నేను రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతున్నాను. ఎందుకంటే, అధికారమనేది ఎవరికి కూడా శాశ్వతం కాదు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. మనిషి యొక్క జీవితమే శాశ్వతం కాదు. Life is not permanent to anybody. ఆ వాస్తవాన్ని గ్రహించే మన యొక్క ఉనికికి, మనుగడకు దోహదపడే ఈ అరాచకశక్తుల ఆగడాలను అరికట్టడానికి పార్టీలకతీతంగా అందరూ ప్రయత్నిస్తే తప్ప ఈ రాష్ట్రం సుఖసంతోషాలతో ఉండదు. ఎందుకంటే, ఈ మాఫియాలు చాలా ఉన్నాయి. మొన్న మొన్ననే మనం చూశాం. బి.టెక్.చదువు పూర్తిచేసుకున్న విద్యార్థి ప్రలోభాలకు, ఆకర్షణకు లోనై మొన్న ఎర్రచందనం దుంగలను ఎత్తుకువెళ్తూ, దొంగలతో కుమ్మక్కైన కారణంగా పోలీసులకు దొరికిన సంఘటనను మనం చూశాం. అంటే, యువతను తప్పుదోవపట్టించడం జరుగుతోంది. రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షన్ తగ్గింది. ఫ్యాక్షన్ తగ్గిన తరుణంలో

అనతి కాలంలోనే కోట్ల రూపాయల డబ్బును అక్రమంగా సంపాదించవచ్చనే ధోరణి, ఈ చీకటి వ్యాపారం చేసి కోట్లు కొల్లగొడదామనే ధోరణి, అక్రమ ఎర్రచందనం రవాణా చేద్దామనే ధోరణి, ఆ భావన, స్ఫూర్తి ఇచ్చేటటువంటి శక్తుల పట్ల మనమంతా అప్రమత్తంగా ఉండాలి. వేల కోట్ల రూపాయాలను ఈవిధంగా అక్రమ మార్గాల్లో సంపాదించినటువంటి ఈ మాఫియా డాన్‌లు, గ్యాంగ్‌లు ప్రజాప్రతినిధులున్న రాజకీయ పార్టీలకు కూడా మొన్న జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా ఖర్చుల నిమిత్తం డబ్బులు ఇచ్చాయంటే ఇటువంటి శాసనసభ్యులను ఎంపికచేసిన తరువాత వాళ్ల ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే, లేకుంటే ప్రభుత్వంలో ఉన్నటువంటి వ్యక్తులు ఎవరైనా అధికారంలో ఉంటేనో, వాళ్ల అధికారాన్ని ఒక ఆయుధంగా మలుచుకుని, ఆ చట్టాన్ని చుట్టంగా మార్చుకుని ఈ దేశాన్ని ఏ దిశవైపుకు తీసుకుపోవాలనే ప్రయత్నంలో భాగంగానే ఈ విధంగా ప్రయత్నం చేశారనే మనమంతా భావించాలి. వీళ్లంతా కూడా నేరచరితులే. నేరం చేసినటువంటి వ్యక్తే కాదు, నేరాన్ని ప్రోత్సహించినటువంటి వ్యక్తిని కూడా కుట్రలో భాగంగానే పరిగణించాల్సి ఉంటుంది.

అధ్యక్షా, ఈరోజున ఎర్రచందనం మాఫియాలను, గ్యాంగ్‌లను అరికట్టేందుకు ప్రభుత్వం ఎన్నో విధాలుగా ప్రయత్నం చేస్తే, రూ.3 వేల కోట్ల విలువ చేసే ఎర్రచందనం దుంగలు మనకు దొరకడం జరిగింది. అదే విధంగా 7,500 వాహనాలు మోటర్‌బైకులు కావచ్చు, లైట్ మోటారు వెహికల్స్ కావచ్చు, కార్లు కావచ్చు, అంత పెద్ద మొత్తంలో వాహనాలు పట్టుబడటం జరిగింది. ఈ రెండు సంవత్సరాల అనతి కాలంలోనే ప్రభుత్వం ఆ రకంగా ప్రయత్నం చేస్తుంటే, సామాజిక శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రజా సంపద కొల్లగొట్టబడకుండా ఉండేందుకు గాను ప్రభుత్వం పనిచేస్తుంటే, సహజ వనరులను కాపాడే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంటే, ఈ అనతి కాలంలోనే అంత పెద్ద మొత్తం విలువ కల్గిన ఆస్తి మన స్వాధీనమైందంటే, 10-15 యేళ్లుగా, కొన్ని దశాబ్దాలుగా ఈ విధంగా చీకట్లో అక్రమ రవాణా చేసేటటువంటి సొమ్ము అంతా ఏ రాజకీయ నాయకుడికి, ఏ దేశానికి వెళ్లిందో కూడా ఆలోచించాల్సినటువంటి అవసరముందని నేను మీ ద్వారా, ఈ సభ ద్వారా ప్రత్యేకంగా రాష్ట్ర ప్రజానీకానికి మనవి చేస్తున్నాను.

అంతేగాకుండా చెట్ల ప్రాధాన్యతను మనం గుర్తించాలి. మనకు కూడా వాల్టా అమలులో ఉంది. కర్ణాటక రాష్ట్ర పరిస్థితికి వచ్చినప్పుడు, కర్ణాటక రాష్ట్రంలో ఏదైనా ఒక చెట్టును నరకాలంటే భయపడతారు. ఎందుకంటే, గార్డెన్ సిటీగా ఉండటమే గాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రయత్నం చేసినటువంటి అనేక మంది రాజులు కావచ్చు, ఇతరత్రా పాలకులు కావచ్చు ప్రయత్నం చేస్తే భారత దేశంలోనే బెంగళూరు నగరానికి ఒక ప్రత్యేకత ఉంది. అదే విధంగా కర్ణాటక రాష్ట్రంలో చెట్టుకు ప్రాధాన్యత ఉంటుంది. మన దగ్గర

వాల్టా అమలులో ఉన్నా కూడా చెట్ల పెంపకంలో ఆ చట్టానికి సంబంధించి కొన్ని లోపాలున్నాయి. తప్పకుండా ప్రభుత్వం అందు నిమిత్తం దృష్టి సారించాల్సిన అవసరముంది.

అధ్యక్షా, అంతేకాదు, రాయలసీమ ప్రాంతంలో గానీ, ఇతర ప్రాంతాల్లో గానీ, గ్రామాల్లో రెండు వర్గాల మధ్య విద్వేషాలుంటే ఒక వర్గం ఏమైనా బత్తాయి గానీ, ఇతరత్రా చెట్ల వల్ల గానీ ఆర్థికంగా బలపడుతుంటే, వాటిని తెగనరికే సంస్కృతి ఉంటుంది. దాని మీద కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించి నివారించాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్: త్వరగా ముగించండి.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపురం): అధ్యక్షా, ఈ చట్ట సవరణ చేయాల్సి ఉంది. ఈ చట్టం వల్ల లాభమేమిటని మనం ఆలోచిస్తే మనందరికి తెలిసిందే. ఉదయం నిద్ర లేచినప్పటి నుండి రాత్రి వరకు కోళ్లు, పొట్టేళ్లు, మేకలను మనం తెగనరుకుతుంటాం. చట్టానికి అదంతా అతీతమే. అదే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ విషయంలో నెమళ్లను గానీ, జింకలను గానీ ఎవరైనా వధిస్తే వన్యప్రాణి సంరక్షణ కోసం ఆ చట్ట ప్రయోగం చేస్తారనే భయంతో వాటిని చంపడానికి భయపడుతుంటారు. చాలా వరకు అవి రక్షించబడుతున్నాయి. అదేవిధంగా ఈరోజున ప్రత్యేక కోర్టులు కావచ్చు లేదా ఇతరత్రా ఈ రకమైన అక్రమ రవాణా చేసే మాఫియాలు, గ్యాంగ్‌లు కావచ్చు వీళ్లను కఠినంగా శిక్షించడానికి ఈ చట్టాన్ని సవరించి ప్రత్యేక కోర్టులను ఏర్పాటుచేస్తే కొంత అదుపు చేయడానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇందాక సోదరుడు కోర్టు గురించి, ఇతరత్రా పోలీస్ వ్యవహారాల గురించి మాట్లాడుతూ, ఇతర అనర్థాలకు దారితీస్తాయనే విధంగా మాట్లాడారు. అటవీ శాఖ సిబ్బంది కాదు, పోలీస్ యంత్రాంగాన్ని కూడా భయపెట్టి పెనుసవాలుగా చేసి, ప్రభుత్వోద్యోగుల పైన తిరుగుబాటు చేసి చంపే ప్రయత్నం చేసేటప్పుడు పోలీస్ ప్రమేయం లేకుండా అటవీ శాఖ సిబ్బంది మాత్రమే అరాచకాలను అరికట్టగలదా? దాన్ని అధిగమించడానికి వీలు అవుతుందా, లేదా అనే విషయాన్ని గౌరవ సభ్యుడు ఆలోచించాలని కోరుతున్నాను. It takes years for the Forest to grow, but it take just few hours to reduce it to ashes. ఎవరైనా ఫారెస్ట్‌ను అభివృద్ధిచేయాలంటే యేళ్లు పడుతుంది. కానీ, ఆ అడవిని కొన్ని గంటల్లోనే భస్మం చేయొచ్చు. అందుకని, అడవి అనేది సహజ సంపద. ప్రకృతి ప్రసాదించినటువంటి ఈ సహజ వనరులను కాపాడవల్సినటువంటి బాధ్యత ప్రధానంగా మనమీద ఉంది. అందుకని, ప్రభుత్వం తీసుకున్నటువంటి ఈ సాహసోపేతమైన చర్యలను, ఈ విప్లవాత్మకమైన

మార్పులను నేను అభినందిస్తున్నాను. ప్రశంసిస్తున్నాను. బలపరుస్తున్నాను. ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్టణం నార్త్): అధ్యక్షా, ప్రకృతి ప్రసాదించిన వనరులను ఎవరైనా అన్యాయంగా destroy చేస్తుంటే చూస్తూ ఊరుకోవడానికి ప్రభుత్వమేమి ఖాళీగా లేదు. తప్పనిసరిగా ఉక్కుపాదంతో ఎర్రచందనం అక్రమంగా తరలించే స్మగ్లర్స్‌ను అణచవల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అట్లాగే ఆ చర్యను వ్యతిరేకిస్తున్నట్టుగా ఉన్న భావన ఎవరికి కూడా ఉన్నట్టుగా లేదని నేను భావిస్తున్నాను. ఇక్కడ ఉన్న సభ్యులెవరు కూడా వ్యతిరేకిస్తున్నట్టుగా నాకు కనబడటం లేదు. కానీ, వారు చెప్పిన దాంట్లో క్లాజ్ 24, 62 (A) లో చెబుతున్నదేమిటంటే,

"Under Clause 24 , 62 (A) - Forest Offences to be Cognizable and non bailable, Central Act 2 of 1974.

62 (A) (1) clearly says that "Notwithstanding anything, contained in the code of Criminal Procedure, 1973 all offences under this Act shall be deemed to be cognizable within the meaning of that code".

2. "Notwithstanding anything contained in the Code of Criminal Procedure, 1973 all Offences under this Act shall be non-bailable".

అట్లాగే ఈ అంశం మీద మొన్న కూడా సభలో డిస్కషన్ వచ్చింది. వడ్రంగి కులవృత్తులు చేసుకునే వారు కూడా ఫారెస్ట్ మరియు పోలీస్ సిబ్బంది వల్ల కొంచెం ఇబ్బందులు పడుతున్నారనే విషయమై మనం సభలో చర్చ చేశాం. saw mills వంటి యాజమాన్యం కూడా ఇటువంటి cognizable offence ఉండి, non-bailable అయితే సామాన్యుడికి కూడా ఈ క్లాజ్ పెట్టి, ఈ సెక్షన్ పెట్టి వాళ్లను జైలుకు తీసుకువెళ్లే ఏర్పాటు మాత్రం ఈ సెక్షన్ ద్వారా జరుగుతుంది. ఇంకో క్లాజ్ కూడా ఉంది.

**5.10 PM (36)**

ఇది ఒక్కటే కాకుండా సామిల్స్ ఉన్న వాళ్లు కూడా ఇటువంటి Cognizable offence ఉండి Non bailable ఐతే, సామాన్యునికి కూడా ఈ క్లాజ్ పెట్టి, ఈ సెక్షన్ పెట్టి వాళ్లను తీసుకెళ్లి జైల్‌లోకి పంపించే ఏర్పాటు మాత్రం ఈ సెక్షన్ ద్వారా జరుగుతుంది.

Clause 25 : In Section 64 of the Principal Act, for the words “enter” the words, ‘enter without warrant’, shall be substituted. అంతకు ముందు Enter అని ఉన్న దానికి ఇప్పుడు Entry without any warrant, anybody, Forest Department Officials or Vigilance Officials pertaining to the Forest Department, can enter any premises without warrant and put cases which are cognizable, without bail they can be put behind bar. ఇది కొంచెం సామాన్యులకు, న్యాయంగా వ్యాపారం చేసుకునే వాళ్లకు చిన్నచిన్న తప్పులేమన్నా ఉంటే దాన్ని సరిదిద్దుకునేందుకు అవకాశం లేనటువంటిదిగా ఈ క్లాజెస్ దీంట్లో include అయింది. ఈ Bill ను పూర్తిగా సమర్థిస్తున్నాం. It does not mean that we are opposing the bill, but at the same time we should ensure that innocent people are not affected by this Bill. గౌరవ మంత్రి వర్యులను నేను ఇదే కోరుతున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ః రాజశేఖరరెడ్డి గారూ..

శ్రీ బి. రాజశేఖరరెడ్డి (శ్రీశైలం)ః అడవుల సంరక్షణ కోసం ఈబిల్ తీసుకురావడం అనేది ప్రభుత్వ ఉద్దేశం అయినప్పుడు అందరికి ఆమోదమే అధ్యక్షా. కాకపోతే, ఏదైతే notorious గా జరిగేదానికి పనికి వస్తాయి కాని, చిన్నచిన్న వాటికి కూడా ఇదే అమలు జరిగితే, చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది. ముఖ్యంగా శ్రీశైలం చుట్టుప్రక్కలా నల్లమల అడవులు ఏవైతే ఉన్నాయో వాటిలో కొన్నింటిని Tiger Reserve zone, sanctuary area’ చేయడం జరిగింది. Central Government కూడా అదే చేయడం జరిగింది. కాకపోతే అక్కడ ప్రధానంగా మాకు వస్తున్న సమస్య ఏమిటంటే, అటవీ చట్టాలవల్ల చుట్టుప్రక్కల అడవికి ఆనుకొని ఉన్న పొలాలు ఏవైతే ఉన్నాయో, రైతులు వేసుకున్న పంటలను అడవిలో ఉన్న జంతువులు వచ్చి నాశనం చేస్తున్నాయి. కాబట్టి అందుకు ప్రొటక్షన్‌గా, పంటలు పాడు కాకుండా రైతులు వలలు కట్టుకుంటారు. వలలు కట్టుకుంటే కూడా కట్టుకోకూడదు తప్పు అని రైతులపై కేసులు పెడుతున్నారు. ఎందుకంటే అటవీ జంతువులు వచ్చి వలల్లో చిక్కుకుని చనిపోతే ఇందుకు రైతుల్ని బాధ్యుల్ని చేస్తున్నారు.

రైతు కష్టపడి వేల రూపాయలు వెచ్చించి సంవత్సర కాలం పంట పండించుకుంటేనేకాని చేతికి అందేపరిస్థితి ఉండదు. Compensation తీసుకోండి కాని, వలలు పెట్టకూడదు అని సూచిస్తున్నారు. హెక్టారుకు రూ.5000/- Compensation ఇస్తే, అది ఏమూలకు సరిపోతుంది అధ్యక్షా? ఈరోజు ఏపంట వేసుకున్నా హెక్టారుకు రూ.20-25వేల రూపాయలు పెట్టుబడి కావల్సి వస్తుంది. పంట చేతికి వస్తేనే ఆ డబ్బు వెనక్కు వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో వీళ్లు తీసుకెళ్లి అన్యాయంగా కేసులు పెట్టడం జరుగుతోంది. ఎన్నిసార్లు ఆ విషయంపై మాట్లాడినా సక్రమంగా సమాధానం లేదు. మంత్రి గారు దీనిపై శాసనసభ్యులందరిని పిలిచి మీటింగ్ జరుపలేదు. సంబంధిత అధికారులకు రిప్రజెంట్ చేశాం.

నేనేమి రిక్వెస్ట్ చేస్తున్నానంటే, ఫారెస్ట్‌లోకి రానివ్వం అని ఏదైతే చెబుతున్నారో అది మంచిదే. అడవులు పెరగాలి, అడవులు బాగుంటే వర్షాలు కురుస్తాయి, అన్ని రకాలుగా మనకు మంచి జరుగుతుంది. కాకపోతే దీనివల్ల రకరకాల ఇబ్బందులున్నాయి. ఆ ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకోవల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రెండవదేమంటే మా ప్రాంతంలో ముఖ్యంగా అటవీ సంపదపై ఆధారపడుతూ, వెదురు బొంగులతో చేతి వృత్తులు చేసుకుంటూ చాలా సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారు. అటువంటి వారికి ఈనాడు వ్యవసాయ పనులు చేతకావు, చేయలేరు. కొన్ని వేల కుటుంబాలు వెదురు బొంగులు తెచ్చుకొని, చేతివృ త్తులు చేసుకొంటూ జీవిస్తున్నారు. ప్రభుత్వ సహకారంలేక వాళ్లకు సక్రమంగా వెదురుబొంగులు అందక దళారుల వద్ద విపరీతంగా ఖరీదు వెచ్చించి కొనుగోలు చేసుకుంటున్నారు. తిరిగి ఆ దళారులకే వాళ్లు అతి తక్కువకు అమ్ముకోవడం జరుగుతోంది. ఒక్కొక్కరికి రోజుకు కేవలం రూ.40/-మాత్రమే కూలి దక్కుతుంది. ఈరోజు కేంద్రప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా రూ.150/- అందుతుంది. కానీ వారు ఆ పనులు చేయలేరు. ఈవృత్తి చేసుకొనే బ్రతకాలి వారికి కేవలం రూ.40/-మాత్రమే రోజుకు వస్తుంది. అందుకు ప్రభుత్వం ఏదైనా చొరవ తీసుకొని, వారిని ఒక సొసైటీగా తయారు చేసి వారికి జీవనభృతి కల్పిస్తే మంచిది.

ప్రస్తుతం అటవీ శాఖ వారి ఆంక్షలు కారణంగా చనిపోయిన మనుషులను కాల్చేందుకు కూడా కట్టెలు దొరకటం లేదు. పట్టణాల్లో మిషనరీస్ ఉంటాయి. కాని గ్రామాల్లో, పల్లెల్లో శవాలను కాల్చేందుకు కట్టెలు దొరకటం లేదు. అందుకు సంబంధించి డిపోలను ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. అన్నీ మండల కేంద్రాలలో కట్టెల డిపోలను ఏర్పాటు చేయాలంటే కూడా పట్టించుకోవడం లేదు. అడవుల్ని కాపాడాలి అది మన బాధ్యత. అందుకు చట్టం చేయాల్సిందే అయినప్పటికి ప్రతి చిన్న దానికి కూడా పెద్దపెద్ద చట్టాలు ఉపయోగిస్తే, చిన్నచిన్న వాళ్లు ఇబ్బంది పడే పరిస్థితులు వస్తాయి. శివరాత్రికి కాని, ఉగాదికి గాని లక్షలాది భక్తులు ఫారెస్ట్‌లో నడచుకుంటూ శ్రీశైలం చేరుకుంటారు. కర్నాటక నుండి, మహారాష్ట్ర నుండి ఉగాది పర్వదినం రోజున లక్షల మంది భక్తులు నడచి వచ్చి శ్రీశైలంకు చేరుకుంటారు. ఆత్మకూరు నుండి శ్రీశైలం వెళ్లేందుకు అటవీ మార్గం 50-55కిమీ ఉంది మధ్యలో వారికి మంచినీళ్లు ఇచ్చినా, వారికి భోజనం పెట్టినా ఫారెస్ట్ డిపార్టుమెంట్ అభ్యంతరం చేస్తున్నారు. ఏపనులు జరుగనీయరు. అంటే ఇటు ప్రభుత్వం చొరవ తీసుకోదు. లక్షలాది భక్తులు నడచి వెళుతుంటే వారికి ఎలాంటి వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయదు. పైగా ఎవరన్నా దాతలు ముందుకు వచ్చి వాళ్లకు ఏదైనా మంచి కార్యక్రమాలు చేస్తే, ఫారెస్ట్ డిపార్టుమెంట్ అడ్డుకుంటున్నారు. ఎండలు విపరీతంగా ఉన్నాయి. నడచివెళ్లే వారికి మంచినీళ్లు కూడా

ఇవ్వనీయడం లేదు. వాళ్ల కాళ్లు పట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది. దాతలు ముందుకు వచ్చి అన్నం పెట్టి మంచినీళ్లు ఇస్తే కూడా ఒప్పుకునే పరిస్థితి ప్రభుత్వంలో లేదు. ఈవిధంగా అనేకరకాల సమస్యలు ఉన్నాయి. శివరాత్రికి కాని, ఉగాదికి కాని లక్షలాది మంది భక్తులు శ్రీశైలం వస్తుంటారు. వారికి ఎలాంటి సౌకర్యాలు లేవు. చట్టాలు చేసేటప్పుడు వాస్తవాలను కూడా తెలుసుకొని వాటిని కూడా మనం అమలు చేస్తే బాగుంటుంది. అవన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారూ..

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

(ఈ దశలో ప్రతిపక్షసభ్యులు ఇది జీరో అవర్ కాదు అన్నారు.)

ముఖ్యంగా ఏమిటంటే నేను శ్రీశైలం వెళ్లాను, గిరిజనులు, అటవీ అధికారులతో కలుసుకున్నాను. వాళ్లు వీళ్లను విలన్‌గాను, వీళ్లు వాళ్లను విలన్ గాను చూస్తున్నారు. విలన్స్ కాదు మీరందరూ స్నేహితులు అని వారి ఇరువురికి చెప్పడం జరిగింది. ఏమన్నా సమస్యలు ఉంటే పరిష్కరిస్తాము. ఈ బిల్ స్మగ్లర్స్ కోసం పెట్టింది. Anybody opposing this bill means supporting the smugglers. ఇందులో ఎటువంటి హామీలు లేవు. ఎటువంటి తప్పుచేసే పరిస్థితి లేదు. పోలీసులకు ధారాదత్తం చేసే ప్రసక్తే లేదు. ఫారెస్ట్ యాక్ట్‌లోనే పోలీసులను కూడా భాగస్వాములను చేస్తూ, డిఐజీ స్థాయి అధికారితో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం. ఎర్రచందనం స్మగ్లర్స్‌ను అరెస్ట్ చేస్తే వారు దేశభక్తులు అయినట్లుగా గుర్తిస్తున్నారు. గౌరవ సభ్యులు అటువంటి పనులు చేయకూడదు. వారు కూడబెట్టిన ఆస్తులను కూడా జప్తు చేయాలి. ఆవిధంగా కఠినమైన శిక్షలు విధించాల్సిన అవసరం ఉంది. ఈ బిల్‌ను ఏకగ్రీవంగా పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజు : సార్, ఎవరూ కూడా ఇందాక చెప్పినట్లు ఎర్రచందనం స్మగ్లర్స్‌ను కాని, అరాచకాలు చేసే వారిని కాని సపోర్ట్ చేసేవారు ఈ ఉన్నతమైన శాసనసభలో ఎవరూ ఉండరు. కాని మన గౌరవ మంత్రివర్యులకు చెప్పేదేమంటే, సామాన్యునికి ఏవిధమైన ప్రొటెక్షన్ ఇస్తారని అడుగుతున్నాను. ఏదో రెండు గ్రాములుండే ఎర్రచందనంను గిఫ్ట్ కింద ఇచ్చారని నేను జేబులో ఉంచుకొని తిరిగితే, రేపొద్దున మంత్రిగారే నన్ను తీసుకెళ్లి నాన్‌బెయిలబుల్ కింద లోపల వేస్తారు. ఇటువంటి దానికి ఏవిధమైన ప్రొటెక్షన్ ఉంటుందనేది కావాలి. ఇది చాలా ముఖ్యమైనది. చాలా సింపుల్‌గా Nobody is objecting this bill. As far

as I am concerned, correct me, if someone has objection. But, సామాన్యుడికి ఏవిధమైన protection ఇస్తారో, తప్పనిసరిగా చెప్పవలసిన అవసరం ఉంది.

గౌరవ శాసనసభ్యులు చెప్పారు. అటవీ మార్గం ద్వారా భక్తులు వెళ్లేటప్పుడు, ఆ భక్తులకు మంచినీళ్లు కూడా ఇవ్వడానికి అభ్యంతరం అనేది చాలా అనాగరికం. తప్పనిసరిగా గౌరవ మంత్రి వర్యులు ఒక standard జీఓ ఇవ్వాలి. మూడు రోజులా, నాలుగు రోజులా అన్నది కాదు. ఎవరన్నా దాతలు ముందుకు వచ్చి భక్తులకు అన్నం పెడుతుంటే, మంచినీళ్లు ఇస్తుంటే కూడా ప్రభుత్వం అడ్డంపడుతుండం ఏమిటి అధ్యక్షా? ఇది చాలా విచిత్రంగా ఉంది. ఇది కాకుండా సామాన్యుడుకి ఏవిధమైన ప్రొటెక్షన్ ఇస్తారో అనేది కూడా చెప్పాల్సిన అవసరం ఉంది.

(ఈదశలో వైఎస్ఆర్‌సీపి సభ్యులు డా.ఎ.సురేష్ తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు కోరారు. )

మిస్టర్ స్పీకర్ ః ఉండండి.. ప్లీజ్... మీరు అన్నీ పాయింట్స్ చెప్పారు. Answer కూడా చెప్పారు.

డా. ఎ. సురేష్ః సర్, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ Amendment Bill ఎలా ఉందంటే, అడవి వైపు ఎవరైనా కన్నెత్తి చూస్తే మీ సంగతుంటుంది అన్నట్లుగా ఉంది. సర్, అడవి వైపుకు కన్నెత్తి చూసే పరిస్థితి లేకుండా బిల్లు తయారుచేసేసిన తరుణంలో I am only asking the Hon'ble Minister to kindly clarify to this House, as to how this Statement was given saying that all the forest offences are cognizable punishable and Non-bailable అన్నారు కదా? సామాన్య మానవుడిని protect చేసుకోవడానికి వెసులుబాటు ఏముందో చెప్పమనండి, then we wholeheartedly support this Bill Sir. Hon'ble Minister garu, himself was not convinced with the Bill, how can he convince the whole House?. This is our serious objection.

శ్రీ బి. రాజశేఖరరెడ్డిః సర్, మంత్రిగారు డైరెక్టుగా నేను ఈ బిల్లు పెట్టాను, మీరు పాస్ చేసి తీరాల్సిందే అన్నట్టు గొంతుమీద కత్తె పెట్టినట్టు మాట్లాడుతున్నారు. ఇప్పుడు మేము అడిగేది, మీరు బిల్లు చేయండి, చట్టం చేయండి, దానికేం objection లేదు. At the same time, మా రైతులు నష్టపోతున్నారు, వాళ్లకేమి ఇస్తారో చెప్పండి. దానికి కూడా చట్టం చేయాలి కదా? అది ఏమీ లేకుండా కేవలం ఏదో ఎర్రచందనం దొంగలు, ఇక్కడ అందరూ ఎర్రచందనం దొంగలు అన్నట్లు ఆయన అందరిమీద బురద జల్లే కార్యక్రమం పెట్టి ఆ మాట మాట్లాడుతున్నారు గాని, రైతుల నష్టపోయేదానికి మీరు ఏమిస్తారో చెప్పండి. ఎందుకు ఈ చట్టం చేయడం లేదు? మేము అధికారులతో మాట్లాడితే, వాళ్లు మాతో ఏమి అంటున్నారంటే,

మీరు శాసనసభ్యులు, చట్టం చేసేది మీ సభలోనే, అక్కడ మీరెందుకు చట్టం చేయలేకపోతున్నారు, అక్కడ చట్టాలు చేసి తీసుకురండి, మేము ఇక్కడ అమలుచేస్తామని చెబుతున్నారు. దానికి మీనుండి సక్రమంగా సమాధానం లేదు.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లులో చూస్తే ఎక్కడా శిక్ష అనేది లేదు. అదేవిధంగా గౌరవ సభ్యులు చెప్పినట్లు అది సెపరేట్ బిల్లు. Forest Animals బయటికి వచ్చి పైర్లు చెడిపోతే దానికి ఎంత ఇవ్వాలనేది అది సెపరేట్ బిల్లు. ఈ బిల్లుకి సంబంధం లేదు. ఈ బిల్లులో ఎక్కడా దాని గురించి లేదు. బిల్లు పరిధి దాటి వాళ్లు మాట్లాడుతున్నారు. తప్పకుండా దానిని కూడా పరిగణలోకి తీసుకుంటాము.

(ఈ సందర్భంలో బిజెపి సభ్యులు శ్రీ ఆకుల సత్యనారాయణ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః సత్యన్నారాయణగారు

శ్రీ ఆకుల సత్యన్నారాయణః అధ్యక్షా, ఇందాకట్నుంచి డిస్కషన్ వింటూ ఉన్నాను. Minor offence అంటే ఏంటో ambiguity. ఇప్పుడు సామాన్య మానవుడు ఎఫెక్ట్ అవ్వకూడదనేది గౌరవ సభ్యులు మా ఫ్లోర్ లీడర్ శ్రీ పి. విష్ణుకుమార్‌రాజుగారు చెబుతున్నారు. Basically forest offences విషయానికొస్తే offence is an offence. ఏంటదీ? ఇవాళ అయితే రెడ్ సాండిల్ చూస్తున్నాము, అదేవిధంగా ఫారెస్ట్ ఏవిధంగా నష్టపోతుందో కూడా మనందరం చూస్తున్నాము. చట్టంలో ఏవిధమైన లొసుగులు లేకుండా, perfect గా implement చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. నిజంగా offence కాని విషయంలో ఆ చట్టమే వర్తించకూడదు. వర్తించదు కూడా, ఏదైతే గౌరవ శాసనసభ్యులు complacency గురించి ప్రస్తావించారు. ఇవాళ (డా.ఎ. సురేష్‌ని ఉద్దేశించి) ఆయన ఏదైతే మాట్లాడుతున్నారో, తప్పకుండా, సొసైటీ పట్ల వాళ్లకున్న concern ను నేను appreciate చేస్తున్నాను. కానీ గత 15 సంవత్సరాలుగా, 20 సంవత్సరాలుగా కూడా Forest Act ఉంది. గత 10 సంవత్సరాలుగా గాని, 15 సంవత్సరాలుగా గాని ఎంత Red sandal అడవిలో కొట్టేయడం జరిగిందో, అలాగే శేషాచలం అడవుల్లో పోయిందో తెలుస్తుంది. నిన్నటికి నిన్న బి.టెక్ విద్యార్థులు కూడా ఈ Red sandal smuggling లో ఇన్వాల్వ్ అయిన పరిస్థితి. ఇవాళ కూడా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొన్నీ మధ్య పేపర్లో చూశాను. బి.టెక్ విద్యార్థులు Red sandal smuggling చేస్తున్నారు. కాబట్టి, చట్టంలో ఏవిధమైన complacency అవసరం లేదు. చిన్న తప్పులు అంటే ఏమిటో

గౌరవ శాసనసభ్యులు మా ఫ్లోర్ లీడర్‌గారుగాని, డా.ఎ.సురేష్‌గారు గాని చెప్పాలి. చిన్న తప్పులు అంటే ఏంటి, పెద్ద తప్పులంటే ఏంటో differentiate చేయాల్సిన అవసరముంది. Let them come forward with a clarity. నేను అనేది ఏమంటే, చిన్న తప్పులు అని చెప్పేసి, దానిని కొనసాగించే పరిస్థితి ఉండకూడదు.

మిస్టర్ స్పీకర్ః సురేష్‌గారు.

Dr A. SURESH: What is trivial offence ? అనేది గౌరవ సభ్యులకు తెలియకపోతే I will explain to him what is trivial offence? Trivial Offence includes minor deviations from the prescribed provisions of the Act. (మైకు నిలిపివేయబడింది)

మిస్టర్ స్పీకర్ః సురేష్‌గారూ కూర్చోండి. Trivial Offences అన్నా, grave offences అన్నా differentiation మినిష్టరుగారికి, గవర్నమెంట్‌కు తెలుసు. సో అవసరం లేదు. Suresh garu, Trivial offences are bailable and Grave offences are non-bailable.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డిః అధ్యక్షా, బిల్లులో పైన రెడ్ సాండిల్ ఉంటే డిక్లేర్ చేయమని చెబుతున్నాము. ఆ బిల్లు పూర్తిగా చదువుకుంటే తెలుస్తుంది. బిల్లు పరిధి దాటి వాటిని అమలుపరిచే పరిస్థితి రాదు. ఎర్రచందనం స్మగ్లర్స్ గురించి పెట్టిన చట్టం ఇది. తప్పకుండా వాటిమీద చర్యలు తీసుకుంటాము తప్ప, వేరే ఉద్దేశం లేదు. (ప్రతిపక్షంచే అభ్యంతరం) బిల్లులో క్లియర్‌గా ఉంది. బిల్లులో ఏమాత్రం violate చేసే పరిస్థితి ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరుగారూ, ఒక్కటైతే సభ్యులు రాజశేఖరరెడ్డి చెప్పినట్లుగా Farmers on land abetting the forest, వాళ్లు పంట వేసుకుంటే అడవి పందులు వచ్చి పాడుచేయడం, వాళ్లజోలికి పోతే కేసులు పెట్టడం, హెర్రాస్ చేయడం, అవి లేకుండా చూడండి. ఎందుకంటే రైతు, వ్యవసాయం చాలా విలువైనవి. వాటిని వదిలేస్తే కేసు పెడతారని భయపడతారు. వదిలేస్తే పంట మిగలదు. వాటి జోలికి పోతేనేమో ఈ కేసులు. అవి లేకుండా రైతును కాపాడేవిధంగా చూడండి.

Now, The question is:

"That the Andhra Pradesh Forest (Amendment) Bill, 2016 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 29, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

“That Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(Pause)

The Motion was adopted and Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for for Environment, Forests, Science & Technology to move the motion for passing the Andhra Pradesh Forest (Amendment) Bill, 2016.

SRI B.GOPALA KRISHNA REDDY, MINISTER FOR ENVIRONMENT, FORESTS, SCIENCE & TECHNOLOGY AND CO -OPERATION: Sir, I beg to move:

“That the Andhra Pradesh Forest (Amendment) Bill, 2016 be Passed”.

MR.SPEAKER: The question is:

“That the Andhra Pradesh Forest (Amendment) Bill, 2016 be Passed”.

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

MR SPEAKER: Now, the short discussion under Rule 74, Deputy Chief Minister for Home, will give his statement.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం)ః అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక సంస్థలన్నీ కూడా పుట్టగొడుగులుగా పెరిగిన పరిస్థితి మనందరికీ తెలుసు. 2004 నుంచి 2010 మధ్యలో చాలా ఆర్థిక సంస్థలు పుట్టగొడుగులుగా పెరిగాయి. అందులో అగ్రిగోల్డ్ ఒకటి. అగ్రిగోల్డ్‌లో 1995 నుండి 2004 సంవత్సరం మధ్యలో రూ.100 కోట్లు వ్యాపారం జరిగింది. 2004 నుంచి 2014 మధ్యలో వేల కోట్లు సేకరించడం జరిగింది. ప్రజలకు అధిక వడ్డీలు ఆశ చూపించి, ఇతర రాజకీయ నాయకులతో, సినీ ప్రముఖులతో ప్రారంభోత్సవాలు చేయించి ప్రజలను మోసం చేశారు. డిపాజిట్లు కూడా Reserve Bank మరియు SEBI permission లేకుండా చేయించటం జరిగింది. ఇటు హాయ్‌ల్యాండ్ పార్క్‌ను ఆనాటి ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రారంభించడం జరిగింది. అలాగే 2007వ సంవత్సరంలో రూ.25,000 లు డిపాజిట్ చేస్తే ఆరు సంవత్సరాలకు రెట్టింపు ఇస్తామని ఈ సంస్థలు మోసం చేయడం జరిగింది. అలాగే ఈ సంస్థలు కూడా 35 శాతం కమీషన్ ఇస్తామని ఎర చూపించి, ఎంతోమంది కమీషన్ ఏజెంట్లను

నియమించి ప్రజల నుంచి డిపాజిట్లను సేకరించడం జరిగింది. అలాగే, 2014వ సంవత్సరంలో UPA ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ చట్టానికి కొన్ని మార్పులు తీసుకురావడం జరిగింది. ఈ సంస్థపై ఇద్దరి ఫిర్యాదుల ఆధారంగా పశ్చిమగోదావరి, నెల్లూరు జిల్లాలో కేసులు నమోదుచేయడం జరిగింది. జనవరి నెల, 2015వ సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లా, పెదపాడు పోలీసు స్టేషన్‌లో ఒక కేసు 02.01.2015న నమోదుచేయడం జరిగింది. ఈ సంస్థకు చెందిన ఆఫీసులపై దాడి చేసి కీలక డాక్యుమెంట్స్‌ను స్వాధీనం చేసుకుని, బ్యాంకు ఖాతాలను స్థంభింపచేయడం జరిగింది. నగదు, బంగారం, వెండి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే 05.01.2015న ఈ కేసును CID కి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, SEBI 05.02.2015న ఈ సంస్థ కార్యకలాపాలను ఆపివేయడం జరిగింది. ఈ సంస్థకు చెందిన ఆస్తులన్నీ రిజిస్ట్రేషన్ జరగకుండా సబ్ రిజిస్ట్రార్‌కు సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ సంస్థ రూ.6,380.48 కోట్ల డిపాజిట్లు వసూలు చేసింది. 20.02.2015న రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థకు చెందిన ఆస్తులను జప్తు చేయవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసింది. 25.02.2015న ఒక చట్టం తీసుకొచ్చింది. అలాగే 02.06.2015లో జి.ఒ.634 ద్వారా ఆర్థిక నిపుణులతో కమిటీ వేయడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో కూడా ఆస్తులు జప్తు చేయడం జరిగింది. 23.09.2015న ఆస్తులు auction చేయడం జరిగింది. 17.07.2015న Agri Gold Customers and Agents Welfare Association గౌరవ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేయడం జరిగింది. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీని నియమించడం జరిగింది. ఈ సంస్థకు చెందిన డైరెక్టర్లు 16.02.2016న కొందర్ని, 23.02.2016న వీళ్లందర్నీ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సంస్థకు ఇప్పటి వరకూ కూడా 32 లక్షల మంది డిపాజిట్‌దార్లుగాను, 8 రాష్ట్రాలలో ఇవన్నీ కూడా వసూలు చేయడం జరిగింది.

**5.30pm (38)**

(ఆ సందర్భంలో ప్యానెల్ స్పీకర్ శ్రీ బి.సి. జనార్థన రెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఈ సంస్థ గురించి సీ.ఐ.డి. కి కూడా చాలా ఫిర్యాదులు వచ్చాయి. సీఐడి ఈ సంస్థకు చెందిన ఆస్తులను గుర్తించి 16,257 ఎకరాల భూమి, 82,707 చ.గ.ల స్థలాలు, దాదాపు 12 సీఐడి బృందాల ద్వారా ఈ ఆస్తులను గుర్తించడం జరిగింది. 18.03.2016 న కేబినెట్ ద్వారా ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని హైకోర్టులో కోరడం జరిగింది. ఈ హైకోర్టు నియమించిన కమిటీ ద్వారా మే నెలలో మొదటి దఫా ఆస్తుల వేలం ప్రక్రియ జరుగుతుందని సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ ః జగన్మోహన్ రెడ్డి గారూ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, అగ్రిగోల్డ్‌కు సంబంధించి జరుగుతూ ఉన్న పరిణామాలను మనమంతా చూస్తూ ఉన్నాం. ఇవాళ అగ్రిగోల్డ్‌కు సంబంధించి సీ.ఐ.డి. లెక్క ప్రకారమే దాదాపుగా 32 లక్షల బాధిత కుటుంబాలున్నాయి అన్నారు. Reality లో చూస్తే, దాదాపుగా 40 లక్షల పైచిలుకు కుటుంబాలు ఉన్నట్లుగానే వార్తలు వస్తున్నాయి. సీ.ఐ.డి. లెక్కల ప్రకారం దాదాపుగా రూ.6850 కోట్లు డిపాజిట్‌దారులు, వడ్డీలు కూడా కలుపుకుంటే, మరో రూ.3150 కోట్లు, అంతా కలిపి దాదాపుగా రూ.10,000 కోట్లు అనిచెప్పి సీ.ఐ.డి. వాళ్ళ లెక్కలే చెబుతూ ఉన్నాయి. వాస్తవంగా చూస్తే, ఇంకా ఎక్కువ కూడా లెక్కలు తేలే పరిస్థితి కనిపిస్తోంది. అధ్యక్షా, ఇక్కడ మనమంతా ఒకటి గమనించాలి. ఈ ప్రభుత్వం ఇప్పుడు ఏమి చేస్తూ ఉంది అనేది మనం ఒకసారి గమనించాలి. పొద్దున్న కొంతమంది తెలుగుదేశం సభ్యులు మాట్లాడుతూ, రాజశేఖర రెడ్డి గారి హయాం లోనే ఇది పెరిగింది, అని రకరకాలుగా పిచ్చి, పిచ్చి ఆరోపణలు చేశారు. అధ్యక్షా, ఇక్కడ నిజంగా topic ఏంటి, మనం మాట్లాడేదేమిటి అని ఒకసారి ఆలోచన చేసుకోవాలి.

(ఆ సందర్భంలో గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

అధ్యక్షా, (చేతిలో ఉన్న పేపర్లను గౌరవ సభాపతికి చూపిస్తూ) ఇది 1998 మార్చి 31వ తారీఖున SEBI వ్రాసిన లేఖ, public notice "The investors and the Public has been alerted to the fact that has a results of the provisions of Section-12(b) of SEBI Act, no new collective investments can be sponsored" అని public notice ను ఇచ్చింది. వాళ్ళు అనేక కంపెనీల లిస్ట్‌లు పెట్టారు. వాళ్ళ లిస్ట్‌లో అగ్రిగోల్డ్ ఫామ్స్ అని కూడా కనిపిస్తుంది. Amount mobilized is Rs.1,335 Crores అని కూడా కనిపిస్తుంది. అధ్యక్షా, నేను ఇక్కడ ఒక్కటి చెప్తున్నాను. మనం బాధ్యత గల ప్లేస్‌లో ఉన్నాం. మన గవర్నమెంటు నడుస్తోంది. గవర్నమెంటు నడుస్తోన్నప్పుడు, మనం బాధితులకు న్యాయం చేస్తున్నామా, ఎంక్వైరీలు సరిగ్గా జరుగుతున్నాయా, అన్నది మనం గమనించాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఇక్కడ ఏమి జరుగుతూ ఉందంటే..., ఇది దాదాపుగా 40 లక్షల కుటుంబాలకు సంబంధించిన అంశం. దాదాపుగా 8 లక్షల మంది ఏజెంట్లు ఉండగా వారిలో దాదాపుగా 100 మంది పైచిలుకు ఏజెంట్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఏజెంట్లు ఊర్లల్లో ఉండే పరిస్థితి కూడా లేదు. ఏజెంట్లు ఊళ్ళు విడిచిపెట్టి పరిగెత్తాల్సిన పరిస్థితి వస్తోంది. నిజంగా బతకడమే కష్టంగా ఉంది ఆ ఏజెంట్ల పరిస్థితి. అధ్యక్షా, ఈ రకంగా పరిస్థితి జరుగుతూ ఉన్నప్పుడు, ఇదే చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలకు ముందు 'వస్తున్నా మీ కోసం' అన్న పేరుతో పాదయాత్ర చేశారు. ఆ ఎన్నికల ప్రచారంలో అగ్రిగోల్డ్

బాధితులకు మేము న్యాయం చేస్తామంటూ హామీలు కూడా ఇచ్చారు. విపక్షంలో ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ బాధితుల ఆందోళనలకు టి.డి.పి. నేతలు సంఘీభావం కూడా తెలిపారు. అధ్యక్షా, మరి ఇవాళ పరిస్థితి ఒకసారి గమనిస్తే, చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత, ఏ రకంగా ఎంక్వైరీలు జరుగుతున్నాయని ఒకసారి గమనిస్తే, నిజంగా... బాధాకరమైన అంశం. కారణం, ఇవాళ చంద్రబాబు నాయుడు గారు దోషులను శిక్షించాల్సింది పోయి, దోషులను కాపాడే ప్రయత్నం జరుగుతోంది.

అధ్యక్షా, ఇక్కడ ఒక్కసారి గమనించాలి. మొట్టమొదటగా అగ్రిగోల్డ్‌కు సంబంధించి దాదాపుగా.... అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం చెప్పాలి. అధ్యక్షా, శారదా స్కామ్ అని... వెస్ట్ బెంగాల్‌లో ఒక స్కామ్ జరుగుతోంది. ఇంచుమించుగా ఇటువంటిదే. ఆ శారదా స్కామ్ కూడా. అది కూడా 2460 కోట్ల రూపాయల స్కామే. అటువంటి శారదా స్కామ్ వెస్ట్‌బెంగాల్‌లో జరిగితే 2460 కోట్ల రూపాయల స్కాముకే సీ.బి.ఐ. చేత ఎంక్వైరీ జరుగుతోంది. మరి అటువంటిది అఫీషియల్‌గానే, వీళ్ళ లెక్కల ప్రకారమే, సీ.ఐ.డి. లెక్కల ప్రకారమే 6850 కోట్ల రూపాయలని వీళ్ళు లెక్కలు చెప్తూ ఉన్నప్పుడు, దాదాపుగా 40 లక్షల మంది డిపాజిటర్లకు సంబంధించిన, బాధిత కుటుంబాలకు సంబంధించిన అంశమైనప్పుడు, ఇక్కడ మాత్రం సీ.బి.ఐ. చేత ఎంక్వైరీ చేయించాలన్న ఆలోచన వీళ్ళకు రాలేదు.

అధ్యక్షా, ఎలా ఉందంటే.., 24.12.2014లో నెల్లూరు 3 town police station లో మొట్టమొదటగా కేసు రిజిస్టర్ అయ్యింది. 24.12.2014లో మొట్టమొదటగా కేసు రిజిస్టర్ అవుతూనే, ఇక ఈ వ్యవహారం ఖచ్చితంగా కోర్టుకు పోతుంది. కోర్టు ఖచ్చితంగా సీ.బి.ఐ. చేత ఎంక్వైరీ చేయించమని గట్టిగా చెప్తుంది అని చెప్పి, వెంటనే చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం ఏం చేసిందో తెలుసా అధ్యక్షా, వెంటనే చంద్రబాబునాయుడు గారు సీ.బి.ఐ. చేత ఎంక్వైరీ చేయిస్తే, డొంక మొత్తం కదులుతుందని భయపడి, వెంటనే 5.1.2015 తేదీన సీ.ఐ.డి. చేత ఎంక్వైరీకి ఆదేశాలిచ్చారు.

(ఆ సందర్భంలో కార్మిక శాఖామాత్యులు శ్రీ కె. అచ్చెన్నాయుడు గారు తమకు మైకివ్వాల్సిందిగా కోరసాగారు)

అధ్యక్షా, ఆ సీ.ఐ.డి. చేత ఎంక్వైరీకి ఆదేశాలు ఇచ్చిన తరువాతన్నా, కనీసం ఆ సీ.ఐ.డి.కి ఇచ్చిన ఎంక్వైరీ అన్నా సరిగ్గా జరుగుతూ ఉందా అనంటే, ఇక్కడ, చంద్రబాబునాయుడు గారు చేస్తున్న ఒత్తిడి ఎలా ఉందంటే... సీ.ఐ.డి. మీద ఎంతగా ఒత్తిడి తీసుకువస్తున్నారంటే, ఆ ఒత్తిడి ఫలితంగా అగ్రిగోల్డ్ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదు అని, సాక్షాత్తూ సీ.ఐ.డి. అధికారులే పలు సందర్భాల్లో

హైకోర్టుకు వివరించారు. (మైకు కట్ చేయబడింది) (మైకు లేకుండా) అధ్యక్షా, నిజంగా చాలా అన్యాయం అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ః ఒక్క నిమిషమండీ..

(శ్రీ కె.అచ్చెన్నాయుడు గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

శ్రీ కె. అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ఇది ఒక important అంశం. అందుకే ఈరోజే మీరు శాసనసభలో చర్చకు తీసుకున్నారు. ఈ చర్చ ద్వారా ఎవరైతే.... 35, 40 లక్షల మంది ప్రజానీకం బాధపడుతున్నారో, ఈ చర్చ ద్వారా వారి పరిష్కారం గురించి మనమందరం చర్చించాలి. ఇది రాజకీయం అంశం కాదు. రాజకీయంలోకి పోతే చాలా ఎక్కువ మాట్లాడవలసి వస్తుంది. అధ్యక్షా, నేను స్పష్టంగా ప్రతిపక్ష నాయకుడి గారికి కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. అగ్రిగోల్డ్ అనేదాన్ని 1995 సంవత్సంలో ప్రారంభించారు. ఇది రికార్డు. ఎవరినడిగినా తెలుస్తుంది. నెట్‌లోనూ తీసుకోవచ్చు... రికార్డు ఎక్కడ కావాలంటే, అక్కడ దొరుకుతుంది. వాస్తవాలు మాట్లాడడం లేదనే నేను లేచాను. ఈరోజు important issue. ప్రభుత్వం ఏ రకంగా స్పందించాలి. ఏ రకంగా ముందుకెళ్ళి, న్యాయంజరుగుతుందనే సలహాలు వస్తాయని కూర్చున్నాం. మొదలుపెడుతూ, మొదలు పెడుతూ చంద్రబాబునాయుడు గారు ముద్దాయిలను రక్షిస్తున్నారు. సీబీసీఐడి ని ప్రభావితం చేస్తున్నారు అని మాట్లాడుతున్నారు. ఇది తప్పుడు విధానం. అగ్రిగోల్డ్‌ను 1995లో ప్రారంభించిన తరువాత, 1995 నుంచి 2004 మధ్య అగ్రిగోల్డ్ వంద కోట్ల వ్యాపారం చేసింది పది సంవత్సరాల కాలంలో. మేముండేటప్పుడు వంద కోట్ల వ్యాపారంతో ఇది మొదలైంది. ఇది అందరికీ తెలుసు. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ వ్యవహారమంతా ఇష్టానుసారంగా ముందుకెళ్ళింది. దానికి కారణమేమంటే, ప్రభుత్వాలు... బాధ్యతలు.... కాదు. ఏమైందంటే, వాళ్లు ప్రభుత్వాలను కూడా మభ్యపెట్టి, ముఖ్యమంత్రులను పిలిచి ప్రారంభోత్సవాలు చేయడం, సినిమా యాక్టర్లను పిలిచి ప్రారంభోత్సవాలు చేయడం, పది సంవత్సరాలు అధ్యక్షా అలా గడిచిపోయింది. ఆరోజు ప్రభుత్వంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రితో సహా ప్రతీ మంత్రీ కూడా ఈ వ్యవహారంలో, ప్రారంభోత్సవానికో, లక్కీ డ్రాలు తీయడానికో వెళ్ళి, ఈ వ్యాపారాన్ని హైప్ చేశారు. ప్రజలని మభ్యపెట్టడంలో వాళ్ళు మన రాజకీయాన్ని ఉపయోగించుకుని ముందుకెళ్ళారు. అయితే మేము చెప్పాం. పాదయాత్రలో చెప్పాం. ఎక్కడికక్కడ చెప్పాం. అధికారంలోకి వచ్చిన తరువాత మీకు న్యాయం చేస్తామని. ఈ వ్యవహారాన్ని ప్రతిపక్ష పార్టో, జగన్మోహన్ రెడ్డి గారో లేక వేరే ఎవరో మా దృష్టికి తేలేదు.

**5.40 PM (39)**

మొట్టమొదటిసారిగా మీరు చెప్పినట్లుగా నెల్లూరు జిల్లాలో ఒక కేసు రిజిష్టర్ అయ్యింది. డిసెంబర్ 24వ తేదీ. . .

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఆ వివరాలు చెబుతాను అధ్యక్షా.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) మాట్లాడండి. నేను రాజకీయంగా విమర్శించడం లేదు. వాస్తవాలు చెబుతున్నాను.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు మైక్ లేకుండా మాట్లాడుతూ 'ఏంది సార్ ఇది, స్పీకర్ సార్, వారిని చివరలో మాట్లాడమనండి' అని అన్నారు)

24-012-2014వ తేదీన నెల్లూరు జిల్లాలో త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదయ్యింది. అదేవిధంగా రెండవ కేసు పశ్చిమ గోదావరి జిల్లాలో 02-01-2015 తేదీన రికార్డు అయితే కొన్ని దిన పత్రికలలో వచ్చింది. ముఖ్యమంత్రి గారు వెంటనే రెండవ ఆలోచన లేకుండా బాధితులకు న్యాయం చేయాలని, బాధితులను మనం ముందుగా ఆదుకోవాలనే ఉద్దేశంతో 05-01-2015 వ తేదీన CBCID కి ఇచ్చాం. ఇది వాస్తవం అధ్యక్షా. మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) అడిగారనో, ఈ అంశాన్ని మీరు లేవనెత్తారనో కాదు.

('హోం మినిష్టర్ గారు మాట్లాడాలి, ఈయన ఎందుకు మాట్లాడుతున్నారు అధ్యక్షా' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు అన్నారు)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బూడి ముత్యాల నాయుడు గారు మైక్ లేకుండా మాట్లాడుతూ 'మాకు మాట్లాడనిస్తే వాస్తవాలు బయటికి వస్తాయి', 'మాకు మాట్లాడనిస్తే నిజాలు బయటికి వస్తాయి' అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. Please listen.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

CBCID కి ఇచ్చిన తరువాత ఆరు మాసాల్లో ఈ కేసు ఒక కొలిక్కి వచ్చింది. Auction చేసి లబ్ది దారులకు వీలైనంత తొందరగా పరిహారం అందించాలని ప్రయత్నాలు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో...

(అంతరాయం కొనసాగింపు)

ఇది ఒక రాష్ట్రానికి సంబంధించినది కాదు ఐదారు రాష్ట్రాలకు సంబంధించిన ఇష్యూ. తెలంగాణలో కొంతమంది హైకోర్టుకు వెళితే, హైకోర్టు దీనిని స్వీకరించి ఒక కమిటీ వేసి, కమిటీ ఆధ్వర్యంలో ఆస్తులన్నీ వేలం వేసి లబ్దిదారులకు చేకూర్చమంటే, ఈరోజు CID, ఏదైతే అగ్రిగోల్డ్‌కు సంబంధించిన అన్ని ఆస్తులను attach చేసి కోర్టుకు ఇచ్చారు.

(అంతరాయం కొనసాగింపు)

ఇంతసేపు ఎందుకు చెప్పానంటే, నేను ఒక మాట అడుగుతున్నాను. వ్యవహారం కోర్టులో ఉంది. ఉదయమే ముఖ్యమంత్రి గారి దగ్గరికి చాలామంది కమ్యూనిస్ట్ పార్టీ వాళ్లు, అగ్రిగోల్డ్ బాధితులందరూ వచ్చారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ బూడి ముత్యాల నాయుడు మైక్ లేకుండా మాట్లాడుతూ 'మేము మాట్లాడలేదు అధ్యక్షా, ఈవిధంగా మంత్రి గారికి మైక్ ఇవ్వడం చాలా అన్యాయం అధ్యక్షా' అని అన్నారు)

వారు ముఖ్యమంత్రి గారి దగ్గరకు వస్తే, మీరు ఇప్పుడే ఒప్పుకోండి. మీరు ఒప్పుకుంటే కోర్టుకు నచ్చజెప్పి, వెంటనే సీబిఐ ఎంక్వైరీ వేయడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. సీబిఐ ఎంక్వైరీ వేస్తే మాకు ఒక్క పైసా కూడా రాదు, చాలా ఇబ్బందులు వస్తాయని కమ్యూనిస్ట్ పార్టీ వాళ్లు, బాధితులు, లబ్దిదారులు ఈరోజు స్వయాన ముఖ్యమంత్రి గారికి చెప్పారు. అయినాసరే ముఖ్యమంత్రి గారు లేకపోయినా, ముఖ్యమంత్రి గారి తరపున ఈ సభలో నేను స్పష్టంగా హామీ ఇస్తున్నాను. విషయం కోర్టులో ఉంది. కోర్టుకు మనమందరం నచ్చచెపుదాం. ముఖ్యమంత్రితో లేఖ రాయిద్దాం.

(అంతరాయం కొనసాగింపు)

ఈ ఇష్యూను మేము ఎంత సీరియస్‌గా తీసుకున్నామంటే, ముఖ్యమంత్రి గారు కేబినెట్‌లో ఒక నిర్ణయం తీసుకొని ప్రత్యేక కోర్టు పెట్టి అవసరమైతే ఒక లేఖ రాసి High Court CJ దగ్గరకు వెళ్లి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయమని నేనే కోరుతానని ఒక మంచి ఉద్దేశంతో ముందుకు వెళుతుంటే కావాలని ఈరోజు అడ్డగోలుగా వాదిస్తున్నారు.

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బూడి ముత్యాల నాయుడు గారు మైక్ లేకుండా మాట్లాడుతూ 'మమ్మల్ని మాట్లాడనిస్తే నిజాలు బయటికి వస్తాయి' అని అన్నారు)

ఈరోజు మీరు ఒప్పుకోండి, మీరు బాధ్యత తీసుకోండి, వైఎస్సార్ పార్టీ తరఫున జగన్మోహన్ రెడ్డి గారు బాధ్యత తీసుకుంటే ఈరోజు సీబిఐకి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు. అయితే వ్యవహారం కోర్టులో ఉంది. మీరే కోర్టుకు చెప్పండి సీబిఐకి అప్పచెప్పమంటే రెండో ఆలోచన లేకుండా ఒక్క నిమిషం కూడా వెనుకడుగు వేయకుండా సీబిఐకి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు. కానీ సీబిఐకి ఇస్తే గతంలో మనం కేసులను చూశాం.

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి మైక్ లేకుండా మాట్లాడుతూ 'మా వర్షన్‌ను చెప్పనీయండి అధ్యక్షా, ఇదేమి న్యాయం అధ్యక్షా, ఇది అన్యాయం అధ్యక్షా' అని అన్నారు)

ఈరోజు 40 లక్షల మంది చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఏవిధంగానైనాసరే, వీలైనంత తొందరగా ప్రత్యేక కోర్టు పెట్టి, అవసరమైతే ముఖ్యమంత్రి గారు CJ కు రిక్వెస్ట్ చేసి ఈ వ్యవహారాన్ని ఒక కొలిక్కి తెచ్చి లబ్దిదారులకు న్యాయం చేయాలని చూస్తున్నాం. మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) ప్రతి విషయంలో కూడా ముఖ్యమంత్రి గారిని విమర్శించడం తప్ప ఇంకొకటి లేదు.

(అంతరాయం కొనసాగింపు)

మీరు సలహాలు ఇవ్వండి. సీబిఐకి ఇస్తే న్యాయం జరుగుతుందంటే ఈ ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ బూడి ముత్యాల నాయుడు మైక్ లేకుండా మరలా మాట్లాడుతూ 'సీబిఐకి సిద్ధంగా ఉన్నారా అచ్చెన్నాయుడు గారు?' 'సీబిఐకి సిద్ధంగా ఉన్నారా మంత్రి గారు?' అని అన్నారు)

మంచి సలహాలు ఉంటే దయచేసి ఇవ్వండని ప్రతిపక్ష పార్టీకి, ప్రతిపక్ష నాయకుడికి కోరుతున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మనకు లబ్దిదారులు ఉన్నారో వారికి న్యాయం జరుగుతుందంటే అలాంటి సలహాలు ఇవ్వాలి తప్ప ప్రారంభంలోనే ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాట్లాడడం మంచి విధానం కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి మైక్ లేకుండా మరలా మాట్లాడుతూ 'మా వర్షన్‌ను చెప్పనీయండి అధ్యక్షా, మా వర్షన్ వినరా? వారికే మైక్ ఇచ్చి ఇష్యూను క్లోజ్ చేయండి' అని అన్నారు)

ఎవరైతే అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారో, వారిపట్ల చిత్తశుద్ధితో పనిచేసి వీలైన తొందరగా ఈ సమస్యకి పరిష్కారం చూపాలని ప్రయత్నం చేస్తున్నాం. ఏదైన అదనంగా సమాచారం ఉంటే మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) ఇవ్వండి. దానిని కూడా స్వీకరిస్తాం తప్ప రాజకీయంగా ప్రతి విషయంలో విమర్శించినట్టుగా ఈ విమర్శను అంశంలో కూడా రాజకీయ విమర్శ చేసి ఈ కేసును మీరు నీరు కార్చొద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షానికి తెలియజేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, స్పీచ్ నేను మాట్లాడుతున్నానో, ఆయన (మంత్రి అచ్చెన్నాయుడు గారిని ఉద్దేశించి) మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు. క్లారిఫికేషన్‌కు ఇంతసేపు సమయం ఇస్తే, నిజంగా ఏమీ జరగని దానికి ఇంత టైం ఇస్తుంటే, ఈ చట్ట సభలో ఈ అంశంపై ఏమి నిర్ణయం జరుగుతుదోనని 40 లక్షల మంది బాధితుల కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి.

అదేవిధంగా ఎంత దారుణంగా ఈ సీఐడి ఎంక్వైరీలు జరుగుతున్నాయంటే, ఏ రకంగా చంద్రబాబు నాయుడు గారి ఒత్తిడి పనిచేస్తుందంటే అగ్రిగోల్డ్ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాల్సిన అవసరం కూడా లేదని సీఐడీ అధికారులే హైకోర్టులో వివరిస్తున్నారు.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'షేం..., షేం..., షేం...' అని అన్నారు)

ఇంత కన్నా దారుణం ఏదీ ఉండదు.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

చివరకు ఎలా ఉందంటే అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఈ కేసును నీరుకారుస్తుందని అగ్రిగోల్డ్ వినియోగదారులు, ఏజెంట్ల సంక్షేమ సంఘం అందరూ కూడా హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం వేశారు. సీబిఐ దర్యాప్తును ఆదేశించమని హైకోర్టులో వారంతా కోరారు.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

(ఈ సందర్భంలో కార్మిక, ఉపాధి శాఖ మంత్రి శ్రీ అచ్చెన్నాయుడు గారు మైక్ లేకుండా మాట్లాడుతూ 'హైకోర్టు ఏమి చెప్పిందో అది చెప్పండి' అని అన్నారు)

అదే జరుగుతోంది. ఈ ఎంక్వైరి ఎంత దారుణంగా జరుగుతుందనడానికి, ఎక్కువ సమయం తీసుకోకుండా చిన్న చిన్న ఉదాహరణలు చెబుతాను. జీవో నెం.23 అని ఇచ్చారు, దానిని గమనించినట్లైతే attachments for notifications లలో జీవో నెం.23, తేదీః 20-02-2015 న ఇచ్చారు.

(ఈ సందర్భంలో మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకుడు జీఓ ప్రతిని సభకు చూపించారు)

ఈ జీఓ కాపీని చూస్తే బాగుంటుంది. ఈ అటాచ్‌మెంట్లు Annexure-I, Annexure-II, Annexure-III, ఈ అగ్రిగోల్డ్ ఆస్తులను ఎక్కడెక్కడ అటాచ్ చేస్తున్నామని ఇచ్చారు. ఈ properties ఈ మాదిరిగా display చేశారు. ఈ జీ.ఓ.నెంః23 లో ఈ properties ఎక్కడైతే display చేశారో ఎక్కడా కూడా, సీతారాం అవ్వాస్ ఈయన అగ్రిగోల్డ్‌కు సంబంధించిన చైర్మన్ తమ్ముడు. చైర్మన్ వెంకటరమణా రావు అవ్వాస్ తమ్ముడు సీతారాం అవ్వాస్ అధ్యక్షా. ఈయన మొన్నటి దాకా అగ్రిగోల్డ్ సంస్థకు వైస్ చైర్మన్‌గా ఉన్నాడు. సీఐడీల చేత ఎంక్వైరీలు జరుగుతున్నాయి, కోర్టులో కూడా జరుగుతున్నాయి.

**05.50PM (40)**

ఈ సీతారాం అవ్వాస్  అనే ఆయనకి 1 ఎకరం 12 సెంట్లు తిరుపతి మెయిన్‌రోడ్లో వెంకటాద్రి హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ పేరుతో ఉంది. ఈ వెంకటాద్రి హోటల్స్ సంస్థకి సంబంధించిన ఈ ప్రోపర్టీ ఇంతకుముందు చూపించిన జీవో నెం.23 annexuresలో ఎక్కడా కూడా లేదు. ఈ పెద్దమనిషి 10.08.2015లో ఎంక్వైరీ జరుగుతుండగానే, ఆగష్టులో ఈ ప్రాపర్టీని 14కోట్లకు అమ్మేశాడు. ఈ సీతారాం అవ్వాస్  అనే ఆయన వైస్‌ఛైర్మన్‌గా ఈసంస్థకు మొన్నటివరకూ ఉన్నాడు. ఆయన మన కళ్లముందే అమ్మేశాడు. ఇదిగోండి ఆయన అమ్మిన సేల్‌డీడ్ కాపీ (ఒక సేల్ డీడ్‌కాపీని సభకు చూపించారు)మూడు భాగాలు చేసి అమ్మేశాడు. వాటికి సంబంధించిని సేల్‌డీడ్ కాపీస్. ఇంకొక కాపీ ఇదిగోండి.

ఇదేవిధంగా ఇంకొక విషయం కూడా చెప్పాలి. మొన్నటి వరకూ వైస్‌ఛైర్మన్‌గా ఉన్న ఈ సీతారాం అవ్వాస్  అనే వ్యక్తిని అరెస్టు చెయ్యలేదు. అదేవిధంగా ఇంకొక ఉదాహరణ ఇదే రకంగా అగ్రిగోల్డ్ గ్రూప్‌కి సంబంధించిన కంపెనీ  రామ్ అవ్వాస్  రిసార్ట్స్ అండ్ హోటల్స్ లిమిటెడ్. ఇది సాక్షాత్తూ వాళ్ల గ్రూప్ కంపెనీ.

(శ్రీ కె.అచ్చెన్నాయుడు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

ఇది వాళ్ల గ్రూప్ కంపెనీ అని చెప్పి ధ్రువీకరిస్తూ వాళ్ల వెబ్‌సైట్‌లోనే మెన్షన్ చేశారు. వాళ్లు మెన్షన్ చేసిన కాపీ ఇది. అధ్యక్షా, ఇక్కడ....(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః యెస్ మినిస్టర్ గారూ,

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా)ః ఏమిటి అధ్యక్షా, ఇది?

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చెబుతున్నారు. మంచి విషయాలు చెబుతున్నారు నేను ఏమీ కాదనడం లేదు.

(ముందు వినండి అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

ఇది చాలా రాష్ట్రాలకు సంబంధించినటువంటి ఇష్యూ. నేను కాదు అనడం లేదు. ఏవైతే విషయాలు సి.ఐ.డి మరియు ప్రభుత్వం దృష్టికి వచ్చాయో, ఎవరైతే లబ్దిదారులు ప్రభుత్వం దృష్టిలో పెట్టారో, అవన్నీ కూడా అటాచ్ చేశాం. ఇవన్నీ కరెక్టు. దయుంచి మీ దగ్గర ఇంకా ఎవరైనా సరే అగ్రిగోల్డ్‌లో ఉన్నటువంటి ఈ పేర్లు కానీ, వీళ్లకి సంబంధించినటువంటి వ్యక్తుల పేర్లు కానీ, ఎక్కడైనా దూరంగా లింకులతో ఉన్నటువంటి పేర్లు కానీ మీ దగ్గర, ప్రతిపక్షనాయకుల దగ్గరే కాదు, ఎవరిదగ్గర ఉన్నా సరే సమాచారం మాకు ఇవ్వండి.

(చెప్పింది వినండి, వింటే అర్థం అవుతుంది అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మా దగ్గర ఉన్నంతవరకూ ప్రతీ ఆస్తిని కూడా అటాచ్ చేశాం. మా దగ్గర సమాచారం లేకుండా... మీ దగ్గర ఎవరిదగ్గరైనా సరే ఇప్పుడు చదివిన పేర్లే కాదు ఇంకా ఎక్కడైనా సరే లింక్ డాక్యుమెంట్లు ఉన్నా సరే వీటికి సంబంధించినటువంటి ఏ ఆస్తి ఎక్కడ ఉన్నాసరే మాకు ఇవ్వండి.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

చట్టాలని మార్చైనా సరే అటాచ్ చెయ్యడానికి ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు. ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా చెబుతుంది. ఏదైనా సరే ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి అగ్రిగోల్డ్ బాధితులకి వీలైనంత తొందరగా ఈరోజు మనం సెటిల్ చేసి న్యాయం చెయ్యాలని చెప్పి ఈ కార్యక్రమం చేస్తున్నాం. ఈరోజు మీరు చెప్పారు. ఇంకా ఏదైనా ఉంటే మాదృష్టికి తీసుకురండి. తప్పనిసరిగా దానిమీద కూడా మేము అటాచ్ చెయ్యడానికి ఎటువంటి అభ్యంతరం మాకు లేదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారికి ఎందుకో తొందర, తొందరగా ఉంది. చెబుతుంటే విని ఆ తరువాత రిప్లై ఇస్తే తనకి బాగా అర్థం అవుతుంది. అయినా కానీ ఎందుకో ఇన్నిసార్లు అడ్డం పడుతున్నారంటే, ఎందుకు అంతలా అడ్డం పడుతున్నారో ప్రజలకి కూడా బాగా అర్థం అవుతుంది. అధ్యక్షా, ఇంతకుముందు నేను చెప్పినట్టే ఈ రామ్ అవ్వాస్ రిసార్ట్స్ అండ్ హోటల్స్ లిమిటెడ్ అగ్రిగోల్డ్‌కి సంబంధించిన గ్రూప్ కంపెనీ. గ్రూప్ కంపెనీ అని చెప్పి ఎవిడెన్స్ చూపిస్తున్నాను. ఈ రామ్ అవ్వాస్ రిసార్ట్స్ అండ్ హోటల్స్ లిమిటెడ్‌లో డైరక్టర్‌గా ఉన్న కొనుకుల్లు ఉదయ్‌దినకర్ అనే ఈయన సాక్షాత్తుగా మన మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గారి భార్యకి భూములు అమ్మాడు.

(ప్రతిపక్షసభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

(శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మైకు కనెక్ట్ చెయ్యాల్సిందిగా కోరసాగారు)

వాటికి సంబంధించిన సేల్‌డీడ్ (సేల్‌డీడ్ సభకు చూపించారు) అది కూడా అమ్మింది మీరు జీవో నెం.23 అటాచ్ చేస్తూ మీరు ఇచ్చిన జీవో కాపీ అటాచ్ చేస్తూ ఇచ్చింది 20.02.2015 మంత్రిగారి భార్య ఉదయ్‌దినకర్ దగ్గర నుంచి కొనుగోలు చేసింది 19.01.2015 అంటే కరెక్టుగా ఒక నెల క్రిందట. ఈ జీవో రాకముందు ఒక నెల క్రిందట ...(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః యెస్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా)ః చెప్పింది వినండి అధ్యక్షా..

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా..

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ వినండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులకు వాస్తవాలు మాట్లాడటం జన్మతః అలవాటు లేదు. అవాస్తవాలు మాట్లాడటం, అవాస్తవాలని సభ దృష్టికి కూడా తీసుకువస్తున్నారు. ఆ కొనుకొల్లు ఉదయ్‌దినకర్ ఆయన ఎక్కడైనా మేము కొన్నటువంటి ప్రాపర్టీ, మా కంపెనీ కానీ, మా కంపెనీలో డైరక్టర్ అయినటువంటి నా వైఫ్ కానీ అగ్రీగోల్డ్ ప్రాపర్టీ కానీ, అగ్రీగోల్డ్ సంస్థలకు సంబంధించినటువంటి ప్రాపర్టీ కానీ, సీజ్‌డ్ కానీ, అటాచ్డ్ ప్రాపర్టీ కానీ ఎక్కడైనా కొన్నట్టు సీజ్డ్‌లో ఉంటే నాకు ఉన్న ప్రాపర్టీస్ మొత్తం ఈ నిమిషంలో మీకు రాసిస్తాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

రెండవది ఈ కొనుకొల్లు ఉదయ్‌దినకర్ 31.07.2014లో వారు కొనుక్కున్నారు. వారు ఎంప్లాయ్. గతంలో హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకులో పనిచేశారు. తరువాత ఐసిఐసిఐ ప్రొడెన్షియల్ బ్యాంక్‌లో పనిచేశారు. వారి

వైఫ్‌కూడా విజయవాడలో శాతవాహన కాలేజ్‌లో ఎయిడెడ్ ఎంప్లాయర్‌గా పనిచేస్తున్నారు. ఈ ఉదయ్‌దినకర్ రూ. 10లక్షల 85వేలు సాలరీ తీసుకుని ఉద్యోగం చేస్తున్నాడు. ఇది ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్స్‌లో కూడా ఉంది. వారు కొనుక్కున్న భూమి అమ్మినటువంటిది కూడా ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్స్‌లో సబ్‌మిట్ చేశారు. ఈ విధంగా జగన్మోహన్‌రెడ్డిగారు అవాస్తవంగా ఒక పేపర్ తీసుకువచ్చి నామీద ఈరోజు కాదు మొదటిరోజు నుంచి ఆ అవినీతి సాక్షి పత్రిక, ఆ అవినీతి సాక్షి ఛానల్ నా పేరు రాయందే ఆ పత్రికకు నిద్రపట్టదు. ఆ జగన్మోహన్‌రెడ్డికి నిద్రపట్టదు. రోజు నామీద న్యూస్ రాయాల్సిందే. మేము వాస్తవాలను విమర్శిస్తాము. నేను విమర్శించిన మరుసటి రోజే నామీద ఏదో ఒక కథనం రాయందే ఆ పత్రికకు నిద్రపట్టదు. ఆ ఛానల్‌కి నిద్రపట్టదు. జగన్మోహన్‌రెడ్డిగారికి అంతకన్నా నిద్రపట్టదు. దీంట్లో ఏమైనా వాస్తవం లేకపోతే మీరు దేనికంటే దానికి బద్ధుడినవుతాను. మీరు దానికి బద్ధుడు అవుతారా? నామీద అనేక ఆరోపణలు గతంలో చేశారు. దేనికి నిలబడలేదు. దీనికైనా నిలబడండి. ఎక్కడ లింక్ ఉన్నా, మీకు దమ్ము, ధైర్యం ఉంటే దీనికి ఎక్కడ లింక్ ఉన్నా నేను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. మీకు లాగా ఎంగిలి మెతుకులకు పాల్పడవలసిన, కక్కుర్తి పడవలసిన అవసరం నాకు లేదు అని మీకు తెలియజేస్తున్నాను.

(షేమ్, షేమ్ అని అధికారపక్షసభ్యులు అనసాగారు)

గౌరవ ప్రతిపక్షనాయకులు మన జగన్మోహన్‌రెడ్డి గారిని, వాస్తవాలు కూడా కొన్ని మాట్లాడితే రాష్ట్ర ప్రజలు గౌరవిస్తారు. నిత్యం అవాస్తవాలు మాట్లాడితే ఆ గౌరవం ఉండదు. జగన్మోహన్‌రెడ్డిగారూ, మీరు చెప్పింది నేను విన్నాను. మీ దగ్గర ఏం పేపర్లు ఉన్నాయో, నా దగ్గర అంతకన్నా ఎక్కువ ఉన్నాయి. సెంట్రల్‌గవర్నమెంటుకి సబ్‌మిట్ చేసిన ఇన్‌కంట్యాక్స్ రిటర్న్స్‌తో సహా నా దగ్గర ఉన్నాయి జగన్మోహన్‌రెడ్డిగారూ. మీరు ఈ రాష్ట్ర ప్రజలకి అవాస్తవాలు చెబితే మేము చూస్తూ ఊరుకోం. మేము కూడా వాస్తవాలు ప్రజలకి చెప్పాలి.

రెండవది, కంపెనీ తరపున 14ఎకరాలుకొన్నాం. 14 ఎకరాలు మేం కొన్నప్పుడు అక్టోబరులో టోకెన్ అడ్వాన్స్ ఇచ్చారు. వారు చెప్పినట్టే 19.01.2015న రిజిష్టర్ చేసుకున్నారు. రెండవది మంత్రి ప్రగడ విజయ్‌కుమార్ రెండు ఎకరాల 60సెంట్లు ఒకటి, 57సెంట్లు ఒకటి, 28.02.2010లో వాళ్లు కొనుక్కున్నారు.

**6.00pm (41)**

వాళ్లు 2010వ సంవత్సరంలో కొనుక్కొని మాకు 17.04.2015న రిజిస్టర్ చేశారు. వాళ్లు 2010లో కొనుకున్నారు. మాకు వచ్చేసరికి మా కంపెనీ తరపున డైరెక్టర్‌కు 2015వ సంవత్సరంలో రిజిస్టర్ చేశారు. మూడవది, బండ్ల శ్రీనివాసరావు అయిదు ఎకరాల నలభై నాలుగు సెంట్లు. ఇవి 17.04 న మాకు రిజిస్టర్ చేశారు. వాళ్లు 31.01.2014న కొనుకున్నారు. వాళ్ల ఆదాయం ఏమిటి అంటే వాళ్లు కాటన్, చిల్లీస్ కమీషన్ ఏజెంట్స్. ఇన్‌కం టాక్స్ రిటర్న్‌ల్లో నా దగ్గర పేపర్ కాదు. మీరు నెట్‌లోకి వెళ్లినా పూర్తి ఎవిడెన్స్ ఉంటుంది. ఎవరైనా వెళ్లి నెట్‌లో చూసుకోవచ్చు. ఈవిధంగా నేను ఆరు ఎకరాల పంతొమ్మిది సెంట్లు కొనడం జరిగింది. యాభై ఎనిమిది సెంట్లు ఒకటి, రెండు ఎకరాల 60సెంట్లు ఒకటి , ఐదు ఎకరాల నలబై నాలుగు సెంట్లు ఒకటి కొని కంపెనీ డైరెక్టర్ పేరుపైన కొనుగోలు చేయడం జరిగింది. ఇది వాస్తవం. మేము ఎక్కడా కూడా సీజ్‌డ్ ప్రాపర్టీ, అటాచడ్ ప్రాపర్టీనో, లేకపోతే అగ్రిగోల్డ్‌కు సంబంధించినదో, సంబంధిత కంపెనీలదో కొనాల్సినంత కక్కు ర్తి మాకు లేదు. కనుక ఈ రోజు కంపెనీ డైరెక్టరుగా నా భార్య పేరు మీద రిజిస్టర్ చేసుకున్నాం. లీగల్‌గా అన్ని క్లియర్‌గా చూసుకున్నాం. ఇప్పుడైనా ఒక్కటే చెబుతున్నాను. మేము తీసుకునే దానికి మాకు లీగల్ న్యాయనిపుణుల సలహాలు తీసుకొని, అడ్వకేట్ సలహా తీసుకొని మేము కొనుగోలు చేశాం. ఎక్కడైనా దానికి లింకు ఉందా? ఉందంటే నేను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. ఎక్కడైనా 0.1శాతం అగ్రిగోల్డ్‌కు గానీ, కంపెనీలకు గానీ ఎక్కడైనా సంబంధం ఉందా? ఆ ప్రాపర్టీనే కాదు ఇంకా ఫైన్ కట్టడానికి నేను సిద్ధం. నేను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. జగన్మోహన్‌రెడ్డిగారూ మీరు అవాస్తవాలు మాట్లాడకండి. ఒకసారి character కూడా చూసుకోండి జగన్మోహన్‌రెడ్డిగారూ. మీకు లాగా నేను బినామీల సృష్టికర్తను కాదు. బినామీల పితామహుడను కాదు. అవాస్తవాలు సభలో మాట్లాడేవాడిని కాదు. వాస్తవంగా ఈరోజు పబ్లిక్‌లో గానీ అగ్రిగోల్డ్ బాధితులు అనుకున్నటువంటిది ఈ సభ దృష్టికి తీసుకురావాలి. 2004 నుంచి 2014లో వాళ్ల నాయన గారు దగ్గర నుంచి పదేళ్ల కాలంలో అగ్రిగోల్డ్ డెవలప్ అయ్యింది. సోనియాగాంధి దగ్గరకు వాళ్ల నాయన మేనేజ్‌మెంట్‌ను తీసుకువెళ్లి పరిచయం చేశాడు. కాదనిచెప్పమనండీ.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి "దానికి దీనికి లింక్ ఏమిటి సార్" అని అన్నారు.)

ధైర్యం ఉంటే, అగ్రిగోల్డ్ మెనేజ్‌మెంట్‌ను సోనియాగాంధి దగ్గరకు తీసుకువెళ్లి పరిచయం చేసింది వాస్తవం కాదా అనేది చెప్పమనండి. రెండవది, అగ్రిగోల్డ్ కంపెనీ పేరు మీద మీ నాయన గారు ముఖ్యమంత్రిగా

ఉన్నప్పుడు ఎన్ని ఎసైన్డ్ భూములు క్లియర్ చేసి అగ్రిగోల్డ్ భూముల పేరు మీద రిజిష్టర్ చేశారో మీకు ధైర్యముంటే వెరిఫై చేయమనండి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఈరోజు మీకు ధైర్యం ఉంటే వెరిఫైచేయమనండి. అదేవిధంగా ఈరోజు డిపాజిట్లు అని ఒకటి చెబుతున్నారు. పబ్లిక్‌లో డిస్కషన్ ఇది. నా మాట కాదు. పబ్లిక్‌లో అగ్రిగోల్డ్ బాధితులు ఎవరైతే ఉన్నారో వారి మాట కూడా ఈ సభ దృష్టికి తీసుకురావాలి. అగ్రిగోల్డ్ బాధితులు 32లక్షలు గానీ 40లక్షల మంది గానీ ఉన్నారు. అది వాస్తవం. నేనే ప్రెస్‌లో చాలాసార్లు మాట్లాడాను. 32లక్షల మందిని కాపాడే బాధ్యత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానిది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానిది కాదు. మోసం చేయడానికి నీతి నీజాయితీగా అగ్రిగోల్డ్ ఆస్తులు ఎక్కడ ఉన్నా అమ్మి బాధితులకు న్యాయం చేస్తానని ప్రెస్‌మీట్ పెట్టిన దాఖలాలు కూడా ఉన్నాయి. అనేకసార్లు పెట్టాను. ఈరోజు రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులందరూ అనుకుంటున్న మాట. జగన్మోహన్‌రెడ్డి గారు గానీ, వారి పార్టీలో పోటీ చేసినటువంటి వాళ్లు గానీ అధికారంలో ఉన్నటువంటి వాళ్లు గానీ అనేకసార్లు అగ్రిగోల్డ్ యాజమాన్యం మీద వత్తిడి చేసి వాళ్ల పార్టీ కార్యకలాపాలకు కావచ్చు. ఎన్నికలకు కావచ్చు ఉపయోగించుకున్నారు.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు కంబాల జోగులు ఏమిటి సార్ అని అన్నారు)

వాళ్లు గతంలో అనేక సార్లు ఎలక్షన్‌లో పోటీ చేసిన వాళ్లు కావచ్చు. నిన్న 2014వ సంవత్సరంలో ఎలక్షన్‌కు పోయినప్పుడు కావచ్చు. వత్తిడి చేసి వందల కోట్ల రూపాయలు అగ్రిగోల్డ్ డబ్బులు కాజేశారన్న మాట ఈరోజు బ్రహ్మాండంగా అగ్రిగోల్డ్ బాధితులు చెబుతున్నారు. ఇది వాస్తవం కాదంటారా? మీరు చెప్పండీ. అనేక వత్తిడులు మీరే చేశారంట..

(కొందరు అధికార పక్ష సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

అగ్రిగోల్డ్ బాధితులు వాస్తవాలు చెబుతున్న మాట. పబ్లిక్‌లో డిస్కషన్ .. జగన్మోహన్‌రెడ్డిగారూ, ఇప్పుడైనా వాస్తవాలు మాట్లాడండీ. అవాస్తవాలు మాట్లాడకండి. ఇదిగో నా పేపర్. నా దగ్గర పేపర్ ఉంది. మీ దగ్గర పేపర్ ఉంది. ఇన్‌కం టాక్స్ రిటర్న్స్‌లో ఉన్న పేపర్లు కూడా ఉన్నాయి. I am ready. ఈరోజు నేను ఒక్కటే చెబుతున్నాను జగన్మోహన్‌రెడ్డి గారూ. సభా సాక్షిగా చెబుతున్నాను. నామీద గతంలో రాజధాని భూముల గురించి ఆరోపణలు చేశారు. మీరు పారిపోయారు. మా నాయకుడు మీకు స్పష్టంగా సవాలు చేశారు.

(ఆ సందర్భంలో శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సార్ సార్ అని అన్నారు)

మీరు నిలబడలేదు. నేను దేనికైనారెడీ. ఆరోజు కూడా నేను రెడీగా ఉన్నానని చెప్పాను. మీరు నిలబడలేదు. ఈరోజైనా నిలబడండీ. మాకు సంబంధించి చిన్న లింక్ అగ్రిగోల్డ్ గురించి దొరికినా నామీద మీరు ఏదైతే ఆరోపణలు చేస్తున్నారో, ఆ భూములు వదులుకోవడానికి సిద్దంగా ఉన్నాను. ఇంకా మీరు ఏ పెనాల్టీ వేసినా కూడా భరించడానికి సిద్దంగా ఉన్నాను.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి : సంతోషం అధ్యక్షా, మంత్రిగారు ఒప్పుకున్నారు.

(ఆ సందర్భంలో కొందరు అధికార పక్ష సభ్యులు దొంగ దొంగ అని అన్నారు)

తన భార్య వెంకాయమ్మ పేరుతో కరెక్టుగా 19.01.2015న కొనుగోలు చేశామని మంత్రిగారు ఒప్పుకున్నారు. సంతోషం అధ్యక్షా. ఎందుకు ఈ మాట చెబుతున్నానంటే, ఇది తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు గారు ఇష్యూ చేసిన జీవో. అగ్రిగోల్డ్ కు సంబంధించిన ప్రాపర్టీలన్నీ అటాచ్ చేస్తూ, (పేపర్ ప్రతిని సభకు చూపిస్తు) ఈలిస్ట్‌లో ఎక్కడా కూడా మంత్రి గారికి సంబంధించిన ప్రాపర్టి లేదు. అదే కదా సార్ మేము అడిగేది. మంత్రిగారు ఏదైతే ప్రాపర్టీ ఒక నెల కిందట అమ్మారో ఆ ప్రాపర్టీ అటాచ్‌మెంట్‌లో లేదు.

(ఆ సందర్భంలో అధికార పార్టీ నుంచి శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

అదేరకంగా ఇంకొకటి.. ఈ ఉదయ్‌దినకర్ ఏవరైతే వాళ్ల గ్రూప్ కంపెనీలకు సంబంధించించిన డైరెక్టర్ ఎవరైతే మంత్రిగారికి భూములు అమ్మాడో ఆయననూ సిఐడి వాళ్లు అరెస్ట్ చేయలేదు. అరెస్టు చేసింది ఒక ఐదు మందిని, అది కూడా వేరే వాళ్లను. వీళ్ల ఇద్దరినీ అరెస్టు చేయలేదు. ఆ రెండు ప్రాపర్టీలు కూడా జీవో నెం 23లో ఉన్నాయని ఇంతకు ముందు చూపించాను. ఈ రెండు ప్రాపర్టీలు జీవో నెం 23లో ఎక్కడా లే వు. మరి ఏకంగా అటాచ్‌మెంట్ చేస్తూ జీవో నెం 23 ఇష్యూ చేస్తే ఆ జీవో నెం 23లో ఇన్ని ప్రాపర్టీలు పెట్టారు. ఈ ప్రాపర్టీ ఎక్కడా కూడా లేదు. అదేమాదిరిగా... చిన్న చిన్న ఉదాహరణలు చెప్పాను. నేను లోతుగా పోదల్చుకోలేదు. అందుకనే చిన్న చిన్న గా చెబుతున్నాను. అదేమాదిరిగా ఇది ఒక్కసారి చూస్తే యనమల రామకృష్ణుడు గారు డెక్కన్ క్రానికల్‌లో ఇచ్చిన స్టేట్‌మెంట్. Face చాలా బాగుంది. అందంగా చక్కగా ఉన్నారని చెబుతున్నాను. 17.01.2015 యనమల రామకృష్ణుడు గారు మాట్లాడుతూ Mr. Yanamala said “that the Agri-Gold has 16,000 acres of land in 7 States and the Government is taking legal opinion of attaching this land.” He said the Company has 30Lakh subscribers and

500crore deposits in Commercial Banks and 70Crores in Non-Commercial Banks అని చెప్పడం జరిగింది. మన గౌరవనీయులైన యనమల రామకృష్ణుడు గారు దక్కన్ క్రానికల్ రిపోర్టర్‌తో మాట్లాడుతూ, ఈ కంపెనీకి బ్యాంక్ డిపాజిట్లలో రూ.500కోట్లు కమర్షియల్ బ్యాంకులు డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. 70కోట్లు నాన్ కమర్షియల్ బ్యాంకుల్లో డిపాజిట్లగా ఉన్నాయని 17.01.2015 న స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది మంత్రిగారు కూడా deny చేయరనుకుంటా. అయితే మంత్రిగారు ఈమాదిరిగా 570కోట్ల రూపాయలు సంబంధించిన డిపాజిట్లు బ్యాంకుల్లో ఉన్నాయని ఒకవైపున స్టేట్‌మెంట్ ఇస్తూ ఉన్నారు. మరోవైపున కోర్టుకు సంబంధించి గవర్నమెంట్‌కు సిఐడి అధికారులు ఏదైతే ఇచ్చారో దాని మీద కోర్టులో జడ్జిగారు పాస్ చేసిన కామెంట్లు చూస్తే ఫిబ్రవరిలో జడ్జ్ గారు అన్నారు. 22 బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి బ్యాంక్ అకౌంట్లు సీజ్ చేస్తే కేవలం 6లక్షలు మాత్రమే బ్యాంక్ అకౌంట్‌లో ఉన్నాయా అని చెప్పి కోర్టులో జడ్జ్ సిఐడి అధికారులను ఆక్షేపించినట్లుగా మనమంతా కూడా విన్నాం.

### సా. 6.10 (42)

జనవరి 17న మంత్రి గారు రూ.570 కోట్లు బ్యాంకు డిపాజిట్లలో ఉన్నాయని స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంత్రి గారంటే హి రెప్రజెంట్స్ ది గవర్నమెంట్. సిఐడి అంటే వాళ్ల చెప్పుచేతల్లో ఉండే డిపార్ట్‌మెంట్. అటువంటి మంత్రి గారు బ్యాంకు డిపాజిట్లలో రూ.570 కోట్లున్నాయని స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఫిబ్రవరిలో సిఐడి అధికారులు కోర్టుకు విన్నవించిన దానిపై కోర్టు ఆక్షేపణలు తెలుపుతూ కేవలం రూ. ఆరు లక్షలు మాత్రమే ఉన్నాయా అన్నది వాళ్ల ఆక్షేపణ. అదేమాదిరిగా వీళ్లు చెబుతున్న రూ.6,800 కోట్ల కంటే చాలా ఎక్కువ అమౌంట్ బాధితులు నష్టపోయారని బాగా అర్థమవుతుంది. అదేవిధంగా 32 లక్షల బాధిత కుటుంబాలున్నట్లు సిఐడి అధికారులు చెబుతున్న దానికంటే ఇంకా చాలా ఎక్కువ కుటుంబాలున్నాయి. కారణమేమంటే నేను మీకు దీన్ని చూపుతున్నాను. ఇది కస్టమర్లకు సిఐడి అధికార్లు పంపిన రిజిస్టర్డ్ పోస్ట్. ఈ రిజిస్టర్డ్ పోస్ట్ పంపించిన వారు పి.ఆర్.వి.రమణా రెడ్డి, డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఏఎమ్‌సి కాంప్లెక్స్, సెకండ్ ఫ్లోర్, విజయవాడ నుంచి వచ్చింది. పంపించింది ఎవరికంటే బంగారు జనార్థన రెడ్డి, కమలాపురం విలేజ్, కేశవపురం పోస్ట్, గార్లదిన్నె మండలం, అనంతపురం జిల్లా. వీళ్లకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సిబిసిఐడి అధికారులు పంపించారు. ఇలా పంపించి అగ్రిగోల్డ్ పరివార్ అనే డిపాజిట్ల మీద వీళ్లు ఎంక్వయిరీ చేస్తున్నారు. ఈ అగ్రిగోల్డ్ పరివార్ అనే సంస్థ అగ్రిగోల్డ్ పరివార్ ప్రాజెక్ట్స్ పేరుతోనే కాకుండా వీళ్లు ఎస్ఎస్‌పి - శ్రియ స్టాండర్డ్స్ ప్రాజెక్ట్స్ పేరుతోనూ, ఇఎస్‌పీ -ఎకో స్టాండర్డ్స్ ప్రాజెక్ట్స్ పేరుతోనూ డిపాజిట్లు సేకరించారు. కాని ఇన్వెస్టిగేటింగ్ అధికారి ఎవరైతే ఉన్నారో, రిజిస్టర్డ్ పోస్టులు ఎవరైతే ఈ బాధితులకు పంపించారో అవి కేవలం పరివార్ స్టాండర్డ్స్ ప్రాజెక్ట్స్‌కు సంబంధించిన

అంశంలో మాత్రమే పంపించారు. కాని శ్రియా స్టాండర్డ్స్ ప్రాజెక్ట్స్‌కు సంబంధించిన అంశంలో బాధిత కుటుంబాలకు ఎటువంటి రిజిస్టర్డ్ పోస్టు పోలేదు. అలాగే ఎకో స్టాండర్డ్స్ ప్రాజెక్ట్స్‌కు సంబంధించిన అంశంలో కాని రిజిస్టర్డ్ పోస్టులు పోలేదు. పోనీ, ఆ అధికారి కూడా ఇన్‌ఫర్మేషన్ కలెక్ట్ చేసుకోవడానికి ఎక్కడికెళ్లారంటే అగ్రిగోల్డ్ హెడ్ ఆఫీసుకు పోయి వాళ్లతో మాట్లాడి వాళ్ల దగ్గర్నుంచి ఇన్‌ఫర్మేషన్ కలెక్ట్ చేసుకుంటున్నారు. అది కూడా వాళ్లవాళ్లే చెప్పారు. నిజంగా లోతుకుపోవాలనుకుంటే ఈ శ్రియా స్టాండర్డ్స్ ప్రాజెక్ట్స్, ఎకో స్టాండర్డ్స్ ప్రాజెక్ట్స్‌కు సంబంధించిన డిపాజిట్‌దారులను కూడా మనం పిక్చర్‌లోకి తీసుకొస్తే ఇప్పుడు వీళ్లు చెబుతున్న రూ.6,800 కోట్ల మొత్తం ఇంకా పైకి పోతుంది. అట్లాగే ఇప్పుడు వీళ్లు చెబుతున్న డిపాజిట్‌దార్ల సంఖ్య కూడా ఇంకా పెరిగిపోతుంది. నేను ఇవన్నీ చెప్పడానికి కారణమేమంటే ప్రస్తుతం జరుగుతున్న ఎంక్వయిరీ సరిగా జరగడం లేదు కాబట్టి బాధితులకు న్యాయం జరగాలంటే సిబిఐ చేత ఎంక్వయిరీ జరిపించాలన్న అవసరం ఎంతుందన్నది చెప్పడానికే నేను ఇవన్నీ కోట్ చేసి చెబుతున్నాను.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం చెప్పాల్సిన అవసరముంది. ఎవరైతే ఎంక్వయిరీ చేస్తున్నారో ఆ సిఐడి అధికార్లు ఎక్కువగా అగ్రిఫామ్‌ల్యాండ్స్ సంస్థ వరకే ఎంక్వయిరీలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. అగ్రి గోల్డ్స్ వారికున్న సీడ్స్ ఫ్యాక్టరీస్, ఫుడ్ ఫ్యాక్టరీస్, మిల్క్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీస్, వాళ్లకున్న ఆర్గానిక్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీస్, హెల్త్‌కేర్ ఇండస్ట్రీస్,పవర్ జనరేషన్‌కు సంబంధించిన ఫ్యాక్టరీలు, టూరిజం ఇండస్ట్రీలు, హోటల్స్ అండ్ రిసార్ట్స్, టెంపుల్ టూరిజం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్స్, మీరా కెమికల్స్ వీటన్నిటి మీద ఎంక్వయిరీలకు పోవడం లేదు. మొన్న బాధితులు కోర్టు దృష్టికి తీసుకొచ్చిందేమంటే క్లైరియంట్ అని ప్రకాశం జిల్లాలో ఉన్న 12 మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మెషనరీని అమ్మేశారు. అప్పుడు బాధితులు దానిని ఫోటోలు తీసి కోర్టుకు సబ్మిట్ చేస్తే కోర్టు సిఐడి అధికారుల మీద ఆక్షేపణ తెలిపింది. ఎంక్వయిరీ సరిగా జరగడం లేదన్నదానికి ఉదాహరణగా ఇవన్నీ చెబుతున్నాను. అందుకే ఈ విషయంలో బాధితులకు న్యాయం జరగాలంటే సిబిఐ చేత ఎంక్వయిరీ జరిపించాలి. ఎంక్వయిరీ జరిపించేటప్పుడు కూడా ఎలక్షన్లు అయినప్పట్నుంచి ఈ సంస్థ కంపెనీలు, ఈ సంస్థ డైరెక్టర్లు అమ్మిన ఆస్తులన్నీ సిబిఐ ఎంక్వయిరీ పరిధిలోకి వచ్చేలా చూడాలి. వీళ్లకు దాదాపుగా 155 గ్రూప్ కంపెనీలున్నాయి. అగ్రిగోల్డ్ కంపెనీకి చెందినాయన కొడుకు దుబాయిలో ఒక పెద్ద జ్యూయలరీషాపు పెట్టాడట. ఇవన్నీ బాధితులు చెబుతున్నారు. కాని ఎంక్వయిరీలోకి రావడం లేదు. ఎంక్వయిరీలన్నీ నామమాత్రంగా జరుగుతున్నాయి. అది కూడా తప్పదు అన్నప్పుడే, హైకోర్టు ఆక్షేపణలు తెలిపినప్పుడే, జరుపుతున్నాయి. మిగతావారిపై ఎంక్వయిరీలు చెయ్యని కార్యక్రమాలు జరుగుతున్నాయి. అరెస్టులు చెయ్యాల్సిన పని లేదని సిఐడి అధికారులు కోర్టు ముందు నిర్ద్వంద్వంగా చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బాధితులకు న్యాయం

జరగాలంటే సిబిఐ చేత ఎంక్వయిరీ జరిపించాలి. సిబిఐ ఎంక్వయిరీ జరిపించిన తరువాత వాళ్ల నుంచి రిపోర్టు వచ్చిన తరువాత హైకోర్టు జడ్జి నేతృత్వంలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ఆ ఆస్తులను వేలం వెయ్యాలి. వేలంలో పాల్గొని కొనుగోలు చేసిన వాళ్లకు కాన్ఫిడెన్స్ ఇవ్వడం కోసం ఆ ఆస్తులకు సంబంధించి లిటిగేషన్స్ లేకుండా చూస్తామని ప్రభుత్వపరమైన హామీ ఇవ్వాల్సిన అవసరముంది. ఇవన్నీ జరిగితేనే అగ్రిగోల్డ్ బాధితులకు మనం తోడుగా నిలబడినవాళ్లమవుతాం. అధ్యక్షా, దీసీజ్ ఎ కేస్ ఫిట్ ఫర్ సిబిఐ ఎంక్వయిరీ. వెస్ట్‌బెంగాల్‌లో జరిగిన శారదా స్కామ్ గురించి నేను ఇంతకుముందు చెప్పాను. అది కేవలం రూ.2,400 కోట్లో లేక రూ.2,600 కోట్ల స్కామ్. దాని మీదనే సిబిఐ ఎంక్వయిరీ చేయిస్తున్నప్పుడు దానికన్నా నాలుగు రెట్లో పది రెట్లో వున్న ఈ స్కామ్ విషయంలో కచ్చితంగా సిబిఐ ఎంక్వయిరీ చేయిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, నేనిచ్చిన స్టేట్‌మెంట్ మొత్తమంతా వదిలేసి ఒక లైన్ మాత్రమే చదివారు. చాలా తెలివితేటలతో చదివారు. ఆ పేపర్ డక్కన్ క్రానికల్. ఐ విల్ రీడ్ వన్స్ అగైన్. ఆంధ్రప్రదేశ్ Government is considering the possibility of attaching 16,000 acres of land belonging to Agri-Gold group of Companies. The wake of irregularities by the Company, Hon'ble Minister for Finance on Saturday held a meeting with Police and Finance Department Officials to discuss about Legislation to curb Private Chit Funds and Financial Institutions. The Hon'ble Minister said that they have decided to bring in a Legislation that is similar to Orissa and Tamil Nadu Governments. He said that the officials will study the Act of both Governments and prepare a Draft Bill and the Government will introduce the Bill in the Assembly during the Budget Session. He said, "that the Agri-Gold has 16,000 acres of land in seven States and the Government is taking Legal opinion of attaching these lands. The Hon'ble Minister also said that the Company has 30Lakh subscribers. ఇది ఇనీషియల్ మీటింగ్ అధ్యక్షా. ఫస్ట్ మీటింగ్‌లోనే we have taken a decision to bring Law into the Assembly and get it passed. ఫస్ట్ మీటింగ్ తరువాత ఇచ్చిన స్టేట్‌మెంట్ అది. 30Lakh subscribers and 500 crore deposits ఇక్కడ మిస్‌కోట్ చేశారు. డిపాజిట్స్ కాదు. డ్యూస్ ఏవైతే ఉన్నాయో ఆ బ్యాంకులో డ్యూస్ ఇన్ కమర్షియల్ బ్యాంక్స్ అండ్ సెవెన్టీ క్రోర్స్ ఇన్ నాన్ కమర్షియల్ల్ బ్యాంక్స్. Then Hon'ble Minister said that the CID is Investigating the case and the police has written letters to Sub-Registrars not to register or transfer the lands of Agri-Gold and asked Banks to freeze their accounts. He said that the West Godavari police searched the properties of the Agri-Gold and seized 2.5kg gold and 7.4 lakh Rupees on January 4th" from them.

సా.6.20 (43)

శ్రీ యనమల రామకృష్ణుడుః అప్పుడు కేసు వేసిన వెంటనే జనవరి 4వ తేదీన తీసుకున్న చర్యలు ఇవి. అందుచేత డ్యూస్ ఏవైతే ఉన్నాయో, వాటి గురించి, డిపాజిట్ల గురించి మిస్‌కోట్ చేశారు. I want to tell that information.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, సిఐడి సరిగా విచారించడంలేదు కాబట్టి సిబిఐకి అప్పగించి, వారి నుంచి రిపోర్టు వచ్చిన తరవాత హైకోర్టుకు తెలియజేసి ఆక్షన్ వేస్తే అవన్నీ లబ్ధిదారులకు అందుతాయని ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పారు. ఇప్పటికే హైకోర్టు ఒక కమిటీ వేసి వెంటనే ఆక్షన్ వేయమని ఆదేశించింది. 20 ఏప్రిల్, 2016లోపు ఒక ఆక్షన్ పెట్టమని, మే నెలలో ఇంకొకటి పెట్టి వెంటనే డిస్పోజ్ చేయమని ఇప్పటికే హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే విధంగా ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యం కూడా ఈ కేసును సీబీఐకి అప్పజెప్పమని హైకోర్టులో కూడా వేశారు. దానిపై కూడా హైకోర్టు తీర్పు వెలువరించాలి. సిబిఐకి ఇవ్వడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. సిబిఐకి మీరు ఇవ్వండని, అందుకు బాధ్యత నేను తీసుకుంటానని మీరు అంటే సిబిఐకి ఇవ్వడానికి మాకెటువంటి అభ్యంతరం లేదు. ఎందుకంటే సిబిఐకి ఇస్తే చాలా ఆలస్యం జరిగి లబ్దిదారులకు న్యాయం జరగడంలో ఆలస్యం అవుతుందని మేం ఆలోచిస్తున్నాం. అయినాసరే సిబిఐకి అప్పగించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. రేపు ఏ పరిణామాలు జరిగినా, ఆలస్యం జరిగినా, లేక మరొకటి జరిగినా సరే దీనికి నేను బాధ్యత వహిస్తానని జగన్మోహన్‌రెడ్డి గారు అంటే అర నిమిషంలో సిబిఐకి ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. బాధ్యత వహించి ఈరోజు శాసనసభలో వారు ఆ హామీ ఇవ్వాలి. ఎందుకంటే ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. కోర్టు ఈ కేసులో ఇప్పటికే ఒక కమిటీని వేసింది. రెండు విడతలుగా వేలంవేసి వెంటనే తగు చర్యలు తీసుకొని న్యాయం చేయమని కోర్టు ఆదేశిస్తే, ప్రతిపక్ష నాయకుడు ఈ కేసును సీబీఐకి ఇవ్వండి, సీబీఐకి ఇచ్చిన తరవాత హైకోర్టు పరిధిలోకి మరలా వచ్చి ఆక్షన్ వేయమని అడుగుతున్నారు. దీని ద్వారా ఈ కేసుకు తప్పుదారి పట్టిస్తున్నారు. వారు మాట్లాడుతూ చాలా పేర్లు చదివారు. అయినా మా సహచర మంత్రి పుల్లారావుగారు చాలా స్పష్టంగా చెప్పారు. 14 ఎకరాలు మా కంపెనీ పేరుతో కొన్నాను. ఎక్కడైనా చిన్న లింక్ డాక్యుమెంట్ అయినా అగ్రిగోల్డ్‌కు లింక్ ఉంటే, లేదా అందులో పనిచేసినవారికి గానీ, దానిలో ఎవరైనా బాధ్యులుగా ఉంటే అవన్నీ కూడా ఇవ్వమని స్పష్టంగా చెబితే వాటిగురించి ప్రతిపక్ష నాయకుడు మాట్లాడడంలేదు. మీరొక అఫిడవిట్ కోర్టుకు ఇచ్చారు కదా, అందులో ఈ పేర్లు లేవని చెబుతూ దానిని కూడా వక్రీకరిస్తున్నారు. ఒకవేళ మాకు గానీ, సిఐడికి గానీ ఇందులో ఎటువంటి సంబంధం ఏమీ లేదు. దొంగలకు మాత్రమే దొంగ లెక్కలు తెలుస్తాయి. అటు వెళ్లడం, ఇటు వెళ్లడం తెలుస్తుంది. మాకు అవన్నీ తెలియదు. అయినా సరే మీ దగ్గర అగ్రిగోల్డ్‌కు సంబంధించి ఏ ఆధారం

ఉన్నా ఇవ్వండి.అగ్రిగోల్డ్ ఆస్తులు మీరు అటాచ్ చేయలేదు, దీనికి ఆధారాలున్నాయని, ఫలానా దగ్గర ఉన్నాయని, ఫలానా ప్రాంతంలో ఇన్ని వందల ఎకరాలున్నాయని, బ్యాంకులో ఇన్ని కోట్ల డిపాజిట్లు ఉన్నాయని మీరు ఆధారాలు చూపిస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. వాటిని వెంటనే అటాచ్‌చేసి కోర్టుకు అప్పజెపుదాం. వాటిని కూడా ఆక్షన్ వేసి ఎటువంటి అభ్యంతరం లేకుండా చేయవలసిన కార్యక్రమం చేయడానికి మాకెలాంటి ఇబ్బంది లేదు. ఈ ప్రభుత్వం బాధితుల పక్షానే ఉంది కానీ మోసగించినవారి పక్షాన లేదు. ఈ అంశం చాలా పెద్దది కాబట్టి ఈ రాష్ట్రంలో 32 లక్షల మంది బాధపడుతున్న విషయం కాబట్టి ముఖ్యమంత్రి గారు చిత్తశుద్ధితో ఆలోచించి ఈరోజు ఉదయం కూడా చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు అగ్రిగోల్డ్ బాధితులను తీసుకువచ్చి కలిస్తే వారికొక మాట స్పష్టంగా చెప్పారు. కొంతమంది కావాలని ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తూ సిబిఐకి ఇవ్వమని కోరుతుంటే, సిబిఐకి ఇవ్వడానికి నాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. మీరు సిబిఐకి అప్పగించమని కోరితే అప్పగిస్తాను, కానీ వారికి అప్పగిస్తే ఆలస్యం జరుగుతుందని కమ్యూనిస్టు పార్టీ నాయకులు, అగ్రిగోల్డ్ బాధితులకు చెప్పడంతో వారు కూడా ఒప్పుకున్నారు. అయినా సరే ఒక విషయాన్ని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి, అగ్రిగోల్డ్ బాధితులకు మరొకసారి చెబుతున్నాను. ఈ కేసు విచారణను సిబిఐకి ఇవ్వడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. కానీ విచారణలో ఏమాత్రం ఆలస్యం జరిగినా, ఇబ్బంది జరిగినా, నష్టం జరిగినా నేనే బాధ్యత వహిస్తానని ఈ సభలో ప్రతిపక్ష నాయకుడు ఒప్పుకుంటే సిబిఐకి ఇవ్వడానికి మాకెలాంటి అభ్యంతరం లేదని ఈ సందర్భంగా మరోసారి తెలియజేస్తున్నాను. ఈ వ్యవహారం అంతా ఇపుడు హైకోర్టు పరిధిలో ఉంది. సిబిఐకి అప్పజెప్పమని ఒక వ్యాజ్యం కూడా హైకోర్టులో ఉంది. కేసు హైకోర్టులో ఉంది కాబట్టి మనం దీనిమీద మాట్లాడకూడదు. ఈ ప్రభుత్వం ఈ కేసుకు సీబీఐకి ఇవ్వడానికి ఎలాంటి ఇబ్బందీ లేదు, మాకెలాంటి సమస్య లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)ః అధ్యక్షా, అంత వివరాలు చెప్పినా కూడా ఇంకా నా మీద ఏదో ఒక విధంగా బురదజల్లాలని ప్రయత్నిస్తున్నారు. పుల్లారావును తలుచుకోకుండా, మంత్రిని తలుచుకోకుండా వారికి నిద్ర పట్టడంలేదు. ఆ పత్రికలో నా పేరు లేకపోతే, చివరికి జిల్లా పేపర్లో అయినా ఏదో ఒక చోట నా పేరు రాకపోతే వారికి నిద్ర పట్టదు. నా మీద ఏదో ఒకటి రాయాల్సిందే. అయినా కూడా ఇంత వివరణ ఇచ్చిన తర్వాత కూడా సీజ్ చేసిన వాటిలో అది లేదంటున్నారు. వారిది కానపుడు ఎందుకు ఉంటుంది జగన్మోహన్‌రెడ్డిగారూ, చెప్పండి. మీ ప్రాపర్టీని అటాచ్‌మెంట్‌లో పెట్టమంటే పెడతారా? మీది కాని దానికి, అగ్రిగోల్డ్‌కు సంబంధం లేని ప్రాపర్టీలను ఇంకా పెట్టలేదని అంటారు. ఇడుపులపాయ పెట్టమంటే

పెడతారా జగన్మోహన్‌రెడ్డిగారూ? కదిలితే జగన్మోహన్‌రెడ్డిగారు సిబిఐ అంటున్నారు. సిబిఐ గురించి మాట్లాడే అర్హత జగన్‌గారికి ఉందా? ఈ సభలో గుండె మీద చేయి వేసుకొని చెప్పమనండి.

(వైకాపా సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి "అగ్రిగోల్డ్ గురించి మాట్లాడండి", "సిబిఐ అంటే మీకెందుకు అంత వణుకు" అని అన్నారు)

శ్రీధర్‌రెడ్డిగారూ, మీరు కూడా వినండి. నాకేమీ సిబిఐ అంటే వణుకు లేదు. నేను చాలా క్లియర్‌గా ఉన్నాను. ఉంటే ఉలుకు మీకు ఉండాలి. ఇక్కడొక విషయం చెప్పాలి. ప్రతి దానికీ సిబిఐ, సిబిఐ అని మాట్లాడుతున్నారు ప్రతిపక్ష నాయకులు. అసలు సిబిఐ గురించి మాట్లాడే అర్హత ఉందా? సిబిఐ చెప్పిన మాట కూడా వినాలి జగన్మోహన్‌రెడ్డిగారూ. రూ.43వేల కోట్లు అక్రమంగా ఆర్జించారని సిబిఐ తేల్చితే నేను ఒప్పుకోను, నేను జైలుకైనా వెళతాను గానీ ఆ మొత్తాన్ని వెనక్కు ఇవ్వనని అంటున్నారు జగన్మోహన్‌రెడ్డిగారు. వారి నాన్నగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఔటర్ రింగ్‌రోడ్డు విషయంలో సిబిఐ తప్పుపట్టింది. అక్రమాలను బయటపెట్టింది. కానీ ఆ అక్రమార్కులకే వత్తాసు పలుకుతూ జీవో కూడా జారీ చేశారు. మాట్లాడితే సిబిఐ, సిబిఐ అంటున్నారు. చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం నీతి, నిజాయతీలకు కట్టుబడి ఉంది. మీలాగా కాదు, ఇది జవాబుదారీ ప్రభుత్వం. అగ్రిగోల్డ్ బాధితులైన 32 లక్షల మందికి ఈ ప్రభుత్వం జవాబుదారీగా ఉంది. అగ్రిగోల్డ్ ఆస్తులు ఎక్కడున్నా మీకు తెలిస్తే ప్రభుత్వానికి తెలియజేయండని మీద్వారా కోరుతున్నాను. ఆ ఆస్తులను వేలంవేసి బాధితులకు న్యాయం చేస్తాం. మీరు అధికారంలో ఉండగా ఎందుకు రాజీపడ్డారో నాకు తెలియదు. 2004 నుంచి 2014 వరకు అగ్రిగోల్డ్ పికప్ అయింది. ఇది ఎన్‌ఎఫ్‌బిసి కూడా కాదు. వేల కోట్ల రూపాయలు డిపాజిట్ చేసుకుంటుంటే ఎందుకు చూస్తూ ఊరుకున్నారో చెప్పండి. ఆ విధంగా అనుమతించడానికి చట్టంలో వీలుందా? ఏమి లాలూచీ పడి మీరు అంగీకరించారు? ఆనాడు అనేక కంపెనీలు నిజాయతీగా వ్యాపారం చేస్తుంటే మీరు ఇబ్బంది పెట్టారు. ఆ విషయం గురించి మీకంతా తెలుసు కాబట్టి నేను సభలో చెప్పకూడదు. న్యాయబద్ధంగా వ్యవహరిస్తున్న కంపెనీలకు ఇబ్బంది పెట్టారు. ఎన్‌బిఎఫ్‌సి అనుమతి కూడా లేనటువంటి అగ్రిగోల్డ్ కంపెనీ డిపాజిట్లు స్వీకరిస్తుంటే ఆనాడు ఏవిధంగా లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారు? ఏవిధంగా వారితో ఒప్పందం చేసుకున్నారు? వేల కోట్ల రూపాయలు డిపాజిట్లు స్వీకరిస్తుంటే మీరు నిద్రపోయారు. మీ పదేళ్ల పరిపాలనలోనే అగ్రిగోల్డ్ బలపడింది, పుంజుకుంది. రాజశేఖరరెడ్డిగారి అండతోనే ఆనాడు అగ్రిగోల్డ్ యాజమాన్యాన్ని సోనియా గాంధీ గారి దగ్గరకు తీసుకెళ్లారు. రిపీటెడ్ ఎందుకు అడుగుతున్నానని అంటే మీకు అగ్రిగోల్డ్ యాజమాన్యం మీద ఎంతో నమ్మకం ఉంటేనే గదా సోనియా గాంధీ గారి దగ్గరకు తీసుకెళ్లింది.

**6.30 pm (44)**

జగన్మోహన్ రెడ్డి గారు ఇప్పటికైనా అవాస్తవాలు సభకు చెప్పడం మానుకుని వాస్తవాలుంటే సభ దృష్టికి తీసుకు రండి. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విజయవాడలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం 21వ తేదీన కమ్యూనిస్టు పార్టీలు ఏర్పాటు చేశారు. ఈ క్రెడిట్ కమ్యూనిస్టు పార్టీలకు ఎక్కడ పోతుందో అని 20 రోజులు అసెంబ్లీ జరిగితే చివరి రోజుకి ఈ అంశానికి వచ్చారు. ఇదీ అగ్రిగోల్డ్ మీద వాళ్లకున్న చిత్తశుద్ధి. మార్గదర్శి లాంటి కంపెనీపై కక్షసాధింపు చేశారు. కానీ అగ్రిగోల్డ్‌పై ఆనాడు ఎందుకు చర్య తీసుకోలేదు? నేను ఇందాక పేరు చెప్పలేదు. ఇప్పుడు పేరు కూడా చెబుతున్నాను. ఆనాడు న్యాయబద్ధంగా, ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా సిస్టమేటిక్‌గా ఎవరైతే ఎకౌంట్ హోల్డరున్నారో న్యాయబద్ధంగా చెల్లించిన వాటి మీద, మీకు ఇష్టం లేని, మీకు నచ్చని వారి మీద కక్ష సాధింపు చేశారు. అగ్రిగోల్డ్ మీద ఎందుకు చర్య తీసుకోలేదు? అది వర్ధిల్లింది మీ పది సంవత్సరాలలోనే కదా? అగ్రిగోల్డ్ వట వృక్షమైనా, ఆర్థికంగా బలోపేతమైనా, డిపాజిట్లు సేకరించినా మొత్తం మీ టైములోనే కదా? (వైఎస్ఆర్‌సీపీ సభ్యులనుద్దేశించి) వైఎస్ఆర్‌సీపీ సభ్యులు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోండి. మీ ప్రతిపక్ష నాయకుడు మాట్లాడిన దానికి మీరు తాన, తందాన అంటే మీకు కూడా భవిష్యత్తు ఉండదు. మీరు ఆలోచించుకోండి. మీరు వూరికే అసెంబ్లీలో సమయముంది, వేదిక ఉంది, సమయాన్ని వృథా చేసుకుంటామంటే కాదు.

మిస్టర్ స్పీకర్ ః ఓకె. ప్లీజ్...

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, అగ్రిగోల్డ్, అభయ గోల్డ్, అక్షిత గోల్డ్, అవని గోల్డ్, సిరి గోల్డ్ అన్ని అక్రమాలు ఆ పది సంవత్సరాల కాలంలోనే జరిగాయి. కాదని వాళ్లను చెప్పమనండి. మాకేమీ అభ్యంతరం లేదు. అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారిని నేను ఒకటే కోరుతున్నాను. నాలాంటి వారి మీద బురద చల్లే ప్రయత్నం మానుకోమని చెబుతున్నాను. అవాస్తవాలు సభ దృష్టికి తీసుకు రావద్దని కోరుతున్నాను. 32 లక్షల మంది ఖాతాదారులపట్ల మేము చిత్తశుద్ధిగా ఉన్నాం. మీరు చిత్తశుద్ధిగా ఉంటే వారికి న్యాయం చేద్దాం మీరు కూడా రండి. సిబిఐ వంకతో బాధితులకు అన్యాయం చేసే కుట్ర, కుతంత్రాలకు పాల్పడుతున్నారు. బాధితులు ఒప్పుకుంటే సిబిఐ ఎంక్వైరీకి మేము రెడీగా ఉన్నామని కూడా చెబుతున్నాం. సిబిఐ మాత్రమే కాదు, ఏ ఎంక్వైరీకైనా రెడీగా ఉన్నాం. ఈ ప్రభుత్వం జవాబుదారీతనం కలిగిన ప్రభుత్వం.

మిస్టర్ స్పీకర్ః బొండా ఉమామహేశ్వరరావు గారూ....

(ఈ సందర్భంలో శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్: మీరు కన్‌క్లూడ్ చేశారు కదా?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ ఇదేదో 2004 నుంచే మొదలైనట్లుగా ఎంతో గొప్పగా చెప్పుకొచ్చారు. 1998 మార్చి, 31వ తేదీ ఈ పబ్లిక్ నోటీసును సెబీ ఇచ్చింది. ఇంతకు ముందు కూడా చదివి వినిపించాను. కాకపోతే ఎంత చెప్పినా వారికి అర్థం కావడం లేదు కాబట్టి మరలా ఒక్కసారి చదువుతాను. Investors and the public have been alerted to the fact that as a result of the provisions of Section 12 (b) of the SEBI Act, no new collective investment schemes can be sponsored అని పబ్లిక్ నోటీసు సెబీ ఇచ్చి క్రింద అన్ని కంపెనీల పేర్లు రాశారు. ఈ కంపెనీలల్లో 1998, మార్చి 31వ తేదీ.. దీంట్లో అగ్రిగోల్డ్ 24వ పేరులో ఉంది. అంటే amount mobilized to Rs.1335 crores అప్పటికే. ఇదుగో సెబీ ఇచ్చిన పబ్లిక్ నోటీసు. (పేపరు చూపిస్తూ) ఇది అఫిషియల్‌గానే మీకు ఇస్తాము. బంగారంగా మీరు తీసుకుని మీ దగ్గర పెట్టుకునే కార్యక్రమం చేసుకోండి. (మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: One minute please....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (మైకు లేకుండా): అధ్యక్షా, నా ప్రసంగం పూర్తి కానివ్వండి.

SRI YANAMALA RAMAKRISHNUDU: No, I am correcting you. రూ.1335 కోట్లు కాదు, రూ.13 కోట్ల 35 లక్షలు.

(అధికార పక్ష సభ్యులు ఈ సందర్భంలో నవ్వసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: కానివ్వండి. అయితేనేమి? మీరు చెప్పింది కరెక్టే. నేను కన్‌ఫ్యూజ్ అయ్యాను. Amount in lakhs కాబట్టి రూ.13 కోట్ల 35 లక్షలు అవుతుంది. కానీ ఒక్క నిమిషం. వాస్తవం ఏమిటంటే 1998 అంటే మీ హయాంలోనే సెబీ ఈ కంపెనీని బ్యాన్ చేసిన లిస్టులో పెడుతూ పబ్లిక్ నోటీసు ఇచ్చిందన్న మాట మాత్రం ఎక్కడా కాదనలేని విషయమే కదా? అటువంటప్పుడు 1998 లోనే పబ్లిక్ నోటీసు ఇస్తూ సెబీ ఈ కంపెనీని బ్యాన్ చేసి 24వ పేరు కింద పెడితే మీరు ఎందుకు ఈ కంపెనీని బ్యాన్ చేయలేదు? 1998 లో అధికారంలో ఉన్నది, 2004 వరకు అధికారంలో ఉన్నది మీరే కదా? మీరు

ఎందుకు అగ్రిగోల్డ్‌ను బ్యాన్ చేయలేదు? ఇవేళ లోతుల్లోకి పోయామంటే మనం చేసిన తప్పులు చాలా బయటకు వస్తాయనే సంగతి అంతే వాస్తవంగా తెలుస్తున్నది. అందుకనే...... (మైకు కట్ చేయబడింది).

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, సభలో సభ్యులను చూస్తూ మాట్లాడకూడదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు మిమ్మల్ని చూసి మాట్లాడితే మాతో మాట్లాడినట్లే అర్థం. ఒకసారి చెప్పండి అధ్యక్షా, ఆయన మొహం చూస్తుంటే మాకు భయమేస్తున్నది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, amount in lakhs అని నేను చూడటంలో పొరపాటు పడ్డాను. తరువాత నేను కరెక్ట్ చేసుకున్నాను. 31.03.1998 న పబ్లిక్ నోటీసును క్లియర్‌గా డిస్‌ప్లే చేశాం. దాంట్లో బ్యాన్ చేస్తున్నట్లుగా క్లియర్‌గా 24వ పేరు ఉంది. అయినా మీరు బ్యాన్ చేయకుండా కొనసాగించారనేది వాస్తవంగా బయటకు వస్తున్నది. అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారు సోనియా గాంధీ దగ్గరకు పిలుచుకుని వెళ్లారని ఇందాక సభ్యులు చెప్పారు. ఇంకా నయం, బరాక్ ఒబామా దగ్గరకు పిలుచుకుని వెళ్లారని చెప్పలేదు. మీ లోకేష్‌తో పాటు వెళ్లాడని......

అధ్యక్షా, ఇది చంద్రబాబు నాయుడు గారు అగ్రిగోల్డ్ ఛైర్మన్‌తో దిగిన ఫొటో. (ఫొటో కాపీని చూపిస్తూ) బాగా చూడండి. 2001లో ఇది. 1998లో బ్యాన్ చేయమని పబ్లిక్ నోటీసును సెబీ ఇస్తే 2001 లో అంటే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండగా.... బ్యాన్ చేయమని సెబీ పబ్లిక్ నోటీసు ఇస్తే అందులో 24వ పేరు అగ్రిగోల్డ్ ఉంటే, 2001 లో సిఎం చంద్రబాబు నాయుడు గారు అగ్రిగోల్డ్ ఛైర్మన్‌తో దిగిన ఫొటో ఇది. బాగా చూడండి. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి ఫొటో కూడా చక్కగా ఉంది కదూ (ఫొటో కాపీ చూపిస్తూ), చంద్రబాబు నాయుడు గారు కూడా చక్కగా నవ్వుతున్నారు. అధ్యక్షా, అదే మాదిరిగా యనమల రామకృష్ణుడు గారు దక్కన్ క్రానికల్‌కు ఆయనంతట ఆయనే ఇచ్చిన ఇంటర్వ్యూ. నేను ఇచ్చింది కాదు. దక్కన్ క్రానికల్ అక్కడ డిపాజిట్స్ అని రాసింది. అదే ఇక్కడ చదివి వినిపించాం. అంతే గానీ ఇదేదో మేమే దక్కన్ క్రానికల్‌లో ప్రింటు కొట్టించి మేమే దక్కన్ క్రానికల్‌లో రాయించ లేదు. డిపాజిట్‌ను డ్యూస్ క్రింద మీరు చెబుతున్నారు. ఆ మరుసటి రోజే మీరు డిపాజిట్స్ కాదు డ్యూస్ అని మీరు ఖండించి వుంటే ఆరోజే వాళ్లు రాసేవాళ్లు. డిపాజిట్లు కాదు. యనమల రామకృష్ణుడు గారు పొరపాటున డ్యూస్‌ను డిపాజిట్లు అన్నారు. దానిని కరెక్టు చేసుకుంటూ డిపాజిట్లు కాదు, డ్యూస్ అని చెప్పి ఉంటే వాళ్లు మరుసటి రోజు ఖండించేవాళ్లు. కానీ మీరక్కడ అది చేయలేదు. నా తప్పు కాదు. అది పూర్తిగా మీదే తప్పు.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు: అధ్యక్షా....

శ్రీ కె.అచ్చెన్నాయుడు : అధ్యక్షా,

MR.SPEAKER: I mentioned his name. మినిస్టర్ గారూ, బొండా ఉమామహేశ్వరరావుని మాట్లాడనివ్వండి.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు చాలా విషయాలు మాట్లాడారు. ఆయన మాట్లాడిన దాంట్లో ఒక శాతం నిజముంటే 99 శాతం అబద్ధాలున్నాయి. దానికి నిదర్శనం, ఇందాక ఆయన ఏమి చెప్పారు, సెబీ ఇచ్చిన ఆర్డర్ చదువుతూ రూ.1380 కోట్లు ఆరోజున టర్నోవర్ ఉంది దానిని మెసేజ్ ఇచ్చామని చెప్పారు. ఇవేళ మేము అప్పటికప్పుడు పేపరు తెప్పించి మా గౌరవ మంత్రి గారు యనమల రామకృష్ణుడు గారు నిజం చెప్పబట్టి సభ దృష్టికి, సభ ద్వారా ప్రజల దృష్టికి వాస్తవం వెళ్లింది గానీ లేకపోతే ఆయన మాట్లాడిన అబద్ధమే నిజమయ్యేది కదా? అంటే జగన్మోహన్ రెడ్డి గారి తీరు ఎట్లా ఉందంటే ఏదో ఒక విధంగా ప్రజల్ని తప్పుదోవ పట్టిద్దాం, సభను తప్పుదోవ పట్టిద్దాం, ప్రభుత్వం మీద బురద చల్లుదామనే ఉద్దేశం తప్ప నిజం మాట్లాడదామని ఆయనకు ఎంత చెప్పినా, 20 నెలల నుంచి చెబుతున్నా ఆయనకు జన్మలో అర్థం కాదేమో మాకైతే అర్థం కాదు. అది ఆయనే చూసుకోవాలి. ఈవేళ సిబిసిఐడి ఎంక్వైరీ గురించి మాట్లాడుతున్నారు. సాక్షాత్తూ హైకోర్టు మొన్ననే ఒక ఆర్డర్ ఇష్యూ చేస్తూ ఏప్రిల్‌లో మొదటి ఆక్షన్ వేయమని చెప్పింది. తేదీ కూడా ఇందాక అచ్చెన్నాయుడు గారు చదివారు. 20వ తేదీ నుంచి అని. అలాగే మే నెలలో రెండవ ఆక్షన్ వేయమని చెప్పారు. దాంట్లో సిబిసిఐడి దర్యాప్తు తీరును కూడా గౌరవ కోర్టు వారు మెచ్చుకున్నారు. అది కూడా వారు గమనించాలి. ఇవాళ సిబిఐ ఎంక్వైరీ వేస్తే ఏమంటారంటే కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని సిబిఐకి ఇచ్చి కేంద్రంలో సిబిఐ వీళ్ల చేతుల్లో ఉంది కాబట్టి తప్పుదోవ పట్టిస్తారని మరలా ఆయనే (ప్రతిపక్ష నాయకుడి నుద్దేశించి) మాట్లాడుతారు.

**6.40 PM (45)**

ఆయన రెండు నాలుకల ధోరణితో, చిత్తశుద్ధి లేని వైఖరితో మాట్లాడుతున్నాడు. కానీ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. 32 లక్షల మంది గానీ 35 లక్షల మంది గానీ, ఆఖరి బాధితుడి వరకు న్యాయం చేసే వరకు ఈ ప్రభుత్వం, ఎన్ని కంపెనీలు ఉన్నా, ఎన్ని ఆస్తులున్నా, బినామీ పేర్ల మీద ఎన్ని ఆస్తులున్నా, ఇందాక జగన్మోహన్‌రెడ్డి గారు చాలా పేర్లను చదివారు. వారికి ఏమి చెబుతున్నామంటే ఇక్కడకొచ్చి సభలో రాజకీయ

అంశంగా దానిని తీసుకునేకన్న, గౌరవ ప్రతిపక్ష నాయకుడిగా ఆయనకు కూడా బాధ్యత ఉంది. సీబీసీఐడీకి ఇవ్వమని చెప్పండి. ఏ పేర్లయితే, ఏ కంపెనీలైతే లేవో, ఏ కంపెనీలనైతే ఇంకా దాంట్లో ఇంక్లూడ్ చేయాలో అవన్నీ ఇస్తే బాధితులకు న్యాయం జరుగుతుంది. కాబట్టి మేము ఒకటే కోరుతున్నాము. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ప్రభుత్వం దృష్టికి వచ్చిన తొలినాటి నుంచి, అంటే నెల్లూరులో కేసు పెట్టిన నాటి నుంచి, వాళ్ల హెడ్ఆఫీసు విజయవాడలో ఉంది. నా నియోజకవర్గంలో ఉంటారు వీళ్లు. ఇందాక చెప్పిన రామారావు అవ్వాస్ గానీ అలాగే వాళ్ల తమ్ముడు గానీ వాళ్ల సభ్యులు గానీ, వాళ్లందరూ నా నియోజక వర్గంలో ఉంటారు. ఇది ఒక్కళ్ల విషయం కాదు. ఈ రాష్ట్రంతోబాటు తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక ఎక్కడబడితే అక్కడ అడ్డగోలుగా దోచేసుకున్నారు. మేము అడుగుతున్నాము. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి ఎప్పుడు వచ్చింది? ఈ రాష్ట్రం విడిపోయిన తర్వాత, 2014లో అధికారంలోకి వచ్చింది. గతంలో ఉన్న ప్రభుత్వాలలో వీళ్ల నాన్నగారు కూడా ముఖ్యమంత్రిగా పని చేశారు. సాక్షాత్తు రోశయ్య గారు, కిరణ్‌కుమార్‌రెడ్డి గారు కూడా ముఖ్యమంత్రిగా పని చేశారు. వీళ్లు ఇష్టారీతిన 32 లక్షల మంది డిపాజిటర్లనుచేర్పించారంటే..(బెల్) చాలా ఇంపార్టెంటు సబెక్టు అధ్యక్షా, కొంచెం టైమ్ ఇవ్వండి. ఇవాళ 32 లక్షల మంది డిపాజిట్ చేశారంటే, ఊరకనే చేయలేదు. సాక్షాత్తు రాజశేఖరరెడ్డి గారు ఆరోజు వీళ్లకు అండగా నిలబడబట్టి, ముఖ్యమంత్రిగా కొణిజేటి రోశయ్య గారు హాయ్‌ల్యాండ్ ఓపెనింగ్‌కి వెళ్లి రిబ్బన్ కట్ చేసి అక్కడ ఉండబట్టి, అలాగే అవ్వాస్ రామారావు గారి అబ్బాయి పెళ్లికి కర్ణాటక ముఖ్యమంత్రి హాజరయ్యారు, రోశయ్య గారు హాజరయ్యారు. అలాగే ఆరోజు హాయ్‌ల్యాండ్‌లో మంత్రులందరూ నిలబడి ప్లేట్లు పెట్టి వచ్చినోళ్లందరికీ భోజనాలు ఒడ్డించారు. అప్పుడు నేను కూడా ఉన్నాను అవన్నీ చూశాను. విజయవాడలో జరిగిన సంఘటన ఇది. సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకులు, కర్ణాటక ముఖ్యమంత్రితో సహా అందరూ వచ్చి ఆ రోజున అక్కడ అన్నీ చేసిన సందర్భం. ఆరోజు ప్రభుత్వం పలుకుబడిని అడ్డం పెట్టుకొని, ప్రభుత్వం మాకు అండగా ఉంది కాబట్టి, ఎక్కడా ప్రజల డబ్బుకు అన్యాయం జరగదని ఒక నమ్మకం కల్పించి, ప్రజలను మోసం చేశారు. ఏంటధ్యక్షా రూ.25 వేలు డిపాజిట్ చేస్తే నాలుగేళ్లలో డబల్ అవుతుందని, అలాగే ఇళ్ల ప్లాట్లు ఇస్తామని చెప్పి అనేక కంపెనీలను పెట్టి.....

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు ః అడ్డగోలుగా ఆరోజు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వాన్ని అండగా చూసుకొని చేసిన సందర్భం. దాని గురించే ఇవాళ ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ఇందాక అచ్చెన్నాయుడు గారు కూడా చెప్పారు. సీబీఐ ఎంక్వైరీ కాదు ఏ ఎంక్వైరీకైనా ఈ

ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఇవాళ కోర్టులో ఉన్న వ్యవహారం కాబట్టి, కోర్టు పరిధిలో ఆల్‌రెడీ పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ పిటీషన్ కూడా ఫైల్ అయి ఉంది కాబట్టి ఖచ్చితంగా హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం, హైకోర్టు ఆదేశాల ప్రకారం, అలాగే ఇంకెవరైనా బాధితుల సంఘం తరపున, బాధితులు వచ్చి ముఖ్యమంత్రి గారిని కోరితే తప్పనిసరిగా ఈ ప్రభుత్వానికి ఎటువంటి మొహమాటం లేదు. ఈ వ్యవహారంలో ఉన్న ఎవర్నీ ఒదిలే ప్రసక్తే లేదు.

శ్రీ కె.అచ్చెన్నాయుడు : అధ్యక్షా, ఈరోజు ప్రతిపక్షం గురించి కాకపోయినా, రాష్ట్రంలో ఉన్న చాలా మంది అగ్రిగోల్డ్ బాధితులందరూ శాసనసభలో ఏమి జరుగుతుంది, ఈరోజు చర్చ ద్వారా మనకొక మనోధైర్యం వస్తే కొంత వరకు నిలదొక్కుకుంటామని చాలా మంది బయట ఎదురు చూస్తున్నారు. వీళ్ల గురించి కాకపోయినా, అగ్రిగోల్డ్ బాధితులందరికీ ఈ శాసనసభ ద్వారా ప్రభుత్వం ద్వారా, ముఖ్యమంత్రి గారి తరపున స్పష్టంగా కొన్ని విషయాలను చెప్పదల్చుకున్నాను. ఈ అగ్రిగోల్డ్ అక్రమాలనేవి ఈరోజు ప్రారంభం కాలేదు. 2007వ సంవత్సరం నుండి ప్రారంభమయ్యాయి. అయితే ఆరోజు ప్రభుత్వంలో ఉన్న పెద్దల సహకారమని నేను అనడం లేదు. ప్రభుత్వంలో ఉన్న పెద్దల్ని ఉపయోగించుకున్నారు. ఓపెనింగ్‌ల నిమిత్తం డ్రాల నిమిత్తం ఉపయోగించుకోవడం వలన ఎవరైతే బాధితులున్నారో ఫిర్యాదులు ఇవ్వడానికి భయపడ్డారు. ఎవరూ ముందుకొచ్చి కంప్లైటు ఇవ్వలేదు. నేను ఇందాకే చెప్పాను మొదటి కంప్లైంటు 2014 డిసెంబర్ నెలలో నెల్లూరు జిల్లాలో వచ్చింది. రెండో కంప్లైంటు పశ్చిమ గోదావరి జిల్లాలో వచ్చింది. ఈ రెండు కంప్లైంట్లు వచ్చిన తర్వాతే ఈ వ్యవహారం బయటపడింది. ఈరోజు గౌరవనీయులు జగన్మోహన్‌రెడ్డి గారు, ఆరోజే సెబీ దీనిని సీజ్ చేయమన్నది కదా మీరెందుకు చేయలేదని, 13 లక్షల చిల్లర ఆరోజు చెప్పిందని (శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారిని ఉద్దేశించి) చెప్పారు. పోనీ మేము చేయలేదు 13 లక్షల అవినీతి జరిగింది, సెబి మిమ్మల్ని చేయమన్నదంటే మా తర్వాత తమరి తండ్రిగారే అయిదు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ సమయంలోనే ఎక్కువ మోసాలు జరిగాయి. పోనీ ఆరోజు మాకు తెలివి లేకపోయినా మీ తండ్రిగారికి కూడా తెలివిలేదని ఒప్పుకోవాలి కదా? కనీసం మీరు చేయలేదు. సెబి ఎప్పుడైతే రాష్ట్ర ప్రభుత్వం, సీఐడీకి అప్పజెప్పిందో సీఐడీ ఎంక్వైరీ ఎప్పుడైతే ప్రారంభించిందో, రాష్ట్ర ప్రభుత్వానికి సెబి 05.02.2015న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను మరియు తమ వద్దకు వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని, Securities and Excise Board of India 05.02.2015 న అగ్రిగోల్డ్ సంస్థల యొక్క కార్యాకలాపాలను నిషేధిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఇచ్చినా సరే నేను మొదటే చెప్పాను. ఈ వ్యవహారానికి శాశ్వతంగా పరిష్కారం దొరకాలి, లబ్దిదారులకు వేగంగా న్యాయం జరగాలని, ఎవరైతే రిటైర్డ్

జడ్జ్ ఉన్నారో సీతాపతిగారి నాయకత్వంలో ఇప్పటికే గౌరవ హైకోర్టు ఒక కమిటీని వేసింది. మేమే ఆక్షన్‌కి పిలవాలని అన్నీ సిద్ధపడ్డాం. ఈ పాటికి ఆక్షన్ అయితే చాలా వరకు న్యాయం జరిగేది. కానీ కోర్టు ఇంటర్‌ఫియర్ అయి ఒక కమిటీని మేము వేస్తున్నాం, ఆ కమిటీ ద్వారా ఆక్షన్ వేసి, న్యాయం చేయమని చెప్పినందున ఆ కమిటీ కూడా ఏప్రిల్, మే నెలల్లో రెండు డేట్లు ఇచ్చి ఆక్షన్ వేయమన్నది. మా ముఖ్యమంత్రి గారు కూడా మొన్ననే క్యాబినెట్‌లో రెండు గంటలపాటు చర్చించి మా లా సెక్రెటరీ గారిని ఇమ్మీడియట్‌గా హైకోర్టు చీఫ్ జస్టిస్ గారికి ఒక లేఖ రాయమన్నారు. అవసరమైతే ఆ లేఖ పట్టుకొని నేనే స్వయంగా వెళ్లి ఒక స్పెషల్ కోర్టును ఏర్పాటు చేసి వీలైనంత తొందరగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రిగారు ఒకవైపు ప్రయత్నం చేస్తుంటే, ప్రతిపక్షపార్టీగా బాధ్యత ఉండాలి. రాజకీయ విమర్శలు అన్ని చోట్ల చేసుకోవచ్చు కానీ, రాష్ట్రంలో ఇన్ని లక్షల మంది బాధపడుతుంటే, దీనికి సహకరించి ఇంకా ఈ ఎంక్వైరీ ఏ రకంగా ముందుకు వెళ్లాలి, ఎంతమేరకు న్యాయం చేయాలని ఆలోచించకుండా ప్రతి దాన్ని విమర్శించడమనేది తగదు, ఇదొక పరిష్కారం కాదని నేను తెలియజేస్తున్నాను. తప్పనిసరిగా బాధితులందరూ ధైర్యంగా ఉండండి. ఈ శాసనసభ ద్వారా నేను తెలియజేస్తున్నాను. ఏ ఒక్కరు కూడా అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకోవద్దండీ. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. వీలైనంత తొందరగా ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసైనా సరే, ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ఇన్వాల్వ్ అయి ఈ ఆస్తులన్నీ వేలం వేయించి ప్రతి ఒక్కరికీ చట్టబద్ధంగా న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. దీనికి ప్రతిపక్ష పార్టీ గానీ, ఈ రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్కరైనా సరే ఎటాచ్‌మెంటులో మిగిలిన ఆస్తులు, ప్రభుత్వం దృష్టికి రానటువంటి ఆస్తులు, సీబీసీఐడీ దృష్టికి రాని ఆస్తులు, ఎక్కడైనా సరే అగ్రిగోల్డ్‌కి సంబంధించిన ఆస్తులు ఉంటే ప్రభుత్వానికి ఇవ్వండి. వెంటనే వాటిని కూడా మేము తీసుకొని కోర్టుకు ఎటాచ్‌చేసి ఆ డబ్బులను కూడా ఎవరైతే బాధితులున్నారో వారికి అందజేయడానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాము. అందరం కలిసి ముందుకు వెళ్లాలి, అవకాశం దొరికిందని దీనిని రాజకీయంగా వాడుకోవద్దని మళ్లీ మళ్లీ ప్రతిపక్షాన్ని ఈ సందర్భంగా కోరుతూ, సమాచారం ఏమైనా ఉంటే ఇవ్వమని తెలియజేస్తున్నాను.

**రా .6.50 (46)**

శ్రీ పొలుబోయిన అనిల్ కుమార్ (నెల్లూరు సిటి): అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్: మాట్లాడండి అనిల్ కుమార్ గారు..........

శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ (నెల్లూరు సిటి): అధ్యక్షా, 40 లక్షల మంది అంటే, దాదాపు 40 లక్షల కుటుంబాలు. అంటే దాదాపు కుటుంబానికి నలుగురు చొప్పున లెక్క వేసుకున్నా, 1 కోటి 60 లక్షల మంది జనాభా ఉంటుంది. 1998వ సంవత్సరంలో రాష్ట్రంలో ఈ అగ్రిగోల్డ్ బిజినెస్ స్టార్ట్ అయ్యింది. 2013 నవంబర్ మాసం వరకు కూడా పెద్ద ప్రాబ్లమ్‌గా లేదు. Irrespective of parties i.e., రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండింది. ఆ తరువాత పది సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి. ఇందాక బొండా ఉమామహేశ్వరరావు గారు చెప్పినట్టుగా వాళ్ల కొడుకు పెళ్లికి మంత్రులు వచ్చారు, అందరూ వచ్చారని చెప్పారు. ఈయన కూడా వెళ్లాడు. ఈయన కూడా వెళ్లి ఏమైనా ప్లేట్ ఎత్తుకెళ్లాడెమో, మాకైతే తెలియదు. ఆయన కూడా అక్కడ ఉన్నాడని చెబుతున్నారు. 2013 నవంబర్ మాసం తరువాత వాళ్లు బిజినెస్‌ను ఆపివేసిన తరువాత ఒక అనుమానం మొదలై, అది పెద్ద పెద్దగా అయ్యింది. ఇందాక మంత్రి గారు మరియు అందరూ చెబుతున్నారు. 2015 వ సంవత్సరంలో కేసు నమోదైన తరువాత మేమందరం కూడా సీరియస్‌గా ఆలోచించామని చెబుతున్నారు.

MR. SPEAKER: Anil Kumar garu, please listen. Your leader Jagan Mohan Reddy garu, డీటైల్స్ అన్ని మాట్లాడి ఫైనల్‌గా What he wants, ఏం కావాలి అని వారు చెప్పారు. దాని పైన మళ్లీ మీరు బిగిన్ చేస్తే ఎట్లా? రూల్ 74 క్రింద అంశాన్ని చర్చకు తీసుకున్నాం. చర్చ జరగబట్టి 2 Hours కావచ్చింది. అందులో ఇంకా అదనంగా మీరు చెప్పేదేముంటుంది చెప్పండి. అంతకు మించి మరల మీరు మొదటి నుంచి చెప్పడం మొదలు పెట్టకండి.

శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్: అధ్యక్షా, నన్ను చెప్పనీయండి.

MR SPEAKER: No use. మీ లీడర్ మొత్తం మాట్లాడి, ఏమి యాక్షన్ కావాలనేది కూడా ఆయన చెప్పారు.

శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్: అధ్యక్షా, మొత్తం చెప్పడం లేదు. క్లారిఫికేషన్ క్రింద చెబుతాను.

మిస్టర్ స్పీకర్: మీరు మళ్లీ మొత్తం స్టోరి చెప్పడానికి వీలు లేదండి. మంత్రి గారు డీటైల్‌గా సమాధానం చెప్పారు కాబట్టి అంతటితో వదిలేయండి.

(ఆ సందర్భంలో బి.జె.పి. ఫ్లోర్ లీడర్ శ్రీ పి.విష్ణుకుమార్ రాజు మరియు ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, పి. అనిల్ కుమార్ తదితరులు వారి వారి స్థానాల్లో నిల్చొని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు)

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House adjourned at 6.51 P.M. to meet again at 9.00 a.m. on Tuesday, the 29th March, 2016.)